18-05Pg1exHMNWJQEBPR:Layout 1 5/18/23 12:07 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 107, పేజీలు : 10+6 వెల : 6.50

టెన్త్, ఇంటర్ విద్యార్థులకు
ప్రతిభా పురస్కారాలు
3లో
అమరావతిలో పేదల ఇళ్ల
స్థలాలకు సుప్రీం పచ్చజెండా

తెలంగాణ-ఆంధ్ర సరిహద్దులో

## ఘోర ప్రమాదం


ప్రమాదంలో నుజ్జునుజ్జుఅయిన ఆటో

### ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ఆరుగురు కూలీలు దుర్మరణం

### పలువురికి తీవ్ర గాయాలు

### మృతులందరు నల్లగొండ జిల్లావాసులు

### 5 లక్షల పరిహారం ప్రకటించిన తెలంగాణ సిఎం కెసిఆర్

**దాచేపల్లి (పల్నాడుజిల్లా), మే 17, ప్రభాతవార్త:** కూలీలతో వస్తున్న ఆటోను లారీ ఢీ కొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయలైన పలువురిని గురజాల వైద్యశాలకు, మిర్యాలగూడ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మిర్యాలగూడ వైద్యశాలలో ఒకరు మృతి చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.
పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలోని పొందుగల చెక్‌పోస్టు వద్ద బుధవారం తెల్లవారు జామున ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపినవివరాలు ఇలా ఉన్నాయి. ≫2

# ప్రజాభ్యుదయానికే మహాక్రతువు

### అష్టోత్తర శత కుండాత్మక చండీరుద్ర, రాజశ్యామల సుదర్శన సహిత మహాలక్ష్మి యజ్ఞం మహాపూర్ణాహుతిలో పాల్గొన్న సిఎం జగన్

**విజయవాడ, మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమం, రాష్ట్రాభ్యుదయం కోసం నిర్వహించిన అద్భుత మహా క్రతువులో పాల్గొనే భాగ్యం తనకు కలిగినందుకు సంతోషంగాఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. దీక్ష, యాగఫలం రాష్ట్ర ప్రజలకు మరింత మంచి చేయాలని, మహాలక్ష్మిదేవి కటాక్షం అందరికి లభించాలన్నారు. గత ఆరు రోజులుగా విజయవాడ నగరంలోని ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ క్రీడామైదానంలో జరుగుతున్న అష్టోత్తర శత కుండాత్మక చండీ రుద్ర, రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ మహాలక్ష్మి మహా యజ్ఞం బుధవారం ముగిసింది.మహా యజ్ఞానికి మహా సంకల్పంతో సిఎం జగన్ నాంది పలికారు.108 కుండాలతో, నాలుగు ఆగమనాలతో,500ల మంది రుత్వికులతో మహాయజ్ఞం నిర్వహించారు.ఈ మహాయజ్ఞంలో ప్రతి రోజు ఉదయం యాగ క్రతువులు నిర్వహించారు.సాయంత్రం ఆరు గంటల నుండి స్తోత్రపారాయణాలు,వచనాలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి..వీటితో పాటు ప్రధాన ఆలయాలకు చెందిన దేవతా మూర్తుల కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు.ఈ క్రతువు పూర్ణాహుతి కార్యక్రమంలో సిఎం జగన్ పాల్గొన్నారు.తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి యాగశాలకు చేరుకున్న సిఎం జగన్‌కు శేష వస్త్రం అందజేసి వేదాశీర్వచనాలతో వేదపండితుల వేదాశ్శీస్సుల నడుమ ఉప ముఖ్య మంత్రి (దేవాదాయ) కొట్టు సత్యనారాయణ, దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీరాము సత్యనారాయణ,పలువురు ఆధ్యాత్మిక.తాత్విక వేత్తలు ఘనస్వాగతం పలికారు.అభిషేక మండపంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారికి పట్టుచీరను సిఎం జగన్ సమర్పించారు. అమ్మవారికి సిఎం జగన్‌కు ప్రత్యేక పూజలను నిర్వహించారు.
కంచి నుంచి ప్రత్యేకంగా తెప్పించిన స్వర్ణప్రతిమ రూపంలో ఉన్న అమ్మవారికి సిఎం జగన్ అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరు రోజల పాటు జరిగిన ఈ మహాక్రతువు భారీగా విజయవంతమైందన్నారు. ప్రజలు, రాష్ట్ర శ్రేయస్సు కోసం ఈ రకమైన యాగ తపస్సును చేయడం దేశంలోనే ఇదే మొదటిగా జరిగిందన్నారు.ఇన్నాళ్లుగా ≫2


యాగపూర్ణాహుతి కార్యక్రమంలో సిఎం జగన్

# ఉద్యోగుల బదలీలకు గ్రీన్ సిగ్నల్

### ఉత్తర్వులు జారీ

**విజయవాడ,మే17, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉద్యోగుల బదలీలపై నిషేదాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి 31 వరకు బదలీలకు అవకాశం కల్పిస్తూ ఆర్థిక శాఖ ఆదేశాలు ఇచ్చింది. ఉద్యోగుల బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఏప్రిల్30 నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తయిన వారికి బదలీ తప్పనిసరని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏప్రిల్ 30 నాటిక రెండేళ్ల సర్వీసు పూర్తయిన వారికి బదిలీకి అవకాశంకల్పిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. గిరిజనప్రాంతాల్లో భర్తీచేసాక ఇతర ప్రాంతాలపై దృష్టి సారిస్తామని ప్రభుత్వం తెలిపింది. వాణిజ్యపన్నులు, రిజిస్ట్రేషన్ల శాఖలు, ఎక్సైజ్, రవాణా, వ్యవసాయ శాఖలు బదలీల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎసిబి కేసులు, విజిలెన్స్ విచారణ ఉన్నవారి వివరాలు చెప్పాలనిఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. జూన్ 1 నుంచి ఉద్యోగుల బదలీలపై మళ్లీ నిషేధం వర్తిస్తుందని ఆర్థికశాఖ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. బదిలీలు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించింది. బదలీల కోరే వారు నిబంధనలను అనుసరించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. రెండు సంవత్సరాలు సర్వీసు పూర్తయిన వారికి బదలీ కోరే అర్హత లభిస్తోంది.అయితే ఆయా ప్రాంతాల్లో ఖాళీలను అనుసరించి బదిలీలు చేస్తారు.కచ్చితంగా బదిలీలంశంలో సర్వీసు అయిదేళ్లు ఒక చోట పూర్తయిన వారికి ప్రాధాన్యతను ఇస్తారు. ఈ క్రమంలోనే ఒక ప్రాంతం నుంచి మరోచోటికి పరస్పర బదిలీలు కుడా సర్వీసు నిబంధనలను అనుసరించే జరుగుతాయి.అయితే బదిలీల ప్రక్రియకు సంబంధించి కేవలం 10 రోజుల వ్యవధిని మాత్రమే ఇచ్చింది.

### ఖరీఫ్ సీజన్‌లో రూ.1.08 లక్షల కోట్ల ఎరువుల సబ్సిడీ

### కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ,మే 17:** కేంద్ర కేబినెట్ బుధవారం ఎరువుల సబ్సిడీకింద 1.08 లక్షలకోట్ల రూపాయలు మంజూరు చేసింది. బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 2023:24 ఖరీఫ్ సీజన్‌కుగాను ఈసబ్సిడీని ఆమోదించింది. దీనివల్ల ఎరువుల రిటైల్ ధరలు పెరగడానికి అవకాశం ఉండదని కేబినెట్ అభి ≫2

# మాజీ మంత్రి అఖిల ప్రియకు జైలు

### టిడిపి నాయకుడు ఎవి సుబ్బారెడ్డిపై దాడికేసులో భర్త భార్గవ్ సహా మరో ఇద్దరు అరెస్టు

### నంద్యాల, ఆళ్లగడ్డలో ఉద్రిక్త వాతావరణం



**నంద్యాల, మే 17, ప్రభాతవార్త:** యువగళం లోకేష్ పాదయాత్రలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె గ్రామం దగ్గర మంగళవారం రాత్రి మాజీ ఆర్ఐసి చైర్మన్, టిడిపి నాయకుడు ఎవి సుబ్బారెడ్డిపై మాజీ మంత్రి అఖిల ప్రియ, ఆమె వర్గీయులు కలిసి దాడిచేసిన సంఘటన పాఠకులకు విధితమే. ఈసంఘటనపై పోలీసులు అఖిల ప్రియపై మరికొందరిపై హత్యాయత్నం కేసు నమోదుచేశారు. అయితే అఖిలప్రియ తన చున్ని పట్టుకొని లాగారని అందుకనే ఆవిధంగా చేయాల్సి వచ్చిందని తనకు న్యాయం చేయాలని డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఎవి ≫2



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support and ISL/ Corporate offer (wherever applicable) on WagonR (S-CNG- variant only). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass shade on the vehicle is due to lightning effect. Images used are for illustration purposes only. #As certified by test agency under rule 115(G) of central motor vehicle rule, 1989. Creative visualization. Colors shown may vary from actual body colors due to printing on paper. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.

18-05Pg2exHMNWJQE:Layout 1 5/18/23 12:14 AM Page 1





బుధవారం ధర్మశాలలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాతో భేటీ అయిన పంజాబ్ కింగ్స్ సహయజమాని ప్రీతి జింటా

# ఘోర ప్రమాదం

తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం నరసాపురం గ్రామానికి చెందిన 23 మంది కూలీలు మిరపకాయలు కోసేందుకు ఎపిలోని పల్నాడు జిల్లా గురజాల మండలం పులిపాడు గ్రామానికి తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో ఆటోలో వస్తుండగా పొందుగల వద్ద మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ ఢీ కొనడంతో ఇస్లావత్ మంజుల(25)భూక్యా పద్మ(27)సానియా సక్ర (35)భూక్యా నాని(55)మాళావత్ కవిత(30) అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. తీవ్ర గాయాలపాలైన వారిని ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక సిఐ బిలాలుద్దీన్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమ బద్ధీకరించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయాల పాలైన 10మందిని స్థానిక ప్రైవేటు వైద్యశాలకు, మిర్యాలగూడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మరొకరు మృతిచెందారు.

మొత్తం మృతులు సంఖ్య ఆరుకు చేరుకొంది. ఈ ఘటనతో దామరచర్ల నరసాపురంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ దుర్ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూలి పనులకు కోసం వెళ్తూ ఆరుగురు మరణించడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు సిఎం కేసిఆర్ సానుభూతి వ్యక్తం చేశారు మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు. గాయపడ్డ వారికి రూ.లక్ష పరిహారం ప్రకటించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో మాట్లాడిన సిఎం కేసిఆర్ గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

# ఎరువుల సబ్సిడీ

ప్రాయం వ్యక్తంచేసింది. కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ మాట్లాడుతూ 70వేల కోట్లరూపాయలు యూరియా ఎరువుకోసం, 38 వేల కోట్లు డిఎపి ఇతర ఎరువులకు సబ్సిడీగా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనివల్ల ఖరీఫ్ సీజన్‌లో 12కోట్లమంది రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు.

మొత్తం 1.08 లక్షలకోట్లు ఎరువుల సబ్సిడీగా ఈ సీజన్‌లో అంటే ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలో వ్యయం చేస్తామన్నారు. దీనివల్ల ఎరువుల రిటైల్ ధరల్లో ఎలాంటి మార్పులుండవని చెప్పారు. ప్రస్తుతం యూరియా బస్తా 276 రూపాయలు, డిఎపి 1350 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు.

# ప్రజాభ్యుదయానికే మహాక్రతువు

జరుగుతున్న యాగం సత్ఫలితాలను ఇస్తోందన్నారు.ప్రజలంతా సంతోషంగా, నిర్మలమైన రీతిలో ఉండాలన్నారు. రాష్ట్రం సంక్షేమాభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయంటే అందుకు దేవుని దయే కారణమన్నారు. ప్రజల చల్లని దీవెనతో తమ ప్రభుత్వం అందరి మన్ననలను పొందుతూ ముందడుగులు వేస్తోందన్నారు.అనంతరం అఖండాహుతి జరిగింది. రాజశ్యామల అమ్మవారు వేంచేసి ఉన్న వైఖానస యాగశాలలో పూర్ణాహుతికి సంబంధించిన ఈ కార్యక్రమంలో పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన నల్ల కలువలతో వేద మంత్రోచ్ఛరణల మధ్య రుత్వికులు, ఘనాపాటిలు, పండితులు విశేష పుజా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో దత్తస్వామి, జీయర్‌స్వామి, శారదా పీఠానికి చెందిన పరిపూర్ణానంద స్వామితో సహా వివిధ పీఠాలకు చెందిన అధిపతులు పాల్గొన్నారు. వారందరికి పాదాభిషేకం చేసి సిఎం జగన్ ఆశ్శీస్సులు పొందారు.ఈ సందర్భంగా వారు పాలకుని వినయమే కీలకమని, ఇదే దిశలో ఆయన ముందుకు సాగాలని ఆశ్శీస్సులు అందించారు.సనాతనధర్మ పరిరక్షణకు ప్రభుత్వపరంగా కృషి చేయాలన్నారు. సిఎం జగన్ సంకల్పంతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 6 రోజుల పాటు సాగిన యాగం నేడు సిఎం జగన్ చేత పూర్ణాహుతి దీక్షతో ముగిసినట్లు పండితులు ప్రకటించారు. మంత్రులు తానేటి వనిత,బొత్స సత్యనారాయణ, జోగిరమేష్, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.యాగం ముగింపు కార్యక్రమానంతరం దేవాదాయ, ధర్మాదాయ శాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ మహాయజ్ఞ అమ్మవారి కృపా కటాక్షాలతో అత్యంత వైభవంగా జరిగిందన్నారు.ఎనిమిది ప్రధాన ఆగమాలని అనుసరించి ఒకే దగ్గర దేవతామూర్తులకి యాగాలు నిర్వహించామన్నారు. ఇందులో ప్రధానంగా నాలుగు ఆగమాలైన పాంచరత్నం,వైఖానస, వైదిక స్మార్తం, శైవానుసారం యాగాలు నిర్వహించామన్నారు. ఆరు రోజుల పాటు ఎటువంటి అవాంతరాలు రాకుండా మహాయజ్ఞం నిర్వహించగలిగామన్నారు. 600 మంది రుత్వికులు, 200 మంది వేదపండితులు ఈ యాగాలలో పాల్గొన్నారన్నారు. ప్రతి రోజు రాష్ట్రంలోని కీలక పుణ్యక్షేత్రాలకు చెందిన దేవతలు,స్వామివార్ల కల్యాణాలను నిర్వహించామన్నారు,ఆయా దేవాలయాలనుంచి ప్రసాదాలను తీసుకుని వచ్చి భక్తులకు అందించామన్నారు.మండుటెండని సైతం లెక్క చేయకుండా రుత్వికులు ఈ మహా యజ్ఞంలో పాల్గొన్నారన్నారు. అనుగ్రహభాషణ చేసిన పీఠాదిపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రానికి ఎన్‌జిటి జరిమానాపై
# స్టేకు సుప్రీంకోర్టు తిరస్కృతి

**విజయవాడ,మే17, ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లా ఆవులపల్లి, ముదివీడు, నేతి గుంటపల్లి ప్రాజెక్టు నిర్మాణాలపై ఎన్జీటీ చెన్నయి బెంచీ ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు భారత అత్యున్నత న్యాయస్దానం నిరాకరించింది.ఎన్జీటీ వేసిన నిరాకరించింది. భారీ జరిమానా చెల్లింపుపై మాత్రం పాక్షికంగా స్టే ఇచ్చింది. గాలేరు నగరి సుజల స్రవంతి,హంద్రీనీవా సుజల స్రవంతి అనుసంధా నంలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చేపడుతున్న అవులపల్లి, నేతిగుట్టపల్లె, ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు పనులను వెంటనే ఆపాలని గతంలో ఎన్జీటీ గతంలో ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టు పనుల్లో ఉల్లంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వానికి రూ.100కోట్లు జరిమానా విధిం చింది. దీన్ని సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఎన్జీటీ విధించిన స్టే ఎత్తివేతకు నిరాకరించింది.అయితే సందర్భంలో రూ.100కోట్లు చెల్లింపు సంబంధించి స్టేని ఇచ్చింది. పాక్షికంగా జరిమానా మొత్తాన్ని చెల్లించుకునే వెసులుబాటు కల్పించింది.ప్రస్తుతం కృష్ణా బోర్డుకు రూ.25కోట్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జస్టిస్ సంజీవ్ ఖన్నా,జస్టిస్ సుందరేశ్ లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో ఏపీ ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనల విన్పించారు. ఎన్జీటీ రూ.100 కోట్లు జరిమానా విధించడం చట్టబద్దం కాదని ఆయనవాదించారు. ప్రాజెక్టులను మీకు అనుకూల రీతిలో విడగొట్టడం ఎలాచట్టబద్దమని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. రూ.100కోట్లు జరిమానా నిలుపుదల చేయాలని కోర్టును ముకుల్ రోహత్గి కోరారు.దీనిపై సుప్రీంకోర్టు స్పందించింది. జరిమానా పాక్షికంగా చెల్లింపు చేయాలని ఆదేశం చింది ఏపీ ప్రభుత్వ పిటిషన్‌పై ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.దీంతో తదుపరి విచా రణను న్యాయస్దానం అక్టోబరుకు వాయిదా వేసింది.



అభిషేక మంటపంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పూజలు చేస్తున్న సిఎం జగన్

# డికెఎస్, సిద్ధరామయ్యలతో రాహుల్ భేటీ

**న్యూఢిల్లీ, మే 17:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యమెజార్టీ సాధించిన కాంగ్రెస్ పార్టీ పాలన పగ్గాలుచేపట్టేందుకు శాసనసభా పక్షనేత ఎంపిక ఇప్పటికీ ఆలశ్యం అవుతూ ఉంది. సిఎం పదవిరేసులో ఉన్న ఇద్దరునేతలు ప్రస్తుతం ఢిల్లీలోనే మకాంవేసారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కలిసిన తర్వాత తాజాగా బుధవారం ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్ గాంధీని కూడా వేరువేరుగా కలిసారు. ముఖ్యమంత్రి పదవికి ఉన్న అర్హతలన్నింటినీ ఇప్పటికే హైకమాండ్‌కు తెలిపిన వీరిద్దరూ రాహుల్‌ను కలిసి తమ అభ్యర్థిత్వంపై చర్చలుజరిపారు. ఇప్పటికే కేంద్ర పరిశీలకులు ఎమ్మెల్యేల అభిప్రాయాలను సేకరించి హైకమాండ్‌కు నివేదించిన సంగతి తెలిసిందే. కర్ణాటక సిఎం అభ్యర్థిని రాహుల్, సోనియాలే నిర్ణయిస్తారని ఇప్పటికే ప్రకటించిన మల్లిఖార్జున్ ఖర్గే తన అభిప్రాయాన్ని ఇప్పటికే వీరిద్దరికి తెలియజేసారని కర్ణాటక నేతలు పేర్కొంటున్నారు.

మరోపక్క ఇరువురునేతల మద్దతు దారులు రాహుల్ నివాసం వద్దకు చేరి నినాదాలు చేయడం ఆరంభించారు. తమనేతకే సిఎం పదవి ఇవ్వాలంటూ భారీ ఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ జాతీయ నేత రణదీప్‌సింగ్ సూర్జేవాలా మాట్లాడుతూ రానున్న 24 గంటల్లో కేబినెట్‌నుసైతం ప్రకటిస్తామని చెప్పారు. అందుతున్న వివరాలను బట్టిచూస్తుంటే కాంగ్రెస్ హైకమాండ్ సిద్ధరామయ్యవైపు చూస్తోంది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఆయనకే మద్దతిస్తున్నారు. పార్టీ విజయానికి కీలకంగాపనిచేసిన శివకుమార్‌ను సైతం సీఎంపదవికి నామినేట్‌చేయాలన్న ఒత్తిళ్లు కూడా పెరిగాయి.

దీనితో రాహుల్ గాంధీ రంగంలోకి దిగి ఇద్దరినుంచి అభిప్రాయాలను తీసుకున్నారని చెపుతున్నారు. అలాగే డికెశివకుమార్‌ను కొంతవరకూ నచ్చచెపి బుజ్జగించారని దీనితో డికె ఎస్ తగ్గినట్లు కూడా పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

పార్టీ హైకమాండ్ తనను సిఎంగా ఎంపికచేయనంతమాత్రాన తాను పార్టీకి ద్రోహం చేయనని, పార్టీ విద్రోహచర్యలకు పాల్పడబోనని శివకుమార్ చెప్పారు. ఇదిలా ఉంటే అఖిలభారత వీరసైవ మహాసభ తమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పదవిని కేటాయించాలని ఎఐసిసి అద్యక్షుడు ఖర్గేకు లేఖరాసారు. మొత్తం 46 మంది లింగాయత్ నేతలను బరిలోకి దించితే వారిలో 34 మంది గెలిచినట్లు వారు వివరించారు. ఇద్దరునేతలు ఇప్పటికీ ఢిల్లీలోనే మకాంవేసి ఉన్నారు. హైకమాండ్ ఎవరికి సిఎం బాధ్యతలు అప్పగించాలన్న అంశంపై ఇప్పటికీ ఒక నిర్ణయానికి రాలేకపోవడంపై రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బిజెపికి ప్రధాన విమర్శనాస్త్రంగా మారుతోంది. ఎన్నికలు ముగిసి వారం రోజులవుతున్నా మెజార్టీ సాధించినా ఇప్పటికీ ముఖ్యమంత్రి ఎవరన్నది నిర్ణయించుకోలేకపోతోందంటూ రాష్ట్రనేతలు ఇప్పటి నుంచే విమర్శలు ప్రారంభించారు.హైకమాండ్ మాత్రం మరో 48 గంటల్లోగా ముఖ్యమంత్రిని నిర్ణయిస్తుందని, వారితోపాటే కేబినెట్‌నుకూడా ప్రకటిస్తామంటూ ప్రకటనలు చేస్తోందేకాని ఎంపికలో విపరీత తాత్సారం జరుగుతున్నదని కేడర్‌లో నిరుత్సాహం పెరుగుతోంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 746918
2nd Prize Rs.7000/- 46827
3rd Prize Rs.3500/-
36839 56683 60272 61240 68927
73837 77296 78643 79598 92545
4th Prize Rs.200/-
0389 2065 2621 2901 3405 4846 6246
6815 7467 7796
5th Prize Rs.100/-
0880 1507 2206 2798 3187 3794 4429
4456 7132 7262
6th Prize Rs.50/-
0091 1214 2576 4369 5290 6607 8898
0246 1396 2640 4410 5296 6609 8921
0331 1514 2704 4491 5343 6714 9109
0335 1646 2853 4504 5508 6756 9192
0360 1732 2935 4520 5516 7149 9295
0379 1769 2965 4541 5746 7376 9397
0499 1790 2966 4566 5866 7480 9491
0565 1842 3236 4605 6092 7708 9554
0635 1893 3240 4619 6244 7791 9692
0996 1957 3269 4653 6321 7850 9702
1034 1998 3348 4763 6348 8045
1053 2260 3412 5194 6370 8350
1085 2265 3709 5199 6458 8419
1095 2370 4099 5278 6481 8461
1182 2502 4319 5282 6588 8528

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 128543
2nd Prize Rs.7000/- 60570
3rd Prize Rs.3500/-
08394 28078 41338 43399 50788
66052 67466 78611 87808 99519
4th Prize Rs.200/-
0921 1544 2061 2174 4243 5482 6344
8456 8472 8885
5th Prize Rs.100/-
1832 3343 4434 5173 6050 7568 8296
8658 9402 9606
6th Prize Rs.50/-
0047 1391 2497 4052 5983 7017 8508
0051 1411 2542 4088 6010 7200 8527
0072 1456 2577 4379 6128 7211 9019
0188 1500 2621 4384 6185 7236 9056
0348 1501 2802 4473 6210 7308 9292
0463 1581 2965 4474 6266 7358 9445
0567 1712 3055 4481 6286 7558 9485
0594 1718 3133 4799 6392 7754 9657
0747 1758 3217 5266 6400 7845 9898
0750 1867 3359 5348 6447 8115 9925
0759 1882 3561 5496 6578 8282
0929 2049 3788 5561 6767 8326
1085 2063 3814 5679 6813 8370
1260 2271 3905 5723 6988 8485
1323 2409 3972 5859 7000 8496

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 996197
2nd Prize Rs.7000/- 48646
3rd Prize Rs.3500/-
14813 14910 38908 39058 54424
54783 56824 57750 70389 79685
4th Prize Rs.200/-
0810 2338 2965 3307 4023 5340 5537
5574 6543 6756
5th Prize Rs.100/-
0785 1310 1450 1471 2548 2793 4815
8002 8038 9281
6th Prize Rs.50/-
0066 2166 3681 4894 6084 7551 9001
0196 2202 3688 4924 6305 7633 9098
0339 2489 3808 4934 6351 7674 9156
0447 2505 4049 5037 6401 7732 9188
0598 2554 4125 5080 6443 7815 9287
0876 2579 4207 5398 6494 7856 9496
0931 2839 4257 5401 6549 7865 9583
0938 2872 4315 5598 6553 7883 9646
1043 2891 4346 5636 6608 8042 9678
1080 3022 4435 5649 7006 8225 9922
1209 3138 4455 5786 7079 8298
1632 3232 4542 5840 7300 8441
1658 3238 4805 5847 7323 8734
1686 3266 4822 5892 7333 8761
1837 3670 4828 6055 7420 8789

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 115720
2nd Prize Rs.7000/- 55657
3rd Prize Rs.3500/-
10844 13814 21375 22108 33022
52348 57575 91593 92690 96622
4th Prize Rs.200/-
1417 1958 2889 3792 5074 5282 5718
5865 8340 8707
5th Prize Rs.100/-
0954 1660 1901 2104 3460 3994 4238
6044 7126 8793
6th Prize Rs.50/-
0195 1878 2865 4281 6119 6937 8243
0233 1881 3011 4380 6173 7053 8463
0332 1891 3116 4538 6240 7201 9156
0354 2109 3182 4630 6262 7293 9372
0491 2154 3227 4830 6322 7309 9422
0651 2235 3254 5199 6504 7410 9425
0854 2243 3256 5260 6525 7516 9500
0944 2346 3382 5413 6561 7670 9687
1090 2489 3456 5692 6642 7747 9860
1103 2630 3494 5742 6677 7923 9908
1227 2683 3622 5900 6708 7942
1308 2727 3876 5981 6736 8073
1557 2787 3912 6017 6799 8135
1591 2793 3917 6077 6836 8190
1640 2837 4139 6098 6879 8209

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 369283
2nd Prize Rs.7000/- 78014
3rd Prize Rs.3500/-
08330 35161 41981 45457 61230
67539 79375 81349 87329 97309
4th Prize Rs.200/-
1122 4135 5763 6101 6480 6535 7501
7966 7990 8176
5th Prize Rs.100/-
0497 2165 4503 4618 4662 8840 9026
9223 9766 9874
6th Prize Rs.50/-
0032 1635 3455 4687 6125 7672 9079
0328 1726 3464 4710 6183 7825 9115
0499 1898 3594 4715 6193 8145 9165
0539 1983 3676 4804 6313 8203 9464
0605 2209 3745 4839 6330 8304 9471
0619 2269 3749 5002 6669 8343 9493
0979 2407 3803 5030 6691 8396 9704
1087 2425 4170 5048 6701 8505 9718
1137 2443 4209 5071 6849 8553 9775
1310 2610 4221 5182 6887 8721 9949
1323 2772 4276 5345 6958 8801
1403 2911 4311 5509 7465 8857
1538 3145 4356 5683 7536 8862
1606 3217 4619 5819 7607 8943
1614 3325 4621 5943 7610 9004

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 963665
2nd Prize Rs.7000/- 92616
3rd Prize Rs.3500/-
00610 05825 16144 18815 25307
31129 65483 80697 83465 97145
4th Prize Rs.200/-
0019 0139 0961 1802 3272 7980 8978
9423 9602 9620
5th Prize Rs.100/-
0821 1219 2089 3705 7076 7799 8052
8719 9406 9569
6th Prize Rs.50/-
0054 1305 3455 4494 5786 7662 9159
0168 1410 3531 4572 5851 7664 9193
0255 1456 3576 4665 5880 7943 9456
0256 1596 3758 4698 5910 8019 9553
0393 1903 3779 4866 6208 8051 9680
0405 2069 3810 4880 6348 8139 9747
0452 2147 3904 4936 6580 8203 9803
0470 2237 3943 5163 6633 8241 9860
0484 2273 3978 5207 6694 8263 9973
0661 2434 4016 5358 6896 8279 9981
0664 2666 4198 5389 6898 8411
0931 2966 4404 5413 6946 8445
1102 3142 4416 5536 7626 8700
1181 3378 4423 5587 7639 8741
1254 3417 4475 5628 7661 9109

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 524240
2nd Prize Rs.7000/- 97894
3rd Prize Rs.3500/-
20442 27924 35281 35694 40042
61979 62790 63903 71515 91893
4th Prize Rs.200/-
0339 0957 1888 2512 3222 4579 8441
8765 9167 9370
5th Prize Rs.100/-
1354 1859 2942 4879 6406 6609 6622
7327 9580 9904
6th Prize Rs.50/-
0100 1419 2657 3708 5055 6935 8471
0134 1447 2724 3825 5442 6974 8638
0149 1539 2819 3831 5491 7336 8651
0285 1615 2889 3909 5497 7404 8802
0370 1678 2929 4038 5607 7420 9188
0376 1792 3068 4155 5829 7425 9268
0390 1858 3178 4204 5851 7458 9291
0427 1946 3421 4311 5931 7711 9299
0455 2316 3520 4325 6059 7780 9342
0518 2328 3551 4367 6295 7961 9631
0661 2367 3567 4560 6349 8029
0666 2395 3582 4598 6671 8049
0717 2427 3621 4769 6711 8259
0742 2434 3629 4790 6908 8338
1222 2485 3662 5005 6911 8456

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 679517
2nd Prize Rs.7000/- 22860
3rd Prize Rs.3500/-
01531 06837 09775 30875 43884
46883 63924 66761 67566 94539
4th Prize Rs.200/-
2068 2258 2469 2552 3204 3353 3661
4214 6330 9716
5th Prize Rs.100/-
0014 0271 1392 1608 2435 2692 3453
7249 8987 9057
6th Prize Rs.50/-
0164 1197 3308 4589 5708 7324 8618
0231 1683 3561 4634 5784 7355 8923
0282 1792 3600 4637 5852 7571 9237
0456 1865 3790 4644 6008 7687 9367
0504 1888 3882 4656 6080 7784 9369
0538 2310 3934 4842 6297 7852 9378
0551 2359 4089 4845 6444 7917 9489
0645 2414 4113 4913 6479 8022 9616
0678 2568 4193 4975 6501 8058 9621
0763 2597 4203 4986 6593 8081 9955
0905 2598 4275 5126 6659 8254
0921 2615 4326 5204 6954 8458
0978 2952 4331 5380 7124 8470
0982 3143 4415 5461 7132 8527
1022 3165 4525 5677 7164 8540

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 768117
2nd Prize Rs.7000/- 52928
3rd Prize Rs.3500/-
13938 29065 29255 30169 31287
62668 64683 67758 68248 87407
4th Prize Rs.200/-
0156 0997 1810 2751 3101 4624 4626
4779 5573 6284
5th Prize Rs.100/-
4173 4296 4589 5031 5433 5951 7441
7752 7807 9766
6th Prize Rs.50/-
0107 1959 3400 5247 6382 7945 9456
0117 2070 3416 5253 6480 8088 9471
0140 2252 3433 5351 6604 8128 9518
0327 2323 3447 5556 6651 8137 9548
0385 2335 3540 5649 6735 8339 9607
0442 2730 3569 5677 6753 8483 9695
0571 2733 3783 5681 6798 8739 9717
0684 2749 3956 5807 6882 8907 9807
0767 2789 4219 5952 7009 8981 9815
1158 2946 4343 6021 7010 9226 9865
1349 3003 4559 6028 7206 9273
1506 3082 4631 6140 7317 9282
1830 3107 4939 6295 7576 9291
1848 3235 5126 6328 7627 9306
1855 3385 5132 6344 7660 9330

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 136134
2nd Prize Rs.7000/- 63204
3rd Prize Rs.3500/-
20200 22837 30096 36142 41100
61345 63016 76341 85035 86271
4th Prize Rs.200/-
1240 2055 2561 3567 3697 4100 6870
7790 8508 9321
5th Prize Rs.100/-
2192 2568 2937 5767 5892 6502 6539
7337 8989 9871
6th Prize Rs.50/-
0020 1360 2112 4375 6209 7640 9281
0055 1408 2138 4392 6445 7670 9330
0252 1426 2304 4563 6601 7735 9381
0282 1443 2306 4644 6648 7979 9484
0362 1522 2505 4770 6673 8024 9678
0425 1580 2630 4781 6872 8094 9705
0492 1598 3222 4819 6979 8245 9796
0611 1607 3394 5031 6981 8411 9899
0672 1684 3487 5226 7070 8529 9901
0699 1766 3800 5516 7113 8659 9919
0785 1919 3954 5759 7247 8660
0875 1932 3957 6045 7308 8698
0958 2033 4032 6143 7438 8811
1000 2050 4259 6152 7630 8935
1309 2107 4282 6194 7637 9019

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:17/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 795238
2nd Prize Rs.7000/- 84411
3rd Prize Rs.3500/-
16206 27721 38920 49426 51141
62335 73252 84628 84984 95600
4th Prize Rs.200/-
0453 1023 1055 1089 2966 3515 4955
5851 8199 8979
5th Prize Rs.100/-
0162 0758 2406 3953 4318 4837 5608
6850 9259 9961
6th Prize Rs.50/-
0063 1366 3344 4808 5865 7670 9053
0147 1433 3347 4859 5873 7696 9083
0187 1841 3355 4958 6142 7702 9155
0394 1914 3451 5120 6279 7902 9163
0429 1922 3469 5207 6379 7952 9218
0473 1993 3850 5247 6396 8003 9585
0485 2048 3915 5330 6968 8081 9592
0599 2331 4197 5493 7117 8097 9703
0631 2478 4244 5503 7129 8130 9730
0645 2684 4274 5668 7199 8184 9892
0820 2729 4298 5768 7247 8496
0971 2916 4376 5794 7275 8635
1020 2992 4492 5813 7300 8722
1279 3009 4665 5824 7430 8844
1355 3333 4691 5858 7517 8994

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 859712
2nd Prize Rs.7000/- 72828
3rd Prize Rs.3500/-
15411 15841 26849 37404 48448
59546 61205 72278 83326 94623
4th Prize Rs.200/-
0246 1132 1426 5320 6208 6286 6896
7912 8905 9998
5th Prize Rs.100/-
0191 0579 1681 3538 5374 5872 8505
9233 9722 9729
6th Prize Rs.50/-
0164 1383 2519 3826 5288 7388 8772
0199 1446 2585 3858 5473 7396 8875
0259 1492 2599 3955 5653 7424 9003
0263 1516 2734 4030 5955 7562 9019
0312 1523 2835 4181 6326 7577 9295
0406 1673 2989 4272 6415 7653 9466
0576 1798 3120 4281 6434 7742 9521
0781 1824 3251 4479 6525 7832 9693
0795 1858 3387 4550 6687 7859 9827
0849 1994 3411 4692 6766 8125 9898
0943 2175 3461 4707 6767 8147
1097 2213 3534 4711 7108 8228
1155 2255 3626 4884 7294 8268
1214 2317 3671 5121 7305 8358
1247 2404 3802 5175 7374 8452

# దేశం దాటి ప్యాసింజర్లకు సారీ చెప్పిన ఎయిర్‌లైన్స్ అధినేత

**టోక్యో, మే 17:** ఎయిర్‌లైన్స్ సంస్థల పేర్లు ఇటీవల ఏదో ఒక రూపంలో తరచూ వార్తల్లో వినపడుతున్నాయి. సిబ్బంది లేదా ప్యాసింజర్ల ప్రవర్తన సరిగా లేకపోవడం కారణంగా పలు ఘటనలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా తమ సిబ్బంది చేసిన పనికి ఓ ఎయిర్‌లైన్స్ సంస్థ అధినేత దేశం దాటి వెళ్లి మరీ క్షమాపణలు చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, జపాన్ రాజధాని టోక్యో శివారులోని నరిటా అంతర్జాతీయ విమానాశ్రయంలో స్టార్‌లక్స్ జెఎక్స్803 విమానంలో ప్రయణికులు మొదట మే 6న మధ్యాహ్నం 3.45 గంటలకు ఎక్కవలసి ఉంది. సాయంత్రం 5.30 గంటలకు, బోర్డింగ్ ఇంకా ప్రారంభం కాలేదు. ఈలోగా, జెఎక్స్ 801 విమాన ప్రయాణీకులు కూడా వేచి ఉన్న జెఎక్స్803 ప్రయాణికులతో చేర్చారు. కొన్ని కారణాల వల్ల రెండు విమానాలను విలీనం చేస్తున్నట్లు స్టార్‌లక్స్ సిబ్బంది ప్రయాణికులకు తెలియచేశారు. చివరికి రెండు విమానాల్లోని ప్రయాణికులను ఒకదానిలోచేర్చారు.అయితే అందులోని సిబ్బంది పనివేళలు ముగియడంతో రెండో విమానం కూడా ఆలస్యమైంది. చివరికి అర్ధరాత్రి అయ్యాక విమానం రద్దయిందని విమాన సిబ్బంది ప్రయాణికులకు తాపీగాచెప్పారు. దీంతో ప్రయాణికులు ఆ రాత్రంతా విమానాశ్రయంలోనే గడపవలసి వచ్చింది. మరుసటి రోజు వీరిని మరో విమానంలో పంపించేందుకు ఏర్పాట్లుచేశారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న స్టార్‌లకన్స ఎయిర్‌లైన్స్ చైర్మన్ చాంగ్‌కు వీ హుటాహుటిన తైవాన్ నుంచి జపాన్‌కు వెళ్లి ప్రయాణికులను స్వయంగా కలిసి క్షమాపణలు తెలియచేశారు.

# మాజీ మంత్రి అఖిల ప్రియకు జైలు

సుబ్బారెడ్డిపై కూడ కేసు నమోదుచేశారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కేసు నమోదైన దృష్ట్యా నంద్యాల, ఆళ్లగడ్డ ప్రాంతంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. రాత్రి జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే ఆళ్లగడ్డలోని మాజీ మంత్రి అఖీలప్రియ ఇంటికి తెల్లవారుజామునే చేరుకున్నారు. ఆమెను అరెస్టుచేసి నంద్యాలకు తీసుకువచ్చారు. అయితే లోకేష్ పాదయాత్ర ఉండడంతో ఆమె అనుచరులు స్టేషన్ దగ్గరకు వచ్చి అడ్డంకులు సృష్టిస్తారన్న వదంతులతో పాణ్యం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అఖీల ప్రియను పోలీసులు విచారించారు. కేసు కట్టిన పోలీసులు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో అఖీల ప్రియకు వైద్యపరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచారు.కోర్టులో బెయిల్ పిటిషన్ వేసినప్పటికి కొట్టివేస్తు నంద్యాల కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. కర్నూలు సబ్‌జైలుకు అఖీల ప్రియతో పాటు ఏడాదిన్నర కొడుకును కూడ తరలించడం విశేషం.

**అఖీలప్రియ...ఏవి సుబ్బారెడ్డిల మధ్య ఆర్థిక లావాదేవిలతో వైరం:**

రాష్ట్రవ్యాప్తంగా భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిలు అంటే కార్యకర్తలు పిచ్చి అభిమానంతో వెంట ఉండి ఆయనకు అన్నివిషయాల్లోను తోడు నీడగా నిలిచి కుటుంబ సభ్యులు సైతం అండదండగా ఉండి జిల్లానే శాసించి రాజకీయంగా అందనంత ఎత్తుకు ఎదిగారు. మాట చెప్పితే కార్యకర్తల కోసం ఎంతదూరమైన వెళ్లె మనస్థత్వం ఉన్న భూమా నాగిరెడ్డికి, మాజీ ఆర్‌ఐసి చైర్మన్ ఎవి సుబ్బారెడ్డిలు ప్రాణస్నేహితులుగా ఉండేవారు. అనుకోని విధంగా రోడ్డు ప్రమాదంలో భూమా శోభానాగిరెడ్డి మరణించడం అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏడాది తరువాత భూమా నాగిరెడ్డి కూడ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. భూమా నాగిరెడ్డి కొన్ని అస్తులను బీనామీ పేరుతో ఎవి సుబ్బారెడ్డి పేరుపై ఉంచారని కొన్ని వందల కోట్లు చేస్తాయని పలు రకాలుగా పలువురు చర్చించుకోవడం జరిగింది. భూమా నాగిరెడ్డి కూతురు అఖీల ప్రియ ఎమ్మెల్యేగా ఉంటూ మంత్రి పదవిని కూడ టిడిపి హాయంలో చంద్రబాబు ఇచ్చారు. ఆనాటి నుంచి ఎవి సుబ్బారెడ్డికి, అఖీల ప్రియకు అర్థిక సంబంధాలతో ఒకరిపై ఒకరు అరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం జరుగుతుంది. పార్టీకి నష్టం జరుగుతుందని అదిష్టానం చెప్పినప్పటికి ఏవరు పట్టించుకోకపోవడం విశేషం. ఎవి సుబ్బారెడ్డి గత ఏడాది క్రితం తనను హత్యచేయడానికి అఖీల ప్రియ సుపారి ఇచ్చిందని అధారాలతో తీవ్ర అరోపణలు చేశారు. ఈవిషయాన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు అనాడు తెలిపారు. నివురుగప్పినా నిప్పులా ఉన్న వీరిరువురు ఎప్పుడు ఒకరిపై ఒకరు దాడిచేసుకుంటారోనని ఆళ్లగడ్డలో ప్రజలు అందోళన చెందిన రోజులున్నాయి. వీరికి అస్తి తగాదాలు, ఆర్థికలావాదేవిలే కారణమని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎవి సుబ్బారెడ్డి కూతురు జస్వంతరెడ్డి మాట్లాడుతూ అఖీల ప్రియ మాకుటుంబంపై మొదటి నుంచి కక్ష కట్టిందని మేం పార్టీ కోసం ఎంత ఓపికగా ఉన్నా మాపై దాడిచేస్తుందని ఆరోపించారు. టిడిపి పార్టీకి ఇటువంటి వ్యక్తి అవసరమా పార్టీ అలోచించాలని ఆమె పార్టీకి విన్నపం చేశారు. నంద్యాల్లో గానీ, ఆళ్లగడ్డలో గానీ అఖీల ప్రియ పోటీచేసినా ఆమెపై నేను గానీ, నా తండ్రిగానీ పోటీచేసి ఆమె ఓటమికి కృషిచేస్తామని బహిరంగంగా సవాల్ విసరడం విశేషం.

**యువగళం పాదయాత్రలో టిడిపి వర్గీయుల ఘర్షణపై చంద్రబాబు, లోకేష్ ఆగ్రహం:**

నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె మెట్టవద్ద స్వాగతం పలికే విషయంలో అందరు ఏకమై స్వాగతం పలికారు. కొంతదూరం వచ్చే సరికి ఎవి సుబ్బారెడ్డి తనవర్గీయులతో స్వాగతం పలికేందుకు రాగ అఖీల ప్రియ వర్గీయుల మధ్య చిన్నపాటి ఘర్షణ వాతావరణం జరిగింది. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా ఈలలు, కేకలు, కొట్టుకోవడం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎవి సుబ్బారెడ్డికి చొక్కాచినిగి రక్తగాయాలుగా ఉండి పోలీసులు పక్కకు తీసుకెళ్లి అసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రికి వెళ్లిన పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, ఎన్‌ఎండి ఫరూక్ పరామర్శించారు. విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. లోకేష్, చంద్రబాబులు అగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా జరుగుతున్న యువగళం పాదయాత్రలో ఈసంఘటన జరగడంతో టిడిపి అంతర్మధనంలో పడిపోయింది. దీనికి రాజీమార్గంగా ఉన్నతస్థాయి వ్యక్తులు ప్రయత్నించినప్పటికి కుదరకపోవడం విశేషం. ఎవి సుబ్బారెడ్డి విలేకరుల సమావేశం ఉందని తెలిపినా గంటకే తిరిగి సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు విలేకరులకు సమాచారం అందించారు. దీంతో పైస్థాయిలో రాజీ ప్రయత్నాలు జరిగినట్లు తెలుస్తోంది. అయినప్పటికి అఖీల ప్రియకు టిడిపి అదిష్టానం షోకాజ్ నోటీసు జారీచేసింది. వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలని తెలిపింది. చంద్రబాబు టిడిపి నాయకులకు సూచనలు ఇస్తు ఈసందర్భంలో వైఎస్సార్సీ వ్యక్తులు యువగళం పాదయాత్రలో చేరి గందరగోళం సృష్టించి చెడ్డపేరు తెచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నాయకులు జాగ్రత్త వహించాలని సూచించారు.

## వారం - వర్జ్యం

**18-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక

చతుర్దశి రా.09-05; అశ్వని ఉ.07-14

వర్జ్యం సా.04-46 ల 06-21

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ప్రతికూలతలుంటాయి.

**వృషభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**మిథునం:** ఉన్నతాధికారం లభిస్తుంది. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊరట పొందుతారు.

**వృశ్చికం:** వాహన యోగం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృథా కాలక్షేపం చేస్తారు.

**కుంభం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఓర్పు అవసరం.

**మీనం:** శుభ వార్తలు వింటారు. చిరు వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

18-05Pg3exHMNWJQER:Layout 1 5/18/23 12:13 AM Page 1



# 'ఉత్తమ' విద్యార్థులకు నగదు, పురస్కారాలు

## సర్కారు పాఠశాలల్లోని టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఇవ్వనున్నట్లు మంత్రి బొత్స వెల్లడి

## నేటినుంచే ఉపాధ్యాయులు, జూ. లెక్చరర్లకు బదలీలు



**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన టెన్త్, ఇంటర్ విద్యార్థులకు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు ఇస్తామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. నేటి నుంచి ఉపాధ్యాయుల బదలీ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి మొదటి స్థానం కింద రూ.లక్ష, రెండవ స్దానం సాధించిన విద్యార్థికి రూ.75వేలు, 3వ స్థానం సాధించిన విద్యార్థికి రూ.50వేలు నగదు బహుమానంగా ఇస్తామన్నారు. ఈ నెల 31న నిర్వహించే రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధాన కార్యక్రమానికి సిఎం జగన్‌ను ముఖ్య అతిధిగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నెల 23 నుంచి నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఆ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో సత్కారం పొందేవారికి పతకం,ప్రతిభా ధ్రువీకరణ పత్రం అందిస్తామన్నారు.ఈ నెల27న జిల్లా కేంద్రాల్లో ఆ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తామన్నారు. జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు మొదటి స్దానానికి రూ.50వేలు,రెండవ స్దానం వచ్చిన వారికి రూ.30 వేలు, 3వ స్దానం వచ్చిన వారికి రూ.10వేలు నగదు బహుమానం అందిస్తామన్నారు.

ఆయా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులను సత్కరిస్తామన్నారు. సుమారు 2831 మందిని సత్కరిస్తామన్నారు.ఇప్పుడు అవార్డులు తీసుకునే విద్యార్దులను చూసి వచ్చే సంవత్సరంకూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆశిస్తున్నామన్నారు. ఇది ప్రోత్సహంతో కూడిన పోటీ అన్నారు. ఈ సమావేశానికిముందు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో మంత్రి బొత్స సత్యనారాయణ సమావేశమయ్యారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులపై వారితో చర్చించారు,ఉపాధ్యాయులు,జూనియర్ లెక్చరర్స్ బదిలీలపై సమీక్షించామని, గురువారం నుంచే ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా బదిలీలు చేపట్టనున్నట్లు మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు.675 ఎంఈవో-పోస్టులకు సంబంధించి గురువారమే జీవో జారీ చేయనున్నట్లు తెలిపారు.350 మంది గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు,9.269 మంది ఎస్జీటీలకు పదోన్నతులు కల్పిస్తామన్నారు.1,746 మంది పీజీ ఉపాధ్యాయుల పునర్విభజన ప్రక్రియను రేపటి నుంచే ప్రారంభించనున్నట్లు స్పష్టం చేసారు.తాజా విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.కోర్టులకు వెళ్లి ప్రక్రియను అడ్డుకోవద్దని ఉపాధ్యాయసంఘాలకు విజ్ఞప్తి చేసారు.



## అమరావతిలో పేదల ఇళ్ల స్థలాలకు 'సుప్రీం'

# గ్రీన్ సిగ్నల్

**విజయవాడ, మే17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి పరిధిలో పేదలకు సొంత ఇళ్లు నిర్మించుకునే అవకాశం ఇవ్వాలన్న సిఎం జగన్ ప్రభుత్వానికి భారత దేశ సర్వోన్నత న్యాయస్దానం (సుప్రీంకోర్టు) గ్రీన్ సిగ్నల్ బుధవారం ఇచ్చింది. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే హక్కు ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును ఇచ్చింది.అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆర్-5 జోన్ ఏర్పాటు చేసింది.ఈ జోన్ పరిధిలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు వీలుగా ఉత్తర్వులు జారీ చేసింది.దీనిపై అమరావతి ఉద్యమకారులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరింది. అయితే హైకోర్టు పిటిషనరు అభ్యంతరాలను తోసిపుచ్చింది. స్టేను నిరాకరించడంతో పాటు అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అనుమతినిచ్చింది. దాంతో అమరావతి ఉద్యమకారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు ఈ కేసును విచారించింది.ఈ సందర్భంగా ప్రమాణ పత్రంలో ఎపి ప్రభుత్వం అమరావతి ఆర్-5 జోన్‌లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వొచ్చునని ప్రకటించింది. ప్రభుత్వ నిర్ణయం మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే హక్కు ప్రభుత్వానికి ఉందని నేడు తీర్పును వెలువరించింది. జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్లపై విచారణ చేపట్టింది.ఆర్-5 జోన్‌లో ఇళ్ల పట్టాల పంపిణీపై సుదీర్ఘ వాదనలు జరిగాయి.

ఈ కేసులో సిఆర్‌డిఎ తరుపున న్యాయ వాది నిరంజన్‌రెడ్డి వాదనలు విన్పించారు.మాష్టర్ ప్లాన్‌లో ఎటువంటి మార్పులు లేవని, చట్ట ప్రకారమే ఇళ్ల పట్టాలు ఇస్తామని వివరించారు. తన తీర్పులో అమరావతిలో సుప్రీంకోర్టు చట్ట ప్రకారం ఐదు శాతం ఈడబ్ల్యూఎస్‌కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్పష్టం చేసింది.అయితే హైకోర్టు తుది ఉత్తర్వులకు లోబడే ఇళ్లపట్టాలపై హక్కులుంటాయని ధర్మాసనం స్పష్టం చేసింది.విచారణలో భాగంగా ప్రభుత్వ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు విన్పిస్తూ 34 వేల ఎకరాలలో 900 ఎకరాల మాత్రమే పేదలకు కేటాయించామని తెలిపారు. పది మంది రైతులు మాత్రమే ఇక్కడికి వచ్చారు. సిఆర్‌డిఎ చట్టంలోని సెక్షన్ 53.1డి ప్రకారం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందని అభిషేక్ సింఘ్వీ వాదనలో ధర్మాసనానికి వివరించారు.

## వెంకన్న దర్శనం, సేవా టిక్కెట్ల

# క్యాలెండర్ విడుదల

## నేటి నుంచి ఆన్‌లైన్‌లో బుకింగ్

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల్లోని గోవిందుని భక్తుల సౌలభ్యంకోసం తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, లక్కీడిప్, అంగప్రదక్షణ, వర్చువల్‌సేవ,ప్రత్యేక దర్శనాలు కోటా క్యాలండర్‌ను విడుదల చేసింది. ఇది వరకు టిటిడి జారీచేస్తున్న ఈ దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల కోసం భక్తులు ఎదురుచూసేవారు. అంతేగాక ఈ తేదీలు తెలియక తికమకపడి టిక్కెట్లు అందుకోని పరిస్థితి వచ్చేది. ఇకనుంచి టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు తేదీలు భక్తులకు అర్థమయ్యేలా క్యాలండర్ విడుదలైంది. ఆర్జిత సేవలకు సంబంధించి రానున్న ఆగస్టునెల కోటా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో గురువారం 18వతేదీ నుంచి 20వతేదీ వరకు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జితసేవల లక్కీడిప్ కోసం నమోదు చేసుకోవచ్చు. 20నుంచి 22వరకు డిప్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే రోజు వారీగా ఆగస్టునెలకు సంబంధించి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకారసేవా టిక్కెట్లు కోటను 21వతేదీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

**శ్రీవాణి బ్రేక్ ఆన్‌లైన్ కోటా:**

శ్రీవాణి ట్రస్ట్‌క్రింద విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి, వృద్ధులు, దివ్యాంగులు,అంగప్రదక్షిణ కోటాను 23న విడుదల చేస్తుంది. 300 రూపాయల ఎస్ఇడి టిక్కెట్లు కోటాను 25వతేదీ, తిరుమలకు వచ్చే భక్తులు ముందుగానే తమ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకునే సదూపాయం 26వతేదీ విడుదల చేస్తారు.

# ఆ 5 పంచాయితీలు మళ్లీ

# తెలంగాణలో కలపాలి



గవర్నర్ తమిళిసైకి వినతిపత్రాలు అందజేస్తున్న దృశ్యం

## తెలంగాణ గవర్నర్ తమిళిసైకి విన్నవించిన ప్రజలు

## విభజన సమయంలో అన్యాయం జరిగిందని ఆవేదన

**చింతూరు మే 17 ప్రభాతవార్త :** రాష్ట్ర విభజనలో పోలవరం పేరుతో ఖమ్మం జిల్లా నుండి విడిపోయిన ఏడుమండలాల ప్రజలకు విభజనశాపం నిత్యం వెంటాడుతూనే ఉంది. 2015, 2016ల్లో ఎటపాక మండలంలోని ఎటపాక, పిచుకలపాడు, పురుషోత్తంపట్నం, కన్నాయిగూడెం, గుండాల పంచాయితీలను తెలంగాణలో కలపాలనే డిమాండ్ తెరపైకి రావటం, నిరాహారదీక్షలు వంటి కార్యక్రమాలు చేపట్టినా కలక్రమేళ ఆ సమస్య చల్లారినట్టే కనిపించింది.కాని తాజాగా బుధవారం తెలంగాణ గవర్నర్ తమిళసై భద్రాచలం పట్టణంలో గిరిజనులతో ముఖముఖి కార్యక్రమం నిర్వహించారు.దాంతో తమ సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకొని వెళ్లాలన్న సంకల్పంతో కొందరు ఆదివాసిలు వీలీన మండలాల నుంచి ఆ కార్యక్రమానికి హాజరై విభజనతో తమకు జరిగిన అన్యాయాన్ని అక్కడి వేధికపై వివరించటంతో పాటు గవర్నర్‌కు 5పంచాయితీలతో పాటు ఎటపాక మండలాన్ని తెలంగాణాలో కలిపాలని డిమాండ్ చేశారు.పోలవరం ముంపు పేరుతో ఎపిలో కలిపి,ఖమ్మం జిల్లా నుండి విడదీసి తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు మండలాలను కలిపారు.దాంతో కాకినాడ జిల్లా కేంద్రంతో అనేక అవస్థలు పడటంతో పాటు అనేక సందర్భాల్లో రాష్ట్ర విభజన తెచ్చిన తంటా ఇక్కడి ప్రజలను నేటికి పట్టిపీడిస్తూనే ఉంది.ఇప్పుడు పాకేజిలకు మంగళం పాడటం కోసం ముంపు లేదు,కాంటూరు పాయింట్స్ పేరుతో ముంపు బాధిత గ్రామాల్లో ప్రశాంతత లేకుండా చేశారు.తూర్పుగోదావరి జిల్లా అంటెనే, ఖమ్మం జిల్లా నుండి విడిపోయిన ప్రజలు పెనం మీద అట్టులా కాగిపోతుంటె , మళ్లీ జిల్లాల విభజ పేరుతో విలీన మండలాలను పాడేరు జిల్లాలో కలపటంతో ఇక్కడి ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పోయిలో పడ్డట్టు ఉంది.పాలకుల స్వార్ద ప్రయోజనాల కోసం ఇక్కడి ప్రజలను నట్టేటా పొలవరంలో ముంచటం కోసం పాలకులు ఆడుతున్న నాటకంలో ఇక్కడి ప్రజలు పావులుగా మారారు. పోలవరం పేరుతో సాగదీస్తున్నారు తప్ప ఇది చివరి అంకానికి ఎప్పటికి చేరుతుందో అర్థం కాని పరిస్దితి. గత ఏడాది గోదావరి,శబరి నదులకు వచ్చిన వరద, వేల కుటుంబాలను నిరాశ్రయులను చేసింది. గత ఏడాది వరదలను దృష్టిలో పెట్టుకొని ముంపు గ్రామాల్లో ప్రస్తుతానికి సర్వేలు కొనసాగుతున్నాయి.అవి పూర్తి అయ్యేది ఎప్పుడు,ఆర్ అండ్ ఆర్ ఇచ్చేది ఎప్పుడే అనే ప్రశ్న మాత్రం ఇక్కడి ప్రజలను పట్టి పీడిస్తుంది. ముంపు ప్రాంతాల ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయటానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేసి ఇక్కడి ప్రజలను పావులుగా మార్చకుండా వీరి జీవితాల్లో వెలుగులు నింపటానికి కృషి చేయాలని కోరుకుంటూ చింతూరు నుంచి ప్రభాతవార్త ఈ కథనం.



# ధార్మిక విలువల పెంపుకోసమే పారాయణాలు

## అయోధ్యకాండ పారాయణం ప్రారంభంలో కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుమల, మే 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల పారాయణం వల్ల సమాజంలో ధార్మిక విలువలు పెంపొందుతాయని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి ఉద్ఘాటించారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టడంలో ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కృషిని అభినందిస్తున్నానన్నారు. ఇతిహాసాలు మానవజాతి ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడానికి శాశ్వత మార్గదర్శకాలన్నారు. కోవిడ్ మహమ్మారి నుంచి మానవాళిని రక్షించాలని కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ పారాయణ యజ్ఞాన్ని ప్రారంభించి మూడు సంవత్సరాలుగా టిటిడి విజయవంతంగా నిర్వహిస్తోందని కొనియాడారు. బుధవారం ఉదయం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై అయోధ్యకాండ పారాయణం మొదలైంది. తొలిరోజు ఈ పారాయణాన్ని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి స్వామితో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయేంద్రసరస్వతి స్వామి అనుగ్రహభాషణం చేస్తూ పారాయణాల ద్వారా ఇతిహాసాల సారాన్ని ప్రపంచానికి అందించాలని ఇఒ ధర్మారెడ్డి చేస్తున్న కృషిని స్వామి అభినందించారు. రామాయణంలోని పాత్రలు ఆదర్శంగా నిలుస్తాయని, తండ్రి ప్రేమకు చిహ్నంగా దశరథుడు,శ్రీరాముడు తండ్రి మాటను శిరసావహించే కుమారుడిగా, సీత బాధ్యతాయుతమైన భార్యగా,లక్ష్మణుడు భరతులు సోదరప్రేమకు ప్రతీకగా, హనుమంతుడిని గొప్ప సేవకునిగా అభివర్ణించారు. రామయణ మహాభారతాలు అనేక యుగాల తరువాతకూడా అజరామరంగా ఉండటానికి ఇదే కారణమన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ సుందరకాండ, బాలకాండను విజయవంతంగా పూర్తిచేసిన తరువాత 4వేలకు పైగా శ్లోకాలు ఉన్న అయోధ్య కాండను ప్రారంభించామన్నారు. ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి,జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కుప్పా విశ్వనాధశర్మ, ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని తదితరులు అయోధ్యకాండ ప్రాముఖ్యతను వివరించారు.

పారాయణం ప్రారంభానికి ముందు టిటిడి ఆస్థాన విద్వాంసుడు డాక్టర్ గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ బృందం 'శరణుశరణు నీకు..జగదేక వందిత' అన్నమాచార్య సంకీర్తనను రాగయుక్తంగా ఆలపించారు. ధర్మగిరికి చెందిన ప్రఖ్యాత పండితుడు రామానుజాచార్యులు ప్రతి శ్లోకం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తారు. అనంత వేణుగోపాల్ శ్లోకపారాయణం చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం ప్రతిరోజూ ఉదయం 7గంటల నుండి 8గంటల మధ్య ఎస్వీబిసి ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షప్రసారం చేస్తుంది.

## వడిబాలుతో ఆరంభమై విశ్వరూపం

# ప్రతిమ చెంపనరుకుడు ఘట్టంతో ముగింపు

**తిరుపతి,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పుణ్యక్షేత్రంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో వారంరోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన గంగమ్మజాతర బుధవారం వేకువజామున ఆలయం ఆవరణలో విశ్వరూపం దర్శనం,అమ్మవారి చెంపనరుకుడు ఘట్టంతో ముగిసింది. వారంరోజులపాటు ఎంతోమంది ప్రముఖులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, తిరుపతి నగరవాసులు సారెలు సమర్పించి గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. అందరి సమిష్టికృషితో గంగజాతర ఇంత గొప్పవిజయాన్ని సాధించింది. తాతయ్యగుంట గంగమ్మ జాతరకు తొలిఘట్టంగా గత మంగళవారం ఉదయం ఆలయంలోని విశ్వరూపస్థానికి విశేష అభిషేకంతో మొదలై చెంపనరుకుడు ఘట్టంతో ముగిసింది.

# ప్రసన్న వరదరాజస్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం



ప్రసన్న వరదరాజస్వామి గర్భాలయ పనులకు శ్రీకారం చుడుతున్న దృశ్యం

## గర్భాలయ నిర్మాణానికి పూజలు

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం శిధిలం కావటంతో రూ.6 కోట్లతో కొత్త ఆలయం నిర్మించుటకు నిర్ణయించారు.ఈ నేపథ్యంలో మొదట రూ.4కోట్లతో నిర్మిస్తున్నట్లు ప్రకటించినప్పటికి సకల సదుపాయాలతో నిర్మించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పరిశీలించి సూచనలు చేసారు. దాంతో రూ.6కోట్లతో నిర్మించుటకు దేవస్థానం చర్యలు తీసుకుంది, ఈ పనులను ఊరందూరుకు చెందిన విజయభాస్కర్‌కు అప్పగించారు.

**పురాతన ఆలయం: చరిత్ర ఘనం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయం స్థానంలో పూర్వం భక్తకన్నప్ప గుడి ఉన్నట్లు పూర్వీకులు చెబుతున్నారు. అయితే ఈ ప్రాంతాన్ని పాలించిన రాజులు వైష్ణవ భక్తులు, నగరి వీధిలో వారి సంస్థానాలు ఉండేవి. రాణులు భక్త పరాయణులు. వారు తమ ఇష్టదైవమైన శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకొనుటకు పూజలు జరిపించుకొనుటకు వీలుగా ఇక్కడి భక్తకన్నప్ప విగ్రహాన్ని ప్రస్తుతం బిక్షాల గాలిగోపురం సమీపంలోని పూల దుకాణాల వద్ద ప్రతిష్టించి ప్రస్తుతం ఆలయం నిర్మిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం వద్ద వరదరాజస్వామిని ప్రతిష్టించి పూజలు జరిపేవారు.1988 వరకు ఇక్కడ ప్రసన్న వరదరాజస్వామి ఆలయం టిటిడి నిర్వహణలో ఉండేది. 1988లో శాసనసభ్యుడు,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా మార్చారు.

అంతటి ఘన చరిత్ర కల్గిన ప్రసన్నవరదరాజస్వామి ఆలయానికి ప్రత్యేకంగా నిర్వ హణ మండలిని నియమించారు.అయితే ఈ ఆలయం పురాతనమైనది. నిర్మాణం అలనా పాలనా లేకుండా శిథిలమైంది. దాంతో ప్రస్తుత చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో పునర్నిర్మాణానికి నిర్ణయించారు. ఈ మేరకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు.



# పారిశుధ్య నిర్వహణపై అవగాహన

## ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధం మరింత కఠినం

## సీనియర్ అధికారులతో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై,కాలినడక మార్గాల్లో దుకాణాదారులకు పారిశుధ్యం నిర్వహణపై అవగాహన కల్పించాలని, ట్యాక్సీ, ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు వచ్చే యాత్రికులకు ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధంపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రూపొందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులకు ఆదేశించారు.

ఇందుకు పోలీస్, ఆర్టీసి అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. తిరుమలతోబాటు ఘాట్‌రోడ్లు, నడకదారుల్లో ప్లాస్టిక్ ఉత్పత్తులను వాడకుండా భక్తులకు మరింతగా అవగాహన కల్పించేందుకు చూడాలన్నారు. విరివిగా చెత్త బుట్టలు ఏర్పాటు చేసి వ్యర్థపదార్థాలను అందులోనే వేసేలా అవగాహన కల్పించాలన్నారు. తిరుమలను ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చేందుకు నిర్వహించిన 'శుద్ధ తిరుమల సుందరతిరుమల' కార్యక్రమాన్ని టిటిడి అధికారులు, ఉద్యోగులు, ఇతర విభాగాల ఉద్యోగులు, సిబ్బంది విజయవంతం చేయడంపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అభినందించారు. బుధవారం పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి సీనియర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ రాబోయేరోజుల్లో 'శుద్ధ తిరుమల సుందరతిరుమల' కార్యక్రమానికి ప్రభుత్వ విభాగాల్లో పనిచేసేవారు, ఇతరులు స్వచ్ఛందంగా కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి ముందుకు వస్తే వారిసేవలు వినియోగించుకోవాలని సూచించారు.

పద్మావతిచిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం, స్విమ్స్, బర్డ్, చిన్నపిల్లల గుండె శస్త్ర చికిత్సల ఆస్పత్రులలో రోగులు, సిబ్బంది, వైద్యులకు సౌకర్యవంతంగా కెఫ్తేరియా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేద విశ్వవిద్యాలయంలో కొత్తగా ధ్యానమందిరం నిర్మించి అక్కడ యోగ, క్రియ శిక్షణ ఏర్పాటుచేయాలన్నారు. మ్యాన్‌స్క్రిప్ట్ ప్రాజెక్టుకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలన్నారు.

తిరుమల అడవుల్లో అకేషియా చెట్లతొలగింపుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, న్యాయాధికారి జస్టిస్ వీరరాజు, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, చీఫ్ ఆడిట్ అధికారి శేషశైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అగ్రహారం గంగమ్మ జాతర



వేపాకు చీర ధరించి వేయి కళ్లదుత్తతో మొక్కుతీర్చుకునేందుకు వెళ్తున్న భక్తులు.

## మొక్కులు తీర్చుకున్న భక్తులు

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోనూ, పరిసరాల్లోని గ్రామాల్లో వేసవి కాలంలో జాతరలు, కొలుపులు, పొంగళ్లు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ జాతరతో పాటు శ్రీకాళహస్తిలోని బిపి అగ్రహారంలో జాతరను భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి అగ్రహారంలో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. రెండేళ్ల పాటు కరోనా కట్టడితో అగ్రహారం జాతర మొక్కుబడిగా నిర్వహించారు.ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో జాతరను నిర్వహించారు. సుమారు మూడు కిలో మీటర్ల వరకు విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు.

**ఎటు చూసినా విద్యుత్ దీపాల దేవుళ్లు:**

శ్రీకాళహస్తిలోని అగ్రహారంలో జరిగే జాతరకు నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేసారు. అగ్రహారంలోని అమ్మవారి గుడి నుంచి ప్రాజెక్టు వీధి, పానగల్‌లోని సీడ్స్ కార్పొరేషన్ వరకు విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కూడలి వద్ద భారీ ఎత్తున విద్యుత్ దీపాల అమ్మవార్లను ఏర్పాటు చేసి అకట్టుకున్నారు.

**రెండేళ్ల తరువాత..**

శ్రీకాళహస్తి పట్టణంలో అంతర్భాగమైన బిపి అగ్రహారంలో బుధవారం జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. సమీపంలోని ఎ.ఎం పుత్తూరు, అరకొత్తురు, దొమ్మర మిట్టల్లో ఘనంగా జాతరలను నిర్వహించారు. దొమ్మర మిట్టలో కొన్ని సంవత్సరాలుగా జాతర నిర్వహించలేదు. కాగా ఎఎం పుత్తూరులో రెండు సంవత్సరాలుగా జాతరను కోవిడ్ నిబంధనలతో ఏకాంతంగా నిర్వహించారు. ఈ ఏడాది అంగరంగవైభవంగా నిర్వహించారు.

**బిపి అగ్రవారంలో సంబరాలు:**

బిపి అగ్రహారంలో బుధవారంజాతర సందర్బంగా సంబరాలు చోటు చేసుకున్నాయి. రాత్రి అమ్మవారిని చక్కగా ముస్తాబు చేసి సప్పరంలో ప్రతిష్టించి ముసుగు తొలగించారు.బలి ఇచ్చి గ్రామోత్సవాన్ని నిర్వహించారు.జాతర సందర్బంగా పానగల్‌లోని పొన్నాలమ్మ గుడి వరకు విద్యుత్ దీపాల శోభతో ముస్తాబు చేసారు.గంగమ్మ జాతర సందర్బంగా విద్యుత్ దీపాల అమ్మవార్లను దించారు. మేళ తాళాలతో, పంబజొళ్ల మోతతో తప్పెట్ల దరువుతో మందుబాబులు నాట్యాలు చేస్తుండగా అమ్మవారి గ్రామోత్సవం శ్రీరామనగర్ కాలనీ, బాలాజి కాలనీల మీదుగా గ్రామోత్సవం సాగింది.ఉదయం బిపిఅగ్రహారంలోని నడివీధిలో అమ్మవారిని స్థావరం వద్ద ప్రతిష్టించారు. అక్కడ ఉదయం నుంచి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కొందరువేపాకు చీరలను ధరించి అమ్మవారికి వేయి కళ్ళ దుత్తలతో ముక్కులు తీర్చుకున్నారు. ఇక అగ్రహారంలోని గంగమ్మ ఆలయం, ప్రాజెక్టు వీధిలోని గంగమ్మ చెట్టు వద్ద భారీ ఎత్తున జనం పూజలు నిర్వహించారు.

**విచ్చల విడిగా జంతు బలులు, మాంసం దుకాణాలు:**

జాతర సందదర్బంగా అగ్రహారం, ప్రాజెక్టు వీధుల్లో మాంసం దుకాణాలు విచ్చల విడిగా వెలిసినాయి. ఇక జంతు బలులు సాధారణంగా జరిగాయి. రోడ్లన్ని రక్త సిక్తమయ్యాయి. రెండేళ్లుగా జాతరను చూడని జనం ఈ ఏడాది జనంతో నిర్వహించటంతో సంబరాలు మిన్ను ముట్టాయి. జాతర కమిటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందే కట్టడి చేసారు.ఇక డివైయస్‌పి బీమారావు సారధ్యంలో సిఐ అంజూయాదవ్ సూచనలతో, ఎస్ఐ తిమప్పలు బందోబస్తు నిర్వహించారు.

18-5Pg4 :Layout 1 5/18/23 12:15 AM Page 1




విధిని, వాస్తవాన్ని మరచి దారి తప్పితే అధోగతి తప్పదు.

-ట్రయాన్ ఎడ్వర్డ్

# జల దోపిడీని అడ్డుకోవాలి!

ప్రజావసరాలు పట్టించుకోకుండా ప్రజలకు దూరమైన ఏవ్యవస్థ కానీ, నాయకులు కానీ పతనానికి దగ్గరవుతున్నట్లే. అందులో మరో వాదనకు తావులేదు. చరిత్ర చెప్పిన సత్యమిది. సాగునీటి విషయంలో గతంలో పాలకులు చేసిన విన్యాసాలు, వ్యవహరించినతీరు, ఆవేదనే కాదు జుగుప్సాకరంగా ఉంది. తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు ఇప్పటికే భారీనష్టం జరిగిందనే చెప్పొచ్చు. ఇంకా జరుగుతూనే ఉంది. దీనిని నివారించడం అలావుంచి, కేవలం రాజకీయ లబ్ధికోసం ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలు, వేస్తున్న ఎత్తుగడలు, తీసుకుంటున్న చర్యలు రాష్ట్రాలు, ప్రాంతాలు, జిల్లాలమధ్య కూడా జలయుద్ధాలు తెచ్చిపెట్టే ప్రమాదం కన్పిస్తున్నది. ఈ పరిస్థితే దాపురిస్తే ఎంతటి మారణహోమం జరుగుతుందో, శాంతిభద్రతలు ఎంతగా దిగజారిపోతాయో ఊహకందదు. తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత అనేక సమస్యలతోపాటు నీటి వాటా నిర్ణయించడంలో కేంద్రపెద్దలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న జాప్యం తీవ్ర అభ్యంతరకరం. గోదావరి, కృష్ణా నీటి విభజన విషయంలో తొమ్మిదేళ్లు కావస్తున్నా ఇప్పటికీ నిర్ణయాలు తీసుకోకపోవడం కూడా దురదృష్టకరం. రెండు రాష్టాల మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈపరిస్థితి ఇలావుంటే ఎగువనున్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ఇష్టానుసారంగా నీటికి అడ్డంగా అక్రమ ఆనకట్టలు నిర్మించి నీటిని తరలించుకుపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. తాజాగా కర్ణాటక అప్పర్ భద్రపై నిర్మిస్తున్న ఆనకట్టవల్ల రాయల సీమ ప్రాంతానికి ముఖ్యంగా అనంతపురం జిల్లాకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తమవుతున్నది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందాం. ప్రపంచమంతా ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిపోయిందని, ఎక్కడ ఏ మూలన ఏం జరిగినా క్షణాల్లో తెలుసుకోగల సాంకేతిక సామర్థ్యం సంపాదించుకున్నామని చెప్పుకుంటున్నాం. కానీ పొరుగు రాష్ట్రాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నాం. శతాబ్దాల తరబడి తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్న నీటి వనరులకు అడ్డుకట్ట వేస్తున్నారనే వార్తలు వాస్తవాలో కాదో ప్రభుత్వం చెప్పలేకపోవడం విడ్డూరంగా ఉంది. గతంలో ఒప్పందాలకు విరుద్ధంగా ఎవరు ఎక్కడ ఏ రూపంలో అడ్డుకుంటున్నారో తెలుసుకోలేకపోవడం ఆనాటి పాలకుల చేతకాని తనానికి, అసమర్థతకు లేక ఈ రెండింటిని మించి రాజకీయపరమార్థం ఏమైన ఉందనుకోవాలనో బోధపడడం లేదు. ఇప్పటికీ ఇలాంటి ఆన కట్టల నిర్మాణం జరుగుతున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అవి మూడోకంటికి తెలియకుండా రాత్రికి రాత్రి నిర్మాణం అయ్యేవికాదు. దాచిపెట్టడానికి అసలే వీలయ్యేవి కావు. నెలలతరబడి, సంవత్సరాల తరబడి వందలాది, వేలాది కూలీలు శ్రమించి నిర్మించే ప్రాజెక్టు, ఆనకట్టల గూర్చి పాలకులకు తెలువడం లేదంటే ఏమనుకోవాలి?వాస్తవంగా చూస్తే అటు గోదావరిలో కానీ కృష్ణాలో కానీ అపారమైన జల సంపద ఉంది. ఏయే ప్రాంతాల్లో ఎంత నీరుఉంది? ఎలా ఉపయోగించుకోవాలి?అనే విషయంలో స్పష్టమైన జలఒడంబడికలున్నాయి.వాటిని పాటించకుండా ఎగువనున్న రాష్ట్రాలు ఇష్టానుసారంగా ఆనకట్టలు కట్టాయి, కడుతున్నాయి. ఇప్పుడే కాదు గతంలో గోదావరి నదిపై శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గర్భంలో నిర్మించిన బాబ్లీప్రాజెక్టు చూడడానికి కూడా ఆనాటి తెలుగుదేశం నాయకులు చేసిన ప్రయత్నం అప్పటి మహారాష్ట్ర పాలకులు పోలీసులను పెట్టి అడ్డుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చే చీమను కూడా అక్కడికి వెళ్లనీయమన్నట్లు వ్యవహరించారు.ఆ ప్రాజెక్టును పూర్తి చేశారు.చిన్న చిన్న ప్రాజెక్టులు అని చెప్తున్నా లిఫ్టులద్వారా ఎప్పటికప్పుడు కావల్సినంత నీరు తరలించుకుపోయే అవకాశాలున్నాయి. మహారాష్ట్ర,కర్ణాటక ప్రభుత్వాలు ఎక్కడవీలైతే అక్కడ సాధ్యమైనంత నీటిని ఆపుకునేందుకు ఎప్పటికప్పుడు అడుగులు వేస్తూనే ఉన్నాయి. కర్ణాటక ప్రభుత్వం ఎలాంటి ఆడంబరాలు లేకుండా నిశ్శబ్దంగా గతంలో ఆల్మట్టి ఎత్తు పెంచుకున్నది. ఫలితంగా దాదాపు 170ఏళ్ల చరిత్రలో కృష్ణా, డెల్టాలోని చివరి భూముల రైతులు సాగునీటికోసమేకాదు తాగునీటికోసం అల్లాడే పరిస్థితులు ఏర్పడ్డాయి.ఆ ప్రాంతపు రైతుల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నాం అయింది.భూములను తెగనమ్ముకొని కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాంతానికి వలసపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆనాడు అధికారంలో ఉన్న నేతలు సమర్థవంతంగా వ్యవహరించి ఉంటే తగిన ఆధారాలు సేకరించి ఢిల్లీపెద్దలకు వివరించి ట్రిబ్యునళ్లు, న్యాయస్థానాల ముందు ఉంచగలిగితే ఈ పరిస్థితులు దాపురించే వికావు.వాస్తవంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నదీజలాల పంపకంపై ఎన్నో ట్రిబ్యునళ్లను, కమిటీలను నియమించారు. మరెంతో అధ్యయనం జరిగింది. వాటి సూచనల మేరకే రాష్ట్రాలమధ్య ఒప్పందాలు కుదిరాయి. అప్పుడప్పుడు వివాదాలు ఉత్పన్నమైనప్పుడు అత్యున్నత న్యాయస్థానం విస్పష్టమైన తీర్పులు ఇస్తున్నది.కేవలం రాజకీయ అవసరాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టారనే ఆరోపణలతో జరిగిన సంఘటనలే బలం చేకూరుస్తున్నాయి.జరిగిందేదో జరిగిపోయింది. ఇకముందైనా ఎగువ రాష్ట్రాల వారు ఇష్టానుసారంగా ఆనకట్టలు కట్టి నీటిని అడ్డుకోకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉంది. మీటింగులతోనో, పత్రికా ప్రకటనలతో సరిపెట్టుకోకుండా మనకు నీటిని అందించే నదులపై ఎగువ రాష్ట్రాలు ఎక్కడెక్కడ ఏయే ప్రాజెక్టులు కడుతు న్నారు,మరెక్కడ భారీపంపుల ద్వారాఎత్తిపోతల పథకాలు చేపడుతున్నారో ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి అటు కేంద్రం ముందు, ఇటు న్యాయస్థానాల ముందు తిరుగులేని ఆధారాలతో రుజువు చేసి నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రచయిత మేధావిలా ఆలోచించాలి కానీ, సగటు మనిషికి అర్థమయ్యేంత సులువుగా రాయాలి.



అరిస్టాటిల్

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి. పాలకుల కీర్తి కన్నా సామాన్యుల సంతోషం మిన్న.



విలియం హెన్రీ హ్యారిసన్

## ప్రజావాక్కు



### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి.వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకుగేట్లు, షట్టర్లు,లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలో ఉన్నాయి. వర్షాకాలం ముందుగానే మరమ్మతు, నిర్వహణ పనులు మొదలు పెట్టాల్సి ఉన్నా పాలకుల్లో చలనం లేదు. ఇలా అయితే రైతులు తీవ్రంగా నష్టపోతారు!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి!

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి,ప్రజలసౌలభ్యం కోసం రాష్ట్రలోకాయుక్త కర్నూల్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 18 నెలలు గడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కూడాలేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటుచేయడం లేదు.అలాగే లోకాయుక్త కార్యాలయాల్లోదాదాపు70పోస్టులు భర్తీచేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.రాష్ట్ర రాజధాని విషయం వివాదాస్పదం చేసి, మరల సుప్రీంకోర్టును త్వరగా పరిష్కరించాలని కోరిన రాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త కార్యాలయం నిర్వహణ గాలికి వదిలేసింది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### అప్పుల వివాదాలు

ప్రతి గ్రామంలో అప్పులవివాదాలు పోలీసు స్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉన్నాయి.ఆపద సమయంలో తీసుకొని బాండ్ పేపర్ రాసుకొని డబ్బులుఅడిగితే వివాదాలు జరుగుతున్నాయి. తగిన సమయంలో వడ్డీ అసలు ఇచ్చే విధంగా పోలీసు స్టేషన్‌ల్లోనే వివాదాలను ఎస్ఐసమక్షంలో పరిష్కరించాలి. కోర్టుల చుట్టూ తిరగడం వలన సమయం వృధా అవుతుంది. వృధా ఖర్చులు,రోజంతా పనులు పోతున్నాయి. కాలయాపన జరుగుతుంది.

-రాపాక రవీందర్, జనగాం

### ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీవిపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్లు, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ ఉన్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలులేకపోవడం వల్లవారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడిఅనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నకిలీ వైద్యుల ఆటలు సాగవు

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్యకమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారిపేరు,తండ్రి పేరు, వైద్యునిగా నమోదుతేదీ, వైద్యవిద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యు వల్ చేసుకోవాలని,అంతేకాక ఈవెబ్‌సైట్‌ని ప్రతీఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీచేయడం హర్షణీయం. ఇది దేశ ప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీవైద్యులను,నకిలీ ఆస్పత్రులను గుర్తించడం సులభతరం అవుతుంది. ప్రజలకు మరిన్ని నాణ్యమైన వైద్యసేవలు లభ్యమవుతాయి.

-డి.జె.మోహానరావు, శ్రీకాకుళంజిల్లా

### అప్పుఇచ్చిన వారికి అదే చెప్పారా?

అప్పులు తీసుకొచ్చి ప్రజలకే ఇస్తున్నాంఅని మంత్రి బొత్స సత్యనారాయణ సెలవిచ్చారు.మరి ఆ అప్పు ఇచ్చిన వారికి అదే విషయం చెప్పారా? అప్పు ఎంత తెచ్చారు? ఎందుకు తెచ్చారు? ఆ డబ్బే ప్రజలకు ఇస్తే ఎంత తెచ్చారు? ఎంత ఇచ్చారు వివరాలుచెప్పాలి.అంతిమంగా రుణభారం మోయవలసింది ప్రజలేకదా! పదిలక్షల కోట్లు అప్పు తీసుకువచ్చి, లక్ష కోట్లు పంచి మిగిలిన తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు బొక్కేరా? అభివృద్ధి లేకుండా రుణం ఎలా తీరుస్తారుచెప్పాలి.రుణాలు ఇచ్చిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రుణ వినియోగంపై విచారణ జరపాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న జనం!

**ప్రజలు వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సి ఉంది. కార్మికులు, కర్షకులు, కూలీలు తదితర పేద, మధ్యతరగతి ప్రజలు వారి జీవనోపాధి కోసం ఏ కాలంలో నైనా బతుకుతెరువుకై వ్యవసాయ పనులకు, ప్రభుత్వం వారి ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లక తప్పదు. కానీ వారి పనివేళల్లో వేసవి మండే ఎండల తీవ్రత దృష్ట్యా మిట్టమధ్యాహ్నం వేళలో పనులను ఆపివేయాలి. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంతవరకు ఉదయం 11 గంటలలోపు, సాయం త్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లేలా పనులను చక్క బెట్టుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణప్రమాదం సంభవి స్తుంది. నిపుణుల హెచ్చరికల దృష్ట్యా వేసవిలోని మండే ఎండల్లో తగు జాగ్రత్తలు, భద్రత పాటించకపోతే వడదెబ్బ బారినపడి అనారోగ్యాల పాలు కావలసి వస్తుంది. సమస్య తీవ్రమైతే ప్రాణనష్టం కూడా జరుగుతుంది.**



మేకిరి దామోదర్

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు కాలాలకు అతీత పరిస్థితులను చూస్తున్నాం, అనుభవిస్తున్నాం. వేసవి రాకముందే ఉష్ణోగ్రతలు పెరిగిపోయి ఉక్కపోత, అకాల వర్షాలు, శీతాకాలంలో రాత్రిపూట వేడి, ఇలాంటి వాటి అన్నింటికీ వాతావరణ మార్పులే ప్రధాన కారణం. ఈ పరిస్థితులే దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయి. 2023లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగానే ప్రభుత్వాలను హెచ్చరించారు. వాటితో పోరాడేలా అధిక వేడి కార్యాచరణ ప్రణాళికలు, అవగాహన, రక్షణ చర్యలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ పరస్పర విరుద్ధ వాతావరణాలే ఈ ఎల్‌నినో, లానినా. ఇవి రెండు స్పానిష్ పేర్లు. భూమధ్యరేఖ వెంబడి పసిఫిక్ మహాసముద్రం ఉపరితలంపై అసాధారణ వేడి లేదా చల్లదనం లాంటివినమోదవుతుంటాయి. దీన్నే సదరన్ అసిలేషన్ సిస్టమ్ అంటారు. దీని వలన ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలను, వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయి. ఎల్‌నినో అయితే విపరీతమైన వేడి తక్కువ వర్షపాతం, లానినాలో వర్షాలు విపరీతంగా ఉంటాయి. ఈ రెండు పరిణామాలు ప్రతి నాలుగైదు ఏళ్లకు భ్రమణంలో ఈ రెండు పరిణామాలు ఒకదాని తర్వాత ఒకటి సంభవిస్తాయి. మనదేశంలో 90 శాతం భూభాగం వేడి గాలులకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు.ఆ పరిణామాల ప్రభావం మేరకు ఉదయం నుంచే ఎండ భగభగ మండిపోతుంది. మనదేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉంటున్నాయి. అందులో 1990-2020 మధ్యకాలంలో వడగాల్పుల వల్ల దేశంలో 25,983 మంది మరణించినట్లు ప్రభుత్వ గణాంకాలే చెప్తున్నాయి. 2050 నాటికి దేశంలోని 24 నగరాల్లో వేసవి ఉష్ణోగ్రతల సగటు 35 డిగ్రీలకు మించిపోనుందని ఓ అంచనా తెలుపుతుంది. ప్రపంచంలో అధిక వేడి ఉంటున్న దేశాల్లో భారత్ ఒకటి కావడం ప్రమాద సంకేతమని అంటున్నారు. అలాగే ప్రకృతి విపత్తుల పరంగా రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా ప్రాణాలు తీస్తున్నాయి. 2015 నుంచి 2017 వరకు 973 మరణాలు సంభవించాయి. భానుడి భగభగలతో రాష్ట్రంలో గత మూడు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఈ వడదెబ్బకు ముగ్గురు మరణించారు. ఈసారి వడగాలులు తీవ్రత పెరగనుందని అందుకు తగ్గట్టుగా కేంద్ర,రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు రాబోయే నీటి ఎద్దడిని తట్టుకునేలా వేసవి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. వేసవిలో వచ్చే ప్రధాన సమస్యలు వడదెబ్బ, నీటి ఎద్దడి, మండుతున్న నిత్యవసర సరుకుల ధరలు వెరిసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పై సమస్యలపై సరైన నివారణ చర్యలు చేపట్టలేకపోతే తీవ్రమైన ప్రమాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పిల్లలు, వృద్ధులు, మధ్య వయసుల వారు అందరూ కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు



వెళ్లాల్సి ఉంది. రాజకీయ పార్టీలు పాలక ప్రతిపక్షాలు బురద రాజకీయాలు మాని వేసవిలో జనం బాధలు నివారణకు శాశ్వత పరిష్కారాలు చేపట్టాలి. నేడు వేసవి ఉష్ణోగ్రతలు ఏకంగా గత చరిత్రను తిరగరాసి రికార్డులు సృష్టిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా మనదేశంలో ఎక్కువ ప్రాణాలు హరిస్తున్న ప్రకృతి విపత్తుల్లో వేసవిలో అగ్నిప్రమాదాలు, పిడుగులు, సంభవిస్తున్నాయి. ప్రజలు నిత్యావసరాలు, చదువులు, పర్యాటక ప్రయాణాలు, పెళ్లిళ్ల లాంటివి ఎన్నోకార్యాల కోసం బయటకు తిరగాల్సి ఉంటుంది. కావున ప్రజలు వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సి ఉంది. కార్మికులు, కర్షకులు, కూలీలు తదితర పేద, మధ్యతరగతి ప్రజలు వారి జీవనోపాధి కోసం ఏ కాలంలో నైనా బతుకుతెరువుకై వ్యవసాయ పనులకు, ప్రభుత్వం వారి ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లక తప్పదు. కానీ వారి పని వేళల్లో వేసవి మండే ఎండల తీవ్రత దృష్ట్యా మిట్టమధ్యాహ్నం వేళలో పనులను ఆపివేయాలి. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంతవరకు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లేలా పనులను చక్క బెట్టుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణప్రమాదం సంభవిస్తుంది. నిపుణుల హెచ్చరికల దృష్ట్యా వేసవిలోని మండే ఎండల్లో తగు జాగ్రత్తలు, భద్రత పాటించకపోతే వడదెబ్బ బారినపడి అనారోగ్యాల పాలు కావలసి వస్తుంది. సమస్య తీవ్రమైతే ప్రాణనష్టం కూడా జరుగుతుంది. కావున 'చేతులు కాలాక ఆకులు పట్టుకునే' కంటే వేసవికాలంలో పిల్లలు, వృద్ధులు, మధ్యవయస్కులు అనే తేడా లేకుండా వడదెబ్బ నిశ్శబ్ధంగా కబళించి వేస్తుంది.అందుకే ఎండ తగలకుండా ఉండే ప్రయత్నాలు చేయాలి. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలి. వేసవిలో మన ఆరోగ్యం మన చేతుల్లోనే రక్షిత మంచినీరు తాగుతుండాలి. మజ్జిగ, నిమ్మకాయ రసం, పండ్ల రసాలు, కొబ్బరినీరు, తీసుకోవడం చాలా మంచిది. ఆహారం మితంగా తీసుకోవాలి. ఈకాలంలో దొరికే సొర, దోస, పుచ్చకాయ లాంటి నీరు అధికంగా ఉండే ఆకు కూరలు, కూరగాయలు ఆహారంలో తీసుకోవాలి. ముంజలు లాంటివి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఎప్పుడూ ఖాళీ కడుపుతో ఉండకూడదు. అనివార్యంగా బయటికి వెళ్లాల్సివస్తే గొడుగు తీసుకువెళ్లాలి. కళ్లకు కూలింగ్ అద్దాలు, తలకు, ముక్కుకు రక్షణగా టోపీ లేదా స్కార్ఫ్ గుడ్డ కట్టుకోవాలి. ఆహార పదార్థాలు తీసుకోవడంలో తగు జాగ్రత్తలు పాటించాలి. మసాలాలు,మాంసాహారం అధికంగా కొవ్వు ఉండే పదార్థాలకు, నూనెలు వేపుళ్లకు దూరంగా ఉండాలి. టీ, కాఫీ, వల్ల శరీరం డిహైడ్రేషన్‌లోనవుతుంది. కావున వీటిని నియంత్రించాలి. అలాగే బట్టలు ముదురు రంగు దుస్తులు వాడరాదు. లేత, తెలుపు, కాటన్ వస్త్రాలు చాలా శ్రేయస్కరం. అంతేకాదు వేడిమిని నియంత్రించగలవు. శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి. సన్‌స్క్రీన్‌లోషన్ రాసుకోవాలి. సమ్మర్ కిట్‌లోపైన చెప్పిన వాటితోపాటు మెత్తని టవల్ ఓఆర్ఎస్, గ్లూకోజ్ ప్యాకెట్లు ఉంచుకోవడం మంచిది. అలాగే ఉష్ణోగ్రతలు అధికమవుతున్నందువల్ల అగ్నిప్రమాదాలు, విద్యుత్ పరికరాల వాడకంలో మొబైల్‌ఫోన్ల వాడకంలో, ప్రయాణ సాధనాలైన బైకులు,కార్లు వంటి వాడకంలో కూడా తగు జాగ్రత్తలు పాటించాలి. లేనిపక్షంలో అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రమాదాలు సంభవించి ఆస్తినష్టం, ప్రాణనష్టం కూడా తోడవుతుంది. వేసవి సెలవుల్లో పిల్లలు,పెద్దలు ప్రయాణాల్లో అప్రమత్తత ఎంతో అవసరం ఉంది. వేసవి కాలంలో ఎవరైనా ఎండలో తిరగవద్దు అంటారు. తిరగడం తప్పని పరిస్థితుల్లో ఎక్కడికి అక్కడ తగుజాగ్రత్తలు తీసుకుంటూ వేసవి చిట్కాలు పాటిస్తూ,మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకునే మనలో ఉన్న శక్తిని ఆయుధంగా చేబుని ఆందోళన చెందకుండా ఎండాకాలం గండాన్ని అలవోకగా దాటేసి హాయిగా వర్షాకాలన్ని ఆహ్వానిద్దాం. అన్నికాలాలను అధిగమిస్తూ జీవించడమే మనిషి జీవన స్వభావం. ఇదే ప్రకృతి మనకుఇచ్చిన అద్భుతమైన శక్తి సామర్థ్యం. ●

# పోషకాహార లోపం వ్యాధులకు మూలం

ఎస్.రామ కిష్టయ్య

ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు. కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఈ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఎసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీపడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికి కోటీ విద్యలు కూటి కొరకే అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందికి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువుపెరుగుతామనో, లావు అయిపోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతోపాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతిరోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ, వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చక్కెర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50 శాతం కేలరీలు అందిస్తున్న పంటలు ఎనిమిది రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలోభాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలామంచిది. చిన్నారులకు కనీసం 9 నెలలవరకు తల్లి పాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బాపాలను అలవాటు చేస్తే అప్పటి




నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30 వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు,ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం,మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గుచూపడం, ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాల్లో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు.అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరవు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75దాటింది. దాదాపు 22దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోనే) పోషకాహార లోపం35శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పుధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది.ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు లక్షలకోట్ల పంచవర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావడానికి ఉపయోగపడ్డాయి తప్ప సగటు మనిషి ఆకలి తీర్చడంలో విఫలమయ్యాయి. దేశస్థూల జాతీయ ఆదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు జాతులకు ఆహార భద్రత కల్పించడంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజాస్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్యపంటలను ప్రోత్సహించింది.ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకులు ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లోకాకుండా ఆచరణతోకూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం. ●

# కౌలు రైతులను ఆదుకునేదెవరు?

మోటె చిరంజీవి

యేడాది యాసంగి సేద్యం రైతులను నట్టేట ముంచింది. పెరిగిన సాగు వ్యయాన్ని భరించి అప్పులు తెచ్చి మరీ ఎలాగోలాగా పంటలనుసాగు చేసిన రైతులు ప్రకృతి ప్రకోపంతో కుదేలైపోతున్నారు. ఈ సీజన్‌లో వరుసగా మూడోసారి వడగళ్లు కురవడంతో రైతులు కోలుకోలేని ఆర్థిక అప్పుల ఊబిలో కూరుకుపోయారు. మూడుసార్లు కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానలతో రైతుల పంటలన్నీ నాశనమయ్యాయి. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో వడగళ్ల వానలు ఊహకందని నష్టాన్ని మిగిల్చాయి. 27వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందంటే అకాల వర్షాల బీభత్సం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఖమ్మం జిల్లాలో 20వేల ఎకరాలకుపైగా, జనగామ జిల్లాలో 21వేల ఎకరాల్లో, మెదక్ జిల్లాలో 15వేల ఎకరాల్లో ఇలా మొత్తంగా మూడు రోజుల్లో కురిసిన అకాల వర్షాలకు దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా. గత నెలలో కురిసిన వర్షాల ధాటికి రాష్ట్రవ్యాప్తంగా 72వేల ఎకరాల్లో వరిపంటకు నష్టం జరగ్గా, ఆ తర్వాత పదిహేను రోజుల వ్యవధిలోనే మరోసారి కురిసిన వడగళ్ల వానకు ఒక లక్షా 50వేల ఎకరాల్లో వివిధ పంటలు ధ్వంసమయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు దాదాపు ఐదులక్షలా 50వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా వరి సాగు చేసిన రైతులకు కన్నీరే మిగిలింది. ఈ యేడాది యాసంగిలో తెలంగాణ రికార్డు స్థాయిలో 54 లక్షలపై చిలుకు ఎకరాల్లో వరి సాగయింది.అయితే అకాల వర్షాలు, ఈదురుగాలులు, వడగళ్ల వానలతో చేతికందిన వరిపంట నేలపాలైంది. వరి ధాన్యం గలలు వినిపించాల్సిన చోట రైతుల కన్నీటి కడగండ్లు వినిపిస్తున్నాయి. పలు జిల్లాల్లో కోతకు వచ్చిన వరి పైరు వడగళ్ల వానలకు పూర్తిగా దెబ్బతింది. చివరకు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం ప్రభుత్వం కొనేలోపే వర్షార్పణం కావడంతో రైతుల కళ్లలో కన్నీరు ప్రవహిస్తోంది. వరికోత దశలో అకాల వర్షాలు, వడగళ్లు పడుతుండడంతో వరి కంకులు రాలిపోయి ఉత్త గడ్డే మిగిలిందని రైతులు వాపోతున్నారు. కళ్లముందే పంట వడగళ్ల వానకు ధ్వంసమవుతున్నా చూస్తూ ఊరుకోవడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోకి కూరుకుపోయామని రైతులు కన్నీటి పర్యంతరమవుతున్నారు. అకాల వర్షాలకు రాష్ట్రంలో కౌలు రైతుల కష్టాలు అన్నీఇన్నీ కావు.



యేటేటా పంటసాగు కయ్యే పెట్టుబడులు పెరగడంతోపాటు భూమి కౌలుధర కూడా యేటా పెంచుతుండడంతో వారికి కష్టాలే మిగులుతున్నాయి. ఇది చాలదన్నట్లు అకాల వర్షాలకు వేలాది రూపాయలు కౌలు చెల్లించి, లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు కూడా దెబ్బతినడంతో వారు నిలువునా అప్పుల ఊబిలో కూరుకుపోయారు. కొన్ని గ్రామాల్లో ఎకరాలకు రూ.25వేలు చెల్లించి మరీ భూములను కౌలుకు తీసుకున్న రైతులకు వడగళ్ల వాన కారణంగా కనీసం కౌలు చెల్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి. పంట నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతున్నా కౌలు రైతులకు చెల్లించే విషయంలో ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. రైతులను అకాల వర్షాలు కలవరపెడుతున్నాయి. నెలరోజుల వ్యవధిలోనే మూడుసార్లు కురిసిన వడగళ్ల, అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అకాల వర్షాలు రైతులను నీడలా వెంటాడాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు కోతకు వచ్చిన దశలో వర్షాలు రైతుల పుట్టి ముంచుతున్నాయి. చేతికందిన పంట నేలపాలవుతుంటే రైతుల కన్నీళ్లు పర్యంతరం అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన ప్రభావంతో యాసంగి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. అన్నదాతలు ఊహించని విధంగా కష్టాల్లో పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాల ప్రభావంతో చేతికి రావలసిన మొక్కజొన్న పంట, వరి, శనగ తీవ్రంగా దెబ్బతినగా, ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ముఖ్యంగా మామిడి రైతన్న కన్నీటి పర్యంతమయ్యాడు. మూడుసార్లు కురిసిన వర్షాల వల్ల పలు జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మామిడి కూరగాయలు ఇతర పంటలు దెబ్బతిన్నాయి. దీంతో కోట్ల రూపాయల దిగుబడులను రైతులు కోల్పోయారు. కనీసం పంట పెట్టుబడులు కూడా దక్కకుండా పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కొన్ని లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టుగా అంచనా వేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12 నుంచి 13 లక్షల టన్నుల వరకు మామిడి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తే అకాల వర్షాల ప్రభావంతో సగం కంటే తక్కువకు మామిడి దిగుబడి పడిపోయే అవకాశం ఉందని ప్రస్తుతం తెలుస్తుంది. ఇదిలావుంటే కూరగాయల, పంటలు సైతం తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందిపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సహాయం అందించడం మరిచి ప్రభుత్వంపైన విమర్శలు గుప్పిస్తుంది. ప్రతిపక్షాలు సూచనలు చేయాలి గాని డిమాండ్ చేయకూడదని అంటున్నారు విశ్లేషకులు. రైతులను ఆదుకునే విధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. తక్షణ ఆర్థికసహాయం అందించాలి. ●

## కూర్మన్నపాలెం గౌరీనగర్‌లో ఏపీఎస్‌ఆర్టీసీ బస్‌స్టాప్ ప్రారంభం

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక, మే 17, ప్రభాతవార్త


గౌరీనగర్ ప్రాంతంలో ఏపీఎస్‌ఆర్టీసీ బస్‌స్టాప్ ప్రారంభించారు. ఈ నగరానికి బస్టాప్ చాలా దూరం కావడంతో అక్కడ ఉన్నటువంటి చుట్టుప్రక్కల ప్రజలు ఇబ్బంది పడటంతో గౌరీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గతంలో కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డికి వినతిపత్రాన్ని ఇవ్వడంతో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ దాన్ని పరిగణలోకి తీసుకొని బస్ షెల్టర్ మంజూరు చేశారు. ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులు అన్నీ కూడా ఆగే విధంగా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ నుంచి డీఎం వరకూ అనుమతులు వచ్చేలా కృషి చేశారు. బుధవారం మొదటి బస్సును తిప్పల దేవన్‌రెడ్డి చేతుల మిగతా 7లో



## మేనిఫెస్టోలోని హామీల్లో 98 శాతానికి పైగా అమలు

### -నాలుగేళ్లలో ప్రజల ఖాతాల్లో 2.10 లక్షల కోట్లు జమ : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త



మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 98 శాతానికి పైగా అమలు చేసి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా గుర్తింపు తెచ్చుకుందని గడిచిన నాలుగేళ్లలో రూ. 2.10 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో జమ చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు గతంలోనూ ఇదే రాష్ట్రం. ఇదే బడ్జెట్ మరి చంద్రబాబు జగన్ మాదిరిగా ఎందుకు హామీలను అమలు చేయలేకపోయాడని ప్రశ్నించారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేర్చి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తన నిబద్ధతను జవాబుదారీతనాన్ని నిరూపించుకుంటే గత చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా వారి మేనిఫెస్టోనే మాయం చేసిందని అన్నారు.

**కడలి పుత్రులకు అండగా జగన్ ప్రభుత్వం:**

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కడలి పుత్రులకు అండగా నిలవడంతో ఎల్లవేళలా ముందుంటుందని విజయసాయిరెడ్డి అన్నారు. వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద వేట నిషేధ సమయంలో ఒక్కో కుటుంబానికి రూ. 10వేలు చెప్పున రూ. 123.52 కోట్ల సాయం అందించిందని అన్నారు. అలాగే ఓఎన్జీసీ పైప్ లైన్ బాధితుల కుటుంబాలకు రూ. 107.91 కోట్లు అందించిందని అన్నారు. 1,23,519 మత్స్యకార కుటుంబాలకు లబ్ధిచేకూర్చిందని, మొత్తంగా నాలుగేళ్లలో 536కోట్ల సాయం అందించి కడలి పుత్రులపై తన అభిమానాన్ని చాటుకుందని అన్నారు.

**ఏపీ సీజేకు అభినందనలు**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పీకే మిశ్రాను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సీజేఐ నేతృత్వంలోని కొలీజియం సిఫార్సుచేసిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. దేశ అత్యుతన్నత న్యాయస్థానానికి మిశ్రా గొప్ప సేవలందిస్తారని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ జగన్ నాటకం - అభివృద్ధి బూటకం

### - త్వరలో అధికారంలోకి వచ్చేది మనం - పెందుర్తిలో చంద్రబాబు రోడ్ షో గ్రాండ్ సక్సెస్
### - భారీగా తరలివచ్చిన కార్యకర్తలు - టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పంచగ్రామాల భూసమస్య పరిష్కారిస్తాం





పెందుర్తి, మే 17 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా పెందుర్తి జంక్షన్‌లో ఇదేం కర్మ మన రాష్ట్రం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున టిడిపి కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ముందు వేపగుంట జంక్షన్‌లో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, బల్ల శ్రీనివాసరావు, పంచగ్రామాల భూసమస్యను పరిష్కారించాలని చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. త్వరలోనే మన ప్రభుత్వం వస్తుంది తప్పకుండా పంచగ్రామాల భూసమస్య పరిస్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం పెందుర్తి కూడలి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, అక్రమాలపై ధ్వజమెత్తారు. నిత్యవసర వస్తువులు ధరలు పెంచి ప్రజలు నడ్డి విరిచేవిధంగా ఈ ప్రభుత్వంలో మద్యం బాటిల్ 60 రూపాయలుంటే ఈరోజు జగన్ ప్రభుత్వం 200 చేసి పేద ప్రజల రక్తాన్ని తాగుతున్నరంటూ మండిపడ్డారు. త్వరలోనే సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ముందుగా మంత్రి బండారు. సత్యనారాయణమూర్తి గత ప్రభుత్వంలో సుమారు 400 కోట్లు పెందుర్తి నియోజకవర్గం అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. కాని ఈ ప్రభుత్వం ఒక్క పని చేయ్యలేదు అని మండిపడ్డారు. చంద్రబాబు సమక్షంలో పెందుర్తి నియోజకవర్గం అభివృద్ధి బాటలో దూసుకువెళ్ళామని తెలియజేశారు.

సైకో ప్రభుత్వంపై చంద్రబాబునాయుడు అనేక విమర్శలు చేశారు. హుదూద్ తుఫాన్ సమయంలో విశాఖపట్నం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇక్కడ పరిస్థితులను చక్కదిద్ధాము అని తెలియజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు సైకో నుండి విముక్తి పోందుతుందని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి కుప్పం నియోజకవర్గం గురించి మాట్లడటం కాదు పులివెందుల ముందు గెలుపు అంటూ జగన్‌పై సెటార్లు వేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు టిట్కో ఇల్లును మంజూరు చేస్తే ఈరోజు వరకు పేద ప్రజలకు ఇచ్చే పరిస్థితి లేదు అంటూ గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఒటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. రోడ్‌షో అనంతరం వేపగుంట మీనాక్షి కల్యాణమండపంలో రాత్రి బస చేసి, 18 ఉదయం సెల్ఫి విత్ చంద్రబాబు ప్రోగ్రామ్‌లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు శృంగవరపుకోటకు రోడ్డు మార్గంలో బయలుదేరుతారు.

## నమస్తే స్కీం ద్వారా పారిశుద్ధ కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

### నగర మేయర్ గొలగాని హారి వెంకటకుమారి


7లో



## రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం

### టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు


7లో

## విశాఖలో ఐటీ సోదాలు



7లో

## మేమింతే... మారేదే లే..!



విశాఖలో అవినీతి ఖాకీలు - సెటిల్మెంట్ కేంద్రాలుగా పోలీస్ స్టేషన్లు - అసాంఘిక శక్తులతో చెట్టాపట్టాల్ - అక్రమార్కులకు అండదండలు - చీకటి వ్యాపారస్తుల నుంచి నెలవారీ మామూళ్లు..? - సివిల్ కేసుల్లో మితిమీరిన జోక్యం - నైట్ బీట్ అయితే కాసుల పండగే!

12లో

## పోలీస్ గస్తీ

### - అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు - 42 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు - విస్తృత వాహనాల తనికీలు... 985 మందిపై ఎంవీ యాక్ట్ కేసులు - కొనసాగుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్‌లు.. 26 మందిపై కేసులు




12లో

## ఏపీలో ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

### ఈనెల 22 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలకు అవకాశం ఇస్తూ ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ

నక్కపల్లి, మే 17, ప్రభాతవార్త

ఏపీ ఉద్యోగుల బదిలీలపై నిషేధాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా నిలుపుదల చేసింది. ఈనెల 22 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలకు అవకాశం ఇస్తూ ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు ఉద్యోగుల బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలను రిలీజ్ చేసింది. 2023 ఏప్రిల్ 30 నాటికి ఐదేళ్ల సర్వీస్ పూర్తయిన వారికి బదిలీ తప్పనిసరి చేసింది. ఏప్రిల్ 30 నాటికి రెండేళ్ల సర్వీసు పూర్తయిన వారికి రిక్వెస్ట్‌పై బదిలీకి అవకాశం కల్పించింది.

## సిఐల బదిలీ

### - రేంజ్ విఆర్ నుంచి విశాఖ సిటీకి ముగ్గురు



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖపట్నం రేంజ్ నుంచి విశాఖ సిటీకి ముగ్గురు సిఐలను బదిలీ చేస్తూ డిఐజి హరికృష్ణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖపట్నం రేంజ్ విఆర్‌లో ఉన్న జి.దేముడు బాబు, బి.వి.జగన్నాథరావు, బి.లూథర్‌బాబులను విశాఖ సిటీకి బదిలీ చేశారు.

## స్పోకెన్ ఇంగ్లీషుపై విద్యార్థులకు అవగాహన

నక్కపల్లి, మే 17 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం తరగతుల్లో భాగంగా గ్రంథాలయ అధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీషుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రీసోర్సు పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ సులభమైన రీతిలో ఇంగ్లీషు నేర్చుకునే విధానం మెలకువలపై విద్యార్ధులకు తెలియజేశారు. విద్యార్ధులు ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి ఇంగ్లీషు పుస్తకాలు చదవాలని సూచించారు. ఈ గ్రంథాలయంలో ఇంగ్లీషు స్టోరీపుస్తకాలు ఎక్కువ సంఖ్యలో విద్యార్ధులకు అందుబాటులో ఉంచినందుకు గ్రంథాలయ అధికారి జనార్ధన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ అభివృద్ది కమిటీ చైర్మన్ అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేంపాడులో చురుగ్గా పారిశుద్ధ్య పనులు.. పూడికతీతలు

నక్కపల్లి, మే 17 ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు సచివాలయం పరిధిలో అన్ని ప్రాంతాల్లో మంగళవారం యుద్ధప్రాతిపదికన సర్పంచ్ ఏడిదనూకరత్నం ఆధ్వర్యంలో కార్యదర్శి మజ్జిశ్రీను పర్యవేక్షణలో జాతీయకీటకజనిత వ్యాదుల నియంత్రణలో భాగంగా పారిశుద్యపనులు చేపట్టారు. ప్రధానంగా కాల్వల్లో పేరుకు పోయిన మురుకును బైటకు తీసి క్లోరినేషన్ చేసారు. ఎక్కడా కూడా మురుకునీరు నిల్వఉండకుండా చర్యలు చేపట్టారు. ప్రతివార్డులో పారిశుద్యనిర్మూలనకు ఎండీఓ దెందుకూరి సీతారామరాజు ఇఓపిఆర్‌డి వెంకటనారాయణ, డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, వార్డుసభ్యుల సహకారంతో నిత్యం పర్యవేక్షించి ప్రత్యేక కమిటీల ద్వారా చర్యలు చేపడతామన్నారు. కార్యదర్శి మజ్జిశ్రీను మాట్లాడుతూ వేంపాడును మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇందుకు ప్రజలు సహకరి ంచాలన్నారు.

## దీర్ఘకాలిక సీజనల్ వ్యాధుల పట్ల విస్తృతప్రచారం

నక్కపల్లి, మే 17 ప్రభాతవార్త



జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎన్‌సిడి కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో ఏవిధంగా అవగాహన తీసుకురావాలి అలాగే నిర్మూలనకు ఏవిధంగా కృషిచేయాలనే విషయంపై గొడ్డిచెర్ల వైద్యాధికారి కిషోర్‌కుమార్ పలు విషయాలను తెలియజేశారు. షుగర్‌వ్యాది, రక్తపోటు, క్యాన్సర్‌వంటి వ్యాదులపై గ్రామాల్లో ఇంటింటికీ వెళ్ళి ఏవిధంగా అవగాహన కల్పించాలన్న విషయాలతో పాటు వ్యాదులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై శిక్షణ ఇచ్చారు. ఎండీఓ దెందుకూరి సీతారామరాజు, ఉపమాకశ్రీను ఉన్నారు.

## మత్స్యకారుల బరోసా ఒకవరం

### జిల్లా చైర్మన్ మాతాగురునాధరావు

నక్కపల్లి, మే 17 ప్రభాతవార్త



వేటనిషేద సమయంలో మత్సకారుల జీవనోపాధిలో భాగంగాఅందించే మత్స్యకార బరోసా పధకం మత్సకారులకు ఒకవరం లాంటిదని ఇటువంటి ప్రయోగం ఏఒక్కరూ చేయలేదని అది ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే చెల్లిందని జిల్లా మత్సకార సొసైటీ అధ్యక్షులు మాతాగురునాధరావు అన్నారు. జిల్లాకేంద్రంలో మత్సకార బరోసా కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి, ఎస్‌రాయవరం, అచ్యుతాపురం, పరవాడ, రాంబిల్లి, పాయకరావుపేట మండలాల్లో ఉన్న 11వేల 373 మంది మత్సకారకుటుంబాలకు 1,37,30,000 కోట్లు రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టి చేతుల మీదుగా జెడిలక్ష్మణరావు ఆధ్వర్యంలో అందుకున్న సంధర్భంగా మాతాగురునాధరావు మాట్లాడారు. అనుకున్నది సకాలంలో చేసే ముఖ్యమంత్రిని మత్సకారులు ఎన్నడూ మరిచిపోరన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు డైరెక్టర్‌లు కొవిరిరమణ, ఆదిబాబు, తాతారావు, లోకనాధం, గోవిందులు ఉన్నారు.



మత్సకార బరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జెడిలక్ష్మణ రావు జిల్లా సొసైటీ అధ్యక్షులు మాతాగురునాధరావును సత్కరిస్తున్న దృశ్యం,,, (నక్కపల్లి, ప్రభాతవార్త)

## కన్నుల వైభవంగా గణపతి ఆలయ వార్షికోత్సవాలు

నక్కపల్లి, మే 17 ప్రభాతవార్త



మండలకేంద్రం నక్కపల్లి రాజీవనగర్ కోలనీలో గణపతి ఆలయ 11వ వార్షికోత్సవాన్ని కన్నులవైభవంగా కాలనీవాసులతోపాటు చుట్టుప్రక్కలనుంచి వచ్చిన భక్తులు నిర్వహించారు. పండితులు ఈవార్షికోత్సవం సంధర్భంగా ఆలయ ఆవరణలో కొంతమంది భక్తులచే హోమం, అభిషేకాలు నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా భక్తులు కుటుంబసమేతంగా దర్శించుకుని పూజాకార్యక్రమాలను నిర్వహించగా ఆలయకమిటీ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసారు. ఈవార్సికోత్సవం సంధర్భంగా దర్శనానికి వచ్చిన వందలాదిమంది భక్తులకోసం అన్నసమారాధన ఏర్పాటుచేసారు.

## నక్కపల్లిలో ర్యాలీ

నక్కపల్లి, మే 17 ప్రభాతవార్త



జాతీయడెంగ్యూ దినోత్సవం సంధర్భంగా నిర్మూలనలో భాగంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు ఉద్యోగులు, వైద్యసిబ్బంది పట్టణంలో అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఎండీఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్‌కిషోర్‌కుమార్, ఎపిఓ ఈశ్వరరావు, వైద్యసిబ్బంది ఉపమాకశ్రీనివాసరావు, ఎఎన్‌ఎంలు, ఆశాసిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యం

నక్కపల్లి, మే 17 ప్రభాతవార్త



పిల్లల్లో జ్ఞాపకశక్తిని సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా సంసిద్ధత ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రధమ్‌సంస్థ సూఫర్‌వైజర్ రాణి చిన్నారులచే పరీక్ష నిర్వహించారు. నక్కపల్లి ఐసిడిసి వేంపాడు సెక్టర్ కాగిత గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ పరిధిలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. బుద్ధివికాశం, గణితభాషాభివృద్ది సృజనాత్మకత అంశాలపై ప్రధమ్‌సంస్థ సూఫర్‌వైజర్ రాణి కాగిత అంగన్‌వాడీ సెంటర్‌కు విచ్చేసిన నాయకులు ఎంపీటిసి ఆకేటిగోవిందరావు, గ్రామసర్పంచ్ రాజేష్ గ్రామకార్యదర్శి అలాగే వచ్చిన తల్లులకు ఈసంసిద్ధత ఉత్సవ్‌గురించి మాట్లాడారు. ఈకార్యక్రమాన్ని కాగిత ఎంపిటిసి రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మహిళపోలీస్ శిరీష. సంతోషి, ఆశా రాజరత్నం, అంగన్‌వాడీటీచర్ బిసుబ్బలక్ష్మి, పిమంగలక్ష్మి, ఎన్‌లక్ష్మి, కాగిత అంగన్‌వాడీటీచర్ వరహాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

నక్కపల్లి, మే 17 ప్రభాతవార్త




విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు ప్రయివేటీకరణ ఆపాలని కోరుతూ నక్కపల్లి సిఐటియు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎపిరైతుసంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ఎంఅప్పలరాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు పేరుతో పెద్దఎత్తున పోరాడి 32మంది బలిదానాలతో ఏర్పడిన విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రప్రభుత్వం అమ్మడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంటుకు సొంతగనులు కేటాయించకుండా భారం మోపి కృత్రిమనష్టాలు సృష్టించి బంగారుబాతు లాంటి విశాఖపట్నం స్టీల్‌ప్లాంటును అమ్మడానికి కేంద్రప్రభుత్వం కుట్రలు చేస్తుందని ప్రాణాలైన అర్పిస్తాంగాని ఎట్టిపరిస్థితులలోనూ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కానీయబోమని తెలిపారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంటును కాపాడుకోవడానికి ప్రజలు అందరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, ఆనందరావు, లోవరాజు, నాగేశ్వరరావు, అప్పారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో పర్యావరణ జీవనశైలిపై ప్రతిజ్ఞ

పాయకరావుపేట, మే 17 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఫారెస్టుడిపార్టుమెంటు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా లైఫ్‌స్టైల్‌ఫర్ ది ఎన్విరాన్మెంటు ప్లెడ్జ్‌కార్యక్రమం జూన్ 5వ తేదీ వరకూ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పాయకరావుపేట ఫారెస్టు ఆఫీసర్ వినయ్‌కుమార్ ఆదేశాలమేరకు బుధవారం జాతీయరహదారి వద్ద ఈ కార్యక్రమం నిర్వహించి కూలీలలతో పర్యావరణంకోసం జీవనశైలి అను పేరుతో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణం పరిరక్షించేందుకు తనరోజువారీ జీవనశైలిలో ఏదైనా మార్పు తీసుకువస్థానని అదేవిధంగా పర్యావరణం అనుకూల ప్రాముఖ్యతల గురించి తన కుటుంభసభ్యులకు స్నేహితులకు బందువులకు ఇతరులకు నిరంతరం గుర్తుచేస్తానని ఫారెస్టుబీట్ ఆఫీసర్ రమణమ్మ కూలీలతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు బీట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా షాపింగ్‌మాల్ నిర్మాణం

### - షాపింగ్ మాల్‌పై ఫిర్యాదు - డిఎల్‌పిఓ విచారణ

పాయకరావుపేట, మే 17 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణంలో దాసరిబాబ్జి షాపింగ్‌మాల్ నిర్మాణం నిభందనలకు విరుద్దంగా జరిగిందంటూ కొంతమంది ఇచ్చిన పిర్యాదుపై గతరోజు మంగళవారం డిఎల్‌పిఓ విచారణ నిమిత్తం పాయకరావుపేట వచ్చారు. అయితే పిర్యాదుదారులు ఎవరూ గ్రామంలో లేకపోవడంతో ఆయన తిరిగి వెళ్లిపోయి శుకృవారం విచారణ నిర్వహించేందుకు డిఎల్‌పిఓ పాయకరావుపేట రానున్నారు. ఈషాపింగ్‌మాల్ పంచాయితీ ఇచ్చిన ప్లాన్ ప్రకారం నిర్మించకుండా తమ ఇష్టంవచ్చినట్లు నిభందనలకు విరుద్దంగా నిర్మించారని తక్షణమే చర్యలు తీసుకోవాలని పంచాయితీ అధికారులకు పిర్యాదుచేసారు. ఈనేఫధ్యంలో శుక్రవారం విచారణ నిర్వహించేందుకు డిఎల్‌పిఓ పాయకరావుపేటకు రానున్నారు.

## ఎన్‌సిసి శిక్షణా శిబిరం ఆటల పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

పాయకరావుపేట రూరల్, మే 17 ప్రభాతవార్త



ఈనెల 8 నుంచి 17 వరకూ ఎస్ఆర్ డిజిస్కూల్ గాజువాక నందు నిర్వహించిన 13వ ఆంధ్రా బెటాలియన్ జూనియర్ బాలుర ఎన్‌సిసి వారి ్వక శిక్షణా శిబిరంనందు ఎన్‌సిసి క్యాడెట్లు సుమారు 400 మంది పాల్గొనగా వారిమద్య జరిగిన పోటీలనందు ఖోఖోలో శ్రీప్రకాష్ ఎన్‌సిసి క్యాడెట్లు ప్రధమ స్థానం కైవసం చేసుకుని పతకాలు సాధించారని శ్రీప్రకాష్ ఎన్‌సిసి విభాగం ఎఎన్ఓ ఎండి ఇబ్రహీం తెలిపారు. ఈ పోటీలనందు వీరికి రైఫిల్‌ట్రైనింగ్, మ్యాప్‌రీడింగ్, కంపాస్‌రీడింగ్, డ్రిల్‌ప్రాక్టీస్, గన్‌పార్ట్సుమొదలైన వాటినందు శిక్షణపొందారని ఆయన తెలిపారు. ప్రతిభచూపిన విద్యార్దులను విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ మూర్తి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులచే ఓంకార ఉచ్చరణ

పాయకరావుపేట, మే 17 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ శాఖాగ్రంధాలయంలో వేసవివిజ్ఞాన శిక్షణాశిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్దులకు సూర్యనమస్కారాలు యోగాసనాలు అలాగే ఓంకార ఉచ్చరణలను శ్వాస వదలడం, పీల్చడం ఈప్రక్రియలను సత్యనారాయణరాజు చేయించారు. ఇంగ్లీషు పాటలు, స్పోకెన్ ఇంగ్లీషుఅలాగే ఇంగ్లీషు డిక్టేషన్‌ను సీతారామయ్య చెప్పారు. బాలకాండ, అరణ్యకాండలను విద్యార్ధులకు నేర్పించారు. సైన్సుపాఠాలను గ్రంధాలయ ఇంచార్జి వామాల లక్ష్మణరావు నేర్పించారు. ఈ కార్యక్రమంలో సూరు 30మంది విద్యార్దులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలను పాటించాలి

రాజవొమ్మంగి, మే 17, ప్రభాతవార్త

ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న రీత్యా ప్రతీ ఒక్కరూ వడదెబ్బ బారినపడకుండా తగు జాగ్రత్తలను పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. అత్యవసరమైతేనే ఎండ సమయంలో జాగ్రత్తలను పాటిస్తూ బయటకు వెళ్ళాలన్నారు. బయట తినుబండారాలను ప్రాధాన్యతను ఇవ్వరాదని, లేత తెలికపాటిని వస్త్రాలను ధరించాలంటున్నారు. రోజుకు 15 గ్లాసులు నీరు త్రాగటం, శాఖాహార బోజనం తీసుకోవడం శ్రేయస్కరమని తెలిపారు. వడదెబ్బకు గురైతే చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత్త పెరగడం, వణుకు, మగత నిద్ర వంటివి వడదెబ్బ లక్షణాలను అంటున్నారు. వడదెబ్బ లక్షణాలు కన్పిస్తే వెంటనే ఆవ్యక్తిని నీడ ప్రదేశానికి తీసుకుని వెళ్ళి తడిబట్టతో శరీరమంతా తుడవాలన్నారు. చల్లగాలి తగిలే ప్రదేశంలో ఆవ్యక్తిని ఉంచి ఉప్పు కలిపిన మజ్జిగను ఇవ్వాలన్నారు. వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళి వైద్యసేవలు అందేలా చూడాలంటున్నారు.

## నేషనల్ స్కిప్పింగ్ పోటీలకు అర్హత సాధించిన పేట క్రీడాకారుడు రావాడచిన్న

పాయకరావుపేట, మే 17 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో స్కిప్పింగ్ క్రీడలలో ప్రధమ స్థానంలో రాణించి నేషనల్ స్థాయిలో ఆడేందుకు మధ్యప్రదేశ్ వెళుతున్న విద్యార్ధి రావాడచిన్నకు ఉత్తరాంధ్రా జిల్లాల భీమ్‌సేన వ్మవస్థాపకులు రవిసిద్దార్ధ ఆదేశాల మేరకు రూ5వేలు ఆర్ధికసహాయంగా భీమసేన నాయకులు బుధవారం అందచేసారు. పాయకరావుపేట పట్టణ ఇందిరాకోలనీకి చెందిన రావాడశ్రీనివాస్ కుమారుడు రావాడచిన్న స్కిప్పింగ్ క్రీడలలో ఆంధ్రాలో మొదటిస్థానంలో అత్యంతప్రతిభాపాటవాలు ప్రదర్శించి విజేతగా నిలిచాడు. ఈనేఫధ్యంలో స్కిప్పింగ్ క్రీడాకారుడు రావాడచిన్న మధ్యప్రదేశ్‌లో జరగనున్న నేషనల్‌స్థాయి పోటీలకు అర్హతసాధించాడు. మధ్యప్రదేశ్‌లో జరగనున్న స్కిప్పింగ్ పోటీలకు వెళుతున్న క్రీడాకారుడు రావాడచిన్నకు భీమ్‌సేన వ్మవస్థాపకులు రవిసిద్దార్ధ ఆదేశాలమేరకు 5వేలు అందచేసి అభినందించి ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో భీమసేన ఉమ్మడిజిల్లాల ప్రధానకార్యదర్శి నెలపర్తిఅర్జున్, జిల్లాఉపాధ్యక్షులు జొన్నకూటిసూరిబాబు, నియోజకవర్గం కన్వీనర్ గారాచంటి, జిల్లాకార్యదర్శి కశింకోటసత్తిబాబు, దళితపెద్దలు భూపతిసింహాచలం, ఏనుగుపల్లిఅప్పారావు, మాలమహానాడునాయకులు ఏనుగుపల్లిప్రసాద్ భీమసేనసభ్యులు తదితరులు ఉన్నారు.

## టిడిపీ నాయిబ్రాహ్మణ సాధికార కమిటీ

### జిల్లా కన్వీనర్‌గా గొలుగొండ రమేష్

గొలుగొండ మే 17, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయిబ్రాహ్మణ సాధకారిక కమిటీ జిల్లా కన్వినర్‌గా గొలుగొండ గ్రామానికి చెందిన కోల్లెటికుర్తి రమేష్ నియమిస్తు మంగళగిరి పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసినట్లు తెలిపారు. భీసి విభాగ జాతీయ నాయుకులు కోల్లు రవీంద్ర అధ్వర్యంలో నియాక పత్రాలు అందించి ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహిచినట్లు రమేష్ తెలిపారు. ఈ సంధర్భంగా రమేష్ గొలుగొండలో విలేఖర్లతో మాట్లాడుతూ ఇంతటి భాద్యతాయుత పదవిని తనకు అప్పగించిచే విధవగా రాష్ట్ర టిడిపి పార్టీకి సిపార్సు చేసిన రాష్ట్ర పోలిట్‌భ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడుకి, యువ నాయుకులు చింతకాలయ విజయ్, మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జిల్లాలో నాయిబ్రాహ్మణకు పార్టీలో ఇంతటి గుర్తింపు ఇచ్చిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞుతులు తెలుపుతూ పార్టీ భలోపేతంకు తనవంతుగా భాద్యతగా పనిచేస్తానని అన్నారు.

## జిసిసిలో అక్రమాలు-తత్కాలిక ఉద్యోగులపై విచారణ జరిపించాలి

### పివోకు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

చింతూరు మే 17 ప్రభాతవార్త



చింతూరు గిరిజన సహకార సంస్థలో గత రెండు సంవత్సరాలుగా అంటె కోవిడ్ మరియు వరదల సమయంలో అక్రమాలు జరిగాయని, ఈ వ్యవహారంలో సుమారు 3వేల క్వింటాళ్ళ బియ్యాన్ని అమ్ముకున్నారని, వరదల్లో సంబంధిత స్టాక్ పాయింట్లకు పంపకుండానే అమ్ముకున్నారని దానిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చింతూరు ఇన్‌చార్జ్ పివో సూరజ్ గనోరియాకు బిజెపి నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. 1/70 చట్టం అమలులో ఉంటె గిరిజేతరులను ఎలా తాత్కలిక ఉద్యోగులుగా తీసుకున్నారో విచారించాలని వారు కోరారు. పివోకు వినతిపత్రం అందజేసిన వారిలో బిజేపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, మండల అధ్యక్షులు చిట్టిబాబు, సోడి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## అన్నసమారాధనకు 13వేల మంది భక్తులు హాజరు

### ఐటిడిఎ పిఒ అభిషేక్ - భక్తులకు అన్నప్రసాద వితరణ

పాడేరు, మే 17, ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకిరణ్ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్‌కుమార్ ఆధ్వర్యంలో పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అమ్మవారి ఆలయం ప్రాంగణంలో మూడు రోజుల పాటు ఉచితంగా అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్సవాలు చివరి రోజు ముఖ్యఅతిధిగా పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అబిషేక్ హజరై భక్తులకు అన్న ప్రసదాన్ని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు, ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాసకుమార్, ట్రస్ట్ ప్రధనాకార్యదర్శి బొడ్డువెంకట సూర్య ముకుందరావు, కోశాధికారి సిద్దినాతికొండలరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కారందేవుడు, ఆర్కేరాజు పాల్గొన్నారు. అలాగే ఉత్సవాలు మూడు రోజులు అన్నసమారాధన కార్యక్రమానికి పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర, కొట్టగుల్లి రామారవు, దాతలు సహయ సహకారాలు అందించారని ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. ఉత్సవాలు మూడు రోజుల పాటు సుమారు 13 వేల మంది భక్తులకు అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు.

## ఉత్సవాల్లో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ

పాడేరు. మే 17, ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా పాడేరు పట్టణంలో వాసవీ-వనితా. వాసవీ హిల్స్ క్లబ్ అధ్వర్యంలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు మజ్జిగను ఉచితంగా పంపిణీ చేసారు. ఎండ తీవ్రత కారణంగా మజ్జిగ ఉచితంగా పంపిణీ చేయడంతో భక్తులకు మజ్జిగ కోసం ఎగబడ్డారు. మజ్జిగను భక్తులకు పంపిణీ చేసిన వారిలో డివిఎన్ అప్పలరాజు(మూర్తి), కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాన్, వాసవీక్లబ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మినీ-గోకులాలు సొమ్ము కాజేసిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి

మాకవరపాలెం మే 17 ప్రభాతవార్త



కోటీ 50లక్షల60వేలు రూపాయిలు రైతులకు చెందిన మినీ గోకులాలు (పశువులషెడ్లు) చెందిన అక్రమాలు జరిగాయంటూ మండల టిడిపి అధ్యక్షులు అర్. వై. పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈమేరకు బుదవారం తామరం ప్రభాకర్‌రాజు నివాసంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని గత టిడిపి ప్రభుత్వం 151మంది రైతులకు మినీ గోకులాలు(పశువుషెడ్లు)మంజూరు చేయడం దీనికి తొలివిడతగా మండలానికి 37లక్షల 43వేల 309రూపాయిలు రైతు ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన కోటీ50లక్షల 58వేల 198రూపాయిలు మొత్తం సొమ్ము పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ సాయిబాలజీ ఏజన్సీస్ వారు అక్రమంగా రైతు సోమ్ముకాజేసారని టిడిపి నాయకులు దుయ్యపట్టారు. ఈసోమ్మును 2020 నవంబరు 10, 11తేదీల్లోను 2021జనవరి నెలలోను రైతులను చెందవలసిన సోమ్ము కాజేసేరని టిడిపి నాయకులు అధారాలు చూపించారు. రైతులకు చెందవలసిన సోమ్ము అధికారులు ప్రవేటు ఏజన్సీ కలిసి అక్రమంగా కాజేసారంటూ రైతుల తరుపున మండలటిడిపి అంధోళన చేసిన స ంగతి ఈసందర్భంగా గుర్తిచేసారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పంధించి రైతులకు రాయితీ అందవలసిన సొమ్మును వడ్డీతోపాటు చెల్లించాలని వారు డిమాండ్ చేసారు. లేదా వచ్చే సోమవారం మండలంలో 151మంది రైతులతో కలిసి మండల తెలుగుదేశంపార్టీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అన్యాయంగా రైతుల సోమ్మకాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని మండల టిడిపి నాయకులు డిమాండ్ చేసారు. రైతులను జరిగిన అన్యాయంపై వైసిపి నాయకులు చర్యలు తీసుకుంటారా లేక సాయిబాలజీ ఏజెన్సీకి కొమ్ముకాసార్తారో తెలియజేయాలని వారు టిడిపి నాయకులు డిమాండ్ చేసారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రుత్తల జోగిపాత్రుడు నియోజవర్గ మీడియా ఇన్‌చార్చి కోసూరు శ్రీను శంకర్‌గిరి తదితరులు పాల్గోన్నారు.

## అనకాపల్లిలో చంద్రబాబునాయుడు సభకు టిడిపి శ్రేణులు తరలిరావాలి

మాకవరపాలెం మే 17 ప్రభాతవార్త



మే 19తేది శుక్రవారం ఇదే ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమానికి టిడిపిజాతీయ అధ్యక్షులు నారా చ ంద్రబాబునాయుడు వస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు అర్. వై. పాత్రుడు టిడిపి నాయకులు అల్లురామునాయుడు తెలిపారు. ఈమేరకు బుదవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం అనకాపల్లిలో జరిగే చంద్రబాబునాయుడు మీటింగ్‌కు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని పిలుపు నిచ్చారు.



## రైలునుంచి జారిపడిన వ్యక్తి

### చికిత్సపొందుతూ మృతి

యలమంచిలి, మే 17 ప్రభాతవార్త

అనకాపల్లినుండి తునివైపుకు వెళుతున్న గుర్తుతెలియని రైలుబండిలో ప్రయాణిస్తున్న గుర్తుతెలియని ఒక వ్యక్తి ఎలమంచిలి రైల్వేస్టేషన్ వద్ద రైలునుంచి జారిపడిన సంఘటనలో తలకు తీవ్రంగా గాయాలై కొనఊపిరితో ఉండగా 108అంబులైన్సుద్వారా ఎలమంచిలి కమ్యూనిటీహెల్తుసెంటర్‌కు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందినట్లు తునిరైల్వేఎస్‌ఐ షేక్‌అబ్దుల్‌మారూఫ్ తెలిపారు. మృతదేహం మార్చురీలో భద్రపరచడం జరిగిందని ఇతని వివరాలకోసం దర్యాప్తుచేస్తున్నట్లు తెలియచేసారు.

# ఎండ... వడదెబ్బ

## నగరవాసులు బహుపరాక్.. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్న జనరల్ ఫిజీషియన్ - డాక్టర్ రవీంద్ర బుజ్జిబాబు

జ్ఞానాపురం, మే 17, ప్రభాతవార్త

ఎండలు మండుతున్నాయి. సాధారణ ఉష్ణోగ్రతల కంటే సుమారు 6 డిగ్రీల సెల్సియస్ అదికంగా ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఎండ తీవ్రత కంటే వడగాల్పుల ప్రభావం అత్యంత దారుణంగా మారింది. విశాఖ మహానగరంలో జనాలు భానుడి ప్రతాపానికి విలవిల లాడుతున్నారు. ఉదయం 5 గంటలకే వేడి భూమి నుంచి ఉపరితలానికి చేరడంతో జనాలు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. ఎండల ప్రభావంతో జనాలు వడదెబ్బకు గురవుతున్నారు. వడదెబ్బతో వృద్ధులకు ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉందని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రవీంద్ర బుజ్జిబాబు తెలిపారు. మహిళలు, కాస్త అనారోగంతో ఉన్నవారు, పిల్లలు ఎండ తాకిడి ఎక్కువగా ఉండటంతో ఇంటినుంచి బయటకు రాకుండా ఉండటమే మంచిదని సలహా ఇస్తున్నారు. వడదెబ్బతో ఇబ్బంది పడుతున్న ప్రజలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కొంతమేరకు ఉపసమనం పొందవచ్చని ఆయన సూచించారు. వడదెబ్బకు గురైనవారి శరీర ఉష్ణోగ్రతలు అమితంగా పెరిగే అవకాశాలున్నాయన్నారు. పూర్తి నిద్ర పట్టకుండా మగతగా నిద్ర పడుతుందన్నారు. కొన్ని సందర్భాల్లో అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చే అవకాశాలు న్నాయన్నారు. ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించి వడదెబ్బకు దూరంగా ఉండాలన్నారు.

**చేయకూడనవి, చేయదగినవి :**

- ఎండ ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్ళకుండా ఉండటం మంచిది. - మార్కెట్లో లబించే రంగు పానీయాలు, అతి శీతలమైన ద్రావకాలు సేవించడం మంచిది కాదు- తాజా కూరలు ఆహారంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి - మద్యం సేవించడం ఎంత మాత్రం ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదు - మాంసాహారాన్ని తగ్గించడం ద్వారా ఎంతో ప్రయోజనం ఉంది - రోజులో కనీసంగా అయిదు లీటర్లకు తగ్గకుండా తాగునీరు తీసుకోవాలి. వీలయితే కొబ్బరినీళ్లు, మజ్జిగ, ఇతర ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. - వదులుగా ఉండే కాటన్ దుస్తులు దరించాలి. నలుపు రంగు బట్టలు వేయడం ద్వారా అతి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలున్నాయి. **ప్రధమ చికిత్స:** వడదెబ్బతో అవస్థలు పడే రోగిని నీడ ప్రదేశానికి తరలించాలి. గాలి పూర్తిగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం అంతా తుడవాలి. శరీర ఉష్ణోగ్రతలు సాదారణ స్థితికి వచ్చే వరకు శరీరాన్ని తుడుస్తునే ఉండాలిఓఆర్ఎస్ ద్రావకాన్ని త్వరగా అందివ్వాలి. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు తాగించకూడదు. వడదెబ్బ బాదితున్ని దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించడం ద్వారా ఉపసమనం పొందవచ్చు.

# 21న జరగనున్న సినీ సంగీత విభావరి పోస్టర్ ఆవిష్కరణ



జగదాంబ, మే 17,ప్రభాతవార్త

పద్మశ్రీ, నటరత్న నటసార్వభౌమ నందమూరి తారకరామారావు 101 జయంతిని పురస్కరించుకుని నటరత్న కల్చరల్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21న ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సాయంత్రం 6 గంటలకు సంస్థ వ్యవస్థాపకుడు భయ్యాశ్రీనివాస్ ఆధ్వర్యంలో 'తెలుగు జాతి మనది-మనది నిండుగ వెలుగు జాతి మనది' పేరిట సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సినీ సంగీత విభావరి రోజున కేక్ కటింగ్ కూడా నిర్వహిస్తామని సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు భయ్యాశ్రీనివాస్ తెలిపారు.

# ఎపిఎస్‌సిఆర్పిసి దేశవ్యాప్త బాలల హక్కుల కమిషన్‌లకు ధీటుగా నిలవాలి

## స్పీకర్ తమ్మినేని సీతారాం



జగదాంబ, మే 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పిల్లలకు మరింతచేరువయ్యే విధంగా ప్రణాళికలతో అడుగులు వేసి దేశ వ్యాప్త బాలల హక్కుల కమిషన్‌లకు ధీటుగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యునిగా ప్రభుత్వంచే నియమించి ఏడాది పూర్తిచేసుకున్న గొండుసీతారం బుధవారం సిరిపురంలోని ప్రభుత్వ అతిధి గృహంలోస్పీకర్ తమ్మినేని సీతారాంను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఏడాదిగా తాను కమిషన్‌పరంగా చేపట్టిన వివిధ అంశాలపై నివేదికను అందచేసారు. అనంతరం ఇరువురు వివిధ అంశాలపైన,బాలల చట్టాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్టంలోఎన్ని సుమోటా కేసులు స్వీకరించారు. ఎన్ని పరిష్కారదిశలోఉన్నాయి, బాల్య వివాహాలు నిలుపుదల చేసేందుకు జిల్లాకలెక్టర్లు, ఎస్పీలు, జిల్లాల ఉన్నతాధికారులతో మమేకమై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ పరంగా ఎన్నిసిఫార్సులు చేసారు. ప్రభుత్వ చర్యలపై ఆరా తీశారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, పోక్సో చట్ట అమలుపై కమిషన్‌పరంగా తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. జిల్లాలవారీగా ఎన్ని ఫిర్యాదులు అందుతున్నాయి. వాటి పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారో స్వీపకర్ తమ్మినేని సీతారాం కులంకషంగా అడిగి తెల్సుకున్నారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ రాష్ట్రపతులతో చట్టబద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణకమిషన్ నియామకం చేపట్టిన ఏడాదికాలంలోచక్కని మెరుగైన ఫలితాలు సాధించిందని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమంపై రాష్ట్ర అసెంబ్లీలో చర్చించి ఆమోదయోగ్యమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గతప్రభుత్వ హయాంలో నియమించబడ్డ బాలల హక్కుల పరిరక్షణకమిషన్‌లకు ధీటుగా ప్రస్తుత వైఎస్సార్ సిపి ప్రభుత్వం నియమించిన బాలల హక్కుల పరిరక్షణకమిషన్ రాష్ట్రంలో చక్కని పనితీరు ప్రతిభను కనబరుస్తుందని హర్షం వ్యక్తం చేసారు.కమిషన్ ఫలాలు అందరు పిల్లలు సమతూకంగా అందేలా నిత్యం పిల్లల మధ్యే ఉంటూ వారి హక్కుల సాధన ఊపిరిగా పనిచేయాలని సూచించారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సూచించిన,ప్రతిపాదించిన ప్రతీ అంశాన్నికమిషన్ చైర్మన్,సభ్యులతో చర్చించి రాష్ట్రంలోని బాలలందరికి ఉపయుక్తంగా నిలుస్తామని అన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నక్కపల్లి, మే 17, ప్రభాతవార్త



మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ సమయంలో ఇచ్చిన భరోసా మేరకు మాట నిలుపుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకోలేమని జెడ్పీటీసీ గోసల కాసులమ్మ అన్నారు. బుధవారం గ్రామంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి కాసులమ్మ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, పిక్కి పైడితల్లితోపాటు పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

# నేడు అటవీ సంరక్షణ బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలని నిరసన ప్రదర్శన

జగదాంబ, మే 17, ప్రభాతవార్త

భారత రాజ్యాంగంలోని షెడ్యూలు 5,6 ద్వారా గిరిజనులకు సంక్రమించిన స్వయంపాలన హక్కులు, 2006 అటవీ హక్కుల చట్టం,ప్రత్యేక పంచాయతీచట్టం ద్వారా పోరాడి సాధించుకున్న గిరిజన హక్కులను ఫారెస్టు కంజర్వేషన్ అమెండ్‌మెంట్ యాక్ట్ 2023 చట్టం ద్వారా అటవీ సంపదను అడ్డగోలుగా కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు మోడీ ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టింది. దీనికి నిరసనగా విదిసం ఐక్యవేదిక ఆధ్వర్యంలో18న విదిసం ఆధ్వర్యంలో విశాఖ జగదాంబజంక్షన్ లో గల ఎల్ఐసి అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని డా.బాసి వెంకటరావు కోరారు.

# మాజీ ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




## ఉత్తరాంధ్ర ఇన్చార్జి బుద్ద వెంకటన్న పిలుపు

అనకాపల్లి, మే 17 ప్రభాతవార్త

అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి బుద్ద వెంకన్న పత్రికా సమావేశం మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 19న శుక్రవారం ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి నుంకరమెట్ల జంక్షన్ నుంచి సాయంత్రం ఐదు గంటలకు రోడ్ షో ప్రారంభమవుతుందని మెయిన్ రోడ్డు మీదుగా నాలుగు రోడ్ల చేరుకొని అనంతరం అక్కడ నుంచి ఫోర్ రోడ్ల జంక్షన్లో బహిరంగ సభ ఉంటుందని కావున అనకాపల్లి పార్లమెంటు ఏడు నియోజకవర్గాల నుంచి భారీ స్థాయిలో స్వాగతం పలుకుతూ సభ విజయవంతం చేయాలని తెలియజేస్తూ ఈ వైసిపి ప్రభుత్వం ఒక్క ఛాన్స్ అని చెప్పి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలందరిని మోసం చేసిందని రాష్ట్రంలో మళ్లీ గాడిలో పడాలంటే కచ్చితంగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని అలాగే గతంలో అనకాపల్లిలో పీలా గోవింద్ శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేశారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద్ మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు టీడీపీ సాధికార సమితి రాష్ట్ర గవర ఇంచార్జి మల్ల సురేంద్ర బొడ్డేడ జోగు నాయుడు, కొణిన బాలాజీ, పోలవరపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెదతీనార్లలో 104 మెడికల్ క్యాంపు

నక్కపల్లి, మే 17, ప్రభాతవార్త



ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఎండివో దెందుకూరి సీతారామరాజు కోరారు. బుధవారం పెదతీనార్లలో నిర్వహించిన 104 వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. మండలంలోని ఏ గ్రామంలో వైద్య శిబిరాన్ని కొనసాగిస్తున్నారు. ఎటువంటి వ్యాధులు దృష్టికి వస్తున్నాయి. వారికి ఆ వ్యాధుల పట్ల ఇచ్చే సూచనలపై డాక్టర్లతో చర్చించారు. వైద్యులు ఎండివో చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ మైలపల్లి శ్రీను, ఎంపిటిసి మేరుగు నాగేశ్వరరావు, ఎఎన్ఎం, ఆశాలు ఉన్నారు.

# కూర్మన్నపాలెం గౌరీనగర్‌లో ఏపీఎస్ఆర్టీసీ బస్‌స్టాప్ ప్రారంభం

5వ పేజీ తరువాయి

మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి రాజశేఖర్, సీఐ ఉమామహేశ్వరరావు, వైసీపీ మహిళా నాయకురాలు రోజారాణి, ఏపీఎస్ఆర్టీసీ డీఎం రమణమూర్తి, గౌరీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు చదరం తులసీరామ్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నమస్తే స్కీం ద్వారా పారిశుద్ధ కార్మికులను ఆర్ధికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

గోపాలపట్నం, మే 17, ప్రభాతవార్త

నగరంలోని పారిశుద్ధ కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం 5వ జోన్ తాటిచెట్లపాలెంలోని ఎంఎస్ఎఫ్ 5లో నేషనల్ సేఫ్టీ సపాయికర్మాచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో నమస్తే స్కీం ద్వారా పారిశద్ధ కార్మికులకు జెసిబిలు సెప్టిక్ ట్యాంక్ వాహనాలను నగర మేయర్ జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఐదవ జోన్లో రెండు జెసిబిలు, ఒక సెప్టిక్ ట్యాంకును నమస్తే స్కీం ద్వారా కేంద్ర సంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సబ్సిడీపై అందించడం జరిగిందని తెలిపారు. జోనల్ పరిధిలో ఒక్కొక్క వాహానికి ఐదుగురు పారిశుద్ధ్య కార్మికులు గ్రూపులుగా ఏర్పడి నిర్వహిస్తారని ఈ వాహనాల్ని జీవీఎంసీ చెల్లిస్తుందని పేర్కొన్నారు. దీని ద్వారా దళారులు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరకుండా నేరుగా పారిశుద్ధ్య కార్మికుడికే లబ్ధి పొందవచ్చని తద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరాన్ని పరిపాలన రాజధానిగా ప్రకటించారని ఆయన పరిపాలన త్వరలోనే ఇక్కడ నుంచి కొనసాగుతుందని తద్వారా విశాఖ నగరం మరింత పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే జీవీఎంసీ పరిధిలో అన్ని జోన్ల కార్యాలయాలకు ఇటువంటి వాహనాలు సమకూర్చడం జరుగదుతుందని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదరపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు ఏఎం ఓ హెచ్ రాజేశ్, కార్యనిర్వహణ ఇంజనీర్ శ్రీనివాస్, విశాఖ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కోఆర్డినేటర్ సుధీర్, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్ శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఐటీ సోదాలు

## - ఎంవిపీ కాలనీలోని హయగ్రీవ కార్యాలయంలో తనిఖీలు - మేనేజింగ్ డైరెక్టర్ల ఇళ్లలో సోదాలు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖలోని హయగ్రీవ సంస్థలో బుధవారం ఐటీ శాఖ సోదాలు జరిపారు. 2019 ఎన్నికల్లో జరిగిన 100 కోట్ల ఆర్థిక లావాదేవీలు వాటికి సంబంధించిన కేసులో సోదాలు జరిపినట్టు సమాచారం. గత ఎన్నికల్లో ఈ సంస్థ ఓ పార్టీకి 52.5 కోట్లు ఎన్నికల నిధులు మల్లినట్టు అభియోగాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఈ స్కాంలో హయగ్రీవ నిర్వహకుడు జగదీశ్వరుడి పాత్రపై బలంగా ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా కాంట్రాక్టులు సంపాదించి, నిధులు సమకూర్చిన జాబితాలో హయగ్రీవ కంపెనీ కూడా ఉన్నట్టు తెలుస్తుంది. ఈ తరుణంలో ఎంవిపికాలనీలోని హయగ్రీవ కార్యాలయంలో ఐటి వర్గాలు తనిఖీలు చేపట్టాయి. అలాగే హయగ్రీవ మేనేజింగ్ డైరెక్టర్ జగదీశ్వరుడుతో పాటు పున్నం నారాయణరావు, రాధరాణి చిలుకూరి, అడిషనల్ డైరెక్టర్ నారాయణ శ్రీనివాస్ మూర్తి, ఇంద్ర కుమార్ చితూరి, నారాయణరావు, గున్నం ఇళ్లలో సోదాలు జరిపారు. ఢిల్లీ, హైదరాబాద్‌లో నవయుగ ఇతర కంపెనీల మీద జరిగిన సోదాలు, అక్కడ దొరికిన లింక్స్ ఆధారంగా విశాఖలో సోదాలు జరిపినట్టు సమాచారం.

# రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమంలో పాల్గొనడానికి తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్ నుంచి విమానంలో నగరానికి చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న నారా చంద్రబాబునాయుడుకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి ఎం.శ్రీభరత్ రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, శాసనసభ్యులు పి.గణబాబు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవిరావు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ బుద్దా నాగజగదీష్‌రావు తదితరులు ఘన స్వాగతం పలికారు.

# స్వామివారిని దర్శించుకొన్న చీఫ్ సెక్రటరీ

పెందుర్తి మే 17 ప్రభాతవార్త

సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని ఫైనాన్స్ స్పెషల్ ఛీఫ్ సెక్రటరి ఎస్ .ఎస్.రావత్ తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభముతో ఆహ్వానించారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఫార్మా నిర్వాసితకాలనీలో రక్తదాన శిబిరం

అగనంపూడి, మే 17, ప్రభాతవార్త



అగనంపూడి నిర్వాసితకాలలో అమ్మ బ్లడ్ క్యాంప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారుగా 100 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మీ యాజమాన్యం డైరెక్టర్ మూర్తి కాసిపల్లి శ్రీను, రాజు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన డిఎల్‌డిఓ

పరవాడ, మే17, ప్రభాతవార్త



గ్రామ సచివాలయాల్లో పౌర సేవలు సక్రమంగా ప్రజలకు అందించాలని సచివాలయ సిబ్బందిని అదేశించారు. అనకాపల్లి జిల్లా గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్, అనకాపల్లి డివిజనల్ డవలప్‌మెంట్ అధికారి మంజులావాణి అన్నారు. బుధవారం పరవాడ-2,తాణాం గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా డిఎల్‌డిఓ మంజులావాణి గ్రామ సచివాలయాల్లో అన్ని రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయాల పరిధిలో పౌర సేవలు ఎ విధంగా అందిస్తున్నారనే విషయాలను రికార్డులు పరిశీలించి సిబ్బంది నుండి వివరాలు రాబట్టారు. సచివాలయ భవనాల నిర్వాహణ, సిబ్బంది సమయ పాలనపై ప్రత్యేక పరిశీలన జరిపారు. సచివాలయ సిబ్బంది తప్పని సరిగా ప్రతి రోజు మధ్యాహ్నం3 గంటల నుంచి 5 గంటల వరకు జగన్నకు చెపుదాం ( స్ప ందన) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించాలని వాటిని అన్‌లైన్ చేసే సమయంలో ఫిర్యాదు ఏ డిపార్టుమెంటుకు చెందినది అనే విషయంపై అన్‌లైన్ చేయాలని డిజిటల్ అసిస్టెంట్‌లకు సూచించారు. మిగిలిన సచివాలయ సిబ్బంది హాజరు పరిశీలించి సచివాలయ పరిధిలో వారు చేస్తున్న పనుల గురించి అడిగి తెల్సుకున్నారు.డిఎల్‌డిఓ వెంట ఇఓపిఆర్‌డి పద్మజ, పరవాడ పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు,మండలపరిషత్ సీనియర్ అసిస్టెంట్ రాఘువ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాది హామీ పనులు పరిశీలించిన ఎండిఓ



పరవాడ, మే 17, ప్రభాతవార్త

అధిక ఉష్ణో గ్రతలు నమోదు అవుతున్న సమయంలో ఉపాది హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎండిఓ హేమసుం దరరావు అన్నారు. భుదవారం ఎండిఓ హేమసుందరరావు పరవాడ, వెన్నల పాలెం, గొర్లివానిపాలెం గ్రామాల్లో చేపడుతున్న ఉపాది హామి పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఉపాది కూలీలు తాము పనిచేస్తున్న ప్రదేశంలో కొళతల మేరకే వారికి పెమెంటు జరుగుతుందని అన్నారు. కూలీలు అందరు ఈ విషయాన్ని గమనించి పనిచేయాలని అన్నారు. ఎండల తీవ్రత కారణంగా కూలీలు తమ పనులను ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకే చేపట్టాలని సూచించారు. ఎండిఓ పర్యటనలో పరవాడ పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు పాల్గొన్నారు.

# ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి 65వ వార్డు టీడీపీ నాయకులు సంఘీభావం




గాజువాక, మే17, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 65వ వార్డు టీడీపీ అధ్యక్షులు రట్టి వాసు ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పెందుర్తి నియోజకవర్గంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి సంఘీభావం తెలపడానికి 65వ వార్డు నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తరలివెళ్లారు. కారులు, ఆటోలు, బైకుల పై భారీ ర్యాలీ నడుమ వెళ్లి సంఘీభావం తెలిపారు.

# చురుగ్గా శానిటేషన్ పనులు... పరిశీలించిన ఎండివో

నక్కపల్లి, మే 17, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట గ్రామంలో శానిటేషన్ పనులను బుధవారం పెద్ద ఎత్తున చేపట్టారు. ఇటీవల జిల్లా కలెక్టర్ గ్రామానికి వచ్చిన సందర్భంలో అక్కడక్కడ చెత్తను చేసిన ఆయన త్వరితగతంగా చెత్తను తొలగించాలని, గ్రామమంతా కాల్వల్లో పూడిక తీత పనులు చేపట్టండని ఆదేశించగా ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవోపిఆర్టీ వెంకట నారాయణల పర్యవేక్షణలో గ్రామమంతా క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దారు. ఎండివో సీతారామరాజు దగ్గరుండి కుప్పలుకుప్పలుగా ఉన్న చెత్తను జెసీబీల ద్వారా తొలగించారు. కార్యదర్శి పివిపి రాజశేఖర్, సచివాలయ సిబ్బంది గ్రామమంతా కాల్వలను శుభ్రం చేసే విధంగా దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామంలో ఎక్కడ బడితే అక్కడ చెత్తవేయరాదని, తడిపొడి చెత్తను వేరు చేసి సంపద కేంద్రాలకు తరలించాలని ఎండివో గ్రామస్తులకు సూచించారు. ప్లాస్టిక్ నిషేధించామని ఏ ఒక్కరూ వాడినా చక్యలుంటాయని, గ్రామంలో వ్యాపారస్తులతో మాట్లాడి వాడకాన్ని చేయవద్దని చెప్పాలని కార్యదర్శి రాజశేఖర్‌కు సూచించారు.

# ఘనంగా రెహమాన్ జన్మదిన వేడుకలు

గాజువాక, మే17, ప్రభాతవార్త



జీవీఎంసీ 59వ వార్డు మాజీ సైనికుల కాలనీ వద్ద వార్డు ఇంచార్జి రేవళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా వార్డు అధ్యక్షులు పుర్రె సురేస్‌యాదవ్ హాజరయ్యారు. సమావేశమనంతరం నియోజకవర్గ పరిశీలకులు ఎస్ఎ రెహమాన్ జన్మదిన వేడుకలు పండగ వాతావరణంలో కేక్ కట్ చేయడం జరిగింది. అలాగే మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంటారావు, సంపత్, ఖాన్, భూపతి, గాలి సన్యాసిరావు, పెద్దిరాజు, రాజు, ఎడ్ల సత్యనారాయణ, సరోజ, అప్పలరాజు, కుంచారావు, రమణ, గిరి, బుల్లబ్బాయి, ఖాలీషా, జిలాని, దేవర రమేష్, గృహసారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



గాజువాక, మే17, ప్రభాతవార్త.

శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో షీలానగర్ అయ్యప్ప దేవాలయంలో బుధవారం మజ్జిగ చలివేంద్రాన్ని గురుస్వామి అదపాక వెంకటరమణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10ఏళ్లగా ప్రతీ సంవత్సరం మే, జూన్ మాసాలలో రెండు నెలల పాటూ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమానికి విరాళ దాత పొలమరశెట్టి భూలిరాజు కుమారుడు బాలకృష్ణ జ్ఞాపకార్ధంగా రెండు రోజుల పాటూ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూరాడ అప్పలనాయుడు, ఆళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఐటీ సోదాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖలోని హయగ్రీవ సంస్థలో బుధవారం ఐటీ శాఖ సోదాలు జరిపారు. 2019 ఎన్నికల్లో జరిగిన 100కోట్ల ఆర్థిక లావాదేవీలు, వాటికి సంబంధించిన కేసులో సోదాలు జరిపినట్టు సమాచారం. గత ఎన్నికల్లో ఈ సంస్థ ఓ పార్టీకి 52.5 కోట్లు ఎన్నికల నిధులు మల్లినట్టు అభియోగాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఈ స్కాంలో హయగ్రీవ నిర్వహకుడు జగదీశ్వరుడి పాత్రపై బలంగా ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా కాంట్రాక్టులు సంపాదించి.. నిధులు సమకూర్చిన జాబితాలో హయగ్రీవ కంపెనీ కూడా ఉన్నట్టు తెలుస్తుంది. ఈ తరుణంలో ఎంవీపీ కాలనీలోని హయగ్రీవ కార్యాల యంలో ఐటీ వర్గాలు తనిఖీలు చేపట్టాయి. హయగ్రీవ మేనేజింగ్ డైరక్టర్ జగదీశ్వరుడుతో పాటు పున్నం నారాయణ రావు, రాధరాణి చిలుకూరి, అడిషనల్ డెరైక్టర్ నారాయణ శ్రీనివాస్ మూర్తి, ఇంద్ర కుమార్ చితూరి, నారాయణ రావు గున్నం ఇళ్లలో సోదాలు జరిపారు. ఢిల్లీ, హైదరాబాద్‌లో నవయుగ ఇతర కపెనీల మీద జరిగిన సోదాలు అక్కడ దొరికిన లింక్స్ ఆధారంగా విశాఖలో సోదాలు జరిపినట్టు సమాచారం.

# భూముల రీసర్వేలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

## ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ హెచ్చరికలు జారీ

పాడేరు, మే 17, ప్రభాతవార్త



జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పథకం భూముల రీ సర్వే చేయడంలో అలసత్వం ప్రద ర్శిస్తే సర్వేయర్లపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ హెచ్చరించారు. బుధవారం ఆయన కార్యాలయంలో అనంత గిరి, అరకు వ్యాలీ, పాడేరు, పెదబయలు, జి.కె. వీధి, కొయ్యూరు, చింతపల్లి, ముంచంగి పుట్టు మండలాల సర్వే అధికారులతో రీ సర్వే పురోగతిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో జాప్యం చేయకుండా నిర్దేశించిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలని పేర్కొన్నారు. భూ సర్వే సక్రమంగా నిర్వహించ వలసిన బాధ్యత గ్రామ సర్వేయర్లు పైనే ఉందన్నారు. తహశీల్దారులు పనిచెప్పారని రీ సర్వేను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. సర్వేయర్లు మూడు బృందాలుగా ఏర్పడి వెక్రరైజేషన్, క్షేత్ర స్థాయిలో సర్వే, డేటా ఎంటీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అధికారులు మండల స్టాయిలో గ్రామ సర్వేయర్లతో సమావేశాలు నిర్వహించి సర్వే వేగంగా పూర్తి చేయాలని సూచించారు. తీసుకుని వచ్చిన రోవర్లు అన్ని పని చేయాలని, రోవర్లను ఖాళీగా ఉంచడానికి వీలు లేదన్నారు. 2140 గ్రామాలను సర్వే చేయవలసి ఉండగా 460 గ్రామాల్లో సర్వే పూర్తి చేశారని చెప్పారు. సర్వే ప్రక్రియ కోసమే ప్రభుత్వం గ్రామ సర్వేయర్లను నియ మించిందని ప్రభుత్వ ఆకాంక్షల కనుగుణంగా పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే నాగేశ్వరరావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, ఏడు మండలాల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 20న గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష

పాడేరు, మే 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి ప్రవేశములకు ప్రవేశ పరీక్ష మే 20న 5,6,7,8,వ తరగతులకు ఉదయం గం.10 నుండి 12గంటల వరకు, కళాశాలలకు మధ్యాహ్నం 2.30 నుండి 5గం.ల వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించబడును. ఈ పరీక్షకు సంబంధించిన అభ్యర్థుల హాల్ టిక్కెట్లు హెచ్‌టిటిపిఎస్//ఏపిఆర్ఎస్.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచబడినవి. ఈనెల 15 నుండి అభ్యర్థులు తమ కాండిడేట్, పుట్టిన తేదీ ద్వారా వెబ్‌సైట్ నుండి హాల్ టిక్కెట్లను డౌన్ లోడ్ చేసికొనవచ్చును. హాల్ టిక్కెట్లు పోస్ట్ ద్వారా పంపబడవు. అభ్యర్థులు హాల్ టికెట్‌లో తమకు కేటాయించిన పరీక్షా కేంద్రానికి గంట ముందు చేరుకొనవలెను.

# వీసంకి వరించిన డైరెక్టర్ పదవి

## సత్కరించిన వైకాపా శ్రేణులు- కష్టపడితే గుర్తింపు ఉంటుంది : అయినంపూడి





నక్కపల్లి, మే 17, ప్రభాతవార్త

రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు, మాజీ డిసిసిబి డైరెక్టర్ వీసం రామకృష్ణకు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి, మౌళిక సదుపాయాల సంస్థ డైరెక్టర్‌గా నేరుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించడంతో వైకాపా శ్రేణులు రామకృష్ణను ఘనంగా సత్కరించారు. బుధవారం పార్టీ కార్యాలయం వద్ద ముందుగా దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ పార్టీ శ్రేణులు జగన్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు మాట్లాడుతూ వైకాపాలో జగనన్న నాయకత్వంలో కష్టపడి పనిచేస్తే ఎటువంటి గుర్తింపు ఉంటుందనడానికి రామకృష్ణనే ఉదాహరణ అన్నారు. రామకృష్ణ లాంటి వ్యక్తికి ఇటువంటి గొప్ప అవకాశం రావడం వల్ల ఈ ప్రాంతంలో వైకాపా మరింతగా బలపడేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. తన నాయకత్వంలో అందరం కలిసికట్టుగా 2024లో ముఖ్యమంత్రిగా జగనన్న సీఎం చేయడమే లక్ష్యంగా ఇదే స్పూర్తితో ముందుకు పోతామని రాజు అన్నారు. వీసం రామకృష్ణను సత్కరించిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సర్పంచ్‌లు పొడగట్ల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, ఎల్లేటి సత్యనారాయణ, ఉపసర్పంచ్ వీసం రాజు, గొడుగుల బంగారాజు, అల్లాడ కొండబాబు, మేనబాల తాతారావు, ముద్దా శ్రీను, జిల్లా విద్యార్థి విభాగపు అధ్యక్షులు కొప్పి శెట్టి హరిబాబు, ముద్దా సన్యాసిరావు, మాడెంరాజు, గిడుతూరి నాగబాబు, గుతకాలరాజు (డ్రైవర్), కర్రిబాబ్జీ, కొల్నాటి నానాజీ, తాతాజీ, తుమ్మకల్పన, కొల్నాటి దుర్గాప్రసాదు, నవరనూకరాజు శర్మ, తూము దుర్గాప్రసాదు వెదుళ్ల పాపారావు, వెదుళ్ల రమణ, అప్పారావు, కొల్నాటి బుజ్జి (ఎంపీటీసీ)లు ఉన్నారు.

# ఉపాధి పనులు పరిశీలన

## కూలీల పట్ల జాగ్రత్తలు తీసుకోండి : ఎండివో సూచన

నక్కపల్లి, మే 17,ప్రభాతవార్త



ఆయన ఎండివో దెందుకూరి సీతారామరాజు. మండలంలో 272 రూపాయలు ప్రతి ఒక్క కూలీకి ప్రతీ రోజు చేరాలనే ఏకైక లక్ష్యంతో ఒక ప్రయోగం చేస్తే మరో ప్రక్క మండుతున్న సూరీడు తాపానికి గురి కాకుండా తీసుకోవాల్సిన చర్యలను దృష్టిలో ఉంచుకుని ఎపివో ఈశ్వరరావును వెంట బెట్టుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుతెల్లవారే సరికే పని ప్రదేశంలో ఉంటున్నారు. మండలంలోని ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలను అధిగమించాలనే ప్రధాన ధ్యేయంతో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి జాబ్ కాడ్డు సిద్ధం చేస్తూ పనిలోకి ఆహ్వానిస్తున్నారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు ఇందులో భాగంగా ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పనులను పరిశీలించగా బుధవారం కాగిత, నా య్యయంపూడి, నక్కపల్లి ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఆ గ్రామ సర్పంచ్‌లు పోతంశెట్టి రాజేష్, రెడ్డి వరహాలబాబు, ఎంపిటిసి అకేటి గోవిందరావులతో పాటు కార్యదర్శులు నర్సింహరాజులతో వేసవిని దృష్టిలో ఉంచుకుని కూలీలకు ఎటువంటి ఎండ దెబ్బకు గురికాకుండా చేయాల్సిన చర్యలపై మాట్లాడారు. ఈ మేరకు కూలీలకు వైద్య సిబ్బందితో మాట్లాడి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ప్రతీ ప్రదేశంలో మంచి నీటిని ఏర్పాటు చేసుకోవాలని, ప్రధానంగా కూలీకి వచ్చేవారు ఉదయం సద్ది అన్నం, మజ్జి అన్నం ఇలా తెచ్చుకుంటే కొంత శరీరం ఎండ దెబ్బకు గురికాకుండా ఉపయోగపడే అవకాశాలు ఉంటాయని ఎండివో సూచించారు. ఆయనతోపాటు విఆర్‌పీలు, ఎఎన్ఎంలు, ఇసి, టిఎ, గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

## ఏజెన్సీలో మండే ఎండలు



చింతపల్లి, మే 17, ప్రభాతవార్త

మునుపెన్నడూ లేని విధంగా మన్యంలో ఎండలు మండుతున్నాయి. వారం రోజుల క్రితం వరకు ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు, దట్టమైన పొగ మంచు, చలి గాలుల తీవ్రతో వణికిన మన్యం వాసులు ప్రస్తుతం ఎండల తీవ్రతకు విలవిల్లాడు తున్నారు. మైదాన ప్రాంతాల్లో వలె మన్యంలోను సూరీడు భగభగ మంటున్నాడు. వారం రోజుల నుంచి ఏజెన్సీలో పగటి ఉష్ణోగ్రతలు అధికమయ్యాయి. ఉదయం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. మధ్యాహ్నం సుమారు 12 గం.నుంచి ఎండ మరింత తీవ్ర రూపం దాల్చి విజృంభించడంతో మన్యం వాసులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి హడలి పోతు న్నారు. ఎండల ధాటికి గొడుగులను ఆశ్రయిస్తున్నారు. శీతల పానీయాల అమ్మకాలు అధికమయ్యాయి. కూల్‌డ్రింక్స్‌తో పాటు ఐస్ క్రీములు, మజ్జిగ మంచినీటి ప్యాకెట్ వంటివి సేవిస్తూ ఉపశమనం పొం దుతున్నారు. చేతిలో నగదు తక్కువగా ఉన్న గిరిజనులు బావులను, బోర్లను ఆశ్రయించి గొంతు తడుపు కుంటున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. వేసవికాలంలో ఏజెన్సీ చల్లదనానికి పెట్టింది పేరు. అటువంటిది నేడు ఏజెన్సీ మైదాన ప్రాంతానికి ఏ మాత్రం తీసి పోవడం లేదు. ఒకప్పుడు అధికంగా కనిపించే అడవులు నేడు కనిపించడం లేదు. వాతావరణంలో కాలుష్యం పెరిగిపోతుంది. రహదారుల విస్తరణతో మన్యంలో మరిన్ని వృక్షాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. రానున్న రోజుల్లో మన్యానికి కష్టకాలం తప్పదని చెప్పక తప్పదు.

## ఆగని ప్లాస్టిక్ వినియోగం... పట్టించుకోని అధికారులు



యలమంచిలి, మే 18, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై పూర్తి నిషేధమని గతంలో మున్సిపాలిటీ అధికారులు రాజకీయ నాయకులు ర్యాలీలు నిర్వహించి పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు లేకుండా చేస్తామన్నారు కానీ అది ప్రకటనలకు మాత్రమే పరిమితంగా కనిపిస్తోంది. యలమంచిలి పట్టణంలో ప్రతి షాపు దగ్గర, రోడ్డు పక్కన అమ్మే వారి దగ్గర కవర్లు లేకుండా వ్యాపారాలు ఏమీ జరగటం లేదు. మునిసిపాలిటీలో సచివాలయ పరిధిలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఎంతమంది ఉద్యోగస్తులు ఉన్న కవర్ల నిషేధించడంలో మాత్రం శ్రద్ధ కనిపించడం లేదు. ప్రకటనలతో మాత్రమే సరిపెట్టుకుంటున్నారు. అప్పుడప్పుడు మాత్రమే ఒకటి రెండు షాపులపై దాడులు నిర్వహించి కవర్లు వినియోగిస్తున్నారు అంటూ వారికి ఫైన్లు విధించి చేతులు దులుపుకుంటున్నారు. పూర్తిస్థాయిలో అమలు చేయడానికి ఎవరూ ముందుకు సాహసించడం లేదు. మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి పదవి చేపట్టిన తర్వాత యలమంచిలిలో పూర్తిస్థాయిలో కవర్లను నిషేధానికి కట్టుబడి ఉన్నానని తనవంతుగా సహకారాలు అందిస్తానని తెలియజేస్తున్న మున్సిపల్ శాఖలోని దిగు స్థాయి అధికారులు మాత్రం ఏ మాత్రం దీనిపై అవగాహన లేకుండా పనిచేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ చైర్మన్ అడిగినప్పుడు మాత్రమే దిగు సిబ్బంది షాపులో ఒకటి రెండు షాపుల మీద దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారే తప్ప ఎవరు కవరు స్వచ్ఛందంగా కవర్లను నిషేధంపై ముందుకు రావడం లేదు. పట్టణంలో చిన్న షాపు మొదలుకొని పెద్ద షాపులు దగ్గర కవర్లు ఎక్కువగా ఇస్తున్నారు వారి పైన చర్యలు తీసుకోరు కానీ రోడ్డు పక్కన గంపలతో తెచ్చుకుని అమ్ముకునే వారిపై మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమిస్తున్నారు. మున్సిపల్ అధికారుల్లో ప్రధానంగా ప్రజా ఆరోగ్య శాఖ అధికారులకు ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధం ఉన్నది అనే మాట పూర్తిగా మరిచిపోయారు. శానిటేషన్ సెక్రటరీలు ప్రతిరోజు కవర్లు ఎవరైతే ఎక్కువగా వినియోగిస్తున్నారు. వారి మీద జరిమానాలు విధించాలి కానీ శానిటేషన్ సెక్రటరీలు ఆ విధంగా పని చేయడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రకటనకే పరిమితం కాకుండా కవర్ల నిషేధంపై పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



యలమంచిలి, మే 18, ప్రభాతవార్త

యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 19న శుక్రవారం అనకా పల్లికి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విచ్చేయుచున్నారు. కావున, జన సమీకరణ ఈ సమావేశం చర్చించారు. యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన పార్టీ నాయకులను పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పాల్గొన్నారు. నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి పర్యటన విజ యవంతం చేయాలని యల మంచిలి నియోజకవర్గంలో నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు అభిమానులు పాల్గొనే విధంగా ఉం డాలని ఎమ్మెల్సీ చిరంజీవిరావు పిలుపునిచ్చారు. పప్పల చలపతిరావు మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని, ప్రజలందరూ మరలా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన వేపాడ చిరంజీవిరావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీమర్శెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయ్ బాబు, యలమంచిలి టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, యలమంచిలి మం డల పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, జనరల్ సెక్రటరీలు ఆడారి రమణబాబు, పోతిన శివ, క్లస్టర్ ఇన్‌చార్జిలు ఆడారి ఆదిమూర్తి, బొద్దపు రమణ, బోడపల్లి సత్యనారాయణ, ఏంద్రా అప్పలనాయుడు, కొర్రపాటి వీర రాజశేఖర్, దొడ్డి రమేష్, జడ్పీటీసి ఇన్‌చార్జిలు పతివాడ చిన్నం నాయుడు, మంగరాజు, రాజన వెంకు నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుక్స్ చదవడం వాటిపై విద్యార్థులకు అవగాహన



యలమంచిలి, మే 17, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. చిన్న వయసులోనే విద్యార్థులు బుక్స్ చదవడం వాటిపై అవగాహన కల్పించేందుకు ఈ సమ్మర్ క్యాంపు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పారావు అధ్యక్షతన బుధవారం స్టోరీ టెల్లింగ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి.ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్షక పథకం పట్టాల పంపిణీ



యలమంచిలి, మే 17, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక సచివాలయం పరిధిలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్షక పథకం పట్టాలను యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పిటిసి సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి పేద రైతు పట్టాదారు పాసుబుక్ లేక చాలా ఇబ్బందులు పడేవారు ఈ సర్వే మనకు స్వతంత్రం రాకముందు జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత ఎంతోమంది పేద రైతులకు మేలు జరిగే విధంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పేద రైతు గుండెల్లో స్థిర స్థానం సంపాదించుకున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మరోక్కసారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మండల పార్టీ నాయకుడు సేనాపతి రాము గ్రామ పార్టీ అధ్యక్షులు కర్రి రవి సచివాలయం కన్వీనర్ పెదపూడి కుమారి దిమిలి రమణబాబు వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## సీతంలో పల్సర్ బైక్ రమణ నూతన ఆల్బమ్ సరోజ పోస్టర్ ఆవిష్కరణ



మాధవధార, మే 17, ప్రభాతవార్త

పల్సర్ బైక్ రమణ పాడి, అభినయించిన వంటి సరోజ నూతన ఆల్బమ్ పాట పోస్టర్ ఆవిష్కరణ మహోత్సవం సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పల్సర్ బైక్ రమణ, కొరియో గ్రాఫర్ రితిక్ మాస్టర్ విచ్చేశారు. పోస్టర్ని విడుదల చేస్తూ కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశి భూషణ్‌రావు మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని సాధించినటువంటి పల్సర్ బైక్ రమణని అభినందిస్తూ, ఇతను అహర్నిశలు శ్రమిస్తే ఇంతటి స్థాయికి చేరుకున్నారని, అలాగే ప్రతి ఒక్కరు కూడా కృషి, శ్రమ, పాటు అద్భుతం కూడా వరించాలని, ఈ కొత్త సరోజ ఆల్బమ్ కూడా అద్వితీయమైన విజయం సాధించాలని ఆశీస్సులు అందజేశారు. పల్సర్ బైక్ రమణ మాట్లాడుతూ ఇంట్లో సమస్యల వలన పదో తరగతి మాత్రమే చదువుకోవాల్సి వచ్చిందని ఎన్నో అవమానాలను భరించి, కష్టాలను ఎదుర్కొని, ప్రేక్షకులు అందించిందంతో అందరి మన్ననలను పొంది ఇంతటి స్థాయికి చేరుకున్నానని తన ఆనందాన్ని తెలియజేశారు. రితిక్ మాస్టర్ మాట్లాడుతూ ఈ సాంగ్ కోసం చాలా కష్టపడ్డామని, డాన్స్ రాదంటూనే రమణ భయ్యా చాలా చక్కగా చేశారని, ఈ వీడియోని సీతం కళాశాలలో జరుపుకుంటున్నందుకు, ఇంతటి అవకాశం కల్పించినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అధ్యాపకులు, విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిలవడానికి నీడను కల్పించలేని నాయకులేల : పిట్ట సురేష్



భీమునిపట్నం, మే,17, ప్రభాతవార్త

భీమునిపట్నం నియోజకవర్గంలోనే ముఖ్య కూడలి అయిన తగరపువలస జంక్షన్ నుండి ప్రతిరోజూ వేలాదిమంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తూ వుంటారు. ప్రధాన వాణిజ్య కేంద్రం కావడం వల్ల చుట్టుపక్కల గ్రామాల నుండి ఎంతోమంది ఇక్కడికి వస్తుంటారు. కానీ ప్రయాణీకులు నిలుచోవడానికి ఈ కూడలిలో ఒక్క బస్టాండ్ కూడా లేకపోవడం చాలా బాధాకరం. బస్సులు ఏఏ ప్రాంతాలకు ఎప్పుడెప్పుడు వస్తాయో, వెళ్తాయో నిర్దిష్ట సమయాలు తెలియజేసే బోర్డులు లేవు, బస్సు వచ్చేంతవరకు వేచి ఉండడానికి అవసరమైన బస్సు షెల్టర్లు గానీ, బెంచీలు గానీ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మండుటెండలోనైనా, భారీ వర్షం లోనైనా ప్రయాణీకులు రోడ్లపై నిల్చొని అవస్థలు పడుతున్న ప్రయాణికుల ఆవేదన తెలుసుకొని ప్రజలకు సదుపాయాలు కల్పించలేని నాయకత్వం ఎందుకు అని విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ అన్నారు. గడచిన 18సం.ల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామన్న మాట – నీటిమూట అయిపోతుంది. కాంప్లెక్స్ మాట దేవుడెరుగు కనీసం బస్సు వచ్చేంతవరకు వేచి ఉండడానికి అవసరమైనటువంటి షెల్టర్లు నిర్మించాలని ప్రజల తరపున విన్నవించుకుంటున్నాను. రాష్ట్రంలో చాలా కార్పొరేషన్ల పరిధిలో ప్రయాణీకులు, పాదచారులు సేద తీరడానికి, నిల్చోడానికి ఎండ దెబ్బ తగలకుండా గ్రీన్ షెల్టర్లు నిర్మాణం చేస్తూ ఉంటే జీవీఎంసీలో ఫస్ట్ వార్డులో కనీసం నిల్చొనేందుకు షెల్టర్లు సదుపాయం కల్పిద్దామని నాయకులకు ఆలోచన రాకపోవడం శోచనీయం. ప్రతిరోజు ఈ జంక్షన్ నుండి ప్రయాణం చేసే వృద్ధులు, వికలాంగులు, పిల్లలు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు పడుతున్న ఇబ్బందులను ఒక్కసారి చూసిన ఏ ఒక్కరికైనా మనసు చలించక మానదు. ఇప్పటికైనా నాయకులు ప్రజల ఇబ్బందులు, ఆవేదనను అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన తగరపువలస కూడలిలో బస్ షెల్టర్లు నిర్మాణం చేయాలని. తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.

## మత్స్యకారులకు అండగా టిడిపి..

### అధినేతకు వినతిపత్రం సమర్పించనున్న మత్స్యకారులు



భీమునిపట్నం, మే 17, ప్రభాతవార్త

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, అన్ని రంగాల్లో వారి వెనుకుబాటుతనానిక స్వస్తి పలికేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని కోరి, వినతిపత్రం సమర్పిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య అన్ని రంగాల్లో మత్స్యకారులు వెనుకబడి ఉన్నారని, వారిని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేయనున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం విశాఖపట్నానికి రానున్న సందర్భంగా అదేరోజు సాయంత్రం పెందుర్తిలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొంటారని, గురువారం ఉదయం 10గం.లకు జిల్లాలో ఉండే మత్సకారులతో ముఖాముఖి కార్యక్రమంలో అధినేత పాల్గొంటారని చెప్పారు. అదే సమయంలో మత్స్యకారుల సమస్యలపై అధినేతకు వినతిపత్రం సమర్పించి వివరిస్తామని అన్నారు. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరప్రాంతం ఉందని, 9 జిల్లాలో సుమారుగా 600 లకు పైగా గ్రామాల్లో మత్స్యకారులు జీవిస్తున్నారని అన్నారు. మత్స్యకారుల స్థితిగతులపై 1955 సంవత్సరంలో కాకా సాహెబ్ కాలేల్కర్ వెనుకబడిన తరగతుల అధ్యయన కమిటీని నియమించిందని అన్నారు. తీరంలో మత్సకారులు ఆర్థిక, అసమానతలు మధ్య నిస్పృహతో బ్రతుకుతున్నారని, వారిని ఎస్టి జాబితాలో చేర్చాలని సిఫారసు చేసిందని గుర్తు చేశారు. 1965లో టి.ఎస్. లోకూర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సిఫారసుల కమిటీని నియమించిందని, అదేవిధంగా 1967లో అనిల్ కె.చంద్ అధ్యక్షతన వేసిన కేంద్ర కమిటీ, 1977లో బిసి మండల కమీషన్ కూడా మత్సకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని సూచించాయని అన్నారు. 1996 జులై 7న అప్పటి ప్రధానమంత్రి దేవగౌడకు మత్స్యకారుల పెద్దలు వినతిపత్రం సమర్పించి ఎస్టీ జాబితాల్లో చేర్చాలని కోరారని చెప్పారు. ఇన్నీ రకాల కమిటీలు నివేదికలు ఇచ్చినా మా మత్స్యకారుల బ్రతుకులు ఇలానే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో 18 లక్షలకు పైగా మత్స్యకారులు ఉన్నారని ప్రభుత్వమే చెబుతుందని అన్నారు. మత్స్యకారులకు 8 శాతం రిజర్వేషన్ కల్పించి చట్ట సభల్లో అవకాశాలు కల్పించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబు నాయుడు వలనే మత్స్యకారులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం మాకుందని అన్నారు. 50సంలు నిండిన మత్స్యకారులకు పింఛన్ ఇచ్చేది చంద్రబాబు అని, వలలు, బోట్లు, ఇంజన్లు 50 శాతం సబ్సిడీతో ఇచ్చేది చంద్రబాబు అని బిసి, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ రుణాలు ఇచ్చేది చంద్రబాబు అని, వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు భరోసా ఇచ్చేది చంద్రబాబు అని అన్నారు. అందుకే మత్స్యకారులకు న్యాయం జరగాలంటే నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని గంటా నూకరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ సుత్తమ్మ తల్లి ఉత్సవాలు



భీమునిపట్నం, మే 17, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, భీమిలి మండలం, చిప్పాడ గ్రామంలో కొలువైనా శ్రీ సుత్తమ్మ తల్లి ఉత్సవాలకీ 300 ఏళ్లుకు పైగా చరిత్ర ఉంది. పూర్వకులు కథనం ప్రకారం విజయనగరం జిల్లా, బొబ్బిలి నుంచి చిప్పాడలో కొలివైనట్ల పూర్వకులు చెప్పుతున్నాటారు. ప్రతి 2 సంవత్సరంలకీ ఒక్కసారి పండుగ, ఒక్కసారి వారాలు మహోత్సవ నిర్వహించడం జరుగుతుంది. ఈ పండుగ కోసం 2 తెలుగు రాష్ట్రాలతో పాటు భీమిలి, భోగాపురం మండలం నుంచి ఆర్మీలో విధులు నిర్వహించ సైనికులు ఈ పండుగకు లీవులు పెట్టుకొని వస్తారు. పండుగకీ సోమవారం తొలేళ్ళు ఉత్సాహం, మంగళవారం రథలు ఉత్సహం, బుధవారం అనుపు ఉత్సాహం నిర్వహించడం జరుగుతుంది. ఈ అనుపు ఉత్సాహం మిట్ట మధ్యాహ్నం 12గం.లకు నిర్వహించడం ఒక ప్రత్యకత ఉంది. బ్రిటిష్ కాలంలో రెవెన్యూ సిబ్బంది శిస్తూ వసూలు కీ చిప్పాడ కేంద్రంగా వచ్చేటప్పుడు ఎవ్వరు ఉండే వారు కాదు. ఒక ఏడాది మంగళవారం చీకటి పడే వేళ ప్రజలు అంత అమ్మవారి కీ అనుపు ఉత్సాహం నిర్వహించే టైమ్‌లో బ్రిటిష్ అధికారులు ముకుమ్మడిగా దాడి చేసి శిస్తూ చెల్లించని వాళ్ళు నీ అందరని విజయ నగరం పోలీస్ స్టేషన్‌కీ తరిలించారు. అందువల్ల అనుపు ఉత్సాహం ఆగి పోయింది. భక్తులు ఎవ్వరు అమ్మవారికీ మొక్కులు చెల్లించు కోలేదు అమ్మ వారు కోపంతో అధికారులకీ అందరికి అనారోగ్యం పాలయ్యారు. వెంటనే బందీలను విడిచి పెట్టారు. విజయనగరం నుంచి నడచుకొని చిప్పాడ చేరే సరికీ మధ్యాహ్నం 12గం.లకు అమ్మ వారి అనుపు ఉత్సాహం నిర్వహించడం జరిగింది. ఈ ప్రాంతంలో 4 పంచాయితీలు 14గ్రామాలలో ప్రజలు తొలి సంతానంకీ అమ్మ వారి పేర్లు పెడతారు. అందుకే ఇక్కడ ఎక్కువ మంది చిట్టమ్మ, సుత్తియ్య, చిట్టీయ్యా, చిట్టి బాబు, సుత్తమ్మ పేర్లు పెడతారు. 2023 సంవత్సరం తేది 17 బుధవారం వారాలు ఉత్సాహం నిర్వహించడం జరిగింది. తెల్లవారి 2గం.కు నుంచి అమ్మవారి అభిషేకం, మంగళ హరతి తర్వాత ధర్మనము కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 14గ్రామల ప్రజలు అమ్మవారికీ పసుపు కుంకుమ సమర్పించడం జరిగింది. భక్తులకీ ఎండ తీవ్రత కోసం చిప్పాడ హైటెక్ యూత్, ఆర్మీ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్ర మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## గురుస్వామి ఆకెళ్లకి ఘన నివాళి



భీమునిపట్నం, మే 17, ప్రభాతవార్త

క్రీ.శే..గురుస్వామి ఆకెళ్ళ నరసింహామూర్తి సంస్మరణ సభకు పలువురు భక్తులు, శిష్యు లు, అభిమానులు, భీమిలి నియోజక వర్గం ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్ హాజరయ్యి గురుస్వామి కి నివాళులు అర్పించారు. అనం తరం భగవంతుడుకి గురుస్వామి చేసిన సేవలు ఆలయాభివృద్ధి కోసం మాట్లాడారు. ఎంతో మంది శిష్యులు అభిమానాన్ని పొందిన గురుస్వామి కోసం రెండు నిముషాలు మౌనం పాటించారు. పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు హాజరయ్యి గురుస్వామి కోసం మాట్లాడి బాధతో దుఖించారు. వారి కుటుంబానికి ఓదార్చి మేము ఉన్నాం అని ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు.

## ఎన్.సి.సి. క్యాంపు ప్రారంభం



భీమునిపట్నం, మే 17, ప్రభాతవార్త

3(ఎ) నేషనల్ యూనిట్, ఎన్.సి.సి. వారి ఆధ్వర్యంలో 11 నుండి 20 వరకు ది సెడార్ పాఠశాల, గొల్లపాలెంలో 500 మందితో ఎన్.సి.సి. క్యాంపు ప్రారంభమైంది. ఈ క్యాంపు కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమునిపట్నం పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఎస్.ఐ. చిరంజీవిరావుతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ట్రాఫిక్ నియమ నిబంధన విద్యార్థులు జీవితంలో ఎలా పాటించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో 3(ఎ) నావేల్ యూనిట్ కమాండర్ ఆఫీసర్ సి.జి. ఇంగ్లీశ్వర్, ఆఫీస్ సి.ఐ. ఈశ్వరరావు, నేవీ సిబ్బంది, ది సెడారు పాఠశాల ఎన్.సి.సి.ఎ. ఎన్.ఓ. పి.ఈశ్వర్ పాల్గొన్నారు.

## పద్మనాభం జడ్పిటిసి సుంకర గిరిబాబును సన్మానించిన ఉపాధ్యాయులు



పద్మనాభం, మే 17, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో ఉన్న మండల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పద్మనాభం జడ్పిటిసి ఎస్.గిరిబాబును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. 2023–2023 సంవత్సరాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సాలువలతో సన్మానించి మెమొంటోళ్లను విద్యార్థులకు ఇచ్చి విద్యార్థులను మరింత ప్రోత్సహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో కూడా ఉత్తీర్ణత శాతాలను పెంచి పద్మనాభ మండలాన్ని విశాఖపట్నం జిల్లాలో ప్రథమంగా వచ్చేటట్లు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం మండలంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పద్మనాభ ఎంఈఓ ఎం.శివరాణి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా పద్మనాభం మండల తెలుగు యువత అధ్యక్షులు కెవి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



పద్మనాభం, మే 17, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కేవీ సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పద్మనాభంలో ఉన్న కుంతీ మాధవస్వామి ఆలయంలో బుధవారం పద్మనాభం మండలం తెలుగు యువత అధ్యక్షులు కాళ్ళ వెంకట సత్యనారాయణ జన్మదిన సందర్భంగా పద్మనాభ స్వామి సన్నిధిలో పద్మనాభం తెలుగు దేశం పార్టీ ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి నాయుడు వేదమంత్రాలతో పూజ జరిపించి దుశ్శాలువాతో సత్కరించి స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని స్వామిని కోరుతూ శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి చిత్ర పటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు పాల్గొన్నారు. అలాగే పద్మనాభం మండలంలో ఉన్న 22 గ్రామ పంచాయితీల గ్రామ టిడిపి అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు యువత పెద్ద సంఖ్యలో కెవి సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## టెన్త్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ



పద్మనాభం, మే 17, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో 2022–2023 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల నుండి 10వ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బుధవారం ఎంపీడీవో ఎం.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అభినంద సభ నిర్వహించడం జరిగింది. మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుండి 10వ తరగతిలో 500 పైబడి మార్కులు సాధించిన 45 విద్యార్థులకు మండల ప్రజా పరిషత్ పద్మనాభం సమావేశ మందిరంలో అభినందన సభ ఏర్పాటు చేయడమైనది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పద్మనాభం ఎంపీపీ కె.రాంబాబు, జెడ్.పీ.టి.సి. ఎస్. గిరిబాబు ప్రతి విద్యార్థికి శాలువా కప్పి సన్మానించి, మెమంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్, మండల విద్య శాఖ అధికారి ఎం.శివరాణి, తహశీల్దారు తోట శ్రీవల్లి ఇతర మండల అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## 19న చంద్రంపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, మే 17, ప్రభాతవార్త

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్–3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు 19 శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గం.ల వరకు 11కెవి చంద్రంపాలెం ఫీడర్‌లో మరమ్మత్తులు చేయు నిమిత్తం చంద్రంపాలెం, మధురవాడ మెయిన్ రోడ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎస్.వి.ఎస్.రామమూర్తి తెలిపారు.

## ఇంటివద్దనే బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఎన్‌సీడి, సీడి సర్వే

పీఎం పాలెం, మే 17 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాలో అన్నీ ప్రాంతాలలో అసంక్రమిత వ్యాధుల (ఎన్ సీడి–సీడి) సర్వే జోరుగా సాగుతుంది. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు. సర్వేలో భాగంగా బీపీ, షుగర్, గుండె జబ్బులు, హార్మోన్ సమస్యలు, రక్తహీనత, కంటి సమస్యలు, కాన్సర్, మానసిక వ్యాధులు, కిడ్నీ, దంత సమస్యలను గుర్తించి, ఎన్‌సీడి, సీడి యాప్‌లో నమోదు చేసి ప్రతి ఒక్కరికి ఒక ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఐడీ జనరేట్ చేస్తారని చెప్పడం జరిగింది. ఈ ఐడీ కోసం మొబైలు నెంబర్ని ఆధార కార్డ్‌తో లింకు అంటే అనుసంధానం చేసుకోవాలని తెలియపరిచారు. ఆ నెంబర్‌కి ఓటిపి వచ్చినపుడు చెప్పాల్సి ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ ఐడీ చేయించుకోవడానికి ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఈ ఐడీ ఉండాలని, రానున్న రోజులలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్ళిన ఈ హెల్త్ ఐడి కార్డ్ ఆధార కార్డ్ లాగా తప్పనసరిగా అవసరం అవుతుంది అని వివరించారు. ఆన్లైన్‌లో ఐడీ ఎంటర్ చేయగానే ఆ వ్యక్తి వ్యాధులు, మందులకు సంబంధిచిన పూర్వ చరిత్ర తెలుస్తుందని వివరించారు. తద్వారా చికిత్స చేయడం సులభం అవుతుంది. ఈ అవకాశంను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.జగదీశ్వర రావు కోరారు. జిల్లా ఎన్‌సీడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎన్.వి. సమత ఇప్పటి వరకు జిల్లాలో 1147057 మందికి హెల్త్ ఐడీలు జనరేట్ చేశామని 63.48% సర్వే పూర్తి అయ్యిందని చెప్పారు.

## సీఎంకు బర్కత్ ఆలీ కృతజ్ఞతలు



మాధవధార, మే 17, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి హజ్ యాత్రికుల సమస్యను పరిష్కరించినందుకు వారికి మైనారిటీ సభ్యులతో కలిసి 53వ వార్డ్ కార్పొరేటర్, విశాఖ, అనకాపల్లి, విజయనగరం, జిల్లాల మైనారిటీ రీజనల్ కో–ఆర్డినేటర్ బర్కత్ ఆలీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజన పక్షాన ప్రజా సమస్యలపై పోరాటం

### నర్సీపట్నం నియోజవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్చి సూర్యచంద్ర



నర్సీపట్నం, (నాతవరం) మే17 ప్రభాతవార్త

అర్హులైన పేదవారికి పక్కాగృహాలు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని నర్సీపట్నం నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్చి రాజానా వీర సూర్యచంద్ర దుయ్యపట్టారు. బుధవారం మండల కేంద్రమైన నాతవరంలో స్థానిక జనసేన నాయకులు చిన్న, బద్రి ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా సూర్యచంద్ర జనసైనికులతో కలిపి ప్రతీ ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హులయినప్పటికీ గృహాలు మంజూరు చేయలేదని కొందమంది అమన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో నిజమైన అర్హులకు పక్కాగృహాలు మంజూరుచేయలేదని వైసిపి ప్రభుత్వ పాలనలో పేదలను పూర్తిగా విస్మరించారని ఆయన విమర్శించారు. అలాగే మండల కాంప్లెక్స్ పరిధిలోగల వైఎస్సార్ కాలనీలో నీటి సరఫరా లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. గత 40సం.ల నుంచి సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు ఇవ్వలేదని తక్షణమే సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని, డ్రైనేజ్ సమస్య కూడా ఉందని వీటిని కూడా పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రజన పక్షాన ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు జనసేనపార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని సూర్యచంద్ర తెలిపారు. ప్రజల సమస్యలు నర్సీపట్నం ఆర్డిఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జనసేన మండల యువ నాయకులు బైన మురళీ, మాకవరపాలెం మండల నాయకులు సంతోష్, గోల్కొండ 3 మండలం సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, స్థానిక నాయకులు బల్లా అశోక్, వేగిశెట్టి శ్రీను, పాల్గొన్నారు.

## చేపల చెరువులో చనిపోయిన కోళ్ల వ్యర్థాలు





నర్సీపట్నం (రోలుగుంట), మే17, ప్రభాతవార్త

రోలుగుంట మండలం బిబి పట్నం పంచాయితీ బిబి పట్నం రెవెన్యూ సర్వే నెంబర్ 99లో ఏటి గైరంపేటకు సంబంధించిన నల్లబెల్లి రాజుబాబు అరటి పామాయిల్ తోటలు వేసుకోని జీవనం సాగిస్తున్నారు. దానికి అనుకొని వున్న నీలంపేటకు సంబంధించిన మాకిరేడి రామకృష్ణ కోళ్లు పారం వుందని తెలిపారు. స్నేహ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి కోడి పిల్లలు తీసుకొని వచ్చి పెంచుతున్నారని అన్నారు. చనిపోయిన కోళ్లను పక్కున వున్నా చేపల చెరువుపై వేస్తున్నారు. చనిపోయిన కోళ్లనుంచి వచ్చే దుర్వాసనకు చుట్టుపక్కల వున్న రైతులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ఆరు సంవత్సరాల పాటు ఈ ఇబ్బందులు పడుతున్నామని చుట్టూ పక్కల వున్న రైతులు తెలిపారు. ఈ దుర్వాసన వలన అరటి పామాయిల్ తోటలో పనులకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపీటీసీ రాజుబాబు తెలిపారు. కోళ్లపారం యాజమాని రామకృష్ణ చనిపోయిన కోళ్లను ఒకే స్థలంలో పూడ్చి వెయ్యాలని రైతులు చెప్పారు. రైతుల మాటలు వినిపించుకోకుండా అయన హంకారంతో ఎవాడెంటి నాకు ఏమి చెయ్యలేరంటూ రైతులపై దుర్భాషలాడునతూ కుళ్ళిపోయిన కోళ్ళను చేపలకు మేతగా వేస్తున్నాడు. కుళ్లిపోయిన కోళ్లను తిన్న చేపలు మార్కెట్లో అమ్ముతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాడు. దీనిపై తక్షణమే ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, స్పందించాలని కోళ్ళ ఫారం యాజమాని రామకృష్ణపై స్నేహ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ రాజుబాబు చుట్టుపక్కల వ్యవసాయ చేసే రైతులు కోరారు.

## ఎస్‌బిఐ గ్రామ సేవా కేంద్రం ఆర్థిక సహకారంతో మొక్కల పంపిణీ




మునగపాక, మే 17, ప్రభాతవార్త

మండలంలో అరబుపాలెం గ్రామంలో ఎస్బిఐ గ్రామ సేవ కేంద్రం వారి ఆర్థిక సాయంతో గ్రామ సర్పంచ్ బొద్దేడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారుగా 50 మంది రైతులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ప్రతినిధి నవీన్, భారతి, గ్రామ పెద్దలు ఏ.రాము, బి.వాసు, శరగడం అప్పలనాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 18 మే 2023

# విద్యా, గృహ రుణాలు మంజూరు చేయాలి



పార్వతీపురం, మే 17: ప్రభాతవార్త : ఆర్థికాభివృద్ధిలో బ్యాంకులు కీలకమని వివిధరంగాలకు బ్యాంకులు రుణాలు అందించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో బ్యాంకుల లక్ష్యాలు, రుణాలు మంజూరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ హౌసింగు, విద్య రంగాలకు రుణాలు ఎక్కువగా అందించాలని ఆదేశించారు. మద్యతరగతి, అల్పాదాయ వర్గాల వారు కూడా గృహనిర్మాణం చేసుకొనుటకు ఆశక్తి చూపిస్తున్నారని, జిల్లాలో గృహనిర్మాణరంగం అభివృద్ధిలో ఉందని కాబట్టి ఈ రంగంలో రుణాల మంజూరుకు బ్యాంకులు ముందుకురావాలన్నారు. అదేవిధంగా విద్య అభివృద్ధి చెందితే సమాజం ఆర్ధికంగా బలపడుతుందని ప్రతి ఒక్కరికి విద్యను అందుబాటులోనికి తీసుకురావాలని అందుకు అవసరమైన ఆర్థికవనరులను విద్యారుణాల ద్వారా బ్యాంకులు చేకూర్చాలని తెలిపారు. అటవీ ఉత్పత్తులు, ఇతర పంటల సాగుకు రుణాలు అవసరమని, రుణాలు ఉదారంగా మంజూరు చేయాలని కోరారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములకు వ్యవసాయ భూములతో సమానంగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పశు సంవర్థక యూనిట్ల రుణాలు అందించాలని ఆయన అన్నారు. మత్స్యకారులకు, చేనేత కార్మికులకు రుణాలు, ముద్రరుణాలు అందించాలని, జగనన్న తోడు రుణదరఖాస్తులను 27వ తేదీకల్లా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. కేంద్ర ఆర్థికశాఖ వారి ఆదేశాల ప్రకారం ఆర్థిక వనరులు సమకూర్చడం ద్వారా వేగంగా అభివృద్ధి చెందుటకు అవకాశం గల దేశంలోని 112 వెనుకబడిన జిల్లాలలో పార్వతీపురం ఒకటిగా గుర్తించారని తెలిపారు. ఆర్థికవనరులు అందించుటకు నీతిఆయోగ్ పొందుపరచిన పారామీటర్స్ ప్రకారం పర్యవేక్షిస్తారని, ఆయా అంశాలకు సంబంధించి లక్ష్యాలను పూర్తిచేయాలని తెలిపారు. నిబంధనల మేరకు జనాభా పరంగా ఏర్పాటు చేయవలసిన బ్యాంకు శాఖలను ఏర్పాటు చేయాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్.మూర్తి మాట్లాడూతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలకు సంబంధించి లోను ధరఖాస్తులను బ్యాంకర్లు తిరస్కరించకూడదని, రుణాలు మంజూరులోయిబ్బందులు ఉంటే సంబంధిత శాఖాధికారలకు లేదా లీడ్ బ్యాంకు కు తెలియజేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు విరివిగారుణాలు మంజూరు చేయాలని, పశువులయూనిట్లు ఏర్పాటుకు ఇది అనువైన సమయమని బ్యాంకర్లు యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహమివ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా పశు సంవర్థక అధికారి డా.ఏ.ఈశ్వర రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి, జిల్లా మత్స్య అధికారి వేమూరి తిరుపతయ్య, డిఆర్‌డిఏ పిడి పి.కిరణ్ కుమార్, టిపిఎంయు ఏపిడి వై.సత్యం నాయుడు, జిల్లా పరిశ్రమల అధికారి పి.సీతారామ్, ఇతర బ్యాంకుల నియంత్రణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి బంగార్రాజు లక్ష విరాళం



నెల్లిమర్ల,మే 17 ప్రభాతవార్త : నెల్లిమర్ల మండలం మల్యాడ గ్రామంలోని రామా లయం నిర్మాణం కోసం టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రాసర్పంచ్ పప్పల బలరాం, మాజీ సర్పంచ్‌లు పోట్నూరు లక్ష్మణరావు, అప్పలనాయుడు, పల్లి అప్పలనాయుడులతో పాటు లెంక గాంధీ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నవ ధాన్యాలు కిట్లు పంపిణీ



గరుగుబిల్లి, మే 17 ప్రభాతవార్త : మండలంలోని నాగూరు గ్రామంలో బుధవారం గ్రామంలోని 50మంది రైతులకు నవధాన్యాలు కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భూమిని సారవంతం చేసుకోవడానికి ,పెట్టుబడులు తగ్గడానికి, దిగుబడులు పెరగడానికి, వాతావరణ కాలుష్యం లేకుండా చేయడానికి, ప్రధాన పంటకు అవసరమైన పోషకాలను అందివ్వడానికి నవ ధాన్యాలును తొలకరి వర్షాలు ముందు పొలంలో వేసుకోవడం ఉత్తమమైన మార్గమని అన్నారు. ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా తమకున్న విస్తీర్ణంలో నవధాన్యాలను 20 నుంచి 30 రకాలు వివిధ రకాల విత్తనాలను ,ఒక ఎకరాకు 10 కేజీలు చొప్పున్న వేసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాలను ఏ విధమైన రసాయనీక ఎరువులు, పురుగుమందులు వాడకుండా సహజసిద్ధంగా లభించే వనరులను పుష్కలంగా వినియోగించుకుని పంటలు పండించుకునేలా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రకృతి వ్యవసాయం డివిజనల్ ఇన్‌ఛార్జి అన్నపూర్ణ, మండల ఇన్‌ఛార్జి పోలినాయుడు, శ్రీను, సన్యసినాయుడు ప్రకృతి వ్యవసాయ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మినీ గురుకులం, గిరిజన బాలికల పాఠశాల ప్రవేశాలకు ఆహ్వానం



పాచిపెంట, మే 17 ప్రభాతవార్త : మినీ గురుకులం, పాచిపెంట నందు 2023-24 విద్యా సంవత్సరం ఒకటవ తరగతి ప్రవేశానికి గాను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని మినీ గురుకులం పాఠశాల హెచ్‌ఎం ఓ.పోలమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులుఆంగ్ల మధ్యంలో ప్రవేశం కొరకు తేదీ 31.05.2023లోగా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. గిరిజన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు మినీ గురుకులం, పాచిపెంట నందు అందజేయగలరనీ పాఠశాల ఖాళీలు వివరములు ఒకటవ తరగతికి30 సీట్లు,2 వ తరగతికి 14, 3వ తరగతికి 10 ఖాళీలు విద్యార్థి తల్లితండ్రుల ఆదాయం సంవత్సరానికి లక్ష రూపాయలు మించి ఉండరాదని తెలిపారు. వివరాలు కొరకు హెచ్‌ఎం, వార్డెన్ వారి ఫోన్ నెంబర్ 9441463451, 7995354623 కన్వీనర్ ప్రిన్సిపాల్ 9490957218 మరియు గురుకులం సెల్ ఇన్‌ఛార్జి ఫోన్ నెంబర్ 9490971090 వారిని సంప్రదించాలన్నారు. విజన గిరిజనవిద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# క్షయ వ్యాధి బాధితులకు పోషకాహార కిట్లు పంపిణీ



సీతంపేట, మే 17 ప్రభాతవార్త : శ్రీకాకుళం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పార్వతీపురం మన్యం జిల్లాశాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సామాజిక ఆసుపత్రిలో జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ ద్వారా క్షయవ్యాధి బాధితులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహన్‌రావు, ఆర్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ,పెద్దపేట సౌజన్యంతో సమకూర్చిన ఆహారపుకిట్లును అందించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు మాట్లాడుతూ రోగులు కోలుకోవడానికి పోషక ఆహార కిట్లు అందిస్తున్నామని, టీబీ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలను వివరించారు. రెడ్‌క్రాస్ మన్యం జిల్లా చైర్మన్ ఎం.శ్రీరాములు మాట్లాడుతూ పౌష్టికాహార కిట్లు ఆరు మాసాల వరకు అందజేస్తామన్నారు. సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా క్షయవ్యాధి బాధితులకు నాణ్యమైన మందులు అందించబడుతున్నాయని వాటిని సక్రమంగా వాడి సాధారణ జీవితంలోకి అడుగు పెట్టాలని అన్నారు. మన్యం జిల్లా క్షయ, ఎయిడ్స్, టీబీ నివారణ జిల్లా అధికారి డాక్టర్ ఎ.శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ మన్యం జిల్లాలో 600మంది బాధితులు ఉన్నారని వీరందరికీ దఫాలుగా దాతలు సహకారంతో అందజేయడానికి ప్రణాళిక చేస్తామన్నారు. ఆర్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ఎం.రవీంద్రనాథ్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి సంస్థ గిరిజనులకు సేవా కార్యక్రమాలు చేస్తుందని, భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ విజయపార్వతి, రెడ్‌క్రాస్ వాలంటీర్లు బి.చిన్మయిరావ్, పి.చైతన్యకుమార్, కె.సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రాకకు అన్ని ఏర్పాట్లు పూర్తి



## మాజీ ఎమ్మెల్యే కోళ్ల

కొత్తవలస మే 17 ప్రభాతవార్త : శృంగవరపుకోట నియోజకవర్గంలో నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడుకు వస్తున్న సందర్భంగా, శృంగవరపు కోటలో ఆయన సమావేశానికి అన్ని ఏర్పాటులు పూర్తి అయ్యాయని శృంవరపుకోట టీడిపి ఇంచార్జ్, మాజి ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు. గత వారం రోజుల పాటు పార్టీ పరిశీలకులు ఆధ్వర్యంలో వారి వారి సూచనల మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయనీ తెలిపారు. బుధవారం కొత్తవలస టీడీపీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. తెలుగు దేశంపార్టీ మన రాష్ట్ర నికి ఇదేం కర్మ అనే ప్రోగ్రాం పెట్టినప్పటి నుంచి ప్రతీ రోజు ఎస్.కోట నియోజకవర్గంలో గల ఐదు మండలాల్లో తను ఏదో ఒక గ్రామంలో మన రాష్ట్ర నికి ఇదేం కర్మ అనే ప్రోగ్రాం నేటివరకూ చేపడుతూనే ఉన్నానని తెలిపారు,అందులో బాగంగా నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు ఈ నియోజకవర్గానికి వస్తున్నా తరుణంలో ఐదు మండలాల పరిధిలోని వివిధ హోదాలలో ఉన్నా వారందరూ, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గిరి శిఖరాల్లో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణికి ఘన స్వాగతం పలికిన మహిళలు



పాచిపెంట, మే 17 ప్రభాతవార్త : మండుటెండను లెక్కచేయకుండా ఏజెన్సీ గిరి శిఖరాలలో బుధవారం మధ్యాహ్నం సాలూరు నియోజకవర్గం దేశం పార్టీ ఇన్‌ఛార్జి, పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి గిరి శిఖరాల్లో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమానికి వెళ్లిన ఆమెకు గిరిజన మహిళలు బ్రహ్మరథం పట్టి స్వాగతించారు. మండలంలో ఏజెన్సీ గిరిజన పంచాయతీలైన గరీ సి గుడ్డి మూటకూడు పంచాయతీల్లో గల గిరిజన గ్రామాల అయిన జీలికవలస, రాయవలస, మర్రిపాడు, ఇప్పలవలస, చిట్టెలబలలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా గిరిజన అభివృద్ధికి వైయస్సార్ పార్టీ మొండి చెయ్య చూపిందని రేపు వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైయస్సార్ పార్టీకి తగినమూల్యం చెల్లించుకుంటారని ఆమె అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరచి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశారని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థకు నిధులు కేటాయించడం లో రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని అదేవిధంగా గిరిజన గిరిజనులకు రాయితీల తీసివేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆమె అన్నారు. రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మార్చారని ఆమె ఏమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రజలుకు చుక్కలు చూస్తున్నారని నిత్యావసర సరుకులు ధరలు బస్టార్జీలు రవాణా చార్జీలు విద్యుత్తు చార్జీలు పెంచి సామాన్యులు మధ్యతరగతి ప్రజలుకి పెను భారం మోపిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి క దక్కిందని, ప్రజలు అది గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం ప్రజలు చెల్లిస్తారన్నారు. తెలుగుదేశం హయాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ అన్ని కులాలు వారికి అనుకూలంగా సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్ర విభజన అయినప్పటికీ లోటు బడ్జెట్‌లో ప్రభుత్వం ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమాన్ని రాయితీలను అన్ని వర్గాల వారికి చంద్రబాబు నాయుడు అమలు చేశారని ఆమె అన్నారు. ప్రజలు ఆలోచించి బాబు బలపరిచిన,మంచి వ్యక్తికి మద్దతు పలకాలని గిరిజనులను కోరారు.

# మద్యం బాటిల్స్‌తో వ్యక్తి అరెస్టు



గజపతినగరం, మే 17 ప్రభాతవార్త : మండలంలోని ఎం.వెంకటాపురం గ్రామం వద్ద ఒక వ్యక్తిని 40 మద్యం బాటిల్స్‌తో బుధవారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఎం.వెంకట పురం గ్రామంలో వీయ్యపు అప్పలరాజు బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి, అతని వద్ద 40 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. అప్పలరాజు మోటార్ సైకిల్ వాహనాన్ని కూడా సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, అప్పలరాజుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై సి.హెచ్.గంగరాజు తెలిపారు.

# వెంకంపేటలో మెడికల్ క్యాంపు



మక్కువ, మే 17 ప్రభాతవార్త : మక్కువ మండలం ఏ వెంకంపేట గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు పెంట తిరుపతిరావు అధ్వర్యంలో తగరపువలస అనీల్ నీరు కొండ వైద్యశాల వైద్యులుచే మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. 241 మంది వైద్యం చేపించుకున్నారు 11మందిని వైద్యం అవసరాల కోసం అనీల్ నీరుకొండ వైద్యశాలకు సిఫార్సు చేయడం జరిగింది.

# ఎఫ్‌పిఓ క్షేత్రస్థాయిలో సందరించిన రైతులు



బాడంగి మే 17 ప్రభాతవార్త : స్థానిక ఎత్తికాన సమీపంలో గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాబార్డ్ సహకారంతో రైతులకు పలు ఇన్పుట్ సబ్సిడీలను అందించేందుకు పనిచేస్తున్న రైతుల జట్టు ఎఫ్‌పిఓను బుధవారం రైతులజట్టు కార్యాలయంలో పలు విషయాలను మైక్రో ఇరిగేషన్ పదక సంచారకులు పి.లక్ష్మీనారాయణ రైతుల జట్టు డైరెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రైతుల జట్టు ఎఫ్‌పిఓకు ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేందుకు లైసెన్స్ ఏర్పాటు చేసేందుకు గాను స్థానిక ఏవో, జిల్లా మార్క్ పెడుతూ ఆయన మాట్లాడడం జరిగింది. రైతుల జట్టు ఎఫ్‌పిఓకు అనుసంధాన అధికారిగా పిడి లక్ష్మీనారాయణ నియమించడం జరిగిందని రైతుల జట్టు డైరెక్టర్ ఈశ్వరరావు సిబ్బందికి తెలిపారు. రైతుల జట్టు కార్యాలయాన్ని పరిశీలన నిమిత్తం ఆయనతో పాటు ఆర్టికల్చర్ హెచ్‌ఓ మోహన్ కృష్ణ, జిల్లా అధికారులు రైతుల జట్టు కార్యాలన్నీ సందర్శించి ఎఫ్ఎఫ్‌పిసి యొక్క వివరాలను రైతులు యొక్క సమాచారాన్ని డైరక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఎరువుల లైసెన్సును పొందాలని ఆయన రైతుల జట్టుకు తెలిపారు. ఆయనతోపాటు దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ సీఈవో ఎల్.శాంతి, ఉద్యానశాఖ అధికారి మోహన్ కృష్ణ పలువురు అధికారులు సందర్శించడం జరిగింది.

# ప్రభుత్వ గడప గడపకు కార్యక్రమం



రామభద్రపురం, మే 17 ప్రభాతవార్త : మండలంలో పేద ప్రజల సంక్షేమమే వైస్సార్ ప్రభుత్వ ధ్యేయం. బొబ్బిలి శాసన సభ్యుడు బుధవారం రామభద్రపురం మండలం పరిధిలో గల గొల్లపేట పంచాయతీలో గల జోగిందర్ వలస, కర్రిందర్ వలస, శిష్టి సీతారాంపురం గ్రామాల్లో ఏమ్మెల్యే సంబంగి వెంకట చిన్నప్పలనాయుడు అధ్యక్షతన గడప గడపకి కార్యక్రమం జరిగింది. సంబంధిత ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ఏమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబని సందర్శించి నవరత్నాలు ఏ విధంగా పొందుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు గ్రామల్లో ఉన్న సమస్యలు తెలుసుకుని పేదవారికి ఇళ్లు, స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు, సాగు నీరు, రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలు తప్పని సరిగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామం సర్పంచి కడుపుకుటి రమ్య ఎంపీటీసి లక్ష్మి, ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు,ప్రముఖ కాంట్రాక్టర్ శంబంగి వేణు గోపాల్ నాయుడు, జడ్పీటీసీ అప్పికొండ సర్వస్వతమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 48 గంటల్లో వీధి దీపాల మరమ్మతులు

## - డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విజయనగరం కార్పొరేషన్, మే17 (ప్రభాత వార్త) : నగరంలో వీధి దీపాల మరమ్మతులను 48 గంటల్లో పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వెల్లడిం చారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమా వేశం నిర్వహించారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, కోఆప్షన్ సభ్యుడు ఆశపు వేణు, కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాద పాల్గొన్న ఈ సమావేశంలో ముందుగా ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చర్చించారు. ఆ తర్వాత ప్రజారోగ్య విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, 61వ సచివాలయం విషయాలపై సమీక్ష చేపట్టారు. ప్రస్తుతం నగరంలో జరుగుతున్న ప్రగతి పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. నగరాభివృద్ధికి మరింత చురుకైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. అలాగే వీధి దీపాలు శతశాతం వెలిగే విధంగా కృషి జరగాలన్నారు. ఇందుకోసం మరమ్మతులకు గురైన వీధి దీపాల సమస్యలను 48 గంటల్లోగా పరిష్కరించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంలో ప్రజా భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన అనేక సమస్యలను పరిష్కరించి టెండర్లు పిలిచి పనులు పూర్తయ్యే విధంగా చొరవ చూపామన్నారు. అలాగే మరికొన్ని చోట్ల ప్రజా ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఈఈ శ్రీనివాసరావు, డీఈ అప్పారావు , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కెవిఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సభకు 5 వేల మంది తరలింపు



కొత్తవలస, మే 17 ప్రభాతవార్త : మండలంలో నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు ఎస్.కోట వస్తున్న సందర్భంగా కొత్తవలస టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము, సుమారు ఐదు వేల మంది కార్యకర్తలతో చంద్రబాబునాయుడుతో ఎస్.కోట సమావేశానికి తరలిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఆయన టీడీపీ కార్యాలయంలో ఎస్.కోట టీడీపీ యువనేత గొంపకృష్ణతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నేడు మన రాష్ట్రానికి ఇదేంఖర్మ అనే పొగ్రాంనకు విజయనగరం జిల్లాకు వస్తున్న జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా గొంకృష్ణ నాయకత్వంలో తను సుమారు ఐదు వేల మంది కార్యకర్తలను, నాయకులను, ఎస్.కోటలో జరిగే చంద్రబాబు నాయుడు సమావేశానికి తరలిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకులని రానున్న తరాలకు ఆయన సమావేశం, యువతకు ప్రజలకూ, చాలా అవసరమని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎస్.కోట టీడీపీ యువ నేత గొంపకృష్ణ తెలిపారు. రెండు రోజుల పాటు మన నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు ఉంటున్నారంటే అది మన ఆదృష్టమని ప్రతీ ఒక్కరూ వారి వారి సమస్యలు చంద్రబాబునాయుడుకు తెలియపరచాలని గొంపకృష్ణ తెలిపారు.

# తోటపల్లి ఆలయాల హుండీ లెక్కింపు



గరుగుబిల్లి, మే 17 ప్రభాతవార్త : తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి, కోదండ రామస్వామి ఆలయాల కొండల్లో లెక్కింపు కార్యక్రమంను బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వరస్వామి, కోదండస్వామి ఆలయాల్లో భక్తులు కానుకల రూపంలో హుండీల్లో నుంచి వచ్చిన ఆదాయంను దేవస్థానం అధికారులు లెక్కింపు చేపట్టారు.జిల్లాదేవదాయ అధికారి డి.వి.విప్రసాదరావు ఆదేశాలు మేరకు పాలకొండ తనిఖీదారు ఎస్.రామారావు పర్యవేక్షణలో హుండీలు లెక్కింపు కార్యక్రమం చేపట్టామని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు. ఐదు నెలలకు గాను ఆరులక్షల 63,743 రూపాయలు ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు.అదేవిధంగా శ్రీ కోదండ రామస్వామి ఆలయం నుంచి 21,780 రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. బంగారం 24 గ్రాముల 800 మిల్లీ గ్రాములు వెండి 11 కేజీల 500 గ్రాములు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు మార్కొండ ఫకీరునాయుడు, మార్కొండ వాసునాయుడు, మార్కొండ సీతంనాయుడు, ద్వారపురెడ్డి ధనంజయరావు, డొల్లు పారినాయిడు,గ్రామ పంచాయతీ సెక్రటరీ సూరు శ్రీనివాసరావు, విజయ నగరం శ్రీ పైడిమాంబ ఆలయం పరకామణికి చెందిన కేసూర్యారావు,మరిశర్ల బలరామునాయుడు,గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెల్లివిరయనున్న ఆధ్యాత్మిక శోభ

గరివిడి, మే 17 ప్రభాతవార్త : సువిశాల ప్రదేశంలో రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి, శ్రీగోదా దేవి, భగవద్రామానుజాచార్యుల ఆలయం ప్రారంభానికి ముస్తాబైంది. గరివిడి నడిబొడ్డున కొండ పాలెం (గరివిడి) మాజీ సర్పంచ్ బమ్మిడి కృష్ణమ్మ, మాజీ ఉప సర్పంచ్ బమ్మిడి అప్పలస్వామి దంపతులు నేతృత్వంలో నిర్మాణం జరిగిన ఈ ఆలయం ప్రారంభానికి సిద్దమైంది. గరివిడిలో ఆధ్యాత్మికశోభ వెల్లివిరిసేందుకు ఈ ఆలయం నిలువెత్తు నిదర్శనంగా నిలవనుంది. ఆలయాలు ప్రజలను ఆద్యాత్మికతవైపు నడిపించేందుకు మూల బిందువులుగా నిలవనున్నాయి. సువిశాలస్థలాన్ని కొనుగోలు చేసి, ఆ ప్రదేశంలో ఆలయాలు నెలకొల్పేందుకు బమ్మిడి దంపతులు శ్రీకారం చుట్టడం మ ఉదావహం. గరివిడిలో సేవా కార్యక్రమాలతో రెండుసార్లు సర్పంచ్‌గా ఎన్నికైన ఆ కుటుంబం భారీ మొత్తాన్ని ఆలయ నిర్మాణానికి హెచ్చిండం ద్వారా వారిలో భక్తి తత్త్వం ఆద్యాత్మికత వెల్లి విరిస్తోందని పేర్కొనక తప్పదు. ఉత్తమ సమాజం, విలువలతో కూడా సంఘం ఆదిష్కృతికి ఆలయాలు ఎంతగానో తోడ్పడతాయి. ప్రజల్లో భక్తితత్వాన్ని పెంపొందించే క్రమంలో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు పెంచే దిశలో రెండుకోట్ల వ్యయంతో ఆలయం నిర్మించిన బమ్మిడి దంపతులు దన్యులు. ఈ ప్రాంత ప్రజలు మన్ననలను నిరంతరం అందుకునే పుణ్యజీవులు వారు.

# జగనన్నకు చెబుదాం మోనిటరింగ్ సెల్ ఏర్పాటు

## - నోడల్ అధికారిగా అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్

విజయనగరం కార్పొరేషన్, (ప్రభాత వార్త) : విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయంలో 'జగనన్నకు చెబుదాం' ఫిర్యాదులను పరిష్కారాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో మోనిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేస్తూ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మోనిటరింగ్ సెల్ నోడల్ అధికారిగా అసిస్టెంట్ కమిషనర్ పీవీవీడీ ప్రసాద్‌ను నియమించారు. జగనన్నకు చెబుదాం, స్పందన ఫిర్యాదులను స్వీకరించి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు సంబంధింత విభాగాల నుంచి కొంతమంది సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. ఆయా విభాగాలకు సంబంధించి సీనియర్ అసిస్టెంట్ ఐ.రమేష్ రాజు మోనిటరింగ్ సెల్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్నకు చెబుదాం ఫిర్యాదుల పరిష్కారాల విభాగాన్ని నగర పాలక సంస్థ పరిధిలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికలను అందించేందుకు విభాగాల వారీగా జూనియర్ అసిస్టెంట్లను నియమించారు. జగనన్నకు చెబుదాం, స్పందనలో వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు నివేదికలను అందిస్తారు.

# పాతిపెట్టిన శవాన్ని వెలికి తీత



**రామభద్రపురం, మే 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోగల ముచ్చర్ల వలస గ్రామంలో ఈ నెల 9వ తేదీన రేగాన గణేశ్వరరావు (25)తన ఇంట్లో ఉరివేసుకుని చనిపోగా తల్లిదండ్రులు, బంధువులు శవాన్ని కొండకెంగువ వెళ్ళే దారిలో ఒక పొలంలో ఖననం చేశారు. బుధవారం మృతుడు బంధువు చావుపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా సబ్ ఇన్స్పెక్టర్ రంగప్రవేశం చేసి శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికికి తీసుకెళ్ళినట్లు ఎస్ఐ సురేంద్రనాయుడు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇన్‌ఛార్జి తహశీల్దార్ సుభాష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కోళ్ల ఏర్పాట్లుతో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం

**శృంగవరపుకోట, మే 17 (ప్రభాత వార్త) :** టీడీపీ అధినేత చంద్రబాబు ఈనెల 18, 19 తేదీల్లో ఎస్.కోటలో పర్యటి స్తున్న నేపథ్యంలో ఎస్.కోట నియోజక వర్గ టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి గత పది రోజులుగా భారీ ఏర్పాట్లు దిశగా అలు పెరుగని రీతిలో శ్రమిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. నిరంతరం నియోజకవర్గంలోని ఎస్.కోట, జామి, కొత్తవలస, వేపాడ, లకవరపుకోట మండలాల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలుతో సమావేశాలు నిర్వహిస్తూ చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు కోళ్ల ముందుకు సాగారు. కోళ్ల సమావేశాలుతో దీంతో నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఒకపక్క నియోజకవర్గ ఇంచార్జ్ భాద్యతలు మరోపక్క నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులను ఒక్క తాటిపై నిలిపేందుకు కోళ్ల అహర్నిశలు కృషి చేశారనడంలో ఎటువంటి సందేహం లేదు.పగలు, రాత్రి నిరంతరం నియోజకవర్గ టీడీపీ శ్రేణులుతో టచ్ లోఉంటూ చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిస్తూ కోళ్ల శ్రమించాల్సి వచ్చింది.టిడిపి శ్రేణుల్లో చిన్న పెద్ద అన్న తేడా లేకుండా అందరిని కలుపుకుంటూ చంద్రబాబు పర్యటన ఏర్పాట్లులలో కోళ్ల నిమగ్నమయ్యారు. మొత్తం మీద ఎస్.కోటలో రెండు రోజుల పాటు టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన కాదు గాని కోళ్ల ఊపిరాడని రీతిలో శ్రమించార నడంలో ఎటువంటి సందేహం లేదు.ఏది ఏమైనా కోళ్ల ఏర్పాట్లుతో నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఇక గురువారం చంద్రబాబు పర్యటనను మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఏమేరకు విజయవంతం చేస్తారో వేచి చూడాల్సిందే.

# యోగాసనాలపై అవగాహన



**రామభద్రపురం, మే 17 ప్రభాతవార్త :** మండలంలోని బుధవారం శాఖా గ్రంధాలయం రామ భద్రపురంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులచే ముందుగా పుస్తక పఠనం చేయించిన అనంతరం విద్యార్థులలో ఇద్దరు కుమారి దివ్యశ్రీ, కుమారి తనుశ్రీ విద్యార్థులందరికీ యోగాసనాలను చెప్పి వారిచే చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో 41మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్.కోట మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

## - పి.హెచ్.సి., సచివాలయం తనిఖీలు - ఉపాధి పనులు పరిశీలన



**ఎల్.కోట/కొత్తవలస, మే 17 (ప్రభాత వార్త) :** ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో అమలు జరుగు తున్న తీరుతెన్నులను తెలుసుకొనే నిమిత్తం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బుధ వారం లక్కవరపు కోట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు గ్రామా లను సందర్శించారు. రంగాపురంలో ఇళ్ల నిర్మాణం పరిశీలించారు. సంతపేట పాచివాని చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. తక్కువ మంది వేతనదారులు పనిలోకి రావడానికి కారణాలు తెలుసుకున్నారు. రెండు పూటలు పనిలోకి వచ్చేందుకు వేతనదారులు ఆసక్తి చూపడం లేదని మండల స్థాయి సిబ్బంది వివరించారు. మండలంలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించారు. గంగుబూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగు తున్న నాడు-నేడు పనులు పరిశీంలించారు. పాఠశాలలు తెరిచే నాటికి పనులు పూర్తి కావాలనీ స్పష్టం చేశారు. ఎల్.కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి పి.హెచ్.సి. ద్వారా అందుతున్న వైద్య ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. పి.హెచ్.సి.కోసం కొత్తగా నిర్మిస్తున్న భవనాలు త్వరగా పూర్తిచేసి అందులోనే సేవలు అందించే చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎల్.కోట గ్రామ సచివాలయం తనిఖీ చేసి స్పందన కార్యక్రమంలో వచ్చిన రెవెన్యూ సంబంధ వినతులు పరిష్కరిస్తున్న తీరును సమీక్షించారు. రెవెన్యూ అధికారులు వినతులను పరిష్కరించేటపుడు అర్జీదారుల సంతృప్తి ముఖ్యంగా భావించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన పలువురి నుంచి రెవెన్యూ సమస్యలపై వినతులు వాటిని న్యాయ బద్ధంగా పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు.

**కొత్తవలస మండలంలో.. :** కొత్తవలస మండలంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం విస్తృతంగా పర్యటించి పలు గ్రామాల్లో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. కార్యక్రమాల అమలలో లోపాలను సరి చేసుకొని మరింత మెరుగైన రీతిలో ముందుకు తీసుకువెళ్లేందుకు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం కొత్తవలస మండలం కాటకాపల్లి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, శిబిరానికి సేవలు పొందేందుకు వచ్చిన ప్రసూతి మహిళలతో మాట్లాడి అక్కడి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శృతి ప్రసూతి సెలవులో వెళ్లినట్లు తెలుసుకొని వైద్య సేవల్లో అంతరాయం లేకుండా చూడాలని వెంటనే ఆమె స్థానంలో వేరొక రిజర్వ్ వైద్యాధికారిని పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి అక్కడి నుంచే ఫోన్లో మాట్లాడి ఆదేశాలు ఇచ్చారు.

# పేదల మేలు కోరే వ్యక్తి జగనన్న



**వీరఘట్టం, మే 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పేదల బడుగు, బలహీన వర్గాల మేలు కోరే ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు అన్నారు. బుధ వారం మండలంలోని తెట్టంగి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడారు. పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా పథకాలను అమలు చేస్తుందని అన్నారు. సిఎం ఇచ్చిన మాటను తప్పించుకునే వ్యక్తి కాదని, మాటను నిలబెట్టుకునే వ్యక్తి అని వారు అన్నారు. ఇటువంటి సిఎం దొరకడం మన అదృష్టమన్నారు. పెన్షన్లు రెట్టింపు చేసి పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. విక్రాంత్, కళావతిలు గ్రామంలోని గడపగడపకు వెళ్లి వారికి అందిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ఏమైన సమస్యలు వున్నా, ఇబ్బందులు ఉన్నా తమకు చెబితే పరిష్కరిస్తామంటూ ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్ ప్రతినిధి అలజంగి విజయ, ఉపసర్పంచ్ పొట్నూరు పరశినాయుడు, ఎంపీటీసీ సతివాడ వరలక్ష్మి చిన్నంనాయుడు, వార్డు మెంబరు, గ్రామపెద్దలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలు పరిష్కరిస్తాం : ఐటీడీఏ పీఓ



**సీతంపేట, మే 17 (ప్రభాత వార్త) :** మండలంలోని పలు పంచాయతీల్లో గృహ నిర్మాణా కోసం ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని ఐటిడిఎ పీఓ కల్పనకుమారి అన్నారు. బుధవారం మర్రి పాడు పంచాయతీలోని మర్రిగూడ, మూలగూడ, పెద్దగూడ గ్రామాలను సబ్‌కలెక్టర్ నూరల్‌కమార్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ అటవీ స్థలాల్లో ఇల్లు మంజూరు అయిన వారి యొక్క స్థలాలను రెవెన్యూ స్థలాలుగా మార్చుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో తహశీల్దార్ నర్సింహమూర్తి, సర్పంచ్, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన

# విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఇన్‌ఛార్జి మతుకుమిల్లి భరత్



**శృంగవరపుకోట, మే17 (ప్రభాత వార్త) :** నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వ ర్యంలో జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన శృంగవరపుకోట నియోజకవర్గంలో మే 18, 19 తేదీలలో ఉన్న నేపథ్యంలో ప్రణాళికా ఏర్పాట్లు గురించి విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఇన్‌ఛార్జ్ మతుకుమిల్లి శ్రీ భరత్ సమావేశమై చర్చించారు. ప్రధానంగా చంద్రబాబు బహిరంగ సభా ప్రాంగణం యొక్క స్థలం, కొత్తూరు శివాలయం నుండి దేవిగుడి వరకు రోడ్ షో రూట్ మ్యాప్, చంద్రబాబు మే 18 తేదీ రాత్రి బస చేసే శిరికి గ్రీన్ సిటీలో ఉన్న రూమ్ పెసిలిటీ, ట్రాఫిక్, పోలీస్ భద్రతా నియంత్రణా చర్యలు, అంతర్జాలం వంటి సాంకేతిక పరికరాలు వివిధ అంశాల మీద లలిత కుమారిని అడిగి తెలుసు కొన్నారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ సమక్షంలో ఏర్పాట్లును అడిగి మరి క్షుణ్ణంగా తెలుసుకొని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు అన్ని బాగానే ఉన్నాయని కితా బిచ్చారు. విజయనగరం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు కిమిడి నాగార్జున మీడియాతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి చేతకాని పాలన వలనే రాష్ట్ర ప్రజలందరూ అనేక ఇబ్బందులను పడుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నిర్వహించే ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంతా పర్యటన చేస్తూ ప్రజల కష్టాలను, ఇబ్బందులను తెలుసుకొంటున్నారన్నారు. ఈ మేరకు చంద్రబాబునాయుడుకి ప్రజలందరూ హారతులిస్తూ బ్రహ్మరథం పడుతుండడం చూసి ఓర్వలేక వైకాపా ప్రభుత్వం, నాయకులు ప్రజలను తీవ్రమైన కష్టాలను, నష్టాలను గురయ్యేలా చేస్తున్నారన్నారు. నేడు రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు మరలా ముఖ్యమంత్రి అయితేనే మాకు భవిష్యత్ ఉంటుందని, మాకు ఉపాధి అవకాశాలు దిరుకుతాయని ఎప్పుడు ఎన్నిన్నుకాలు ఎన్నికలు వచ్చిన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూస్తున్నా రన్నారు. శ్రీ భరత్‌తో పాటుగా విజయనగరం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, మంగళగిరి పార్టీ కార్యాలయం నుండి వచ్చిన ప్రోగ్రామింగ్ కమిటీ పర్యవేక్షకులు రాబిన్ శర్మ టీమ్, శృంగవరపుకోట మండలం పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఇందుకూరి శ్రీనురాజు, టౌన్ పార్టీ అధ్యక్షులు కె.మల్లేశ్వరరావు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, కొత్తవలస మండల ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట్ర టీడీపీ అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, పొట్నూరు వెంకట రత్నాజీ, మాజీ ఎంపీపీ కొల్లి వెంకట రమణమూర్తి, మాజీ ఎంపీటీసీ మళ్లా రామకృష్ణ, విశాఖ టీడీపీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకాడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు, ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, వేపాడ మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, రాష్ట్ర ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చీపురుపల్లి సాగర్ కళ్యాణ్, ఐటీడీపీ నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), లక్కవరపుకోట గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, పెదగాడ రాజు, అక్కిరెడ్డి వెంకటరమణ, ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట, కొత్తవలస, జామి మండలాల ముఖ్య తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# గురుకులంలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష



**శృంగవరపుకోట, మే 17 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల, జూని యర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో 2023- 2024 విద్యా సంవత్సరానికి సంభందించి ప్రవేశాలకు ఈనెల 20న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తు న్నట్లు తాటిపూడి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ శారదా బాయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠ శాలకు సంభందించి 5,6,7,8 తరగతులకు ఉదయం 10 నుంచి12 గంటల వరకు అలాగే జూనియర్, డిగ్రీ కళాశాలకు సంబంధించి మధ్యాహ్నం 2.30నుంచి 5గంటల వరకు విజయనగరం లోని వివిధ పరీక్షా కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షలకు సంభందించి అభ్యర్థుల హాల్ టిక్కెట్లను వెబ్ సైట్ లో డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను ఐడి, పుట్టినతేదీ ద్వారా వెబ్సైట్ నుంచి హాల్ టిక్కెట్లును పొందవచ్చని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలని ప్రిన్సిపాల్ శారదాబాయ్ తెలిపారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**మక్కువ, మే 17 ప్రభాతవార్త :** తూరు మామిడి గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామ పరిధిలో ఉన్న కాలువలలో పేరుకుపోయిన చెత్తను వెలికి తీసి శుభ్రం చేయించారు. రోడ్లమీద చెత్తను పార పోయరాదని చెత్త పేరుకుపోయి గ్రామంలో ఇబ్బందులకు గుర వ్వాల్సి వస్తోందని అందువల్ల చెత్తను కాల్వలలో రోడ్ల మీద పార వేయవద్దని గ్రామ సర్పంచ్ రెడ్డి కృష్ణమూర్తినాయుడు, పంచాయతీ కార్యదర్శి సురేష్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

### గంజాయి అక్రమ రవాణాకు

# అడ్డాగా మారిన బొడ్డవర



**శృంగవరపుకోట, మే 17 ప్రభాతవార్త :** గంజాయి అక్రమ రవాణాకు బొడ్డవర ప్రాంతం అడ్డాగా మారింద నడంలో ఎటువంటి సందేహం లేదు. అల్లూరి సీతారామరాజు(పూర్వం విశాఖ) జిల్లా అరుకు ఏజెన్సీ ప్రాంతానికి బొడ్డ వర ప్రాంతం ముఖద్వారం కావడంతో గంజాయి అక్రమ రవాణాకు ఈప్రాంతం అనుకూలంగా ఉంది.ఇక అసలు విషయానికొస్తే అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి బొడ్డవర మీదుగా గత అయిదేళ్ళగా గంజాయి అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఏజెన్సీ ప్రాంతం నుంచి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు 2020లో అప్పటి విజయనగరం జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు ఏజెన్సీ ముఖద్వారం మైన బొడ్డవర ప్రాంతంలో పోలీసు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు.దీంతో ఏజెన్సీ ప్రాంతం నుంచి వస్తున్న వాహనాల తనిఖీల్లో భారీ ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకుని గంజాయి స్మగ్లర్లును అరెస్టులు చేయడం,వాహనాలు సీజింగ్, కేసులు నమోదు చేయడం ఇలా చాలా సంధర్భాలు చోటుచేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే.అయితే పోలీసు చెక్‌పోస్టువద్ద మాత్రమే వాహనాల తనిఖీల్లో గంజాయి పట్టుబడుతుంది. కానీ పోలీసు చెక్‌పోస్టు చుట్టూ చాలా రహస్య దారులు గుండా రాత్రి, పగలు అన్న తేడా లేకుండా గంజాయి అక్రమ రవాణా జోరుగా సాగుతున్నట్లు సమాచారం.గంజాయి స్మగ్లర్లు గంజాయిని తరలించేందుకు రహస్య రహదారులు ఎంచుకున్నట్లు తెలుస్తుంది.

**రహస్య రహదారులు ఇవే :** బొడ్డవర ప్రాంతంలో ఉన్న పోలీసు చెక్ పోస్టు చుట్టూ గంజాయి అక్రమ రవాణాకు అనుకూలంగా చాలా రహస్య రహదారులు ఉన్నట్లు తెలుస్తుంది.పోలీసు చెక్ పోస్టు సమీపంలో ఏజెన్సీ ప్రాంతానికి సంభందించి అనంతగిరి మండలం చిలకలగెడ్డ గ్రామ ప్రాంతం ఉంది. ఈప్రాంతంకు ఆనుకుని విజయనగరం జిల్లా ఎస్.కోట అటవీశాఖకు సంబంధించి గంటికొండ అటవీ రిజర్వు ఫారెస్టు ఉంది.ఈరిజర్వు ఫారెస్టుకు ఆనుకుని నక్కలవలస రహదారి ఉంది. ఈరహదారి గుండా ఏజెన్సీ నుంచి మోటారు సైకిల్, ఆటోలు ద్వారా గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం. అదేవిధంగా చిలకలగెడ్డ ప్రాంతం నుంచి జీడీ, మామిడి తోటలలో ఉన్న రహస్య దారులలో నుంచి అమ్మపాలెం ప్రాంతానికి చేరుకుని అక్కడ నుండి బొడ్డవర ప్రాంతం మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తుంది.ఇలా పోలీసు చక్ పోస్టుకు సంభందం లేకుండా ఏజెన్సీ ప్రాంతం నుంచి రహస్య దారుల గుండా గంజాయి అక్రమ రవాణా గట్టిగా జరుగుతున్నట్లు సమాచారం.

**యువత పాత్ర కీలకం :** ఏజెన్సీ నుంచి వస్తున్న గంజాయి అక్రమ రవాణాలో యువత కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తుంది. బొడ్డవర ప్రాంతం పరిదిలో పలు గ్రామాల్లో ఉన్న కొందరు యువకులు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న స్మగ్లర్లుతో కొందరు యువకులు చేతులు కలుపుతున్నట్లు తెలుస్తుంది. ఏజెన్సీ నుంచి వస్తున్న గంజాయిని కొందరు యువకులు రహస్య రహదారులో గంజాయిని తరలించి బొడ్డవర పరిసర రహస్య ప్రాంతాల్లో స్మగ్లర్లుకు అందజేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా గంజాయి అక్రమ రవాణాకు బొడ్డవర ప్రాంతంలో కొందరు యువకులు హస్తం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైనా పోలీసులు స్పందించి గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని అలాగే బొడ్డవర ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్న వారిపై గట్టి నిఘా ఉంచాలని పలువురు కోరుతున్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన బలభద్రరాజపురం గ్రామస్తులు



**దత్తిరాజేరు, మే 17 ప్రభాతవార్త :** మండలంలోని పొరలి వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు బలభద్రరాజ పురం గ్రామస్తులు గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. వైస్ ఎంపిపి తన సొంత డబ్బులతో రామ మందిరం కట్టించారని గ్రామస్తులందరూ ఆయనకు రుణపడి ఉంటామని ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఎమ్మెల్యేకు గ్రామ సమస్యలను వెల్లిబుచ్చుకున్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# డెంగ్యూ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వీరఘట్టం, మే 17 ప్రభాతవార్త :** డెంగ్యూవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండలంలోని బీటీవాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.మానస అన్నారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. దోమల వల్ల డెంగ్యూవ్యాధి సోకుతుందని జ్వరము, తలనొప్పి, వాంతులు, కండరాల నొప్పి వస్తాయని అన్నారు. డెంగ్యూ వ్యాధి నుంచి బయట పడడానికి వారం రోజులు పడుతుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధి వల్ల రక్తహీనత, ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గుతుందని ఆమె అన్నారు. అందువల్ల పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ డెంగ్యూ వ్యాధి సోకిన వారు త్వరితగతిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీ చేయించుకుని వైద్యుల సూచనలను తప్పకుండా పాటించాలని అన్నారు. అప్రమత్తతే ఆరోగ్యానికి ప్రథమ సూచిక అని,దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మానస సూచించారు. దోమతెరలు వినియోగించడం అలవాటుగా మార్చుకుంటే బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు.

# ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్నకు చెబుదాం



**విజయనగరం, మే17 (ప్రభాత వార్త) :** క్షేత్రస్థాయి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డి ప్రారంభించారని, ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, అధికారులను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలను అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు బాగా పని చేస్తున్నాయని, అక్కడక్కడా ఉన్నలోపాలను తొలగించి, మరింత సమర్ధవంతంగా పనిచేయడానికి జగనన్నకు చెబుదాం కార్య క్రమం దోహదపడుతుందన్నారు. వలంటీర్లకు సన్మాన కార్య క్రమం ఈనెల 19 నుంచి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో పారిశుధ్య కార్యక్రమంపై దృష్టిపెట్టాలని, డిఎల్‌డిఓ వ్యవస్థ మరింత సమర్ధవంతంగా పని చేయాలని ఆయన సూచించారు. పంచాయితీరాజ్, విద్య, వైద్య శాఖలపై జెడ్‌పి సమావేశ మందిరంలో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

**నాడూ-నేడు ఫేజ్-3 ప్రతిపాదనలు సిద్ధం చేయాలి :** నాడూ-నేడు మూడో దశ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు ఆదేశించారు. నాడూ-నేడు మొదటి, రెండో దశ పనులపై సమీక్ష నిర్వహించారు. కొత్త పాఠశాలలతో పాటు మొదటి, రెండో దశకి ఎంపికైన పాఠశాలల్లో కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్, టాయిలెట్ బ్లాక్స్ తదితర మిగిలిపోయిన పనులను కూడా మూడోదశలో తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, మరమ్మతు పనులను కూడా తీసు కోవాలన్నారు. మూడో దశ తరువాత అన్ని రకాల పాఠశాలలు, వసతి గృహాలు అన్ని వసతులతో, ఆధునిక సదుపాయాలతో శతశాతం సిద్ధం కావాలని, ఆ మేరకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ఎంపిడిఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి నాడూ-నేడు పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.

**జూన్ నెలాఖరుకి ప్రాధాన్యతా భవనాలు పూర్తికావాలి :** ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిర్మిస్తున్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జెడ్‌పి ఛైర్మన్ ఆదేశించారు. సిమ్మెంట్, ఇసుక, ఇతర నిర్మాణ సామగ్రి సిద్ధంగా ఉందని, ఇటీవలే పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయడం జరిగిందని చెప్పారు. బిల్లులు చెల్లించినప్పటికీ పనులను ప్రారంభించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనాల నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఏజెన్సీలను తొలగించి, కొత్త కాంట్రాక్టర్లను ఎంపిక చేయాలని సూచించారు. వారం రోజుల్లో అన్ని భవనాల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని స్పష్టం చేశారు. చివరి దశలో ఉన్న పనులను ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు.

**నిర్ణీత కాలవ్యవధిలో గడప గడపకు పనులు :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఛైర్మన్ అన్నారు. జిల్లాలో ఇప్పటికే 70 శాతం గ్రామాల్లో ఈ కార్యక్రమం పూర్తి అయ్యిందని చెప్పారు. ఈ కార్యక్రమం క్రింద చేపట్టిన పనులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయని, ఇప్పటికే సుమారు రూ.70 లక్షలు వరకు బిల్లులను చెల్లించడం జరిగిం దని తెలిపారు. ఏ రోజుకారోజు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, వెంటవెంటనే ప్రారంభించాలని సూచించారు. జరిగిన పనులకు బిల్లులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఇప్పటివరకు ఆమోదం పొందిన అన్ని పనులను వారం రోజుల్లోగా ప్రారంభించాలని ఆదేశించారు.

**ఫ్యామిలీ ఫిజీషియన్‌పై విస్తృత ప్రచారం :** గ్రామీణ ప్రజల చెంతకే వైద్యసేవలను అందిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం, దేశంలోనే ఒక వినూత్నమైన, ఆదర్శ నీయ కార్యక్రమమని జిల్లా పరిషత్ ఛైర్మన్ పేర్కొన్నారు. ఈ విశిష్ట కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచిం చారు. ఆయా గ్రామాలకు డాక్టర్లు వెళ్లే కార్యక్రమం షెడ్యూల్‌ను ముందుగానే ప్రకటించాలని ఆదేశించారు. దీనివల్ల గ్రామస్తులకు ముందుగా సమాచారం అందుతుందని చెప్పారు. గ్రామస్తులకు ఈ కార్యక్రమంపై మరింతగా అవగాహన కల్పించి, సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకొనేలా చూడాలని కోరారు. సిఇఓ, డిప్యుటీ సిఈఓ, డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు క్షేత్రస్థాయిలో పర్య టించి, ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఈఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, డిప్యుటీ సిఈఓ కె.రాజ్‌కుమార్, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల డిఈఓలు, డ్వామా పిడిలు, పంచా యితీరాజ్ ఎస్ఈలు, డిసిహెచ్‌ఎస్‌లు, డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# వాతావరణ ప్రభావం విశాఖపై అధికం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

గోపాలపట్నం, మే 17, ప్రభాతవార్త



విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికంగా ఉంటుందని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తెలిపారు. శనివారం ఆమె నోవోటెల్‌లో వాతావరణం మార్పుపై జరిగిన వర్క్‌షాప్‌లో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖ నగరంపై వాతావరణ ప్రభావం అధికంగా ఉంటుందని ముఖ్యంగా విశాఖ తీర ప్రాంతంతో పాటు పారిశ్రామిక నగరం అవడం వలన వాతావరణంలో మార్పులు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా విశాఖ నగరానికి ట్రాన్స్ఫర్మేషన్ క్లైమేట్ యాక్షన్ ప్రాజెక్టు (టి- కాప్య్)కు ఎంపిక చేయబడిందని అందుకు యూనివర్సిటీ (యుఎన్‌యు) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ఐయుఏ) ఎనర్జీ అండ్ రిసోర్స్ ఇన్స్టిట్యూట్ (టిఈఆర్ఐ)లకు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ నగరం మత్స్యకారుల అధికంగా ఉండే గ్రామమని కాలక్రమేణా పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందిందని 680 చదరపు అడుగుల కిలోమీటర్ల




భూభాగం 2, మిలియన్ల జనాభా 8 జోన్‌లు, 96 వార్డులుగా విభజించబడిందని అంతేకాకుండా భారతదేశంలో 100 స్మార్ట్ నగరాలలో విశాఖ నగరం ఒకటని తెలిపారు. విశాఖ నగరానికి తుఫాన్ ప్రభావం అధికంగా ఉంటుందని 2014లో హుదూద్ తుఫాన్ అధికంగా ఉంటుందని 2014లో గులాబ్ లాంటి తుఫానులను ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. విశాఖ నగరం వాతావరణానికి అనుగుణంగా మార్పు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకు పలు సంస్థలు కృషి చేయాలని ముఖ్యంగా వర్షపు నీరు భూమిలో ఇంకే విధంగా చూడాలని ఇంకుడు గుంతలు, చెట్లు పెంపకం, ప్లాస్టిక్ నిర్మూలనతో పాటు విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు పారిశ్రామిక సంస్థలు వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టినట్లయితే కొంతవరు కాలుష్య నియంత్రణ చేయవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరాన్ని విపత్తుల నుంచి ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. విశాఖ నగరంలో వాతావురనం మార్పు కొరకు అనేక ప్రాజెక్టులు చేస్తున్నారని అందులో భాగంగా సోలార్ ఎనర్జీ ఎల్ఈడీ స్ట్రీట్ లైట్, విద్యుత్ వాహనాలు, నీటి ప్రాజెక్టులు మొదలైనవి వినియోగం ద్వారా గాలిలో కార్బన్డయాక్సైడ్‌ను తగ్గించుకోగలిగామని తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాలమైన తీర ప్రాంతం ఉందని అందువలన అధికంగా తుఫానుల ప్రభావం ఉంటుందని తుఫానులు సంభవించేటప్పుడు ముదస్తు చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని, అంతేకాకుండాతుఫాన్ల ప్రభావం విశాఖ నగరంపై అధికంగా పడకుండా చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జలవాయు కాలుష్యాన్ని తగ్గించుకోవడం వలన కొంతవరకు సత్ఫలితాలను సాధించవచ్చు అన్నారు. విశాఖ నగరాన్ని ట్రాన్సఫర్మేషన్ క్లైమేట్ యాక్షన్ ప్రాజెక్టు (టి-క్యాప్)కు ఎంపిక చేయబడిందని అందుకు యూనైటెడ్ నేషనల్ యూనివర్సిటీ (యుఎన్‌యు) నేషనల్ ఇన్స్టిట్యూట్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ అండ్ రిసోర్స్ ఇన్స్టిట్యూట్ సీనియర్ డైరెక్టర్ షీస్‌సెత్, యునైటెడ్ నేషనల్ యూనివర్సిటీ (యుఎన్‌యు) జర్మనీ, అసిస్టెంట్ అకాడమిక్ అధికారి డా.హిమాన్సు శేఖర్, నేషనల్ ఇన్సిట్యూట్ ఆప్ అర్బన్ ఆఫైర్స్ (ఎన్ఐయుఏ) శరత్‌బాబు, జీవీఎంసీ పర్యవేక్షణ ఇంజనీర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రధమ స్థాయి సాధించిన విద్యార్థినిని అభినందించిన డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త



శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాల చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అదే కళాశాలలో చదువుతున్న తురువోలు గ్రామానికి చెందిన కె.అనూష హెచ్ఈసిలో 475/500 మార్కులు పొంది ఉమ్మడి విశాఖ జిల్లాలోనే ప్రధమ స్థానం సాధించింది. 460/470, కి జయశ్రీ 460/470, జె శరత్‌సాయి 983/1000 అత్యధిక మార్కులు పొందుకున్నారని కరస్పాండెట్ ఈర్లె గోవింద్ తెలిపారు. ఈ సందర్భంగా తారువలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, సదరు విద్యార్థులను అభినందించి వారిని ఘనంగా సత్కరించి మరింత ఉన్నత చదువులు చదవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఈర్లె గోవింద్, డైరెక్టర్ బిజి దామోదర్ చీడికాడ మండల నాయకులు లాలం జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ హైపర్‌టెన్షన్ జాగృతి నిర్వహణపై ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి అడుగుపెట్టిన డా.రెడ్డీస్

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త




డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ హైపర్‌టెన్షన్ నిర్వహణపై అవగాహన కల్పించినందుకు కొత్తగా ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కొటేషన్‌ను అందుకున్నామని నేడు ప్రకటించింది. ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 17న డా.రెడ్డీస్ రూరల్ హెల్త్‌కేర్ టీమ్ ఇండియా హైపర్‌టెన్సివ్ కంట్రోల్ ఇనిషియేటివ్ ట్రీట్‌మెంట్ ప్రోటోకాల్ అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేసిన గ్రామిణ భారతదేశంలోని వైద్యులు సందేశాలు రాసిన అట్టముక్కలతో అతి పెద్ద గుండె ఆకారంలో ఇన్‌స్టాలేషన్‌ను నిర్మించారు. సీఈఓ ఎంవి రమణ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం భారతదేశంలో కనీసం నలుగురిలో ఒకరికి రక్తపోటు ఉంది. అయితే వారిలో కేవలం 12శాతం మందికి మాత్రమే వారి రక్తపోటు నియంత్రనలో ఉంది. రోగులకు వ్యాధిని మెరుగ్గా నిర్వహించడంలో సహాయపడునందకు భారతదేశంలో రక్తపోటు నిర్వహణ నియంత్రణను మెరుగుపరచడంలో సహాయపడటానికి మేము ఈ ప్రయత్నాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు అద్భుతం

## -నాడు నేడులో మౌళిక వసతుల అభివృద్ధి -ఇంక్యుబేషన్ స్టార్టప్ వసతులు విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తాయి

ఏయూ, మే 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జె.శ్యామలరావు ఏయూలో జరుగతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయమని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జె శ్యామలరావు అన్నారు. బుధవారం ఆయన ఏయూలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ క్యాంపస్‌లో చేరిన ప్రతీ విద్యార్థికి ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అందించే విధంగా అన్ని కోర్సులను మార్పులు చేసి అందిస్తున్న విధానం బాగుందన్నారు. దీని ఫలితంగా 3600 ఉద్యోగ అవకాశాలు రావడం జరిగిందన్నారు ఇంజనీరింగ్ కళాశాలతో పాటు ఆర్ట్స్, సైన్స్ కళాశాలల విద్యార్థులకు సైతం మెరుగైన ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్‌లు స్టార్టప్ కల్చర్ ను అభివృద్ధి చేస్తున్నారన్నారు. వందకు పైగా స్టార్టప్ లు వర్సిటీ క్యాంపస్‌లు పనిచేయడం మంచి పరిణామమన్నారు. ఇతర విద్యార్థులు దీని నుంచి స్ఫూర్తిని పొంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మారడానికి అవకాశం ఉంటుందన్నారు. నాడు-నేడు స్ఫూర్తితో వర్సిటీ భవనాలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు ఆధునీకరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పురాతన విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూ నిలుస్తోందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా గణనీయమైన మార్పులు ఏయూలో చోటుచేసుకున్నాయన్నారు. ద వీక్-హన్స్ సర్వేలో అఖిలభారత స్థాయిలో 9వ స్థానం సాధించడం పట్ల వీసీ ప్రసాదరెడ్డి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్పెసల్ చీఫ్ సెక్రటరీ శ్యామలరావుకు వివరించారు. ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్ ఆ హబ్‌ను సందర్శనతో తన పర్యటనను స్పెషల్ చీఫ్ ప్రారంభించారు. అనంతరం నాస్‌కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కంప్యూటర్ సైన్స్ విభాగంఅలగారిథమ్ డ్రీమ్ వాల్ సీమెన్స్ సీఓఈ అంబేద్కర్ ఆడిటోరియం సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్ స్టూడియో కె వి గోపాలస్వామి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ఏయై స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ ఫార్మ హబ్ ఎలిమెంట్ ఫార్మశీ విద్యార్థినలు హాస్టల్ భవనం దూరవిద్య కేంద్రం ఏయూ ఇంజనీరింగ్ హాస్టల్స్‌ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధిని నేరుగా విద్యార్థులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు పర్యటన కొనసాగింది. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, అధికారులు డీన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఘనస్వాగతం



గోపాలపట్నం, మే 17, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బుధవారం పార్టీ శ్రేణులు బ్రహ్మరధం పట్టారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చినే పార్టీ శ్రేణులు తమ అధినేతకు జేజేలు పలికారు. పెందుర్తిలో జరిగే పలు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు గాను రోడ్డు మార్గంగా వచ్చిన చంద్రబాబు నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. తాను త్వరలోనే విశాఖ వస్తానని, అప్పుడు కూలంకుషంగా మాట్లాడతానని చెప్పారు. పలువురు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు పెద్దఎత్తున పార్టీ శ్రేణులు హాజరు కావడంతో ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. 89వ వార్డు పార్టీ అధ్యక్షుడు బొడ్డేటి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ పూలమాలను క్రేన్ సాయంతో చంద్రబాబుకు అలంకరింపజేశారు. స్థానిక నాయకుడు దీపక్ పవార్ సారధ్యంలో పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు.

# చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం పలికిన గంటా శ్రీనివాసరావు






విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంకి బుధవారం విచ్చేసిన సందర్భంగా నవా వ్యంధ్ర నిర్మాత, మాజీ సీఎం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు విశాఖలో మ్యారెట్ హోటల్‌లో శాలువా కప్పి ఆహ్వానం పలికి మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కలిశారు.

# ఘనంగా డాక్టర్ రహమాన్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త



వుడా మాజీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి డాక్టర్ ఎస్ఎ రహమాన్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎన్ఏడీ కొత్త రోడ్డు సమీపంలోని జర్నలిస్ట్ కాలనీలోని రహమాన్ విశాఖ వన్‌టౌన్‌కు చెందిన ఆయన అబిమానులు ముస్లిం పెద్దలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్ కట్ చేశారు. డాక్టర్ రహమాన్ శిరీ రహమాన్ దంపతులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో అత్తిలి శంకరరావు, గొలగాని రవీశ్వరరావు బొద్దు అప్పారావు, ఎం.ఆనందరావు, పివి రామారెడ్డి, చెవర రాజేశ్వరరావు, గేదెల రామ్మోహన్ రావు, నానాజీ, పి.శ్రీనివాసరావు, ముస్లిం నేతలు అబ్దుల్ ఖదీర్, జఫ్రుల్లా మహమ్మద్ సిబక్తుల్లా, సర్ఫరాజ్ ఆలం రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ జూ పార్కులో జిరాఫీ మృతి

ఆరిలోవ, మే 17, ప్రభాతవార్త



విశాఖ ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలో దాదాపు 10 సంవత్సరాల వయస్సుగల మే అనే ఆడ జిరాఫీ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందినట్లు జూ క్యూరేటర్ డా॥ నందనీ సలరియా ఒక ప్రకటనలో తెలిపారు. 2013వ సంవత్సరంలో 4 నెలల వయసులో మలేషియాలోని నెగెరా జూ నుంచి వైజాగ్ జూ కి ఈ జిరాఫీను తీసుకువచ్చారు. గత మూడు నెలలుగా జిరాఫీ క్రానిక్ మెట్రిటిస్ అండ్ న్యుమోనియా అనే వ్యాధి కారణంగా చికిత్స అందిస్తున్నామని, వివిధ వన్యప్రాణుల నిపుణులను సంప్రదించి చికిత్స అందించడానికి అన్ని ప్రయత్నాలు చేశామన్నారు. కానీ దురదృష్టవశాత్తు, గత 2-3 వారాల నుండి జిరాఫీ శారీరక స్థితి క్షీణించడంతో బుధవారం మృతిచెందినట్లు జూ అధికారులు తెలిపారు. పోస్ట్‌మార్టం నివేదిక ప్రకారం క్రానిక్ మెట్రిటిస్ అండ్ న్యుమోనియా అనే వ్యాధి కారణంగా మృతిచెందినట్లు తెలిపారు. సాధారణంగా జిరాఫీ సగటు జీవితకాలం 20-25 సంవత్సరాలు ఉంటుందని, జిరాఫీ మృతిచెందడం విశాఖ జూ సందర్శకులకు తీరని లోటని మిగిల్చిందని తెలిపారు.

# గడప గడపలో సంక్షేమం.. సంతోషం..

## 53వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు మహారాణివీధి సచివాలయం పరిధి రాణాప్రతాప్ నగర్ రామాలయం వీధి ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం చేపట్టాలేదని ప్రజలే ప్రజాప్రతినిధులు



దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పుకునే వారిని కానీ ఇప్పుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడప గడపకి వెళ్లి ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో 53వ వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇంచార్జి. యం సునీల్ డైరెక్టర్ రాయుడు, శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి 53వార్డు నాయకులు షేక్ బాబ్జి హనుమంతు, జ్ఞానేష్, సుశీల, నబీ జోన్న, సూర్య, జయ, ఝాన్సి, లక్ష్మీ, మంగ సీనియర్ నాయకులు, చిరంజీవి హరిపట్నాయక్ చిన్నా, గురువోజి, రామారావు, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 18 వసంతాల వేడుకను జరుపుకుంటున్న 'జీ తెలుగు'

ఆరిలోవ, మే 17, ప్రభాతవార్త

సరికొత్త సీరియల్స్, భిన్నమన కాన్సెప్ట్స్, రియాల్టీ షోలతో తెలుగు ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న జీ తెలుగు విజయవంతంగా 10 ఏళ్ల పూర్తి చేసుకుందని మీడియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విజయపథంలో మరో మైలు రాయి దాటిన సందర్భంగా 18 వసంతాల వేడుకలను ఘనంగా జరుపుకుంటోందని టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల, యంగ్ సెన్సేషన్ నవీన్ పొలిశెట్టి ముఖ్య అతిధులుగా విచ్చేసిన జీ తెలుగు 18వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం, జీ తెలుగు మహోత్సవ ఈనెల 21న సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కాబోతుందని తెలిపారు.

# జగనన్న అందించే సంక్షేమం భవితకు ఊతం

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త



మండలంలోని ఖండివరం గ్రామంలో రెండవ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీ రాజ్ శాఖ మంత్రి రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. గ్రామానికి 20 లక్షల రూపాయలతో అభివృద్ధి మౌలిక వసతులు కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శాశ్వత వనరుల సంకల్పన డ్రైనేజీ సమస్యల పరిష్కారని నిధులు మంజూరు చేశారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ఖండివరం సచివాలయం పరిధిలో 3,024 మంది లబ్ధిదారులకు 12,53,06,613 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది. రెండవ రోజు తీవ్ర ఎండలో గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించిన మంత్రి. ప్రభుత్వం ముద్రించిన



కరపత్రాలను అందించి ఆయా కుటుం బాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. 3,65 కోట్ల రూపాయలతో గ్రామంలో అందు బాటులోకి రానున్న సచివాలయం భవనం రైతు భరోసా కేంద్రం డిజిటల్ లైబ్రరీ మొదలైన అభివృద్ధి నిర్మాణ పనులు గ్రామ పర్యటనలో మానసిక వికలాంగులకు దివ్యాంగులను, వృద్ధులను చూచి చలించిపోయారు. మానసిక వికలాంగురాలు దీనావస్థలో ఉన్న వృద్ధులకు ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలో ఏచోట నైనా శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంబాలను, వైర్లను పరిశీలించి అవసరమైన చోట్ల ఆధునీకరణ పనులు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న 40వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అనంతరం శిథిలావస్థలో ఉన్న మంచి నీటి ట్యాంకు మరమ్మత్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ భవనాన్ని పరిశీలించారు. అనంతరం చిన్నారులతో ముచ్చటించి వారికి తినుబండారలను అందించారు. మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో 18 లక్షల రూపాయలతో చేపట్టిన నాడు-నేడు ఆధునీకరణ పనుల శిలాఫలం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురచ జయమ్మ, మండల పార్టీ ప్రెసిడెంట్ రాజాబాబు, నాయకులు లాలం జానికిరామ్, కురచ సత్యనారాయణ, ఎంపీడీవో మండల గ్రామ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు నేల కొరిగిన చెట్లు, విద్యుత్ స్థంబాలు

## -ట్రాన్స్‌ఫార్మర్లు ప్రజలకు కలిగిన అసౌకర్యం : జెడ్పీటీసీ అనురాధ ఆరా



విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త

నిన్నరాత్రి బలమైన ఈదురు గాలులు వీచడంతో మండలంలోని శృంగవరం, మర్రివలస, గొట్లం గ్రామాల్లో 3 ట్రాన్స్ ఫార్మర్ లు వదుల సంఖ్యలో విద్యుత్ స్థంబాలు, చెట్లు నేలకొరిగాయి సదరు ఘటనపై నిన్న రాత్రి జెడ్పిటీసీ అనురాధ స్పందించి విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి పరిస్థితిపై ఆరా తీశారు. ఈ తెల్లవారిజామున ఆమె గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఎటువంటి అసౌర్యం కలగకుండా త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచనలు చేశారు.

# ముస్లిం పక్షపాతి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

## యాసీన్ హాజ్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు రహమతుల్లా బేగ్



విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాజ్ యాత్రకులకు ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయం అని యాసీన్ హాజ్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహకులు రహమతుల్లా బేగ్ తెలియజేశారు. బుధవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం విజయవాడ గన్నవరం నుంచి హాజ్ కమిటీ 3,66,580 చెల్లిస్తుందని అలాగే హైదరాబాద్ నుంచి హాజ్‌కు వెళ్లే యాత్రికులకు సెంట్రల్ హాజ్ కమిటీ రూ. 3,05,173 చెల్లిస్తుందన్నారు. మనకు, తెలంగాణకు 83407 వ్యత్యావసం ఉండటం వలన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనాబ్ అమ్జ్ద భాషా, రాష్ట్ర హాజ్ కమిటీ చైర్మన్ జనాబ్ గౌసుల్ ఆజమ్ కలిసి ఢిల్లీ వెళ్ళి కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియాని మరియు జ్యోతిరాధిత్య సింధియాని కేంద్ర మైనార్టీ శాఖ మంత్రి స్మృతి ఇరానీతో సమావేశం అయి విజయవాడ గన్నవరం నుంచి వెళ్ళే యాత్రిలకులకు తేడా వుండటం వలన దానిని తగ్గించువలసినదిగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కాని వారి వైపు నుంచి ఎలాంటి సరైన జవాబు రానుందున సీఎం స్వయంగా కలగజేసుకుని విజయవాడ గన్నవరం నుంచి వెళ్ళే యాత్రికలకు రూ. 80,000 చెప్పున 1814 మంది హాజీలకు నేరుగా వారి ఖాతాల్లో జమచేసి మరోసారి ముస్లిం మైనార్టీల పక్షపాతి అని నిరూపించుకున్నారు. సీఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. మీడియా సమావేశంలో సొసైటీ ప్రతినిధులు అహ్మాదుల్లా ఖాన్, షరీఫ్, హుస్సేన్, అహ్మాద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# 20, 21న భారతీయ ఫ్యాషన్ సంస్కృతి ప్రదర్శన

ఆరిలోవ, మే 17, ప్రభాతవార్త

దేశం నలుమూలల నుండి సేకరించిన అద్భుతమైన ఫ్యాషన్ వస్త్రాలను భారత దేశంలోని 2 టైర్ నగరాలలో ప్రదర్శించుట ద్వారా భారతీయ ఫ్యాషన్ సంస్కృతిని పెంపొందించుటకు సూత్రా విశాఖలోని నోవాటెల్ హోటెల్ నందు ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజులు పాటు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు యాజమన్యం ప్రకటించారు. డ్రెస్సులు నుంచి చీరల, పాదరక్షలు, ఉపకరణాలు మరియు మరెన్నెన్నో విభిన్న డిజైనర్స్ ఉత్పత్తులను సూత్రా ఈ ఎగ్జిబిషన్ నందు ప్రదర్శిస్తుందని, దేశంలోని వేర్వేరు ప్రదేశాల నుండి ఈ ప్రదర్శనలో 40 పైగా ఎగ్జిబిటర్లు పాల్గొని తమ తమ ఫ్యాషన్ ప్రపంచాన్ని ఆవిష్కరించనున్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్** (బ్రాంచ్ పేరు: విజయనగరం (048100)) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి అరసాడ నాగజ్యోతి**, వారు **తేది.31-01-2023** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం.048100ND70000169కు రూ.37,71,061/-** (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.01-02-2023** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03-02-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.17-04-2018న ఎన్.పి.ఏ అయినది)**.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.12-05-2023న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31-01-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.37,71,061/-** (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.01-02-2023** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీమతి అరసాడ నాగజ్యోతి, భర్త : అరసాడ ఆది శేఖర్ గారి పేరున గల ఆస్తి:** సమాన తనఖాలో గల విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధి, జోన్-5, రైతు బజార్, అల్లిపురం, నరసింహ నగర్, వార్డు నెం.34, ప్లాట్ నెం.11, ఎస్.నెం.538/6&7, "ఎస్పీ సౌధ" నివాస ఫ్లాట్ మొదటి అంతస్తు నందు డోర్ నెం.45-57-12/4తో గల ఫ్లాట్ నెం.202. **ఆస్తి హద్దులు (స్థలం / భూమి) : తూర్పు :** ప్లాట్ నెం.10లోని ఆస్తి (శ్రీ సాయి నరసింహా టవర్స్), **దక్షిణం :** రోడ్డు, **పడమర :** రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.12ఎలోని ఆస్తి. **ఆస్తి హద్దులు (ఫ్లాట్) : తూర్పు :** ఖాళీ స్థలం, **దక్షిణం :** కారిడార్, లిఫ్ట్ & ఫ్లాట్ నెం.201 తదుపరి మెట్లు, **పడమర :** ఖాళీ స్థలం, **ఉత్తరం :** ఖాళీ స్థలం.

తేది : 12-05-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## కూనవరం మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్‌గా మల్లంపల్లి హేమంత్



కూనవరం, మే17, ప్రభాతవార్త

కూనవరం మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్‌గా మల్లంపల్లి హేమంత్ బుధవారం రోజున ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీఓ రామకృష్ణ రెడ్డి నిర్వహించారు. ఇదిలా ఉండగా టిడిపి నుండి సర్పంచ్‌గా గెలుపొందిన కట్టం రాజమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. ఇప్పటివరకు ఉప సర్పంచ్‌గా వ్యవహరిస్తున్న జనసేన పార్టీ నుండి గెలుపొందిన హేమంత్ సర్పంచ్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అన్ని రాజకీయ పక్షాల నాయకులు హాజరు కావడం జరిగింది. నూతనంగా సర్పంచ్‌గా బాధ్యతలను స్వీకరించిన హేమంత్‌ను స్థానిక ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి : అనిత

ఎస్.రాయవరం, మే 17, ప్రభాతవార్త



ఈ నెల 19న అనకాపల్లిలో జరిగే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. మండలంలోని అడ్డురోడ్డు టిడిపి కార్యాలయంలో కో ఆర్డినేషన్ కమిటీ క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లకు, పార్టీ శ్రేణులతో సమావేశమైన ఆమె మాట్లాడుతూ ఇప్పటికే యువగళం పేరుతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, అలాగే అధినేత పర్యటన వల్ల ప్రజలకు టిడిపి అండగా ఉంటుందనే భరోసా, ధైర్యం కలుగుతుందని కావున, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, నక్కపల్లి తెదేపా మండలాధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెట్లరెడ్డి, గింజల లక్ష్మణరావు, గోసల చిన్నతాతరావు, గోసల శ్రీకాంత్, చిట్టిబాబు, మాజీ జెడ్పిటిసి సూకరాజు, వైబోయిన రమణ, కొప్పిశెట్టి బుజ్జి, నానేపల్లి రాఘవులు, మెరుగు నాగేశ్వరరావు, కందుల వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మండలంలో నూతన లయన్స్ క్లబ్ ఏర్పాటు



ఎస్.రాయవరం, మే 17, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేయదలిచిన లయన్స్ క్లబ్ కార్యవర్గ కమిటీ ఎన్నిక కోసం సమావేశం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు డా.పి.అనిల్ వర్మ తెలిపారు. బుధవారం అడ్డురోడ్డులో గల తన క్లినిక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు ప్రధాన వేదికగా లయన్స్ క్లబ్ కార్యకలాపాలు నిర్వహించేవిధంగా చర్యలు చేపడుతున్నామని, ఈ లయన్స్ క్లబ్ ఏర్పాటు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఈ క్రమంలో నిబద్ధత కలిగిన ఒక నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసే విధంగా గురువారం యలమంచిలి మండలం పురుషోత్తపురం దగ్గర గల న్యూ మహదేవ్ హోటల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని భవిష్యత్ కార్యక్రమాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు.

## మట్టిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత -కేసు నమోదు

ఎస్.రాయవరం, మే 17, ప్రభాతవార్త



ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు స్థానిక తహశీల్దార్ కె.శ్యామ్ కుమార్ తెలిపారు. వాకపాడు గ్రామం నుండి ఎస్.రాయవరం అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లుగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నామని, అనుమతులు లేకుండా ఎవరైనా మట్టిని, ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వీరివెంట వీఆర్వో, ఇతర సిబ్బంది ఉన్నారు.

## మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



కోటవురట్ల, మే 17, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి బుధవారం మండలంలో బాపిరాజు కొత్తపల్లి, ఎండపల్లి గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. బికెపల్లిలో అంగన్వాడి సచివాలయం ప్రభుత్వ పాఠశాలలు రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రజలు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలపై ఆరా తీశారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలతో ముచ్చటించి సెంటర్ ద్వారా అందుతున్న పౌష్టిక ఆహారాలు వివరాలపై సిబ్బందిని ప్రశ్నించారు. అంగన్వాడి సెంటర్లను ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి వాటి పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారిని ఉదయశ్రీని ఆదేశించారు. భూ సర్వే పక్కగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు కలిగితే సరిచేయాలని పట్టదారు పాస్ పుస్తకం మంజూరు చేసే వాటిలో పూర్తి వివరాలను రైతులకు వివరించి వారిని సంతృప్తి పరచాలన్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి పని చేసే ప్రదేశాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి కూలీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏపీఓ గంగ నాయుడును ఆదేశించారు. జగనన్న కాలనీల పురోగతి పంచాయితీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, నాడు-నేడు, పనులు రెవెన్యూ శాఖ ద్వారా అందుతున్న సేవలు వైద్యం, విద్య, వెలుగు, వ్యవసాయం, తదితర శాఖల ద్వారా అందుతున్న సేవలపై ఆరా తీశారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. ఆయన వెంట నర్సీపట్నం ఆర్డీఓ జయరాం, ఎంపీడీఓ చంద్రశేఖర్,తహసీల్దార్ జానకమ్మ, ఈవో పీఆర్డీ సోమశేఖర్, ఎంఈఓ అప్పారావు, పంచాయితీరాజ్ ఏఈ వర్మ, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, బికేపల్లి సర్పంచ్ లింగం నాయుడు, ఎంపీటీసీ రాంబాబు, ఎండపల్లి సర్పంచ్ పావని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికులు ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి

మునగపాక, మే 17, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్మికుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తోటాడ త్రిమూర్తుల ఆలయం వద్ద ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో వేసవితాపాన్ని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. గత వారం రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ఇటువంటి పుడు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉపాధి పనులకు వెళ్లేవారంతా పని ముగిశాక కాసేపు విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. మండుటెండలో బయటకు రాకుండా ఇంటిపట్టునే ఉండాలని, ఆరోగ్య విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యుల నుంచి సూచనలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బోదకాళ్ళతో బాధపడే వ్యక్తులకు మోర్బిడిటీ, మేనేజ్‌మెంట్ కిట్లు పంపిణీ



మునగపాక, మే 17, ప్రభాతవార్త

మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బోదకాళ్ళతో బాధపడే వ్యక్తులకు వైద్యాధికారి డా.బి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించిన మోర్బిడిటీ మేనేజ్‌మెంట్ కిట్లు అందజేశారు. దీనిలో భాగంగా కాళ్ళు శుభ్రపరుచుకోడానికి టబ్, మగ్గు, టవల్, సోప్, ఆయింట్మెంట్ కలిగిన కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించిన వీటిని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలి. అవసరమైన వారికి చికిత్స, శుభపరుచుకొను విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.దేవకాంత, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం.ఉమా మహేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోదమ్మ జాతర పోస్టర్లు ఆవిష్కరించిన బూడి

మాడుగుల, మే 17, ప్రభాతవార్త



మాడుగుల ప్రాంత ఇలవేల్పు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మాడుగుల మోదకొండమ్మ వారి జాతర జూన్ 6న నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ఉప ముఖ్యమంత్రిని కలసి జాతర వివరాలు తెలియజేశారు. పండగ ఘనంగా జరిగే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు.జాతరకు హాజరు కావాలని మంత్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పీ అప్పలరాజు, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు డి.సూర్యారావు, బి.పైడియ్యనాయుడు ఈతర సభ్యులు పాల్గొన్నారు.

## 18న మెగా జాబ్ మేళా



మాడుగుల, మే 17, ప్రభాతవార్త

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 18న విశాఖ జిల్లా పెందుర్తి మహిళా ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు డిఆర్డిఏ జెసిఓ బి పద్మావతి బుధవారం తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సీడీప్, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో 11 ప్రముఖ కంపెనీలలో ఖాళీగా ఉన్న 305 ఉద్యోగాల్లో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి నియమించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాకు మెడ్ ప్లస్, అపోలో ఫార్మసీ, బి న్యూ మొబైల్స్, జు, బిగ్ బాస్కెట్, మ్యాక్స్ ఫ్యాషన్స, పైతమ్ సర్వీసెస్, టాటా క్రోమా, మిత్ర సూపర్ మార్కెట్, కేఎఫ్‌సి, ఖజానా జ్యువెలర్స్ వంటి వాటిల్లో ఉద్యోగులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి నుంచి ఆ పై చదువులు ఫార్మసీ కోర్సులు చేసిన వారు ఈ జాబ్ మేళాకు తమ దగ్గర ఉన్న సర్టిఫికెట్లు ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో ఉదయం 10 గంటలకు పెందుర్తి మహిళా ప్రాంగణం వద్దకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9912459533 నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు.

## నాటు సారా తయారీపై గల మెత్తన యువకులు

### పదివేల లీటర్ల పులుపు ధ్వంసం -35 నుంచి 40 డ్రమ్ములు పట్టివేత -గ్రామంలో యువకుల సాహసం

మాడుగుల, మే 17, ప్రభాతవార్త



యువకులు ఆగ్రహిస్తే ఏం జరుగుతుందో మరోసారి రుజువు చేశారు ఆ యువకులు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలంలోని, తురువోలు గ్రామంలో యువకులకు కోపం వచ్చింది యువకులకు కోపం వస్తే ఎలా ఉందో యువకులు నిరూపించారు. ఆ గ్రామంలో విపరీతంగా నాటు సారా అమ్ముడుపోతున్న విషయం మహిళా పోలీస్ ద్వారా తెలుసుకున్న యువకులు ఆ మహిళా పోలీస్ గొట్టివాడ సుజాత ఆధ్వర్యంలో గ్రామంలో పలుచోట్ల దాడి చేసి నాటు సారా సిద్ధంగా ఉంచిన పులుపును గ్రామం మధ్యలో తీసుకొచ్చి ధ్వంసం చేసి బూడిద చేశారు. ఇకనుంచి ఎవరైనా నాటు సారా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మహిళా పోలీస్ ద్వారా యువకుల హెచ్చరించారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే మత్తు పదార్థాలకి మత్తుకు దూరంగా ఉండాలని యవకలు సూచించారు. ఈ గ్రామంలో యువకులు భారీ ఎత్తున పాల్గొని నాటు సారాస్థావరాలపై దాడి చేయడం పట్ల గ్రామస్తులు అందరూ అర్థం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 42 డ్రమ్ములతో కూడిన నాటు సారా పులుపును ధ్వంసం చేశారు.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించిన పైలా



మాడుగుల, మే 17, ప్రభాతవార్త

కే.కోటపాడు మండలం మర్రివలస గ్రామంలో ఈదురుగాలులు, వర్షంతో నష్టపోయిన రైతులను మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు బుధవారం పరామర్శించారు. మంగళవారం నాటి అకాల వర్షాలు, గాలులు మూలంగా మర్రివలస గ్రామంలో విద్యుత్ స్తంబాలు ఒరిగిపోయాయి. కోతకు వచ్చిన పలువురు రైతుల మామిడి పంట నేల రాలిపోయింది. మంచి దిగుబడి వచ్చే సమయంలో రాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా కలిగిన నష్టం పట్ల పైలా విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికార్లు వెంటనే స్పందించి రైతులకు నష్ట పరిహారం అందించాలని కోరారు. విద్యుత్ శాఖ డి.ఇ.ఇ, ఎ.ఇ. అధికార్లు సత్వరమే స్పందించి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. అయితే రెవెన్యూ అధికార్లు నష్టపోయిన రైతుల వివరాల సేకరణలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి బూడి ముత్యాల నాయుడు స్పందించి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేవిధంగా చర్యలు చేపట్టాలని పైలా కోరారు. పొంతనపల్లి సత్యం, పొంతపల్లి అప్పలస్వామి నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు పొంతపల్లి రవి నాయుడు, కన్నూరు సూర్యనారాయణ, కొచ్చెర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గోవాడలో కొత్త పల్సర్ బైక్ చోరీ

చోడవరం, మే 17, ప్రభాతవార్త

చోడవరం మండలంలోని మేజర్ పంచాయితీ గోవాడ గ్రామంలో కొత్త పల్సర్ బైక్ చోరికి గురైంది. మంగళవారం రాత్రి శివాలయం ఎదురుగా నివాసం ఉంటున్న బుదిరెడ్ల ప్రకాష్ తన కుమార్తె వివాహం ఈనెల 13న చేశారు. కొత్త అల్లుడికి కానుకగా పల్సర్ బైక్ కొని ఇచ్చారు. అల్లుడు అత్తవారింటికి కొత్త బైక్ పై వచ్చి ఇంటి సమీపంలో రోడ్డు మీద ఉంచాడు. ఉదయం లేచి చూడగా బైక్ కనిపించలేదు. అయితే అర్ధరాత్రి సమయంలో గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఇద్దరు వ్యక్తులు వేరొక బైక్ చోరీ చేసేందుకు ప్రయత్నించగా మనుషులు సంచారంతో పరారై వేరొక బైక్ అపహరించుకుపోయారనీ భావిస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పివిజి కుమార్

మాడుగుల, మే 17, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం, చీడికాడ మండలం, తురువోలు గ్రామంలో నిర్వహించిన శ్రీ పరదేశిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పివిజి కుమార్. ఈ సందర్భంగా పండుగ కార్యక్రమానికి గాను రూ.10వేలు విరాళంగా అందజేశారు. నిర్వాహకులు పివీజి కుమార్‌ను అభినందించారు.

## వైసిపి ఆఫీస్ నిర్మాణానికి స్థలం కేటాయించడంపై హైకోర్టు స్టే

### గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నర్స వెల్లడి

పాడేరు, మే 17,ప్రభాతవార్త




గిరిజన హక్కులు, చట్టాలను ధిక్కరించి వైసిపి పార్టీ జిల్లా కార్యాలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వంపై, వైసిపి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై హైకోర్టులో గిరిజన సంఘం పిటిషన్ దాఖలు చేసిందని, సమత జడ్జిమెంట్‌ను ధిక్కరించి వైసిపి ఆఫీస్ నిర్మాణానికి స్థలం కేటాయించడంపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించిందని తక్షణమే నిర్మాణ పనులు నిలుపుదల చేయకుంటే ప్రత్యక్షంగా అడ్డుకుంటామని రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా అధికార్లకు గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు. పి.అప్పలసర్స హెచ్చరించారు. పాడేరు గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎల్.సుందరరావు, వైసిపి భూ బాధిత కుటుంబాలతో కలిసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గిరిజన రైతు మజ్జి పోల్లన్న గత 75 సంత్సరకాలంగా సాగుచేస్తున్న భూమిలో వైసిపి ఆఫీస్ నిర్మాణం కోసం 2 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ఆధారం గా పాడేరు మండలం, చింతలవీధి పంచాయితీ, నడింవీది గ్రామంలో మజ్జి పోల్లన్న సాగు చేస్తున్న భూమి సర్వే నెం.151లో 2 ఎకరాల భూమిలో వైసిపి పార్టీ ఆఫీస్ నిర్మాణానికి స్థలంను జిల్లా కలెక్టర్ కేటాయించారని అప్పలనర్స తెలిపారు. ఒక సంవత్సరానికి ఎకరా భూమికి కేవలం రూ.1000 లీజు నగదు చెల్లించాలని, 33 సంత్సరకాలానికి లీజు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వైసిపి పార్టీ వారు మొత్తం రూ.66 వేల సొమ్మును రాష్ట్ర ప్రభుత్వానికి జమ చేశారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల మధ్య మాత్రమే భూ బదిలీలు నిర్వహించాలని 1/70 చట్టం పేర్కొన్న వాటిని ధిక్కరించి వైసిపి పార్టీ ఆఫీస్ నిర్మాణానికి స్థలం కేటాయించిందన్నారు. వైసిపి పార్టీ ఆఫీస్ నిర్మాణానికి స్థలం కేటాయింపు చట్ట విరుద్ధమంటూ ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు జారీకి మాత్రం అనేక ఆంక్షలు విధించే ప్రభుత్వం వైసిపి పార్టీ ఆఫీస్ నిర్మాణానికి స్థలం కేటాయింపు అన్యాయం అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వైసిపి పార్టీ ఆఫీస్ నిర్మాణానికి స్థలంను మొండిగా కేటాయించడంపై రాష్ట్ర హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.354 పై సవాల్ చేస్తూ గిరిజన సంఘం మరియు భూ బాధిత కుటుంబాలు మే 12న రిట్ పిటిషన్ దాఖలు చేయడంతో (రిట్ పిటిషన్ నెం.13099 ఆఫ్ 2923, మే 12) జరిగింది. ముద్దాయిలుగా వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, గిరిజన సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (రెవిన్యూ ల్యాండ్), చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, చైర్ పర్సన్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ రెవెన్యూ వారికి, డైరెక్టర్ గిరిజన సంక్షేమశాఖ విజయవాడ వారికి, అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్, ప్రాజెక్టు అధికారి అభిషేక్ మరియు తహశీల్దార్ పాడేరు వారిని చేర్చడం జరిగింది. వారందరికి హైకోర్టు నుండి స్టే ఆర్డరు కాపీ చేరుతుందన్నారు. రాష్ట్ర హైకోర్టు స్పందిస్తూ గిరిజనేరత పార్టీకి, సంస్థకు భూమి లీజుకు గాని, లేదా ఏ రూపంలో హక్కులు దాఖలు చేయరాదని, వైసిపి ఆఫీస్ నిర్మాణం కోసం కేటాయించిన రెండు ఎకరాల భూమి 1/70 చట్ట దిక్కరణ కిందకి వస్తుందనీ, 1997లో సమత వర్సెస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేసులో సుప్రీం కోర్టు తీర్పును పొందుపరుస్తూ, తక్షణమే వైసిపి ఆఫిస్ నిర్మాణం పనులు వెంటనే నిలుపుదల చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందనావు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. గిరిజన సంఘం నాయకులూ ఎల్.సుందరరావు, మజ్జి సత్తిబాబు, మజ్జి నాగరాజు, మజ్జి కొండబాబు, మజ్జి పోలన్న పాల్గొన్నారు.

## ప్రశాతంగా పాడేరు అమ్మవారి జాతర : అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



పాడేరు, మే 17, ప్రభాతవార్త

పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. జాతరలో సుమారు వెయ్యి మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించామని ఎస్పీ తెలిపారు. జాతరలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ వంతడాపల్లి, అడారిమెట్ట, ఎండిఓ ఆఫీస్, సెంటెన్స్ స్కూల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేశామన్నారు. కల్చరల్ ప్రోగ్రామ్స్ స్టేజీలు, అమ్మవారి గుడి, అంబేద్కర్ జంక్షన్, ఆర్‌టిసి కాంప్లెక్స్, ముఖ్యమైన కూడలి వద్ద ప్రజలు భద్రతా నిమిత్తం బిడి టీమ్స్, డాగ్ స్క్వాడ్‌తో చెక్ చేయించడం జరిగిందన్నారు. పిక్ పాకెట్, చైన్ స్నాచింగ్, బైకు దొంగతనాలు జరగకుండా నివారించుటకు పది క్రైమ్ పార్టీలను ఏర్పాటు చేసి 24గం.లు నిఘా ఉండే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ఆడపిల్లలకు ఈవిటీజింగ్ జరగకుండా చూచుటకు షీ టీమ్స్‌ని ఏర్పాటు చేసామని భక్తులకు, చిన్న పిల్లలు తప్పిపోయిన ఎడల వారికి సహాయం చేయుటకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి టెంపుల్ వద్ద పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సీసీ కెమెరా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా 14న మధ్యాహ్నం తప్పిపోయిన ఒక చిన్న పాపను సీసీ కెమెరా ద్వారా గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు.చోరీకి గురైన రెండు బైకులను క్రైమ్ టీం వారు పట్టుకొని వాహన యజమానులకు అప్పగించడం జరిగిందని ఎస్పీ చెప్పారు. ఈ సీసీ కెమెరాలు ద్వార అనుమానితులపై నిఘా ఉంచి ఎటువంటి అవాంఛనీయ సంఘటనని జరగకుండా నివారించడం జరిగిందన్నారు. ఈ అమ్మవారి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన షూట్ బాల్, స్కిల్ గేమ్స్ జూదంను ముందస్తు సమాచారం మేరకు పోలీసు వారు వాటిని నివారించడం జరిగిందని, క్రైమ్ పార్టీలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ పండుగలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనని జరగకుండా నివారించామని, అమ్మవారి జాతర ప్రశాంతంగా ముగిసిందని ఎస్పీ తుహిన్ తెలిపారు.

## జి.మాడుగుల మండల విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ

పాడేరు, మే 17,ప్రభాతవార్త

జి.మాడుగుల మండల విద్యాశాఖ అధికారి కె.నాగభూషణంను సస్పెండ్ చేస్తూ అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఈఓ నాగభూషణం విధులు పట్ల అలసత్వం వహించడమే కాకుండా ఈ నెల 16వ తేదీన జిల్లా కలక్టర్ నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశానికి జి.మాడుగుల ఎంఈఓ గైర్హాజర్ కావడంతో జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. అంతేకాకుండా జి.మాడుగుల ఎంఈఓ కె.కృష్ణ మూర్తికి ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మేమింతే.. మారేదే లే ..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

భారతదేశానికి, రాజ్యాంగానికి విధేయుడిగా ఉంటానని.. రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో నిజాయితీగా వ్యవహరిస్తానని.. నిష్పక్షపాతంగా, నిర్భయంగా, రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తానని.. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజల హక్కులను గౌరవిస్తూ, అప్పగించిన విధులను, కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తిస్తానని.. మనఃపూర్వకంగా ప్రమాణం చేస్తున్నా.. అని ఉద్యోగంలో చేరే టైమ్‌లో ప్రతీ పోలీస్ చేసే ప్రమాణం ఇది. కానీ.. కొందరు ఖాకీలు దీనికి పూర్తి భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. అవినీతి బాట పట్టి పోలీస్ శాఖను భ్రష్టు పట్టిస్తున్నారు.అవినీతిలో తగ్గేదే లే.. అంటూ విశాఖ నగర పోలీస్ కమిష నరేట్ పరిధిలో పనిచేసే కొందరు ఖాకీలు కలెక్షన్ కింగ్ లుగా మారి పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్న బాధి తులను హడలెత్తిస్తున్నారు. పోలీస్ స్టేషన్లనే అడ్డాలుగా చేసుకొని సెటిల్మెంట్స్ నిర్వహిస్తున్నారు. నేరస్తు లతో చేతులు కలిపి డబ్బులు దండుకొనే వాళ్ళు కొందరైతే.. కేసుల నమోదు నుంచి, విచారణ వరకు ప్రతి పనికీ రేటు పెట్టి వసూలు చేసే వాళ్ళు మరికొందరు. స్టేషన్ బెయిల్స్, పిట్టీ కేసుల పేరిట దొచు కొనే అవినీతి రైటర్లు కొందరు.. ఇలా చెప్పుకొంటూ పోతే ఖాకీల అవినీతికి హద్దే లేదు. అప్పుడప్పుడు ఉన్నతాధికారులు మెమోలు జారీ చేసినా లేదా బదిలీలు చేసినా మేమింతే..మారేదే లే.. అన్న చందాన ఖాకీలు పైసా వసూల్ మాత్రం ఆపడం లేదు.

### కొనసాగిస్తున్న మామూళ్ల పర్వం..

కొందరు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతీ నెల నెలా జీతాలు తీసుకొంటున్నా అవినీతికి పాల్పడడం మాత్రం మానలేదన్న విమర్శలు లేకపోలేదు. గతంలో కొనసాగిన మామూళ్ల పర్వానికి తెర లేపి మళ్ళీ వసూళ్లకు పాల్పడుతున్నట్టు తెలుస్తుంది. అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారి నుండి నెల నెలా మామూళ్లుతీసుకోవడం కొనసాగిస్తూనే ఉన్నారని సొంత శాఖలోనే చర్చించుకొవడం విస్మయం చెందిస్తుంది. ఆగిపోయిన మామూళ్ళన్నీ తిరిగి నడుస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా బార్ అండ్ రెస్టా రెంట్లు, స్క్రాప్ దుకాణాలు, గుట్కా, ఆయిల్ మాఫియా, క్రికెట్ బెట్టింగ్స్, పేకాట స్థావరాలు నిర్వహించే వాళ్ళ నుండి నెల వారీ మామూళ్లు యధావిధిగా తీసుకొంటున్నట్టు తెలుస్తుంది.

### స్టేషన్ బెయిల్స్, పిట్టీ కేసుల పేరిట వసూళ్లు..

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న కొందరు పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్ బెయిల్ పేరిట ప్రాణాలు తోడేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేసును బట్టీ.. నిందితుల సంఖ్యను బట్టీ స్టేషన్ బెయిల్ పేరును ఉపయోగించి డబ్బులు లాగేస్తునట్టు అందరికి తెలిసిన బహిరంగ సత్యమే. ఇదంతా సంభందిత అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్టు వ్యవహరించడంతో అవినీతి ఖాకీలు పెట్రేగిపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అడిగిందంతా ఇస్తే ఓకే.. లేదంటే రోజుల పాటు స్టేషన్‌కి తిప్పించి, హడలెత్తించి, అరెస్ట్ బూచిని చూపించి భారీగా డబ్బులు కాజేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రతీ రోజు పిట్టీ కేసులు పెడుతూ ఉంటారు. ఆ విధంగా పిట్టీ కేసుల్లో పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన వాళ్లకు అవినీతి ఖాకీలు చుక్కలు చూపిస్తూ, అందినకాడ వసూళ్లకు పాల్పడుతుంటారని విమర్శలు లేకపోలేదు.

### సివిల్ కేసుల్లో మితిమీరిన జోక్యం...

కుటుంబ తగాదాలు, భూ వివాదాలకు సంబంధించిన సివిల్ కేసుల్లో కూడా కొందరు ఖాకీలు తమ పరిధిని దాటి జోక్యం చేసుకుంటున్నారు. విశాఖలో దాదాపు అన్ని పోలీసు స్టేషన్‌లలో సివిల్ కేసుల్లో పోలీసులు వేలుపెడుతున్నారు. కొన్ని పోలీస్ స్టేషన్లలో సాయంత్రం అయితే చాలు సివిల్ కేసుల సెటిల్‌మెంట్‌లు జోరుగా సాగుతుంటాయి. వాస్తవానికి సివిల్ కేసులు స్టేషన్‌కు వస్తే వాటి విషయంలో పోలీసులు జోక్యం ఉండకూడదు. కుటుంబ తగాదాల విషయంలో దిశ స్టేషన్‌కు రిఫర్ చేసి, కౌన్సెలింగ్ చేయించాలి. కానీ ఇరువర్గాలను పోలీసు స్టేషన్‌కు రప్పించుకుని రాజీ పేరుతో కొందరు అవినీతి ఖాకీలు జేబులు నింపుకొంటున్నట్టు తెలుస్తుంది.

### నైట్ బీట్ అయితే కాసుల పండగే!

రాత్రి గస్తీలో వుండే కొందరు ఖాకీలు పెట్రోలింగ్ పేరుతో చేసే వసూళ్లు అంతా ఇంతా కాదు..! అక్రమ వ్యాపారాలకు సంభందించిన వాహనాలను ఆపి బేరం కుదుర్చుకొని వదిలేస్తుంటారనే ఆరోపణలు కోకొల్లలు. లాడ్జిలు, హోటళ్లలో వ్యభిచారం, పేకాట జరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయంటూ వాటి నిర్వాహకుల నుంచి నెల వారీ మామూళ్లు వసూలు చేయడం సదరు అవినీతి ఖాకీలకు సదా మామూలే.

### వారికి పోలీస్ స్టేషన్లు సొంత ఇల్లులు..

నేరస్తులకు, సెటిల్మెంట్ బ్యాచ్‌లకు పోలీస్ స్టేషన్లు సొంత ఇల్లులు మాదిరిగా మారిపోయాయి. విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న దాదాపు అన్నీ పోలీస్ స్టేషన్లు సెటిల్ మెంట్ అడ్డాలుగా మారాయనే విమర్శలు చాల బలంగా వినిపిస్తున్నాయి. బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు కొందరితో చేతులు కలిపి ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. న్యాయం కోసం స్టేషన్లకు వస్తే వెళ్తే ఎందుకు వెళ్లమురా బాబు అనేలా బాధితులు,ఫిర్యాదుదారులు హడలిపోయే విదంగా అవినీతి ఖాకీలు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సివిల్ పంచాయితీలు, స్టేషన్ బెయిల్ పేరిట అందినకాడికి వసూలు చేస్తున్నారే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. పలు స్టేషన్ల అధికారులు మధ్యవర్తులతో సంబంధాలు ఏర్పర్చుకొని, వారు ఎంత చెబితే అంత అన్నట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా లేకపోలేదు

### హడలిపోతున్న ఫిర్యాదుదారులు..

మీకు మేమున్నామంటూ ప్రజలకు పోలీస్ ఉన్నతాధికారులు భరోసా కల్పిస్తూ ప్రకటనలు ఇస్తుంటారు. కానీ అదే ప్రజలు పోలీస్ స్టేషనలకు వెళ్తే మాత్రం జరగాల్సిన న్యాయం జరగకపోగా అవినీతి ఖాకీల బారిన పడి హడలిపోతున్నారని తెలుస్తుంది. క్షేత్ర స్థాయి పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వలనే కొందరు పోలీసులు కలెక్షన్ కింగ్‌లుగా మారుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ దృష్టి సారించాలి..

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న సెటిల్ మెంట్ల, మామూళ్ల కోసం ఉన్నతాధికారులకు తెలిసినా చూసి చూడనట్టుగా వదిలేయడంతో అవినీతి ఖాకీలు పెట్రిగిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ దీనిపై దృష్టి సారించి చర్యలు చేపడితేనే తప్పా విశాఖ పోలీస్ శాఖపై వస్తున్న ఆరోపణలను చెరిపేయలేరని సర్వత్రా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## పోలీస్ గస్తీ

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో అసాంఘిక, సంఘ విద్రోహ శక్తులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. గంజాయి విక్రయాలు, రవాణాపై నిఘా పెట్టి నిందితులను అరెస్ట్ చేశారు. నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఈ నెల 16న ఇసుక, మద్యం, ఎన్.డి.పి.ఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నగరంలో పలు ప్రాంతాలలో 42 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను, షాపులను తనిఖీ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 35 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 26 కేసులు నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు 985 నమోదు చేశారు. ఆటో వయోలెషన్ కేసులు 177 నమోదు చేశారు. నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తు 1217 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు.నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందో బస్త్ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

18-05Pg5:Layout 1 5/18/23 12:16 AM Page 1



# లెఫ్టినెంట్ గవర్నర్‌లకు నేరుగా నియమించే అధికారాలు లేవు

## సుప్రీంకు చేరిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ వివాదం



**న్యూఢిల్లీ, మే 17:** ఢిల్లీ పుర పాలక సంస్థలో లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ సభ్యులను నియమించడం అంటే ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని విస్మరించడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ నామినేషన్లు కేంద్రానికి ఎంతో కీలకంగా మారడాన్ని కూడా సుప్రీం బెంచ్ ఆశ్చర్యం వ్యక్తంచేసింది. జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జెబి పార్దీవాలాలతోకూడిన బెంచ్ ఢిల్లీప్రభుత్వం దాఖలుచేసి పిటిషన్ విచారణపై తీర్పును రిజర్వులో ఉంచింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు మున్సిపల్‌కౌన్సిల్‌లో పెద్దల నియామకానికి అధికారాలపై ఢిల్లీప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలుచేసింది. మున్సిపల్ కార్పొరేషన్‌లో 250 మంది ఎన్నికైన కార్పొరేటర్లు ఉంటే 10 మంది నామినేటెడ్ సభ్యులు కూడా ఉంటారు. గత ఏడాది డిసెంబరులోనే ఆమ్ ఆద్మీపార్టీ బిజెపిని మున్సిపల్‌ఎన్నికల్లోకూడా ఓడించింది. మొత్తం 134 వార్డులను గెలుచుకుంది. ఎంసిడిలో 15 ఏళ్లపాటు పాలన కొనసాగించిన బిజెపికి చెక్‌పెట్టి మెజార్టీస్థానాలు దక్కించుకుంది. బిజెపి 104స్థానాలతో గెలిచింది. కాంగ్రెస్ పార్టీ మూడోస్థానంలో నిలిచి ఏడు స్థానాలు మాత్రమే గెలిచింది. ప్రత్యేక ప్రతినిధులుగా 12 మందిని ఎంసిడిలో నియమించడం కేంద్రానికి అంత ప్రత్యేకత ఏమిటని సుప్రీంప్రశ్నించింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఈ అధికారాలివ్వడం ఎన్నికైన ప్రజాప్రభుత్వాలను విస్మరించడమేనని బెంచ్ వెల్లడించింది. అదనపు సొలిసిటర్ జనరల్ సంజయ్‌జైన్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరపున వాదనలు వినిపించారు. జిఎన్‌సిటిడి చట్టంలోని69వ సవరణ నోటిపై అయిందని, దీనిప్రకారమే ఎల్జీకి అధికారాలంఉటాయని చెప్పారు. అయితే తాజాగా తెచ్చినసవరణలు ఢిల్లీసుపరిపాలనను దెబ్బతీస్తా యన్నారు. 1991 నాటి చట్టానికి తెచ్చిన 69వ సవరణ ప్రకారంచూస్తే ఢిల్లీని కేంద్ర రాజధాని ప్రాదేశిక ప్రాంతంగా మార్చినట్లు తెలుస్తోంది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు కొన్ని అధికారాలు దఖలుపరిచారని, మరికొన్నింటిని రాష్ట్రప్రభుత్వానికి దఖలు పరిచారని సంజయ్‌జైన్ వివరించారు.సీనియర్ న్యాయవాది అభిషేక్‌సింఘ్వి ఢిల్లీ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. ఎలాంటి ప్రత్యేక అధికారాలను కూడా గడచిన 30 ఏళ్లుగా రాష్ట్రప్రభుత్వానికి దఖలుపరచలేదని, లెఫ్టినెంట్ గవర్నర్‌లు నగరపాలిక సూచనలు సిఫారసుల ప్రకారమే ప్రత్యేప్రతినిధులను నామినేట్‌చేయాలిస ఉంటుందని వివరించారు. లెఫ్టినెంట్ గవర్నర్లు సొంతంగా ప్రత్యేక్ర పతినిధులను నియమించే అధికారాలు లేవని సింఘ్వి వాదించారు. 12 జోటన్లు ఉన్నాయని, 12 వార్డుకమిటీలున్నాయని, ఈప్రత్యేకప్రతినిధులను ఏ కమిటీలో అయినా నియమించవచ్చని 30 ఏళ్లలో తొలిసారి లెఫ్టినెంట్ గవర్నర్ నేరుగా ఈసభ్యులను ఎంసిడికి నియమించారని ఆప్ ప్రభుత్వం వాదించింది. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేవిధంగా లెఫ్టినెంట్ వర్నర్ నియామకాలున్నాయని వాదించింది. భూమి పోలీస్ శాంతిభద్రతలు మినహా మిగిలిన అన్నింటిలోను ఢిల్లీప్రభుత్వానికే హక్కులు అధికారాలుంటాయని సుప్రీం ఇప్పటికే స్పష్టంచేసింది. ఈప్రకారం మంత్రి మండలి సిఫారసులు ఆధారంగానే ఎంసిడికి సభ్యులనునియమించాలని, మున్సిపల్ చట్టంలోని సెక్షన్లను ఉదహరిస్తూ వాదనలు వినిపించారు.

# వచ్చే ఐదేళ్లలో మరింత వేడెక్కనున్న వాతావరణం



**జెనీవా, మే 17:** ప్రపంచవ్యాప్తంగా రానున్న ఐదేళ్లు మరింతగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1850నుంచి 1900 సంవత్సరం సగటుకంటే 1.15 సెంటిగ్రేడ్ అధికంగా ఉంటుందని హెచ్చరించింది. పారిస్ సదస్సు ఒప్పందాల్లో నిర్దేశించిన ప్రతి ష్టాత్మక లక్ష్యంఅధిగమించి నమోదవు తాయని సమితి హెచ్చరించింది. వచ్చే ఐదేళ్లలో మూడింట రెండొంతుల స్థాయి లో ఉష్ణోగ్రతలుపెరుగుతాయని ప్రపంచ వాతావరణసంస్థ వెల్లడించింది. 2015 నుంచి 2022 మధ్య ఇప్పటివరకూ నమోదయిన అత్యంత వేడిమి కలిగిన ఎనిమిదేళ్లు గడిచాయని, రానున్న కాలంలో వాతావరణంలో వచ్చే మార్పులకొద్దీ వేగవంతమైన ఉష్ణోగ్రతలు మరింతపెరుగుతాయని అంచనావేసింది. 2023:2027 సంవత్సరాల మధ్య కనీసం ఒక సంవత్సరానికి పారిశ్రామిక పూర్వస్థాయిలకంటే వార్షిక ప్రపంచ ఉపరితల ఉష్ణోగ్రతలు 1.5 సెంటీగ్రేడ్ కంటే ఎక్కువ ఉంటాయని, ప్రతి ఐదేళ్లకు 1.1 సెంటిగ్రేడ్‌నుంచి 1.8 సెంటీగ్రేడ్ వరకూ ఉంటుందని వివరించింది. ప్రపంచ వాతావరణసంస్థ చీఫ్ పెట్టేరి తాలాస్ మాట్లాడుతూ పెరుగుతున్న ఫ్రీక్వెన్సీ ఆధారంగానే ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. రాబోయే నెలల్లో వేడెక్కుతున్న ఎల్‌నినో అభివృద్ధిచెందుతుందని అంచనా వేసారు. మానవ ప్రేరేపిత వాతావరణ మార్పులతోకలిసి ప్రపంచ ఉష్ణోగ్రతల్లో మార్పులు నెలకొంటాయని వివరించింది. ఆరోగ్యం, ఆహారభద్రత, నీటినిర్వహణ, పర్యావరణ పరంగా విస్తృత పరిణామాలకు దారి తీస్తుందని, ఇందుకు ప్రపంచ మానవాళి సిద్ధంగా ఉండాలని సమితి పరిధిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. జూలై నెలాఖరునాటికి ఎల్‌నినో అభివృద్ధిచెందే అవకాశాలు 60శాతం ఉన్నాయి. సెప్టెంబరు చివరినాటికి 80శాతంగా ఉంటా యని సంస్థ చీఫ్ వివరించారు. ఎల్‌నినో అభివృద్ధిచెందిన తర్వాత సంవత్సరంలో ప్రపంచ ఉష్ణోగ్రతలను పెంచుతుందని, 2024సంవత్సరంలో కూడా సంభావ్యత ఎక్కువ ఉంటుందన్నారు. వాస్తవానికి 1960 నుండి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. 2015నుంచే కనీసం 1.5 సెంటీగ్రేడ్ చొప్పున పెరుగుతున్నట్లు ప్రపంచ వాతావరణసంస్థ హెచ్చరించింది. బ్రిటన్ వాతావరణ కేంద్రం పదేళ్ల వాతావరణపరిస్థితుల అంచనాలపై అధ్యయనంచేసి సమితికి నివేదికలు ఇస్తుంది. 2023 నుంచి 2027 మధ్య ఒక సంవత్సరం 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్‌ను దాటిపోతుందని, అలాస్కా, దక్షిణాఫ్రికా, దక్షిణాసియా, ఆస్ట్రేలియాలోని కొన్ని ప్రాంతాలుమినహా సుమారు అన్ని ప్రాంతాల్లో 2023లో ఉష్ణోగ్రతలు 1991నుంచి 2020 సగటుకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది.

అయితే దక్షిణ పసి ఫిక్ మహాసముద్రం పరిధిలోని కొన్ని ప్రాంతాలు సాధారణ సగటుకంటే మరింత చల్లగా మారే అవకాశం ఉందని ఐక్యరాజ్య సమితిపరిదిలోని ప్రపంచ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# డికె శివకుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట

**బెంగళూరు, మే 17:** ముఖ్యమంత్రి రేసులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు డికె శివకుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముఖ్యమంత్రిగా శివకుమార్, సిద్ధరామయ్యలలో ఎవరికి ఎంపిక చేయాలనే అంశంపై అధిష్టానం చర్చోచర్చలు జరుపుతున్న సమయంలో డికెకు ఊరట లభించింది. ఆయనపై ఉన్న అక్రమాస్తులకు సంబంధించిన కేసులో డికెకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది.



ఆయనపై ఉన్న అక్రమాస్తులకు సంబంధించిన కేసులో డికెకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయనపై దర్యాప్తుకు సంబంధించి మధ్యంత స్టే ఇస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సిబిఐ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణను జులై 14వ తేదీకి సుప్రీం వాయిదా వేసింది. జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సంజయ్ కారోల్‌లతో కూడిన ధర్మాసనం ఈ రోజు దీనిపై విచారణ చేపట్టింది. డికె శివకుమార్ తరపున అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపించారు. మే 23న ఇందుకు సంబంధించిన కేసు హైకోర్టు ముందుకు రానున్నట్లు చెప్పారు. దీంతో సిబిఐ వేసిన పిటిషన్‌ను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. శివకుమార్‌పై సిబిఐ ప్రొసీడింగ్స్ మీద ఫిబ్రవరి 10న కర్ణాటక హైకోర్టు స్టే విధించింది. 2017లో శివకుమార్ ఆస్తులపై ఐటి దాడులు జరిగాయి. ఈ కేసుకు సంబంధించి ఇడి దర్యాప్తును ప్రారంభించింది. ఇడి దర్యాప్తు అనంతరం ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు సిబిఐ రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని కోరింది. సెప్టెంబర్ 25,2019న అనుమతి లభించడంతో అక్టోబర్ 3, 2020న శివకుమార్‌పై సిబిఐ అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. ఈ కేసు 2020 నాటిదిఅని, అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు సిబిఐ తనకు పదే పదే నోటీసులు జారీ చేయడం ద్వారా తనను మానసిక ఒత్తిడికి గురి చేస్తోందని డికె శివకుమార్ ఎన్నికలకు కొన్ని నెలల ముందు హైకోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 10న స్టే ఇచ్చిన కోర్టు ఆ తర్వాత పలుమార్లు పొడిగించింది. దీంతో సిబిఐ దీనిని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.



# పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం అవుతున్న ఐరోపా కూటమి

**బ్రస్సెల్స్, మే 17:** 40 మిలియన్ల యూరోపియన్ ఓటర్లు ఇకపై ఐదేళ్ల కాలానికి కొత్త యూరోపియన్ పార్లమెంటు ప్రతినిధులను ఎన్నుకునేందుకు రంగం సిద్ధంచేసారు. వచ్చే ఏడాది జూన్ ఆరవ తేదీ, తొమ్మిదవ తేదీలమధ్య ఇయు అధ్యక్ష ఎన్నికలు ఉంటాయని బుధవారం ప్రకటించారు. ఐరోపా కూటమిలోని 27 సభ్యదేశాలనుంచి యూరోపియన్ పార్లమెంటుకు 700 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. యూరోపియన్ చట్టాలకు అనుగుణంగా ఈపార్లమెంటు కొనసాగుతుంది. స్ట్రాస్‌బర్గ్ కేంద్రంగా ఈపార్లమెంటు పనిచేస్తుంది. ఈ ఎన్నికలనంతరం యూరోపియన్ కమిషన్‌కు అధ్యక్షుడిని కూడా నియమిస్తారు. ప్రస్తుత ప్రెసిడెంట్ ఉర్సుల వాండర్‌లేయెన్ రెండోసారి కూడా ఆమెకొనసాగేందుకు ఆసక్తితో ఉన్నట్లు ఎక్కడా బహిరంగ వ్యాఖ్యలుచేయలేదు. కూటమిలో ప్రధానంగా ఉన్న వామపక్ష పార్లమెంటు సభ్యులు కీలకంగా ఉన్నందున వాండర్లేన్‌కు రెండోసారి రావాలనుకుంటే సాధ్యమవుతుందన్న అంచనాలున్నాయి. గత ఎన్నికలు 2019లో మే 23వ తేదీ 26వ తేదీలమధ్య జరిగాయి. కూటమి దేశాల ఆమోదానుసారం ఎన్నికల తేదీలునిర్ణయిస్తారు. నెదర్లాండ్స్‌లో గురువారం, మాల్టాలో శనివారం, ఫ్రాన్స్‌లో ఆదివారం ఇలా విభిన్న తేదీల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. కొన్ని దేశాలు బెల్జియం వంటి దేశాల్లో సార్వత్రిక ఎన్నికలు కూడా అదేరోజు జరుగుతాయి. బ్రిటన్‌దేశం ప్రాతినిధ్యం లేకుండా మొట్టమొదటిసారి 2024లో యూరోపియన్ యూనియన్ ఎన్నికలు జరుగుతున్నాయి. 2020లోనే బ్రెగ్జిట్‌పరంగా బ్రిటన్ కూటమినుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే.

# రైతులకు బిగ్ షాక్ - ఎరువులపై సబ్సిడీ తగ్గించే దిశగా సర్కార్ యోచన!

**న్యూఢిల్లీ,మే17:** ఈ యేడాది భారతదేశంలో రుతుపవనాలు రావడంలో 4 రోజులు ఆలస్యం అవుతుందని వార్తలు వస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఇది నిజంగా చేదు వార్త కాగా, మరో బిగ్ షాకింగ్ న్యూస్ సిద్ధంగా అవుతుంది. రైతులపై ఎరువుల ధరల భారం పడనుంది. కేంద్ర కేబినెట్ మీటింగ్‌లో ఎరువులపై సబ్సిడీని తగ్గించాలని నిర్ణయించారు. ఈ యేడాది భారత దేశంలో రుతుపవనాలు రావడంలో 4 రోజులు ఆలస్యం అవుతుందని వార్తలు వస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఇది నిజంగా చేదు వార్త కాగా, మరో బిగ్ షాకింగ్ న్యూస్ సిద్ధంగా అవుతుంది. అవును రైతులపై ఎరువుల ధరల భారం పడనుంది. బుధవారం జరిగిన కేంనరద కేబినెట్ మీటింగ్‌లో ఎరువులపై సబ్సిడీని తగ్గించాలని నిర్ణయించారు. దాంతో రానున్న రోజుల్లో ఎరువుల ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ క్యాబినెట్ మీటింగ్‌లో ఎరువులపై సబ్సిడీ తగ్గించాలని నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డిఎపి, ఎంఒపి వంటి ఎరువులపై న్యూట్రెండ్ ఆధారిత సబ్సిడీ అందుబాటులో ఉంది. ఇందులో మొత్తం 35.36 శాతం తగ్గించారు. ఎరువులపై సబ్సిడీ కొత్త రేట్లు త్వరలో విడుదల కానున్నాయి. ఎరువులపై కొత్త సబ్సిడీ రేట్ల గురించి ప్రభుత్వ వర్గాల నుంచి అనధికారిక సమాచారం వస్తోంది.



# బిజెపి ఓటమికి 'వన్ ఆన్ వన్' వ్యూహం



## మమతా బెనర్జీతో నితీష్, విపక్ష నేతల భేటీ

**కోల్‌కతా, మే 17:** కర్ణాటకలో కాంగ్రెస్ భారీ విజయాన్ని కైవసం చేసుకోవడంతో ఒక్కసారిగా విపక్షాలన్ని ఏకతాటిపైకి వచ్చి బిజెపిని ఎదుర్కొనేలా పావులు కదిపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఈ పాటికే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తాను ముందుగానే కాంగ్రెస్‌కి మద్దతిస్తానని ప్రకటించిన సంగతా తెలిసిందే. అయితే ఆ అనూహ్యమైన యూటర్న్ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌తో జరిగిన సమావేశం అనంతరమే దీదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు జనతాదళ్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు జనతాదళ్ పార్టీ సీనియర్‌నాయకుడు కెసి త్యాగి చెప్పారు. ఆయన మమతాకు విపక్షాల మధ్య సమస్యలు పరిష్కారమయ్యేలా ఐక్య సూత్రం వన్‌ఆన్ వన్ వ్యూహం గురించి తెలియజేసిన తర్వాతే ఆమె ఇలా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నిజానికి మమత 2024 ఎన్నికలకు ముందు కాంగ్రెసేతర థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని అనుకున్నారని చెప్పారు. నితీష్‌తో జరిగిన సమావేశం అనంతరం ఈ వ్యూహానికి సానుకూలంగా స్పందించినట్లు త్యాగి తెలిపారు. ఈ మేరకు మమతా బలమైన పార్టీలన్నీ 2024 ఎన్నికలకు బిజెపిని తమ సొంత గడ్డపై ఎదుర్కొనడం కోసం కలిసి ఉండాలని అన్నారు. నితీష్‌కుమార్ వ్యూహాన్ని అంగీకరిస్తూ ప్రతిపక్ష పార్టీలన్నీ బిజెపికి వ్యతిరేకంగా ఒకరిపై ఒకరు అభ్యర్థులను నిలబెట్టాలనే నిర్ణయానికి వచ్చారు. ప్రతిగా ప్రతిపక్ష పోటీలో ఉన్న జాతీయ పార్టీల్లో 200 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ మద్దతివ్వాలని చెప్పారు. అలాగే ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట బిజెపి పోరాడదు. అందుకు ఉదాహరణ కర్ణాటకలో కాంగ్రెస్ విజయమే. ప్రజలు దౌర్జన్యాలను వ్యతిరేకిస్తున్నారు. ప్రజాస్వామ్య హక్కులు బుల్డోజర్ చేయబడుతున్నాయి అని బెనర్జీ అన్నారు. ఎక్కడైనా బలంగా ఉన్నవారి ప్రాంతంలో వారిని కలిసి పోరాడాలి. ఉదాహరణకు పశ్చిమబెంగాల్‌లో తృణమూల్, ఢిల్లీలో ఆప్, బీహార్‌లో నితీష్‌కుమార్, తేజస్వి యాదవ్ వాళ్లు పోరాడాలి. అలాగే తమిళనాడులో ఎంకెస్టాలిన్ పోరాడాలన్నారు.

బలమైన పార్టీకి మన ప్రాధానత్య ఇవ్వాలి. కాంగ్రెస్‌కు 200 సీట్లు వచ్చి బలంగా ఉంటే పోరాడనివ్వండని, అందుకు మద్దతిస్తాం అని మమతా చెప్పారు. అంతేగాదు మనం బిజెపిని ఓడించి మంచి జరగాలంటే కొన్ని ప్రాంతాలలో మనల్ని మనం త్యాగం చేసుకోక తప్పదని బెనర్జీ అభిప్రాయపడ్డారు.



# హిందూజా చైర్మన్ శ్రీచంద్ పరమానంద్ హిందూజా కన్నుమూత

**లండన్:** హిందూజాగ్రూప్ చైర్మన్, హిందూజా సోదరుల్లో పెద్దసోదరుడు శ్రీచంద్‌పరమానంద్ హిదూజా బుధవారం లండన్‌లో కన్నుమూసారు. గత కొద్దికాలంగా ఆయన వయోభారం సంబంధిత అస్వస్థతకు గురయి చికిత్స పొందుతున్నారు. 87ఏళ్ల హిందూజాకు సోదరులు గోపిచంద్, ప్రకాశ్ అశోక్ సోదరులు హిందూజాగ్రూప్ పారిశ్రామిక సామ్రాజ్యానికి సారధులుగా వ్యవహరిస్తున్నారు. బ్రిటన్ పౌరసత్వంతో ఉన్న హిందూజా సోదరులు అక్కడినుంచే పారిశ్రామిక సామ్రాజ్యం విస్తరణకు కృషిచేసారు. స్వేచ్ఛా విపణిలో హిందూజా గ్రూప్‌ను ఆసియా, మధ్యతూర్పు, యూరోప్, అమెరి కాల్లో విస్తరించారు. బ్యాంకింగ్‌రంగంలో ఇండస్ ఇండ్ బ్యాంకును స్థాపించి కొత్తతరం ప్రైవేటు బ్యాంకుల స్థాపనకు నాంది పలికారు. భారత ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో ఎన్ ఆర్ఐలపరంగా హిందూజాగ్రూప్ విశేష కృషిచేసింది. ఎస్‌పిహిందూజాకు షానూ, వినూ అనే ఇద్దరు కుమార్తెలున్నారు. హిందూజాగ్రూపును బ్యాంకింగ్; కెమికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో విస్తరించారు. ప్రపంచ వ్యా ప్తంగా రెండులక్షలమంది ఉద్యోగులు సంస్థల్లో పనిచే స్తు న్నారు. 2022 సండే టైమ్స్ యుకె రిచ్‌లిస్ట్‌లో హిం దూజా కుటుంబం పేరు అగ్రస్తానంలో నిలిచింది. 28 బిలియన్ పౌండ్ల వ్యాపార అధినేతలుగా గుర్తింపు పొందారు.

# డ్రగ్స్ అక్రమ రవాణా.. 3 వారాల్లో ఇద్దరిని ఉరి తీసిన సింగపూర్ ప్రభుత్వం

## గతేడాది 11 మందికి మరణశిక్ష!

**సింగపూర్, మే 17:** మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకునేందుకు సింగపూర్ సర్కార్ పటిష్ట చర్యలు చేపడుతోంది. డ్రగ్స్ ముఠాల ఆటకట్టించి దేశంలో మత్తుపదార్థాలబారి నుంచి కాపాడేందుకు ఎలాంటి శిక్షలకైనా వెనుకాడటం లేదు. తాజాగా డ్రగ్స్ విక్రయిస్తూ దొరికిపోయిన వారికి ఉరిశిక్షను అమలు చేసింది. అయితే గత 3 వారాల్లోనే డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడి దోషులుగా తేలిన ఇద్దరికీ ఉరి వేసింది. అయితే ఇందులో మొదట ఉరిశిక్ష విధించిన వ్యక్తి భారత్‌కు చెందిన 46 ఏళ్ల తంగరాజు సుప్పయ్య. తంగరాజు సుప్పయ్యకు ఏప్రిల్ 26న మరణదండన విధించింది. 2022 ఇలా మత్తు పదార్థాల అక్రమ రవాణా కేసుల్లో దోషులుగా తేలిన 11 మందికి ఇలా మరణశిక్షను అమలు చేసింది. 2019లో 1.5 కిలోల గంజాయిని అక్రమ రవాణా చేస్తూ 36 ఏళ్ల సింగపూర్‌కు చెందిన వ్యక్తి పట్టుబడ్డాడు. దీంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సింపూర్ పోలీసులు అతడిని కోర్టులో ప్రవేశపెట్టి అనంతరం జైలులో ఉంచారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలను కోర్టు సింగపూర్ పోలీసులు సమర్పించగా కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ కేసులో దోషిగా తేలి మరణ దండనకు గురైన వ్యక్తి కుటుంబం విజ్ఞప్తి మేరకు అతని పేరు, వివరాలు వెల్లడించలేదని సింగపూర్ సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు వెల్లడించారు. ఈ కేసులో దోషిగా తేలిన వ్యక్తికి చట్టప్రకారం అన్ని అవకాశాలు ఇచ్చామని తెలిపారు. ఈ కేసును సమీక్షించి ఉరిశిక్షను నిలిపివేయాలని ఆ వ్యక్తి చేసుకున్న క్షమాభిక్ష పిటిషన్ కొట్టివేయడంతో మరణదండన విధించినట్లు తెలిపారు. సింగపూర్ మత్తుపదార్థాల అక్రమ రవాణాను అడ్డుకుని డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం పటిష్ట చట్టాలు రూపొందిస్తే డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవచ్చని భావించారు. 500 గ్రాములకు మించి మత్తు




పదార్థాలు సరఫరాచేసేవారికి ఏకంగా ఉరిశిక్ష విధించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ చట్టం ఆధారంగానే వీరికి మరణదండనను అమలు చేశారు. అయితే సింగపూర్‌లో పెరుగుతున్న మరణశిక్షల అమలులో అంతర్గ తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు పెరుగు తున్నాయి. దీంతో మరణశిక్షను రద్దు చేయాలని వివిధ సంఘాలు, సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. గతేడాది 11 మందిని ఈ యేడాది ఇప్పటివరకే ఇద్దరికి మరణదండన విధించడంతో సింగపూర్‌తో పాటు అంతర్జాతీయంగా ఈ డిమాండ్లు పెద్ద ఎత్తున వస్తున్నాయి. అయితే గతంలో ఉన్న మరణశిక్షను కొన్నిరోజులు నిలిపివేశారు. అయితే వీటిని మార్చి 2022లో సింగపూర్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. అప్పటి నుంచి 13 మంది ఖైదీలకు మరణశిక్ష విధించడంతో మరోసారి వీటిని రద్దు చేయాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1019, మృతులు ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,83,152

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1019 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,83,152కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,39,965మంది కోలుకోగా 11,393మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,794చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,496కి చేరగా, 80,19, 249మంది వరకు కోలుకున్నారు.1,48,545మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,04,004కి చేరింది. అందులో 68,28,626మంది కోలుకున్నారు.71,902మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,890కి చేరింది.అందులో 40,47,253మంది కోలుకున్నారు.40,353మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 36,10,334కి చేరింది. 35,71,938మంది కోలుకున్నారు. 38,076మంది మరణించారు.



# బైడెన్‌కు సీలింగ్ భయం

## క్వాడ్ దేశాధినేతల సదస్సు రద్దు

**వాషింగ్టన్, మే 17:** ఆస్ట్రేలియా వేదికగా వచ్చే వారం జరగబోయే క్వాడ్ సదస్సు రద్దయ్యింది. అగ్రరాజ్యంలో నెలకొన్న అత్యవసర పరిస్థితుల కారణంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సిడ్నీ పర్యటనకు రావట్లేదు. దీంతో క్వాడ్ దేశాధినేతల సదస్సును రద్దు చేస్తున్నట్లు ఆసీస్ ప్రధాని ఆంథోనీ అల్బనీస్ వెల్లడించారు. అమెరికాకు డెట్ సీలింగ్ సమస్య వెంటాడుతోంది. డెట్ సీలింగ్‌కు చట్టసభ ఆమోదం లభించకపోతే అగ్రరాజ్యం దివాలా తీసే ప్రమాదముంది. దీంతో ఈ అంశంపై జో బైడెన్ ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఈ వారాంతంలో మొదలయ్యే తన ఆసియా పర్యటనను బైడెన్ కుదించుకున్నారు. జపాన్‌లో జరిగే జీ-7 సదస్సుకు హాజరుకానున్న బైడెన్, ఆ తర్వాత వెళ్లాల్సిన ఆస్ట్రేలియా, పపువా న్యూ గినియా పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఈ విషయాన్ని ఆసీస్ ప్రధాని అల్బనీస్‌కు అమెరికా అధ్యక్షుడు ఫోన్లో సమాచారమిచ్చారు. అయితే మే 19-21 తేదీల్లో జపాన్‌లోని హిరోషిమా వేదికగా జీ-7 సదస్సు జరగనుంది. ఆ తర్వాత 22 నుంచి 24 వరకు సిడ్నీలో క్వాడ్ సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే బైడెన్ తన పర్యటనను వాయిదా వేసుకోవడంతో క్వాడ్ సదస్సును రద్దు చేస్తున్నట్లు ఆసీస్ ప్రధాని అల్బనీస్ వెల్లడించారు. వచ్చే వారం క్వాడ్ సదస్సు జరగట్లేదు. ఈ వారాంతంలో జరిగే జీ-7 సదస్సులోనే క్వాడ్ దేశాధినేతలు భేటీ అవుతారు. అయినప్పటికీ భారత్, జపాన్ ప్రధానులు మోడీ, కిషిదాను మేం మా దేశానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం. దీని గురించి వారితో చర్చిస్తున్నాం. పర్యటనపై భారత్, జపాన్ ప్రధానుల నుంచి ఇంకా అధికారిక స్పందన రాలేదు అని అల్బనీస్ వెల్లడించారు. అయితే తన ఆసీస్ పర్యటనను రద్దు చేసుకున్న బైడెన్, అల్బనీస్‌ను అమెరికాకు రావాలని ఆహ్వా నించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ కూడా వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్నారు. జూన్ 22న మోడీకి బైడెన్ శ్వేతసౌధంలో ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఇక జపాన్‌లో జరిగే జీ-7 సదస్సుకు కూడా మోడీ హాజరుకానున్నారు. ఆ సదస్సులో భాగంగా మోడీ, బైడెన్ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నారు.

# గూఢచర్యం ఉపగ్రహ పనితీరును వీక్షించిన కిమ్‌జాంగ్ ఉన్



**సియోల్, మే 17:** ఉత్తరకొరియా అధినేత కిమ్‌జాంగ్ ఉన్ దేశంలో మొట్టమొదటి మిలిటరీ నిఘా ఉపగ్రహపనితీరునుపరిశీలించారు. అంతేకాకుండా ఈ ఉపగ్రహంతో భవిష్యత్‌ప్రణాళికలతో ముందుకు పోవాలని కూడా ఆదేశించారు. ముందురోజు ఈ ఉపగ్రహాన్ని వీక్షించినట్లు కొరియా కేంద్ర వార్తాసంస్థ కెసిఎన్ఎ వెల్లడించింది. నెలరోజుల క్రితం కిమ్ ఈ శాటిలైట్ నిర్మాణాన్ని కూడా పరిశీలించారు. ఈ నిఘా ఉపగ్రహం ప్రయోగించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. గతనెల 18వ తేదీ ఇందుకు సంబంధించిన సమాచారం లీక్ అయింది. ఉత్తరకొరియా ఇప్పటికే శిలాజింధనంతోకూడిన ఖండాంతర బాలిస్టిక్‌క్షిపణిని పరీక్షించిందన్న సమాచారంకూడా వెలువడటంతో దక్షిణకొరియా మరింతగా అప్రమత్తం అయింది. నిషేధిత ఆయు ప్రయోగాల్లో మళ్లీ కిమ్‌జాంగ్ ఈ పరీక్షలతో వెలుగులోకి వచ్చారు. గగనతల వాతావరణపరీక్షలు, సాధారణ తనిఖీల అనంతరం వాటిని ప్రయోగించే సామర్థ్యం వివరాలను ఇతర శాస్త్రవేత్తలతోకలిసి పరిశీలించినట్లు కెసిఎన్ఎ వెల్లడించింది. అమెరికా, దక్షిణకొరియాలు ఉద్రిక్తతలను పెంచేవిధంగా వ్యవహరిస్తున్నాయని, ఆత్మరక్షణకోసం తమ దేశం ఎప్పటికీ సంసిద్ధంగానే ఉంటుందని పేర్కొన్నారు. ఈనిఘా ఉపగ్రహం భవిష్యత్ కార్యాచరణకుసైతం కిమ్‌గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తేలింది. గత ఏడాది డిసెంబరులోనే కిమ్ ఈ గూఢచర్యం ఉపగ్రహ నిర్మాణానికి ఆదేశాలు జారీచేసారు. ఈ ఏడాది ఏప్రిల్‌నాటికే పూర్తి అవుతుందని కూడా ప్రకటించారు. ఇపుడు నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ ఉపగ్రహ పనితీరును కూడా తన కుమార్తెతోకలిసి పరిశీలించారు. అయితే ఈ ఉపగ్రహం తీసిన ఛాయాచిత్రాలు నలుపుతెలుపు రంగుల్లో ఉన్నాయని, అందునా స్పష్టత లేదని దక్షిణకొరియా విమర్శించింది.

# సిఎం మాట్లాడుతుండగా వేదికపైకి బిడ్డను విసిరేసిన తండ్రి

**భోపాల్, మే 17:** ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించేందుకు ఓ తండ్రి యేడాది వయసున్న కొడుకును వేదికపైకి విసిరేసిన ఘటన చర్చనీయాంశమైంది. వివరాల్లో వెళితే. మధ్యప్రదేశ్‌లో ముఖేష్ పటేల్, నేహా అనే దంపతులు ఉన్నారు. వీరికి ఇటీవల ఓ కొడుకు జన్మించాడు. అయితే ఈ బాలుడికి గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అయిఎత అప్పటి నుంచి ముఖేష్, నేహా వైద్య ఖర్చులు పెట్టేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినా కానీ కొడుకు ఆరోగ్యం బాగుండాలని రూ.4 లక్షల వరకు చికిత్సకు ఖర్చు చేశారు. అయినా బాలుడి ఆరోగ్యం కుదుట పడలేదు. దీంతో చిన్నారిని అతని తల్లిదండ్రులు ఇటీవల ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే వైద్యులు శస్త్రచికిత్స చేసేందుకు రూ.3.50 లక్షల వరకు అవుతుందని తెలిపారు. దీంతో ఆ తల్లిదండ్రులకు డబ్బు ఎలా సమకూర్చాలో అర్థంకాక సతమతమయ్యారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సాగర్ ప్రాంతంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. దీనికి ముఖేష్, నేహా కూడా తమ బిడ్డను తీసుకుని వెళ్లి సిఎంకు తమ గోడును తెలపాలని అనుకున్నారు. ఎక్కువ మంది ఉండడంతో సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో ఎలాగైనా సిఎం దృష్టి తమపై పడాలని ముఖేష్ యేడాది వయస్సున్న కొడుకును ఒక్కసారిగా వేదికపైకి విసిరేశాడు. అది గమనించిన భద్రతా సిబ్బంది బాబును కాపాడి తల్లికి అప్పగించారు. ఆ తర్వాత సిఎం అసలు విషయం తెలుసుకుని ఆ బాలుడికి వైద్య సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు.



# ప్రపంచ దేశాల్లో 68.85 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

## 68.75 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 17:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ ఉధృతి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రోజురోజుకూ కొత్తకేసులు పెరుగుతుండటం పౌరులకు ఆందోళన పెంచుతోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.75 లక్షలమంది చనిపోయారు. మరో 38,986 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.08 కోట్లకు పైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6289 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.77 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.31 లక్షలమంది చనిపోయారు. మరో 6319 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.67 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.






### అన్నపూర్ణ స్టూడియోస్, క్యూబ్ సినిమా సంయుక్తంగా

# స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్

ఇండియన్ మీడియా బిజినెస్ దిగ్గజాలు అన్నపూర్ణ స్టూడియోస్, క్యూబ్‌సినిమా .. ఈరెండు సంస్థలు సంయుక్తంగా హైదరాబాద్‌లో ది ఎఎన్నార్, వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్‌ను ఏర్పాటు చేశాయి. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఐసీవీఎఫ్‌ఎక్స్ (ఇన్‌కెమెరా విజువల్ ఎఫెక్ట్స్) వల్ల ఫిల్మ్ మేకర్స్





ప్రొడక్షన్ ప్రాసెస్‌ను సులభతరం చేయటానికి వీలవుతుంది. ఎఎన్నార్ వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్ ఈ విషయంపై 2022 అక్టోబర్ నుంచి రకరకాల ప్రయోగాలు చేస్తోంది.. ఇప్పటికే కొన్ని సినిమాలు యాడ్స్, మ్యూజిక్ వీడియోలను కూడ షూట్ చేసింది.. వాటన్నిటినీ పరిశీలించాక వర్క్‌ఫ్లో సొల్యూ షన్ నాణ్యత బాగుందని ఫిల్మ్ మేకర్స్‌కి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎలాంటి హద్దులు లేకుండా ఫిల్మ్ మేకర్స్ తమ క్రియేటివ్ గోల్స్ అచీవ్ చేయటానికి ఇది ఉపయోగపడుతుంది.. ఈసందర్భంగా క్యూబ్ సినిమా ఫౌండర్ పంచపకేశన్ మాట్లాడుతూ అన్నపూర్ణ స్టూడియోతోకలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. మనదేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ ఉనన ఫిల్మ్ మేకర్స్ కోసం మేం ఈ అత్యాధునిక టెక్నాలజీని పరిచయంచేస్తున్నామని తెలిపారు.

# బిచ్చగాడు-2 ప్రీరిలీజ్ ఈవెంట్

విజయ్ అటోనీ స్వీయ దర్శకత్వంలో బిచ్చగాడు2 సినిమా మే19న విడుదల కానుంది.. అజయ్ అంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై ఫాతిమా విజయ్ అంటోనీ ఈసినిమాను నిర్మించారు.. విజయ్ అంటోనీకి జోడీగా ఈసినిమాలో కావ్యా థాపర్ నటించారు.. తెలుగులో ఈసినిమాను ఉషా పిక్చర్స్ బ్యానర్‌పై విజయ్‌కుమార్, వీరనాయుడు సంయుక్తంగా మే 19న భారీఎత్తున రిలీజ్ చేస్తున్నా రు. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అడివి శేష్, ఆకాష్‌పూరి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. అడివి శేష్ మాట్లాడుతూ, ఉషా పిక్చర్స్ నాయుడు గారికి థాంక్స్ అన్నారు.. సురేష్‌గారు నా కెరీర్ ప్రారంభం నుంచి అండగా ఉన్నారని అన్నారు. బిచ్చగాడు సినిమాలో నంబర్




ప్లేట్ సీన్ నాకు చాలా ఇష్టం అన్నారు. ఈచిత్రం కోసం ఫాతిమా, విజయ్‌గార్లుచాలా ప్రాణంపెట్టి చేశారన్నారు.. కావ్య తెలుగులో చాలా పెద్ద హీరోయిన్ అవుతుందన్నారు. 19న బిచ్చగాడు 2 సినిమా థియేటర్లలో రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో విజయ్ అంటోనీ మాట్లాడుతూ, తెలుగుప్రేక్షకులు చూపిస్తున్న అభిమానానికి థాంక్స్ అన్నారు. కమర్షియల్ సినిమాలు తీయటం చాలా ఈజీ అనుకుంటారని, కానీ పూరి జగన్నాథ్‌గారు అద్భుతంగా తీసుంటారని అన్నారు. ఆయన కుమారుడు ఆకాష్‌పూరి ఇక్కడకు రావటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ఫాతిమా విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, విజయ్ అంటోనీకి తెలుగు ప్రేక్షకుల నుంచి ఎక్కువ ప్రేమ వస్తుందన్నారు.. బిచ్చగాడు సినిమాను పెద్దహిట్ చేశారన్నారు.ఆడియెన్స్ ఆయన్ని ప్రోత్సహిస్తూనే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ విజయ్, కావ్యా థాపర్, లిరిక్ రైటర్ భాషాశ్రీ తదితరులు మాట్లాడారు.

# 'తారంగ' రిలీజ్‌కు రెడీ



ఎస్ ఆర్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమువుతున్న చిత్రం తారంగ.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. ఈ సందర్భంగా తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ లో యూనిట్ మీడియాతోమాట్లాడింది.. సీనియర్ హీరో సుమన్ మాట్లాడుతూ ఈచిత్రం చాలా బాగా నచ్చిందన్నారు. తక్కువ సమయంలోనే చిత్రం పూరి చేసుకుని విడుదలకు సిద్ధమైందన్నారు.. ఈచిత్రం లో నిరా ్మత శ్రీనివాస్‌రెడ్డి ఒక మంచి పాత్ర పోషించారు.. ఈసినిమాలోకథ,మాటలు, ఫైట్స్ ప్రేక్షకులను రంజింపజేసేలా ఉన్నాయని అన్నారు.. హీరోలుగా నటించిన కట్ల ఇమ్మార్చెల్, కట్ల డాండి బాగా నటించారని అన్నారు. హీరోయిన్ కొత్త అమ్మాయి జా.నాగేశ్వరుని చాలా బాగా నటించిందన్నారు. ఈచిత్రం త్వరలోనే ప్రేక్షకులముందుకు రాబోతోందని అందిరికీ నచ్చేలా ఉంటుందన్నారు. సీనియర్ నటి కవిత మాట్లాడారు. జూలై నెలలో విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామని నిర్మాత శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

# 'బేబీ' మూవీ థర్డ్ సింగిల్

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్కేఎన్ నిర్మాణంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ తదితరులు నటిస్తున్న చిత్రం బేబీ... ఈచిత్రం నుంచి ఇప్పటికే రెండు పాటలు విడుదలై మంచి స్పందన అందుకున్నాయి.. ఇపుడు ప్రేమిస్తున్నా.. అనే మూడ పాటను తాజాగా విడుదలచేశారు. ఈపాటను నేషనల్ క్రష్ రష్మిక మందన్నా చేతులమీదుగా విడుదల



చేశారు.. కార్యక్రమంలోమారుతి మాట్లాడుతూ, ఒక్కోపాట, ఒకో ్క ప్రమోషన్ జనాల్లోకి రీచ్ అవుతోందన్నారు.. ఒక్కోపాటకు మిలియన్ వ్యూస్ వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి గొప్ప కంటెంట్‌ను సాయి రాజేష్ తీశారన్నారు. టీం అంతా కష్టపడుతోందని అన్నారు.. సందీప్‌రాజ్ మాట్లాడుతూ, ఇది నాకు ప్రత్యేకమైన ఈవెంట్ అన్నారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ అన్నారు.. సాయి రాజేష్, రష్మిక మందన్నా, ఆనంద్ దేవరకొండ, నిర్మాత ఎస్కేఎన్, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య, సురేష్, ఎడిటర్‌విప్లవ్ నైషధం, సింగర్ శ్రీరామచంద్ర, రోహిత్, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ తదితరులు మాట్లాడారు.

# తండ్రీ కొడుకుల ఎమోషనల్ జర్నీ



వీరయ్య అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్నా కొడుకుని మాత్రం ఎంతో ప్రేమగా చూసుకుంటూ ఉంటాడు.. వీరయ్య కొడుక్కి మాత్రం విమానం ఎక్కాలని ఆలోచనలతోఎపుడూ తన చుట్టూ ఉన్నవారిని ప్రశ్నిస్తూనే ఉంటాడు.. తండ్రిని కూడ విమానం ఎక్కించమని బతిమాలుకుంటూ ఉంటాడు.. బాగా చదువుకుంటే నువ్వే విమానం ఎక్కవచ్చని కొడుకుతో అంటుంటాడు వీరయ్య. తండ్రీ కొడుకుల మధ్య అసలు ఈ విమానం సంగతి ఏంటి తెలుసుకోవాలంటే విమానం సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్..తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. తండ్రి పాత్రలో సముద్రఖని నటించగా, కొడుకగా మాస్టర్ ధ్రువన్ చేశారు.

స్వప్న సినిమా నిర్మాణంలో నందిని రెడ్డి దర్శకత్వంలో రాబోతున్న రూపొందిన చిత్రం 'అన్నీమంచి శకుమనములే'.. సంతోష్ శోభన్,మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో నటించారు. మిత్ర వింద మూవీస్ తో కలిసి ప్రియాంకా దత్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. మే 18న (గురువారం) ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా దర్శకురాలు నందినిరెడ్డి మీడియాతో మాట్లాడారు.

# ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది....



**ఫీల్ గుడ్‌ఫ్యామిలీ సినిమా కనుక లైన్ పెద్దగా ఉండదు..ఈచిత్రాన్ని ఎలా కొత్తకోణంలో చూపించబోతున్నారు?**

ఇది కొత్త పాయింట్ నోడౌట్... అందులో రాయటానికి మంచి స్కోప్ ఉంది.. సంతోష్, మాళవికతోపాటు మిగిలిన పాత్రలకూ ప్రాధాన్యత ఉన్న కథ ఇది.. సహజంగా హీరోహీరోయిన్లకు ఫాదర్, మదర్ ఉంటారు. బొమ్మరిల్లులో ప్రకాష్‌రాజ్ పాత్ర. అన్నింటికీ ఇన్‌వాల్వ్ అవుతూ ఉంటుంది. అలాగే అన్ని మంచి శకునములే విషయానికి వచ్చేసరికి పాత్రలన్నీ తీసుకునే నిర్ణయాలకు కనెక్షన్ ఉంటుంది..విక్టోరియా పురం అనే ఊరి కథ. ఆ ఊరికి ఈ పాత్రలకు సంబంధం ఏంటి? లవ్‌స్టోరీకి ఏమిటి సంబంధం? ఇలా అన్ని లింక్‌తోనూ ఉంటాయి.. అసలు ఇలాంటి కథకు చాలా పాత్రలు ఉండటం వారికి తగిన న్యాయం చేయటం అనేదే గొప్ప ఛాలెంజ్.

**విక్టోరియా పురం అనేది కథకు ఏంటి సంబంధం?**

ఆంధ్ర, తమిళనాడు బోర్డర్‌లో ఉన్నదే విక్టోరియాపురం.. కాఫీ తోటలకు ప్రసిద్ధి. అక్కడ చెఫ్ పెట్టే కాఫీని రాణి చాలా ఇష్టంగా తాగుతారు. అలా ఆ ఊరు ఫేమస్ అయ్యింది.. కాఫీ ఎస్టేట్, రెండు కుటుంబాలు, నాలుగు జనరేషన్స్,కోర్టు కేసు ఇలా అన్నిఅంశాలతో ఫ్యామిలీ ఎమోషన్స్‌తోప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుంది.

**ఇందులోఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

కథకు కావాల్సిన అంశాలు ఉంటూ కథ జరిగే క్రమంలో అందరికీ ఎమోషన్ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి... దాంతోపాటు ఎంటర్‌టైన్ చేశామాలేదా అనేది కూడ చూసుకుంటాను.. అందుకే అన్ని పాత్రలతో అల్లుకుపోతూ అందరినీ మెప్పించే ప్రయత్నం చేశా.. ఓ బేబీలో సెకండాఫ్ కీలకం.. ఇందులో అంతే ప్రేక్షకుల్ని టచ్ చేస్తుంది.

**రచయిత లక్ష్మీభూపాల్‌తో మీ జర్నీ?**

తను నా బ్రదర్ లాంటి వాడు. ఎమోషన్ సీన్స్ బాగా రాయగలడు.. నా సినిమాకు భూపాల్ ప్రేమతో రాస్తాడు.. కథ చర్చించుకున్నపుడు అంచనాల వేయగలడు. అంత ముందు చూపు ఉన్న తనకి.

**చాలా గ్యాప్ తర్వాత వాసుకి, షావుకారు జానకి, గౌతమి వంటి వారిని ఎంపిక చేసుకోవటానికి కారణం?**

వీరందరినీ కథ డిమాండ్ మేరకు తీసుకున్నాం రాజేంద్రప్రసాద్ లాంటి ఆర్టిస్టు ఉంటే వారిస్థాయికి తగినవారు కావాలి.. రావు రమేష్, నరేష్ వీళ్లంతా బిజీగా ఉన్నారు.. వారందరూ ఫ్యామిలీగా ఫీల్‌అయి ఈసినిమాను ఇంట్రెస్ట్‌తోచేశారు. ఇక మాళవిక మదర్ అంజుతో సహాకొత్తవారు అయితే స్క్రీన్‌పై ప్రేక్షకుడు ఎంజాయ్ చేస్తారని తీసుకున్నాం..

**దర్శకులుగా గ్యాప్ రావటానికి కారణం ఉందా?**

నాకు స్క్రిప్టును పూరీగారిలా స్పీడ్‌ఆ రాయటం కుదరదు.. సోలో రచయితగా రాస్తున్నపుడు టైం పడుతుంది.. అందుకే ఇపుడే రచయితల టీమ్‌ను పెట్టుకున్నాను.. ఈసినిమాకు నాకు మంచి ఫ్లాట్ దొరికింది. నాకు పెద్దగా గ్యాప్ అన్పించలేదు.. ఎందుకంటే ఆ గ్యాప్‌లో కథలు రాసుకున్నా..

**అన్నీ ఫ్యామిలీస్ ఫ్రెండ్లీ కథలేనా? కొత్తవి ఏమైనా చేస్తున్నారా?**

నా నెక్స్ట్ చిత్రం ఊహించని కథతో రాబోతున్నా.. వినూత్నంగా ఉంటుంది

# నరేష్ మళ్లీ పెళ్లి నుంచి మరో సాంగ్

సీనియర్ నటుడు నరేష్ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి హ్యూజ్ బజ్‌ను క్రియేట్‌చేస్తోంది.. యూనిక్ కథతో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ హీరోయిన్.. మెగా మేకర్ ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహించారు. విజయకృష్ణ మూవీస బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన కార్యక్రమాలు జోరుగాసాగుతున్నాయి.. ఫస్ట్‌లుక్, గ్లింప్స్, టీజర్, పాటలు ఇలా ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి కావేరి గాలిలా పాటను విడుదల చేశారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు. మనసును హత్తుకునే మెలొడియస్ ట్యూన్‌గా కంపోజ్ చేశారు. నరేష్‌అయ్యర్ ఆలపించిన ఈ పాటకు అనంతశ్రీరామ్ సాహిత్యం ఆకర్షణగా నిలిచింది.. సురేష్ బొబ్బిలి, అరుల్‌దేవ్ కలిసి సంగీతం అందించారు.. జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్‌న యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు. మే 26న ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.






# జయతి ప్రధాన పాత్రలో 'నా ఫ్రెండ్‌దేమో పెళ్లి'

నివృతి వైబ్స్ మంచి వాల్యూస్‌తో ఆడియో, విజువల్ కంటె ంట్‌ను అందించటంలో ఎపటికపుడు తన ప్రతిభను నిరూపించు కుంటూనే ఉంది.. ఈ సంస్థ ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపా దించుకుంది.. గడచిన రెండేళ్లలో, తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో 50కిపైగా మ్యూజిక్ వీడియో సాంగ్స్‌ను అందించింది.. ఇపుడు మరో తెలంగాణ జానపద పాట మ్యూజిక్ వీడియోగా వచ్చింది. నా ఫ్రెండ్ దేమో పెళ్లి.. అంటూ సాగే ఈ పాటలో జయతి ప్రధాపాత్రలో నటించింది.. బుల్లితెరపై వెన్నెల ప్రోగ్రామ్‌తో తిరుగులేని క్రేజ్, ఇమేజ్‌ను దక్కించుకున్న జయతి ఈ సాంగ్‌లో అద్భుతమైన హావ భావాలతో, మూమెంట్స్‌తో కట్టి పడేసింది.. ఈ మధ్యకాలంలో విడుదలైన సెన్సే షనల్ పాటలకు సంగీతాన్ని అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్ సిసిరోలియో నా ఫ్రెండ్‌దేమో పెళ్లి. సాంగ్‌కు సంగీత సారథ్యం అందించారు.. శ్రావణభార్గవి అద్భుతంగా ఆల పించారు. యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ డిజిటల్ మాధ్య మంలో ఒక బిలియన్ వ్యూస్ ఉన్న ఫ్లాట్‌ఫామ్స్ నివృతి వైబ్స్ సొంతం చేసుకుంది.. 2024 పూర్తయే సరికి 150 పైచిలుకు మ్యూజిక్ వీడియో సాంగ్స్ ను అందించటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు.



## ఎమ్మెల్సీ నర్తు రామారావుకు ఘనస్వాగతం



ఇచ్ఛాపురం, మే 17 ప్రభాతవార్త

శ్రీకాకుళం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా ఇచ్ఛాపురం చేరుకున్న నర్తు రామారావుకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. రైల్వేస్టేషన్ వద్దకు చేరుకుని స్వాగతం పలికారు. అనంతరం బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈదుపురం మీదుగా కొత్తపుట్టుగ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇదేరోజు రామారావు జన్మదినం కావడంతో పుట్టినరోజు వేడుకలు, రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సీడ్‌ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, నర్తు నరేంద్రయాదవ్, చాట్ల తులసీదాస్‌రెడ్డి, పైల దేవదాసురెడ్డి, పూడి నేతాజీ, పరపటి కోటేశ్వరరావురెడ్డి, డాక్టర్ కె.గోవిందురెడ్డి, బలివాడ ప్రకాష్‌పట్నాయక్, పాపయ్య, సంతు, చిట్టిబాబు, ఆదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రత్తి అన్వేష్, భాస్కరరావు, ఉప్పాడ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు ఘన సన్మానం

ఇచ్ఛాపురం, మే 17 ప్రభాతవార్త



స్థానిక నర్మదేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన కుమారస్వామి రథం వద్ద కళాకారులను ఘనంగా సన్మానించారు. బ్రాహ్మణవీధి, గాదెవారివీధి, కరణంవీధి, తదితర పర్యవేక్షణలో స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల్లో భాగంగా నెల రోజుల పాటు రథం నిర్వహించిన కమిటీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. అందులో భాగంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ అధ్యక్షులు, గాయకులు చిన్నా గురుస్వామి, నీలాపు మనీషా, కొత్త లావణ్యలు జాతరో జాతర పాటలను నిర్వహించారు. హేమంత్‌కుమార్ బాడిత్య కీబోర్డు, నిత్యానంద బాడిత్య తబల, ఎం.త్రినాధరావులు వాయిద్య సహకారం అందించారు.

## ప్రతి ఇంటికి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఇచ్ఛాపురం, మే 17 ప్రభాతవార్త



ప్రతి ఇంటికి సంక్షేమం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ధర్మపురంలో ఇంటింటికి వెళ్లి పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. సచివాలయంలో స్పందన తీరును పరిశీలించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అధికారపార్టీ కనుసైగల్లో ప్రభుత్వ స్థలాలు దురాక్రమణ

ఆమదాలవలస, మే 17 ప్రభాతవార్త



ఆమదాలవలస పట్టణంలో ఖాళీ జాగా కనిపిస్తే అక్కడ కబ్జాదారులు గద్దల్లా వాలిపోతున్నారు. అనుమాత్రం రాజకీయ అండ ఉంటే చాలు దొరికిన కాడికి పాగా వేస్తున్నారు. అధికారపార్టీ నాయకుల కనుసన్నల్లో ప్రభుత్వ స్థలాలను దర్జాగా దురాక్రమణ చేస్తున్న అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. శ్రీపోలపోలమ్మ గుడి అనుసరించి ఉన్న పాలబంద చెరువుపై ఆక్రమణలు ఒక్కొక్కటి బడ్డీలు వెలుస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. తహశీల్దార్ ఇది ప్రభుత్వ స్థలం ఇది ఆక్రమించువారు శిక్షర్హులు అని బోర్డు ఉన్నప్పటికి రాత్రికి రాత్రే ఆ బోర్డు తొలగించి బడ్డీలు ఏర్పాటు చేయడంపై ఆక్రమణదారులు ఎంత బరి తెగించారో ఇట్టే అర్థమవుతుంది. తొలుత నాలుగు బడ్డీలు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత మరో 4 బడ్డీలు ఏర్పాటు చేశారు. మరో నాలుగు బడ్డీలకు ఒకమాజీ కౌన్సిలర్, వైకాపా చోటా నాయకులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాడని ఆ బడ్డీ షాపుల యజమానులే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. దీన్ని బట్టి కబ్జాదారులకు ఉన్న పలుకుబడి అవగతం అవుతుంది. ఎక్కడికక్కడే అక్రమణలు చోటు చేసుకున్నప్పటికీ అధికారులు కన్నులుండి చూడలేని అంధుని పాత్ర పోషిస్తున్నారు. వీరికి ఒక వైకాపా చోటా నాయకుడు, మాజీ కౌన్సిలర్ ద్వారా అధికారులకు ఇచ్చిన కాసులే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఎనిమిది షాపుల యజమానులు ద్వారా భారీ మొత్తంలో సొమ్ములు చేతులు మారాయని పలువురు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఖాళీ జాగాలు కనిపిస్తే కబ్జాచేసే వారికి పాలకులు సహకరించడంతో సామాన్యులు పరిస్థితి ప్రశ్నార్థకమైంది. ఇంత దురాక్రమణలు జరుగుతున్నా అధికారులు మాత్రం కనీస చర్యలు చేపట్టక పోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడ జరుగుతున్న ఆక్రమణలతో పాటు పాలబంద చెరువుపై ఉన్న ఆక్రమణలు తొలగిస్తే పోలపోలమ్మ గుడిని పర్యాటక రంగంగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలతో పాటు భక్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## పాతవస్తువులు సేకరణ

ఆమదాలవలస, మే 17 ప్రభాతవార్త

ఆమదాలవలస పురపాలక సంఘంలో రెడ్యూస్ రీసైకిల్, రీయూజ్ నినాదంతో పది రోజులు పాటు పాత వస్తువులను సేకరించనున్నట్లు కమిషనర్ ఎం.రవిసుధాకర్ తెలిపారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. దీనిలో భాగంగా మే 20 నుంచి 30 వరకు రీసైక్లింగ్ ప్రక్రియకు ఉపయోగపడే పాత పుస్తకాలు, దుస్తులు, బొమ్మలు, ప్లాస్టిక్ తదితర వస్తువులను పెద్దఎత్తున సేకరించనున్నట్లు చెప్పారు. సేకరణ నిమిత్తం పురపాలక సంఘం పరిధిలో మెరుగంగవరివీధిలో ఉన్న ఐడిఎస్ఎంటి కాంప్లెక్స్ వద్ద స్టాల్ ఏర్పాటు చేశామన్నారు. పట్టణ వాసులు ఈ స్టాల్ వద్ద పాత వస్తువులను అందజేయాలని సదరు పాత వస్తువులను రీ యూజ్, రీసైకిల్ కొరకు ప్లాంట్‌కు పంపేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

## కెవిబి త్రైమాసిక, ఆర్థిక సంవత్సర ఫలితాల ప్రకటన

ఎల్.ఎన్.పేట, మే 17 ప్రభాతవార్త

త్రైమాసిక, ఆర్థిక సంవత్సర ఫలితాలను ప్రకటించిన సందర్భంగా కరూర్ వైశ్యాబ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఓ బ్యాంక్‌గా, అత్యంత సవాల్‌తో కూడిన పరిస్థితిలో కూడా మెరుగైన ప్రయాణం మేము చేశామన్నారు. మారుతున్న వ్యాపార వాతావరణంలో మరింత స్థిరంగా, మరింత అనుకూలంగా ఉండేలా మమ్మల్ని మేము మార్చుకోవడంతో పాటుగా మా వినియోగదారుల అవసరాలను తీర్చడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామన్నారు. ఈ అనుభవం అందించిన స్ఫూర్తితో రాబోయే సంవత్సరాల్లోనూ సైతం వృద్ధి, వేగం కొనసాగించగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## మినీ మహానాడులో పాల్గొన్న కురుడు టీడీపీ కార్యకర్తలు



కోటబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త

శ్రీకాకుళంలోని తెలుగుదేశం పార్టీ జిల్లాపార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు మరియు మినీ మహానాడు కార్యక్రమంలో కురుడు పంచాయతీకి చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మేరకు నాళ్ల ఆదినారాయణ (చిన్ని) గంగు సుదర్శనరావు, జి.నర్సింగరావు, గోర అప్పారావు, చింతల సింహాచలం, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## టైరు పంక్చరై బోల్తా పడ్డ వ్యాన్

కోటబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త



జాతీయ రహదారిపైన పాదుగుపాడు గ్రామ సమీపంలో శ్రీకాకుళం నుంచి చాకిపల్లి కొత్తూరు ఎర్ర ఉల్లి, తెల్ల ఉల్లి లోడుతో వెళ్తున్న బొలెరో లగేజీ వ్యాన్ ఆ గ్రామం సమీపంలో వెనుక టైరు పంక్చర్ కావడంతో రోడ్డుకు అడ్డంగా బోల్తా పడి పెను ప్రమాదం తప్పింది. చాకిపల్లి కొత్తూరుకు చెందిన డ్రైవర్ వంగ సింహాచలం స్వల్ప గాయాలతో బయట పడడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. దాని వలన ట్రాఫిక్‌కు కొంత అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న అక్కడకు చేరుకున్న పోలీసులు క్షణాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

## అమ్మవారి సంబరాలతో జనసంద్రంగా మారిన బోరుభద్ర

సంతబొమ్మాళి, మే 27 ప్రభాతవార్త



శ్రీపాలపోలమ్మ తల్లి సంబరాలు సందర్భంగా మంగళవారం సాయంత్రం, బుధవారం బోరుభద్ర గ్రామం జనసంద్రంగా మారింది. ఇంటింటా మహిళలు పెద్దఎత్తున ఘటాలు తలపై పెట్టుకుని అమ్మవారి వెంట ఊరేగింపుగా ఆలయానికి తరలి వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సంబరాలు సందర్భంగా బుధవారం ప్రతి ఇంటా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో వేలాది మంది బంధువులు, స్నేహితులతో తరలి రావడంతో వీధులు, రహదారులు వాహనాలతో కిక్కిరిసి పోయాయి. ఒక దశలో వడ్డివాడ రైల్వే గేటు నుంచి బోరుభద్ర వరకు గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. అలాగే శ్రీకృష్ణపురం (వానవానిపేట) నుంచి బోరుభద్ర చెరువు వరకు వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి.



ఈ అమ్మవారి సంబరాలకు ఉత్సవ కమిటీ అధ్యక్షులు ముద్దపు రమణమూర్తి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ పెద్దలు పలు రహదారులు కూడలిలో వాహనాల కోసం పార్కింగ్ ఏర్పాటు చేసినప్పటికి రహదారులు రద్దీ కారణంగా కొంత మంది ఇబ్బందులు పడ్డారు. పోలీసులు, కమిటీ సభ్యులు వాహనాలు పార్కింగ్ స్థలాలకు తరలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఫోర్ వీలర్స్ ఎక్కువగా రావడంతో రహదారులు ట్రాఫిక్ మయమయ్యాయి. సాయంత్రం నాలుగు గంటలకు బంధువులు, తిరిగి వెళ్లడంతో పరిస్థితి కొంత వరకు సద్దుమణిగింది.

## అసత్య ప్రచారాలు చేసి రాజకీయం చేయడమే గౌతు కుటుంబ నైజం

పలాస, మే 17 ప్రభాతవార్త



అసత్య ప్రచారాలు చేసి రాజకీయం చేయడమే గౌతు కుటుంబ నైజమని, మీతో 60 సంవత్సరాలు మేము పడ్డ పాట్లు మా ప్రాంతానికి ఇక చాలని, స్థానికేతరులైన మీ కుమార్తెను మళ్లీ మా మీద మా ప్రాంతం మీద ఆదిపత్యం చేలాయించడానికి ముసలి కన్నీళ్లు కారుస్తున్నారని వైసీపీ నాయకులు అన్నారు. మీ 60ఏళ్ల పాలనలో అభివృద్ధి, మా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4ఏళ్లలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని అన్నారు. గడచిన రెండు రోజుల క్రితం యువగళం సంఘీభావ ర్యాలీ పేరుతో పలాస పట్టణంలో గౌతు శివాజీ చేసిన కార్యక్రమంలో శివాజీ స్థాయి, వయస్సును మరిచి చేసిన వ్యాఖ్యలను పలాస నియోజకవర్గ వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ప్రాంతాన్ని ఘోరంగా అణగదొక్కి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన గౌతు కుటుంబ చెరల నుంచి విముక్తి లభించిందని, ఒక విద్యావంతుడు సామాన్య కుటుంబం నుంచి వచ్చిన డాక్టర్ సీదిరి అప్పలరాజు శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ఈ ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. మీ వయసును చూసి గౌరవిస్తున్నామని, ఇకనైనా మీరు అసత్య ఆరోపణలు ఆపుకోవాలని, మీకు ఎలాగూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం చేత కాలేదు. మేం చేస్తున్న అభివృద్ధిని గురించి అవాస్తవాలుమాట్లాడితే మాత్రం మీ వయసును కూడా చూడకుండా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పివి సతీష్, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, పలాస, వజ్రపుకొత్తూరు ఎంపీపీ ప్రతినిధులు అంగ సాయికృష్ణ, ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పలాస పట్టణ వైసీపీ అధ్యక్షులు సనపల సింహాచలం, అధికార ప్రతినిధులు గుజ్జు జోగారావు, సిష్టు గోపి, వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు బెల్లాల శ్రీనివాసరావు, యువజన నాయకుడు పోతనపల్లి హరి, స్థానిక కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మృతునిది చిన్నబొరిగివలస

కోటబొమ్మాళి, మే 17 ప్రభాతవార్త

మండలం చవితిపాడు చెరువులో మంగళవారం పడి మృతి చెందిన వ్యక్తి నరసన్నపేట మండలం చిన్న బొరిగివలసవాసిగా గుర్తించారు. మృతుడు మాల కృష్ణగత కొంత కాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడని చెరువులో పడి మృతి చెంది ఉంటాడని పోలీసులు, మృతుని బంధువులు భావిస్తున్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్సై ఎస్‌కె.మహమ్మద్ ఆలీ తెలిపారు.

## జలక లింగుపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



మెళియాపుట్టి, మే 17 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మర్రిపాడు సచివాలయం పరిధిలో జలక లింగుపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో ఎటువంటి అవినీతి లేకుండా ప్రజల వద్దకే నేరుగా వలంటీర్ల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. పొరపాటున అర్హత ఉండి ఏదైనా సంక్షేమ పథకం రాకపోతే మీ వాలంటీర్ ద్వారా గాని, నేరుగా సచివాలయంకు వెళ్లి ధరఖాస్తు చేసుకుంటే దాన్ని పరిశీలించి సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీనికి ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. స్థానికంగా మురుగునీటి కాలువలు లేకపోవడం గమనించి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేరెడ్డి శాంతి దీనికి తక్షణమే స్పందించి గడపగడపకు మన ప్రభుత్వంలో వచ్చే నిధులతో వెంటనే కాలువ నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మెళియాపుట్టి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో 540 మార్కులు వచ్చిన జలక లింగుపురం గ్రామ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎం.రాకేష్‌కు ఎమ్మెల్యే సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి గూడ ఎండయ్య, ఎంపీడీఓ చంద్రకుమారి, తహశీల్దార్ సరోజిని, మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు మరియు ఎంపీటీసీ నక్క కాత్యాయని, వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం శశిభూషణ్‌రెడ్డి, నక్క బాబూరావు, దుర్యోధన సంజీవ్, ఉల్లాస రవికుమార్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఒంద్రుజోల రైతు భరోసా కేంద్రంలో రైతులకు జీలుగు తట్టె విత్తనాలు పంపిణీ

కొత్తూరు, మే 17 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో ఏడి బొడ్డేపల్లి రాజగోపాలరావు ఆధ్వర్యంలో బుధవారం రైతులకు జీలుగు తట్టె విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి నాలుగు మండలాలకు గాను మొట్టమొదటిసారిగా కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామ పంచాయతీలో అగ్రికల్చర్ ఏడి ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అలాగే రైతుకి రాజుగా చేయాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యంగా అభివర్ణించారు. ఇదిలా ఉండగా నిత్యం రైతు సంక్షేమం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రైతులు అభినందనలుతెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఒంద్రుజోల సర్పంచ్ గంధవరపు ఈశ్వరి, సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, అగ్రికల్చర్ అసిస్టెంట్ సౌజన్య, వైఎస్సార్ మండల కార్యదర్శి ఎస్ వరహాలింగం, ఆర్‌బికె కన్వీనర్ జె.సంతోష్, పంచాయతీ కన్వీనర్ ఎస్.సత్యం, వైఎస్సార్ అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త

## రూ.1.30 కోట్లుతో వైభవంగా నీలమణి దుర్గ మహోత్సవాలు

-ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, మే 17 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో వెలసియున్న ఉత్కళాంధ్రుల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి మహోత్సవాలను పాతపట్నంలో ఈ నెల 21 నుంచి 30 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న సందర్భంగా పలు రాష్ట్రాల నుంచి సుమారు 15 నుంచి 20లక్షల పైచిలుకు ప్రజలు ఈ మహోత్సవాలకు హాజరు కానున్నందున ఉత్సవాల నిర్వహణ సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వీటిని ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవల్సిన ముందస్తు చర్యలను గూర్చి పాతపట్నంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పలుశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే రెడ్డి శాంతి అధికారులతో శాఖల వారీగా సమీక్ష నిర్వహించి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. నీలమణి దుర్గ అమ్మవారి మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా మంజూరుచేసిన నిధులను గూర్చి, ప్రభుత్వ యంత్రాంగం నిర్వహిస్తున్న కార్యాచరణ గూర్చి ఈ సమీక్షలో చర్చించారు.

**పలు శాఖల ద్వారా మంజూరైన నిధుల వివరాలు:**

విద్యుద్దీకరణ పనులకు గాను విద్యుత్ శాఖ ద్వారా రూ.93లక్షలు నిధులు మంజూరయ్యాయి. అమ్మవారి ఉత్సవాలు నిర్వహణ సమయంలో పాతపట్నంలో ఎటువంటి రాకపోకలకు అంతరాయం తలెత్తకుండా బూరగాం గ్రామం నుంచి పర్లాఖిమిడి ప్రయాణించేందుకు వీలుగా ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణంనకు పంచాయతీ రాజ్ శాఖ రూ.13లక్షలు నిధులు మంజూరు చేసింది. జలజీవన్ మిషన్ పనుల్లో భాగంగా పాతపట్నం పంచాయతీలో రక్షిత మంచినీటి సరఫరా కొరకు రూ.12లక్షలతో లక్ష లీటర్ల నీటి స్టోరేజ్ సంప్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఉత్సవాల నిర్వహణ సమయంలో మౌళిక సదుపాయాల కల్పనకు రూ.2లక్షలు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మండల పరిషత్ నిధుల ద్వారా త్రాగునీటి సౌకర్యాల నిమిత్తం రూ.5.10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. వీటితో పాటు నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలు నిర్వహణకు ఎపి ప్రభుత్వం జిల్లాకలెక్టర్ శ్రీకేష్ బిలాత్కర్ ద్వారా రూ.5లక్షలు చెక్కును అందజేయడం జరిగిందని, ప్రజలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించే దిశగా 15 బయో టాయిలెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## జోనంకి, దొంపాక గ్రామాల్లో రీసర్వే



జలుమూరు, మే 17 ప్రభాతవార్త

మండలంలోని జోనంకి, దొంపాక గ్రామాల్లో ఉన్న భూములను రీసర్వే చేయుటకు ప్రజలు సహకరించాలని ఎమ్మార్వో బి.సత్యం తెలిపారు. బుధవారం జోనంకి, దొంపాక గ్రామాల్లో గ్రామసభలను ఎమ్మార్వో బి.సత్యం అధ్యక్షతన జరిపారు. రైతులు అందరికీ పలు సూచనలు చేశారు. బుధవారం నుంచి ఈ రెండు గ్రామాల్లో భూరీసర్వేలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.తిరుపతిరావు, డిటి రీసర్వే ఆర్ఐ బి.సతీష్‌కుమార్, మండల సర్వేయర్ నాగేశ్వరరావు, జోనంకి సర్పంచ్ ప్రతినిధి వెంకటరమణ, విఆర్వో రామారావు, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీ పరురాలైన ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై విమర్శలు కలమటకు తగునా?

కొత్తూరు, మే 17 ప్రభాతవార్త



ఇటీవల నారాలోకేష్ వంద రోజులు యువగళం పాదయాత్రకు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి మండలంలోని మెట్టూరు నుంచి కొత్తూరు నాలుగురోడ్ల కూడలి వరకు సంఘీభావం యాత్ర చేపట్టిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా కలమట స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై అక్కసుతో లేనిపోని విమర్శలు చేయడంపై కొత్తూరు మండలం వైకాపా నేతలు, వైకాపా మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీరంతా మాట్లాడుతూ మచ్చలేని నేత నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ఎమ్మెల్యేరెడ్డి శాంతిపై విమర్శలు చేసే అర్హత మీకుందా అని సూటిగా ప్రశ్నించారు. వైకాపా పార్టీ పేరుతో గెలిచి పార్టీనే ఫిరాయించిన ఎమ్మెల్యేగా ముద్రపడి పలు అక్రమాలకు పాల్పడి భూదందా, ఇసుక దందా, కాంట్రాక్టర్లపై కమీషన్లు పొందిన చరిత్ర నీదని నీవా మా ఎమ్మెల్యే శాంతమ్మపై అవాకులు చవాకులు చేయడం ఎంతవరకు సమంజసమో మీ విజ్ఞతకే విడిచి పెడుతున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో ప్రజల్లోకి విస్తృతంగా దూసుకుపోవడం చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యేకలమట విమర్శలు చేస్తున్నసంగతిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, గండివలస ఆనందరావు, బూర్లె శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, కామక త్రినాధరావు, లోతుగెడ్డ తిరుపతిరావు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, నివగాం మాజీ ఎంపీటీసీ ప్రముఖ న్యాయవాది రాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వ్యతిరేకంగా నిరసన

కొత్తూరు, మే 17 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగేటి కన్నయ్య స్వామి మరియు వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా టీమ్ జగనన్న పాతపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇసై ప్రశాంత్‌కుమార్, టీమ్ జగనన్న సోషల్ మీడియా కన్వీనర్ శేపాన విక్రమ్‌లపైపెట్టిన అక్రమ కేసులపై బుధవారం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ బృందం నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వైకాపా నేతలపై ఎమ్మెల్యే రెడ్డి శాంతి బనాయించడం సరికాదన్నారు. ఈవిషయం తెలిసిన ఐదుమండలాల్లో ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు, క్యాడర్ ఒక్కసారి అవాక్కయ్యారు. రాత్రి పగలనక పార్టీ జెండా మోసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని గెలిపిస్తే ఈ రోజు మనసొంత పార్టీ నేతలను అక్రమ కేసులు బనాయించడం న్యాయమా అని ఎమ్మెల్యే రెడ్డి శాంతిని కేడర్ నిలదీసింది. బాధితులు తమపై అక్రమ కేసులు పెట్టినందుకు ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా ర్యాలీకి నియోజకవర్గంలో నాయకులకు పిలుపునిచ్చారు. ఆ పిలుపునకు స్పందించిన నియోజకవర్గంలో గల అన్ని మండలాల్లో ఉన్న నాయకులు తమ మద్దతు తెలిపారు. వారందరు మాట్లాడుతూ ఇటువంటి ఎమ్మెల్యేను గెలిపించినందుకు బాధ పడుతూ ఈసారి రెడ్డి శాంతికి కాని, నాన్‌లోకల్ వాళ్లకి ఎమ్మెల్యేటిక్కెట్ ఇస్తే సహకరించేది లేదని బాహటంగా చెప్పడం జరిగింది. ఈ ర్యాలీలో నల్ల బ్యాడ్జీలు ధరించి జగనన్న ముద్దు రెడ్డి శాంతి వద్దు అని జగనన్నా మన కార్యకర్తలను రెడ్డి శాంతి నుంచి కాపాడండి అని, కార్యకర్తలను వేధిస్తున్న రెడ్డి శాంతి డౌన్‌డౌన్ అనే నినాదాలతో ర్యాలీచేయడం జరిగింది. కార్యక్రమంలో బాధితులకు అండగా పాతపట్నం వైఎస్సార్‌సీపీ నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, హిరమండలం మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు, కొత్తూరు ఎంపీపీ సవర సావిత్రమ్మ, పాతపట్నం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రేగేటి షన్ముఖరావు, వెలమ సంఘం డైరెక్టర్ గంగు వాసు, పాతపట్నం సర్పంచ్‌ల సంఘం ప్రెసిడెంట్ మజ్జి భుజంగరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, జిల్లా సలహా కోయిలాపు సంజీవరావు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగూలీకి జెడ్‌కేటగిరీ భద్రత



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్, బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి బెంగాల్‌ప్రభుత్వం సెక్యూరిటీని పెంచింది. ఆతడికి జడ్‌కేటగిరీ భద్రత కల్పించాలనినిర్ణయించింది. ఇప్పటివరకూ గంగూలీకి వైకేటగిరీ సెక్యూరిటీ రక్షణ ఉండగా ఆగడువు ముగియడంతో భద్రతను మరింతపెంచాలని మమతా బెనర్జీ ప్రభుత్వంనిర్ణయించింది. ఇకపై గంగూలీకి ఎనిమిదినుంచి పదిమంది పోలీసులు అన్నివేళలా రక్షణగా ఉంటారు. తనకు భద్రత పెంచాలని గంగూలీ కోరకపోయినా ఆతడికి మరింతభద్రత అవవసరమని ప్రభుత్వమే భావించింది. వివిపిల సెక్యూరిటీ గడువు ముగియడంతో సమీక్షించిన అధికారులు గంగూలీ సెక్యూరిటీని జడ్‌కేటగిరీకి పెంచాలనినిర్ణయించారు. ఇప్పటివరకూ గంగూలీకి స్పెషల్‌బ్రాంచ్‌నుంచి ముగ్గురు పోలీసులు రక్షణ కల్పించగా శాంతిభద్రతలకు చెందిన మరో ముగ్గురు ఆయన నివాసం వద్ద కాపాల ఉంటున్నారు. ఢిల్లీడేర్‌డెవిల్స్ క్రికెట్ డైరెక్టర్గఆ న్న దాదా మే 21న కోల్‌కత్తాకు తిరిగొస్తాడు. అప్పటినుంచి జడ్‌కేటగిరీ రక్షణ కల్పించనున్నట్లు బెంగాల్ అధికారులు తెలిపారు. గతంలో మహేంద్ర సింగ్‌దోనీకి కూడా జడ్‌కేటగిరీభద్రత కల్పించారు. దాడులు జరగొచ్చన్న నిఘా సమాచారం ఉంటే సహజంగానే భద్రతను పెంచుతారు. ధోనీకి ఇంటెలిజెన్స్ సూచనలతో జడ్‌కేటగిరీ కల్పించారు. ముప్పులేదని తెలియడంతో మళ్లీ వైకేటగిరీకి తరలించారు. ఇపుడు గంగూలీభద్రతను పెంచడాన్నిబట్టిచూస్తే ఆతడికి ప్రాణహాని ముప్పు ఉందా అని అనుమానం రేకెత్తుతోంది. బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో దాదాకు స్నేహపూర్వక సంబంధాలున్నాయి.

# ముంబయి టీమ్ వధేరాకు వింత పనిష్మెంట్!



**ముంబయి:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ ఆటతోనేకాకుండా గ్రౌండ్ వెలుపల జరిగే విషయాలతోకూడా వార్తల్లోకి వస్తోంది. రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ చాహల్‌చేసే రీల్స్, ఇతర ఆటగాళ్ల సరదా వ్యవహారాలు అన్నీ ప్రేక్షకులకు చేరువచేస్తున్నాయి లీగ్‌ఫ్రాంచైజీలు. ముంబయి ఇండియన్స్ జట్టు ఆటగాడు నేహాల్ వధేరాకు ఆ టీమ్ ఒక వింత శిక్షను వేసింద.ఇ జట్టు మ్యాచ్‌కుముందుకానీ ప్రాక్టీస్‌కు ముందుకానీ టీమ్ మీటింగ్‌లు ఏర్పాటుచేస్తాయి. ముంబయి సైతం లక్నోతో మ్యాచ్‌కు ముందు బ్యాటర్లతో మీటింగ్ ఏర్పాటుచేసింది. అయితే ఈ సమావేశానికి నేహాల్ వధేరా ఆలశ్యంగా వచ్చాడట. దీనితోముంబయి టీమ్ నేహాల్‌కు వింతశిక్ష వేసింది. క్రికెట్ ఆడే సమయంలో ధరించే ప్యాడ్స్‌తో ఎయిర్‌పోర్టుమొత్తం తిరగాలని హుకుంజారీచేసింది. టీమ్ వేసిన శిక్షను ఆడుతూ పాడుతూ నవ్వుతూ పాటించేసాడు వధేరా. ఎయిర్‌పోర్టులో ప్యాడ్‌లతోనే అందరితోను కలియతిరిగాడు. ఈ విడియోలు ఇపుడు టీమ్ ఫ్రాంచైజీ సోషల్‌మీడియాలోవైరల్‌చేసింది. ఐపిఎల్‌సీజన్‌లో నేహాల్ వధేరా ముంబయి ఇండియన్స్ తరపున అరంగేట్రంచేసాడు. తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగి 214 పరుగులుసాధించాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌పై 64, ఆర్సీబీపై 52 పరుగులతో గుర్తింపు పొందాడు.

# నాన్నకోసమే ఈ మ్యాచ్ ఆడా

## మోహిసిన్‌ఖాన్ కన్నీటిపర్యంతం



**లక్నో:** ముంబయి ఇండియన్స్ లక్నో సూపర్‌జెయింట్స్‌మధ్య జరిగిన ప్రతిష్టాత్మక మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌కు మ్యాచ్‌పోకుండా లక్నో బౌలర్ మొహిసిన్‌ఖాన్ అద్భుత బౌలింగ్‌చేసాడు. ముంబయి జట్టు గెలవడానికి చివరి ఆరుబంతుల్లో 11పరుగులుచేయాల్సిరావడంతోమ్యాచ్‌ను కాపాడుకునేందుకు ఖాన్ అవిరళకృషి చేసాడు. హిట్టర్లు కామెరాన్‌గ్రీన్, టిమ్‌డేవిడ్‌క్రీజులో ఉన్న సమయంలోకూడా మెహిసిన్‌ఖాన్ మ్యాచ్ చేజారకుండాచూసాడు. కట్టుదిట్టంగా బంతులువేసాడు. చివరి ఓవర్‌లో ఐదు పరుగులే ఇచ్చాడు. ముంబయి ఇండియన్స్‌కు విజయాన్ని దూరంచేసాడు. మ్యాచ్ అనంతరం మొహిసిన్‌ఖాన్ కన్నీటిపర్యంతం అయ్యాడు. పదిరోజులుగా తన తండ్రి ఐసియులో ఉన్నాడని, అత్యవసర ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నట్లు తెలిపాడు. నాన్నకోసమే ఈ మ్యాచ్ ఆడానని, ఆయన దాన్నిచూసి ఉంటాడనుకుంటున్నట్లు తెలిపాడు. గాయాలవల్ల ఏడాదికాలంగా తానుసైతం క్రికెట్‌కు దూరం అయ్యానని, గడ్డుపరిస్థితులను ఎదుర్కొన్నానని, అన్నాడు. వాటన్నింటినీ అధిగమించేలా మ్యాచ్‌ను కాపాడుకోడం ఆనందంగా ఉందన్నాడు.



# ఆర్సీబీతో అమీతుమీకి సన్‌రైజర్స్ రెడీ

## నేడు ఉప్పల్‌లో 65వ ఐపిఎల్ మ్యాచ్

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌మరో ఆసక్తికరకపోరుకు సిద్ధమైంది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో సన్‌రైజర్స్ భవిష్యత్తు తేలుతుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌రేసునుంచి తప్పుకున్న సన్‌రైజర్స్ విజయాలతో ఈసీజన్‌ను మెరుగ్గా ముగించాలనిచూస్తోంది. ఈమ్యాచ్ గెలవడమే కాకుండా తమతోపాటు ఆర్సీబీని ఇంటికి తీసుకెళ్లాలని చూస్తోంది. మరోవైపు ఆర్సీబీకి కూడా ఇది డూఆర్‌డై మ్యాచ్. ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈమ్యాచ్ తప్పకుండా గెలవాలి. ఓడితేమాత్రం ఇంటిదారి పట్టాల్సిందే. రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన గత మ్యాచ్‌లో సంచలన ప్రదర్శన చూపించిన ఆర్సీబీ 112పరుగుల భారీ తేడాతోగెలిచి అనూహ్యంగా ప్లేఆఫ్స్‌రేసులోకి వెళ్లింది. ఇదేజోరులో సన్‌రైజర్స్‌ను చిత్తుచేసి ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగుపరుచుకోవాలనిచూస్తోంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్‌మాత్రం బెంచ్ ఆటగాళ్లకు ఛాన్స్ ఇవ్వాలనిచూస్తోంది. గత మ్యాచ్‌లో గ్లెన్‌ఫిలిప్స్‌పై వేటువేసిన ఆరెంజ్ ఆర్మీ సన్వీర్‌సింగ్‌కు అవకాశం ఇచ్చింది. అయితే ఘోరంగా విఫలం అయ్యాడు. ఈక్రమంలోనే 13.25 కోట్లు పెట్టి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్‌కు మరోఛాన్స్ ఇవ్వాలని టీమ్‌మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఆతడు జట్టులోకి వస్తే ఫజల్‌హక్ ఫరూకీ బెంచ్‌కేపరిమితం అవుతాడు. ఆతనిస్థానంలో ఉమ్రాన్‌మాలిక్ బరిలోకి రావచ్చు. సన్వీర్‌సింగ్‌ను కూడా పక్కనపెట్టవచ్చు దారుణంగా విఫలం అయిన మయాంక్ అగర్వాల్‌మరోసారి బెంచ్‌కేపరిమితంకానుండగా అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ అభిషేక్‌శర్మ ఓపెనింగ్‌కు వస్తారు. రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రిచ్ క్లాసెన్, మిడిలార్డర్ బాధ్యతలు పంచుకుంటారు. బ్రూక్‌కు మరో ఛాన్స్ ఇస్తే ఆతడు మిడిలార్డర్‌లో ఆడనున్నాడు. నటరాజన్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడుకుంటారు. భునేశ్వర్‌కుమార్ పేస్‌బాద్యతలు తీసుకుంటే మయాంక్ మార్కండే స్పిన్నర్‌గా వస్తాడు. ఇక తుదిజట్టు అంచనాల్లో అన్‌మోల్‌ప్రీత్‌సింగ్, అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్క్‌రమ్, హ్యారీబ్రూక్, గ్లెన్‌ఫిలిప్స్, హెన్రిచ్‌క్లాసెన్, అబ్దుల్ సమద్, సన్వీర్‌సింగ్, వివ్రాంత్‌శర్మ, ఉమ్రాన్‌మాలిక్, భువనేశ్వర్‌కుమార్, మార్కోజాన్సెన్, మయాంక్ మార్కండేలు ఉంటే ఇంపాక్ట్‌ప్లేయర్‌గా టి.నటరాజన్ వ్యవహరిస్తాడు.

# మళ్లీ మళ్లీ అదే తప్పచేసారు..

## ముంబయి బౌలింగ్‌పై కోచ్ అసహనం


**ముంబయి:** లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ముంబయి బౌలర్లు ధారాళంగా పరుగులు ఇచ్చుకోవడంపై జట్టు బౌలింగ్‌కోచ్ షేన్‌బాండ్ అసంతృప్తి వ్యక్తంచేసాడు. లక్నో 17 ఓవర్లకు 123/3 స్కోరుతో ఉంటే చివరి మూడు ఓవర్లలో ఏకంగా 54 పరుగులు రాబట్టింది. ముంబయి బౌలర్‌క్రిస్ జోర్డాన్ ఒకేఓవర్‌లో 24 పరుగులు ఇచ్చాడు. దీనితో లక్ష్యం ఒక్కసారిగా పెరిగింది.



ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ మార్కస్ స్టొయినిస్ కీలక ఇన్నింగ్స్ ఆడి 89 పరుగులుచేసాడు. దీనితో తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నో 20 ఓవర్లకు 177 పరుగులు చేసింది. మూడు వికెట్లు నష్టపో యింది దీనిపై ముంబయి బౌలింగ్‌తీరుపై షేన్‌బాండ్ అసహనంవ్యక్తంచేసాడు. అనుకున్న ప్రణాళికలతో బౌలింగ్‌చేయడంలో మా బౌలర్లు విఫలంకావడం తీవ్ర నిరుత్సాహానికి గురిచేసింది. మార్కస్ వంటి బ్యాటర్‌క్రీజులో ఉంటే ఏంచేయాలనేదానిపై స్పష్టతతోనే ఉన్నాం. కానీ చివరిలో నిలకడగా బౌలింగ్‌చేయలేకపోయాం జట్టుప్లాన్‌ప్రకారం బ్యాటర్లు మన ప్లేస్‌మెంట్‌కు అనుకూలంగా షాట్లు కొట్టేలా బౌలింగ్‌చేయాలి. అప్పుడే వారికి పరుగులు రావడంకష్టంగా ఉంటుంది.స్టొయినిస్‌ను తీసుకుంటే ఆతడు స్ట్రెయిట్‌గా ఆడతాడు. ఆతడికిఅలాంటి బంతులు వేయకుండా ఉండాలి. ఇరుజట్లలో ప్రధాన వ్యత్యాసం చివరి ఓవర్లే. ప్రతి మ్యాచ్‌కు ముందు సన్నద్ధతతో పొరపాట్లగురించి గుణపాఠాలునేర్చుకుంటూ ఉంటాం. కానీ ఈమ్యాచ్‌లోమాత్రం చేసిన తప్పిదాలనే పునరావృతంచేసాం. ఇదే తీవ్రంగా నిరాశపరిచిందన్నాడు.

# ట్రోలింగ్ మాహక్కు అన్నట్లు చేస్తున్నారు..

## సోషల్‌మీడియాపై రాహుల్ ఆవేదన



**ముంబయి:** టీమిండియా క్రికెటర్ కెఎల్‌రాహుల్ సోషల్‌మీడియా ట్రోలింగ్‌పై ఆవేదన చెందాడు. ఏడాదికాలంగా రాహుల్ లక్ష్యంగా సోషల్‌మీడియాలో విపరీతమైన ట్రోలింగ్‌జరుగుతోంది. చాలవరకూ పట్టించుకోపోయినా ఏదో ఒక సమయంలో ట్రోలింగ్ తనపై ప్రభావంచూపుతున్నదని తానే స్వయంగా వెల్లడించాడు. ఐపిఎల్‌లో ఆర్సీబీతో మ్యాచ్ అనంతరం గాయపడిన కెఎల్‌రాహుల్ టోర్నీకి దూరం అయ్యాడు. లండన్‌లో రాహుల్‌కు సర్జరీ జరిగింద.ఇ సర్జరీ అనంతరం రాహుల్ ది రణ్‌వీర్‌షోలో మాట్లాడుతూ ఈ ట్రోలింగ్ తనతోపాటు కొంతమంది ఇతర ప్లేయర్స్‌నుకూడా అప్పుడప్పుడూ ప్రభావితంచేస్తోందని అన్నాడు. ట్రోలింగ్ వారి హక్కు అన్నట్లు వ్యవహరిస్తున్నాడని అసహనం వ్యక్తంచేసాడు. మాకు మద్దతు అవసరమైన సమయంలో అభిమానులు తాము ఏది అనుకుంటే అదే అనే హక్కు అన్నట్లు వ్యవహరిస్తారు. కానీ ఆ వ్యక్తి ఎలాంటిపరిస్థితుల్లో ఉన్నాడని ఎవరూ ఆలోచించరు. మేమెవరం కూడా చెత్తగా ఆడాలనికోరుకోమని, ఇదే మా జీవితం అని మేం చేసేది ఇదే నాకు క్రికెట్ తప్ప మరేమీ తెలియదని వెల్లడించాడు. నేనుచేసేది క్రికెట్ ఆడటమే. నేను నాగేమ్‌పై సీరియస్‌గా లేనని లేదా కఠినంగా శ్రమించడంలేదని ఎవరైనా ఎలా అంటారు. స్పోర్ట్స్‌లో అలా కష్టానికి తగిన పలితం వచ్చే అవకాశం ఉండదని నేను ఎంత కష్టపడినా ఫలితం నాకు అనుకూలంగా రాకపోయే అవకాశాలు కూడా ఉంటాయని రాహుల్ అన్నాడు.

# అదానీపై సెబీకి సుప్రీం గడువు

**న్యూఢిల్లీ, మే 17:** అదానీ గ్రూప్ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై దర్యాప్తును పూర్తి చేయడానికి బుధవారం సుప్రీం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాకి ఆగస్టు 14 వరకు అదనంగా మూడు నెలల గడువు ఇచ్చింది. గౌతమ్ అదానీ నేతృత్వంలోని గ్రూప్ స్టాక్ ధరల తారుమారు ఆరోపణలపై దర్యాప్తునకు సంబంధించి తాజా స్థితి నివేదికను దాఖలు చేయాలని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సెబీని ఆదేశించింది. న్యాయమూర్తులు పిఎస్ నరసింహా, జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం, ఈ విషయంలో కోర్టుకు సహకరించడానికి వీలుగా తమకు సమర్పించిన జస్టిస్ ఎఎం సప్రే కమిటీ నివేదికను అందరికి అందుబాటులోఉంచాలని సెబీకి స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను జులై 11కు వాయిదా వేసింది. అంతకుముందు ఈఅంశంపై విచారణకు మరింత సమయం కావాలని సెబి జులై 25న సుప్రీం కోర్టును కోరింది. జులై 31లోగా తన నివేదికను సమర్పించాలని రెగ్యులేటర్‌ని సుప్రీంగతంలో ఆదేశించింది. జనవరిలో అదానీ గ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి షేర్లను కృత్రిమంగా కొనిపిస్తూ వాటి ధరలను పెంచుకుంటూ పోయిందని హిండెన్ బర్గ్ ఆరోపించింది. దీని కారణంగా అదానీ గ్రూప్ షేర్లు 70శాతం వరకు పడిపోయాయి. అంతేకాకుండా ఇన్వెస్టర్లు కూడా లక్షల కోట్ల మేర సంపదను కోల్పోయారు. ఇదే సమయంలో హిండెన్‌బర్గ్ వ్యవహారంపై కొందరు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో తమకు నివేదికను సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశిస్తూ 2నెలలు గడువు విధించింది.



## యేడాది దాటినా కోలుకోని ఎల్‌ఐసి షేర్లు


**ముంబై, మే 17:** భారత ఈక్విటీ మార్కెట్లో ఎల్‌ఐసి లిస్టింగ్‌ను గేమ్ చేంజర్‌గా అభివర్ణించారు. రూ.21వేల కోట్ల సమీకరణతో భారత ఐపిఒ చరిత్రలో అతిపెద్ద ఇష్యూగా రికార్డులోకి ఎక్కింది. బీమా పరిశ్రమ దిగ్గజంగా అభివర్ణించారు నిపుణులు. తిరుగులేని మార్కెట్ వాటా ఎల్‌ఐసి సొంతమన్నారు. అనలిస్టులు ఇలా రకరకాల విశ్లేషణలు చెప్పారు. దీర్ఘకాలం కోసం సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని సూచించారు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐపిఒ ఇష్యూ ధరపై రిటైల్ ఇన్వెస్టర్లు, పాలసీదారులకు అదనపు డిస్కౌంట్ కూడా ఇచ్చారు. అసలు ఇష్యూ ధర రూ.949. దీనిపై రిటైల్ ఇన్వెస్టర్లకు రూ.45 డిస్కౌంట్, పాలసీదారులకు



రూ.60 డిస్కౌంట్ ఇచ్చారు. డిస్కౌంట్ పోను రిటైల్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరు రూ.904, పాలసీదారులకు రూ.889 పడింది. 2022 మే 17న లిస్ట్ అయింది. రూ.920 గరిష్టాన్ని నమోదు చేసింది. ఇక అంతే, ఆ తర్వాత తిరిగి ఆ ధరను ఇంత వరకు చేరుకోలేకపోయింది. అక్కడి నుంచి రూ.530 వరకు పడిపోయింది. ప్రస్తుతం రూ.568 వద్ద ట్రేడవుతోంది. సుమారు 38శాతం తక్కువకే ఎల్‌ఐసి షేరు ఇప్పుడు అందుబాటులో ఉంది. ఇప్పటి వరకు మార్కెట్ విలువపరంగా రూ.2.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. గత యేడాది కాలంలో నష్టాలు తెచ్చిపెట్టిన బ్లూ చిప్ స్టాక్స్‌లో ఇదీ ఒకటిగా నిలిచింది. మార్చి త్రైమాసికంలో మ్యూచువల్ ఫండ్స్ ఎల్‌ఐసిలో తమ వాటాను కొంతమేర అమ్మేశాయి. ఎఫ్‌ఐఐలు కూడా వాటాలు తగ్గించుకున్నారు. మంచి చౌక బేరమూ అన్నట్లు రిటైల్ ఇన్వెస్టర్లు తమ వాటాని 1.92 శాతం నుంచి 2.04శాతానికి పెంచుకున్నారు. జియోజిట్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇప్పటికీ దీర్ఘకాలం కోసం ఈ షేరును సిఫారసు చేస్తోంది. కాకపోతే పరుగులు పెట్టేంత లాభాలను ఆశించొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

## భారత్‌కు టెస్లా ప్రతినిధుల రాక!

**న్యూఢిల్లీ, మే 17:** అత్యాధునిక టెక్నాలజీ, స్వచ్ఛ ఇంధనం, నాణ్యతతో కూడిన కార్లకు టెస్లా పెట్టింది పేరు. ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్లకు ఉన్న క్రేజ్ వేరు. చైనా, అమెరికా మార్కెట్లలో వీటి హవా కొనసాగుతోంది. అయితే ఇప్పటి వరకు భారత్‌లోకి మాత్రం ఇవి ప్రవేశించలేదు. మన దేశ రోడ్లపై వీటి ప్రయాణాన్ని ఆస్వాదించాలని చాలా మంది ఆసక్తిగా వేచి చూస్తున్నారు. కానీ ధర పెద్ద అడ్డంకిగా మారింది. ఈ క్రమంలో భారత్‌లో టెస్లా ప్రవేశంపై గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. తాజాగా దీనిపై ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. టెస్లాకు చెందిన కొంతమంది సీనియర్ ఉన్నతోద్యోగులు ఈ వారంలోనే భారత్‌లో పర్యటించనున్నట్లు తెలిసింది.



కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన కీలక అధికారులతోనూ వీరు భేటీ అయ్యే అవకాశం ఉందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. అయితే దీనిపై ఇటు ప్రభుత్వం నుంచి కానీ, అటు టెస్లా నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. భారత్‌లో టెస్లా తమ కార్లను నేరుగా విక్రయించడం లేదు. అలాగే ఇక్కడతయారీ కూడా చేపట్టడం లేదు. కానీ కార్ల తయారీకి కావాల్సిన కొన్ని పరికరాలను మాత్రం భారత్ నుంచి సమకూర్చుకుంటోంది. దీన మరింత విస్తరించే దిశగా తాజాగా చర్చలు జరిపే అవకాశం ఉందని తెలుస్తోంది. భారత్‌లో సోనా గ్రూప్ టెస్లాకు డిఫరెన్షియల్ గేర్లను అందిస్తోంది. అలాగే సంధార్ టెక్నాలజీస్ పలు ఇతర పరికరాలను అందిస్తోంది. పరిశ్రమవర్గాలు మాత్రం టెస్లా ప్రతినిధుల రాకకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. టెస్లా ప్రతినిధులు కేవలం పరికరాల సేకరణ విస్తరణకు మాత్రమే పరిమితం కాకపోవచ్చని భావిస్తున్నారు.

## 'ఫ్యూచర్' రేసు నుంచి తప్పుకున్న రిలయన్స్, అదానీ!

**ముంబై, మే 17:** దేశంలోని రెండు అతిపెద్ద సంస్థలు రిలయన్స్ రిటైల్, అదానీ గ్రూప్‌లు దివాలా ప్రక్రియలో ఉన్న ఫ్యూచర్ రిటైల్ (ఎఫ్ఆర్ఎల్) కోసం తుది బిడ్డింగ్ ప్రక్రియ నుంచి వైదొలగినట్లు తెలుస్తోంది. ఫ్యూచర్ రిటైల్‌ను దక్కించుకునేందుకు అంతగా తెలియని కంపెనీల నుంచి చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆరు బిడ్లు వచ్చాయని పలు నివేదికలు తెలిపాయి. వాటిలో రియాల్టీ సంస్థ స్పేనస్ మంత్ర కంపెనీ అత్యధిక మొత్తానికి వేలం వేసింది. మిగిలిన బిడ్డర్లలో పినాకిల్ ఎయిర్, పాల్గన్ టెక్ ఎల్ఎల్‌సి, లెహర్ సొల్యూషన్స్ కంపెనీలు విడివిడిగా ఫ్యూచర్ రిటైల్ కొనుగోలు కోసం దరఖాస్తులను సమర్పించాయి. అలాగే గుడ్‌విల్ ఫర్నీచర్, సర్వాభిష్ట ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఇతర బిడ్డర్ల జాబితాలో ఉన్నాయి. ఫ్యూచర్ రిటైల్ కోసం మొత్తం 49 ఆసక్తి వ్యక్తీకరణలు వచ్చాయి. గతంలో రిలయన్స్ రిటైల్, అదానీ గ్రూప్ కంపెనీలు ఇఒఐని సంపరించిన బిడ్డర్లలో ఉన్నాయి. గత నెలలో కార్పొరేట్ దివాలా పరిష్కార



ప్రక్రియను పూర్తి చేసేందుకు ఫ్యూచర్ రిటైల్‌కు అదనంగా 90 రోజుల సమయాన్ని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ మంజూరు చేసిన విషయం విదితమే.

# వాణిజ్యం

## ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు

**ముంబై, మే 17:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు తగ్గాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ స్కీములు ఏప్రిల్‌లో రూ.6,480 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గత నెలతో పోలిస్తే మూడోవంతు పెట్టుబడులు తగ్గాయి. ఇది గత 12 నెలల సగటు కంటే 47శాతం తక్కువ. గత యేడాది నవంబర్ తర్వాత ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడులు తగ్గుతున్నాయి. లార్జ్‌క్యాప్‌ఫండ్లలోకి పెట్టుబడులు భారీగా తగ్గాయి. మార్చి నెలలో రూ.911 కోట్లుగా ఉన్న పెట్టుబడులు ఏప్రిల్‌లో రూ.53 కోట్లకు పడిపోయింది. స్మాల్ క్యాప్ ఫండ్లలో మార్చిలో రూ.2,430 కోట్లుగా ఉండగా, ఏప్రిల్‌లో రూ.2,218 తగ్గింది. మిడ్‌క్యాప్ ఫండ్లలో మార్చిలో రూ.2,182 కోట్ల పెట్టుబడులు రాగా, అవి ఏప్రిల్‌కు రూ.1,782 కోట్లకు తగ్గాయి. గత కొన్ని సంవత్సరాలలో ఏప్రిల్‌లో ఇన్‌ఫ్లోలు అస్థిరంగా ఉన్నాయి. ఏప్రిల్ 2022లో రూ.15,890 కోట్ల ఇన్‌ఫ్లోలు రాగా, ఏప్రిల్ 2021, 2020లో ఇన్‌ఫోలు వరుసగా 3,437 కోట్లు, 6,213 కోట్లుగా ఉన్నాయి. అయితే ఏప్రిల్ 2020 కొవిడ్ సంక్షోభం బలహీనంగా ఉంది. నెలవారీ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు స్వల్పంగా తగ్గి 13,727 కోట్లకు పడిపోయింది. ఏప్రిల్‌లో నమోదైన కొత్త సిప్‌ల సంఖ్య 1.9 మిలియన్లుగా ఉంది. మ్యూచువల్ ఫండ్ ఫోలియోలు 146.4 మిలియన్ల ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి.

## స్టాక్ సూచీలకు రెండో రోజూ నష్టాలే


**ముంబై, మే 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. మీడియా, స్థిరాస్తి రంగాల్లో అమ్మకాలు వెల్లువెత్తగా, వాహన, ఎఫ్‌ఎంసిజి స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. చివరికి సెన్సెక్స్ 371.83 పాయింట్ల నష్టంతో 61,560.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104.75 పాయింట్లు క్షీణించి 18,181.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, భారతీఎయిర్‌టెల్, మారుతీ సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్



పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, విప్రో, టాటా మోటార్స్ బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పారాదీప్ ఫాస్పేట్స్ ఆదాయం మార్చితో ముగిసిన త్రైమాసికంలో దాదాపు రెండింతపై 3,713.62 కోట్లరూపాయలకు చేరింది. అదేసమయంలో నికర లాభం మాత్రం 73.4 శాతం తగ్గి రూ.9.47 కోట్లకు పరిమితమైంది. కంపెనీ షేరు బుధవారం 4.05 శాతం క్షీణించి రూ.53.25 వద్ద నిలిచింది. బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో ఆరియోన్‌ప్రో సొల్యూషన్స్ షేరు బుధవారం 10శాతం ర్యాలీ చేసి రూ.582.45 వద్ద నిలిచింది.

## భారత్‌పైనే గ్లోబల్ కంపెనీల ఫోకస్

**ముంబై, మే 17:** కరోనా సమయంలో సెమీకండక్టర్ చిప్‌ల కొరత వల్ల చాలా కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా దిగుమతి ఆధారపడి భారత్ ఆటోమొబైల్ కంపెనీలు చాలా ఇబ్బందులు పడ్డాయి. దీంతో భారత్‌లో సెమీ కండక్టర్ చిప్ తయారు చేయాలని కొన్ని కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో ప్రధాన గ్లోబల్ సెమీకండక్టర్ కంపెనీలు భారత్‌లోని ప్రతిష్టాత్మక సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌పై ఆసక్తిని వ్యక్తంచేశాయి. సమీప భవిష్యత్తులో అధికారికంగా ఆసక్తిని వ్యక్తంచేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



దీనికి సంబంధించి వచ్చే వారంలోగా ప్రకటనలు వచ్చే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. సెమీకండక్టర్ తయారీని ఆకర్షించడానికి భారత దేశం ప్రకటించిన ఇతర ప్రయోజనాలతో పాటు, ఫెడరల్, స్టేట్ సబ్సిడీలలో 10 బిలియన్ డాలర్లకుపైగా పోటీదారుల పరంగా ఇది ఫీల్డ్‌ను విస్తృతం చేస్తుంది. గ్లోబల్ సెమీకండక్టర్ కంపెనీలను ఆకర్షించడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలితాలను ఇచ్చాయి. కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్‌టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్, సిలికాన్ వ్యాలీలో మూడు రోజులు పర్యటనలో సెమీకండక్టర్ స్పేస్‌లో 60కిపైగా కంపెనీలతో సమావేశమయ్యారు. భారతదేశం సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌పై భారీ విశ్వాసం ఉంది. మేము అనేక పెద్ద ఆటగాళ్ల నుంచి ఆసక్తిని పొందాము. మొత్తం పర్యావరణ వ్యవస్థ భారతదేశానికి రావాలని కోరుకుంటోంది అని రైల్వే మంత్రి వైష్ణవ్ అన్నారు. ఆర్థిక ప్రోత్సహకాలు, అధిక నాణ్యత ప్రతిభ, మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు, కోర్‌చిప్ తయారీదారులలో మాత్రమే కాకుండా పరిశ్రమకు మద్దతు ఇచ్చే అనుబంధ యూనిట్లలో కూడా పెద్ద పెట్టుబడులను ఆకర్షించడానికి అనుకూలమైన విధానాలతోసహా సులభతరం చేస్తామనిప్రభుత్వం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.